యుద్ధం జరిగితే అది అణ్వస్త్ర యుద్ధానికే దారితీస్తుంది. ప్రస్తుతం ఐక్యరాజ్య సమితి హితవచనాలు వినే పరిస్థితుల్లో ఏ దేశములేదు. పేదదేశాలకే తప్ప అగ్రరాజ్యాలకు ఐ.రా.స కేవలం ఒక అవశేష అవయం లాంటిదే. ఐ.రా.స తన కార్యకలాపాల కోసం అధికంగా అగ్రరాజ్యలపై ఆధారపడడమే దీనికి కారణం. ఐ.రా.స నిష్పాక్షికత, విశ్వసనీయత కోల్పోతే మరో 'లీగ్ ఆఫ్ నేషన్స్' మాదిరిగా విఫలం కాక తప్పదు. వివిధ దేశాల నడుమ నెలకొంటున్న సరిహద్దు వివాదాలు యుద్ధాలకు దారితీయకుండా చూడవలసిన బాధ్యత ఐక్యరాజ్య సమితి భుజస్కంధాలపై ఉంది. గత కాలంలో జరిగిన యుద్ధ ఫలితాలు ప్రపంచానికే చేదు గుర్తులను మిగిల్చాయి. చెడు ఫలితాలతో చేదు అనుభవాలను పాఠాలుగా నేర్పాయి. ఈ పాఠాలు గుణపాఠాలు కావాలి. భవిష్యత్తులో యుద్ధాలంటే భయోత్పాతం కలగాలి. యుద్ధోన్మాదుల కొమ్ములు పెకలించే నిజమైన శాంతికాముకులు నేటి తరం నుండి ఉద్భవించాలి. శాంతియుత విధానమే ప్రపంచానికే శ్రేయస్కరం. శాంతియుత వాతావరణం ప్రపంచ మానవాళి మనుగడకు అత్యవసరం. ఎక్కడైతే శాంతికి విఘాతం కలుగుతుందో అక్కడ ప్రజల జీవితాలు దుర్భరం. అభివృద్ధి శూన్యం. గతంలో జరిగిన పలు సంఘటనలు ఈ విషయాన్ని ధృవీకరిస్తున్నాయి. ఆధిపత్య భావజాలం, సామ్రాజ్యవాదం, ఫ్యూడలిస్టు విధానాల వలన పలు దేశాల్లో ఎన్నో అవాంఛనీయ పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. యుద్ధాలవలన భౌగోళికంగా ఆధిపత్యం పెరగవచ్చునేమో కానీ ప్రజలు మాత్రం అంతిమ పరాజితులే. గతంలో జరిగిన రెండు ప్రపంచ యుద్ధాలు ఎన్నో చేదు అనుభవాలు మిగిల్చాయి. అయినప్పటికీ ప్రపంచ దేశాలు వీటి నుంచి గుణపాఠాలు నేర్చుకోలేదు. రష్యా, ఉక్రెయిన్‌ల మధ్య కొనసాగుతున్న సుదీర్ఘ యుద్ధమే దీనికి ఉదాహరణ. దేశాల మధ్య సరిహద్దు తగాదాలు, ఉగ్రవాదం వంటి సమస్యల వలన తరచూ శాంతి భద్రతల సమస్యలు తలెత్తుతున్నాయి. అరాచకం ప్రబలితే అంతకంటే నరకం మరొకటుండదు. అఫ్ఘానిస్థాన్‌లో తాలిబన్ల దుశ్చర్యలు ఇందుకు నిదర్శనం. శాంతియుత జీవనమే సకల మానవాళి శ్రేయస్సుకు మూలం. అంతర్జాతీయ శాంతిసాధన కోసం ఐక్యరాజ్యసమితి తూ.తూ మంత్రంగా ప్రయత్నాలు చేస్తున్నది. చిత్తశుద్ధిలేనిమొక్కుబడి కార్యక్రమాలు ఫలితాలు సాధించలేవు. హింసను నివారించడం ద్వారా శాంతియుతమైన వాతావరణం కల్పించడం ఐక్యరాజ్యసమితి ప్రధాన ఉద్దేశ్యంకావాలి. అయితే ఐక్యరాజ్యసమితి ఒక్కో దేశానికి ఒక్కో విధమైన విధానం అనుసరిస్తూ, అగ్రరాజ్యాల కనుసన్నల్లో మెలగడం వలన ప్రపంచ శాంతి కోసంఏర్పడిన ఈ అంతర్జాతీయసంస్థ పట్ల నానాటికీ ప్రజల్లో విశ్వసనీయత సన్నగిల్లుతున్నది. అంతర్జాతీయ శాంతికి విఘాతం కలిగిస్తున్న దేశాలపై ఉదాసీనవైఖరి ప్రదర్శించడం సబబుకాదు. భారతదేశానికి, ఇతర దేశాలకు విదేశాంగ విధానాల్లో చాలా వ్యత్యాసముంది. అంతర్జాతీయ ఒప్పందాలకు కట్టుబడి ఉండడం కూడా భారత్‌కు ప్రపంచంలో విశ్వసనీయత సంపాదించి పెట్టింది. అదే సందర్భంలో భారత దేశ శాంతి వచనాలను పరాయి దేశాల పాలకులు అసమర్థతగా భావించారు. అయితే క్రమేపీ భారతదేశం కూడా ఈ వాస్తవాన్ని గ్రహించి దూకుడుగా ముందుకు సాగవలసిన అవసరం ఏర్పడింది. మనదేశ ప్రయోజనాలను సైతం పక్కనపెట్టి బలహీన దేశాలపట్ల భారతదేశం చూపించిన ఔదార్యం చరిత్రకు అందని త్యాగాల సమాహారం. భారతదేశం అణ్వస్త్ర దేశమైనప్పటికీ, మొదటగా తాను ఏ దేశంపైనా అణ్వస్త్రాలను ప్రయోగించబోనని భారత్ స్వీయ నియంత్రణ విధించుకుంది. సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తూ అడుగడుగునా భారత్ భద్రతకు ముప్పుగా మారిన పాకిస్థాన్‌తో ఎన్నో శాంతి ఒప్పందాలు కుదుర్చుకుంది. పాక్ పాలకులు అన్ని ఒప్పందాలను కాలరాస్తూ భారత్‌ను ఇబ్బందులకు గురిచేశారు. జిహాద్ పేరుతో ఉగ్రవాదులను తయారుచేసి ప్రజల ధన, మాన ప్రాణాలతో చెలగాటమాడిన పాక్ ప్రస్తుతం తీవ్ర ఆర్థికమాంద్యానికి గురై ఆకలితో అలమటిస్తున్నది. పాక్‌ను భారత్‌లో విలీనం చేయాలనే డిమాండ్ ఆ దేశ ప్రజల నుండే వ్యక్తంకావడం విశేషం. ఇంత జరుగుతున్నా భారత్‌తో పాక్ శతృత్వం కొనసాగించడం దురదృష్టకరం. ఇకనైనా ఐక్యరాజ్యసమితిని బలోపేతం చేయాలి. ఐక్యరాజ్యసమితి వైఫల్యం వలన మరో అంతర్జాతీయ సంస్థ ఆవిర్భవించే పరిస్థితులను కొట్టిపారేయలేం. అగ్రరాజ్యాలకు పాదాక్రాంతమయితే ఐక్యరాజ్యసమితి మనుగడ సాధ్యం కాదు. ఐ.రా.స తన మనుగడ కోసం నిధుల కోసం, విధులు మరచి, అగ్రదేశాలకు జేబు సంస్థగా మారితే ఎదురయ్యే పరిణామాలు ఊహాతీతం. ●

వయస్సులో ఉన్నప్పుడే మంచి పనులు చేయి. ఆలస్యం అయితే కాలం నీ చేతిలో ఉండదు.



ఎడ్వర్డ్ స్పెన్సర్

లక్ష్యం ఎంత ఉన్నతంగా ఉంటుందో దాన్ని సాధించడానికి ఎంచుకునే మార్గం కూడా అంతే సమున్నతంగా ఉండాలి.



రామకృష్ణ పరమహంస

# జీవ ఇంధనంతోనే జీవుల మనుగడ సాధ్యం!

డి.జె.మోహన్ రావు

మానవాళి అంతా తమ స్వార్థ ప్రయోజనాలను కొంత మేర తగ్గించుకొని సహజ వనరుల పట్ల, సహజ వాతావరణం పట్ల తగిన శ్రద్ధ చూపించాలి. అలాగే నేటి భావితరాల జీవన ప్రమాణాన్ని పెంచడానికి, సహజ వనరులను సంరక్షించడానికి సరైన పర్యావరణ సూత్రాలు అనుసరించి చక్కటి ప్రణాళికలు రూపొందించాల్సిన అవసరం ఉంది. వాహనాల్లో ఇంధనంగా పెట్రోల్ లేదా డీజిల్‌ను, విద్యుత్ తయారీలో బొగ్గులేదా అణుశక్తిని వాడుతున్నాం. ఇవన్నీ పరిమితమైన వనరులు మాత్రమే గాక వాతావరణ కాలుష్య కారకాలు కూడాను. అందువల్ల వీటికి ప్రత్యామ్నాయం జీవ ఇంధనాలు వాడవచ్చు. మనం నివసిస్తున్న ఈ భూమి మీద కాలుష్యాన్ని తగ్గించడానికి స్థిరమైన అభివృద్ధి కోసం సంప్రదాయేతర ఇంధనాలు ఉపయోగపడతాయి. గాలి, నేల, సరస్సులు సముద్రాలు ఎడారులు, మంచు కొండలు, సూర్యుడు, నుండి వచ్చే వెలుతురు, వేడి ఖనిజాలు, శిలాజ ఇంధనాలు, కొండలు, పర్వతాలు, ప్రకృతిలో ఉన్న సహజ వనరులు. మానవుడు తెలిసి కొన్ని తప్పులు చేస్తున్నాడు. జీవవైవిధ్యాన్ని దెబ్బతీయడం, పరిమితికి మించి భూ జలాలను తోడేయడం, అవసరానికి మించి ఖనిజాల కొరకు, బొగ్గు కొరకు, వజ్రాల కొరకు, వివిధ రకాల గనుల కొరకు, పెట్రోలియం కొరకు, భూమిని తవ్వడం, కొండలను పేల్చడం, వంటి పనులు చేస్తున్నాడు. వాటి వలన నేల, వాయు కాలుష్యాలు ఏర్పడుతున్నాయి. ఇంకా అటవీ నిర్మూలన, వంటి కార్యకలాపాలను విచక్షణారహితంగా వాడేస్తున్నాడు. వీటి వలన మనం ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటున్నాం. సాంప్రదాయ శిలాజ ఇంధనాలకు ప్రత్యామ్నాయంగా సాంప్ర



దాయేతర ఇంధన వనరుల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించాలి. 2018లో స్వచ్ఛ భారత్ మిషన్ కింద గోబార్ పథకం ప్రారంభించబడింది. వ్యాపార వెంచర్ల అభివృద్ధికి పర్యావరణాన్ని పెంపొందించడం, 2జి ఇథనాల్‌లో పరిశోధన, అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లే లక్ష్యంతో ప్రధాన మంత్రి జీవన్ యోజన 2019, ఉపయోగించిన వంట నూనెను సేకరించి బయోడీజిల్‌గా మార్చే పర్యావరణ వ్యవస్థను రూపొందించడానికి భారత ఆహార భద్రత, ప్రమాణాల ఆథారిటీ ద్వారా రీపర్పస్ యూజ్డ్‌కుకింగ్ ఆయిల్ కార్యక్రమం ప్రారంభించబడింది. బయో ఇథనాల్‌ను ఉత్పత్తి చేయడానికి మిగులు ఆహార ధాన్యాలు, బయోమాస్‌ను ఉపయోగించుకోవడానికి కూడాప్రభుత్వం అనుమతించింది. ఇంకా 2013-14 ఇథనాల్ సరఫరా సంవత్సరంలో భారతదేశం ఇథనాల్ సామర్థ్యం 1.53 శాతం నుండి 2020-21లో 7.93 శాతానికి పెరిగినట్లు నివేదించబడింది. 2013-14లో 38 కోట్ల లీటర్లు ఉన్న ఇథనాల్ సరఫరా 2020-21లో 322 కోట్ల లీటర్లకు పెరిగింది. అదే విధంగా ఇథనాల్ బ్లెండింగ్ శాతం కూడా 2013-14లో 1.53 శాతం నుంచి 2020-21లో 8.50శాతానికి పెరుగుతుందనిఅంచనా. డిమాండ్ పెరుగుదల కారణంగా ఇథనాల్ స్వేదనం సామర్థ్యం కూడా 215కోట్లలీటర్ల నుండి యేటా 427కోట్ల లీటర్లకు రెట్టింపయింది. ప్రభుత్వం జూన్ 2018లో జీవ ఇంధనాలపై జాతీయ విధానాన్ని ఆమోదించింది. 2018 ఈ పాలసీ లక్ష్యం 2030 నాటికి 20 శాతం ఇథనాల్ బ్లెండింగ్, ఐదుశాతం బయోడీజిల్ బ్లెండింగ్‌కు చేరుకోవడం. ఇతర విషయాలతో పాటు ఈ విధానం ఇథనాల్ కోసం ఫీడ్‌స్టాక్ పరిధిని విస్తరిస్తుంది. జీవ ఇంధనాల రంగం పురోగతి కారణంగా ఈ విధానం మే2022లో సవరించబడింది. జీవ ఇంధనాన్ని వాడి జీవుల మనుగడకు సహరించాలి. ●

# ప్రజావాక్కు

## ఒత్తిడి లేని చదువులు కావాలి

చాలా రోజుల నుండి మనకి తెలుగు రాష్ట్రాలలో ఇంటర్ విద్యార్థులు బలవన్మరణానికి పాల్పడటం, మనందరం చూస్తూనే ఉన్నాం. విద్యకార్పొరేట్ స్థాయిలో పొందుతున్న విద్యార్థులే ఎక్కువగా బలవన్మరణానికి పాల్పడటం జరగటం గమనార్హం. హైదరాబాద్‌లో మేడిపల్లి ప్రాంతంలో ఒక ప్రైవేట్ కళాశాలలో చదివే అమ్మాయి తీవ్ర ఒత్తిడి స్థాయి తట్టుకోలేక, మానసిక ఒత్తిడి తట్టుకోలేక హాస్టల్ బాత్‌రూంలో చున్నీతో ఉరివేసుకొని చనిపోయింది. తల్లిదండ్రులు చిన్నప్పటి నుండేపిల్లల్ని కార్పొరేట్‌లెవల్లో చదివించాలనుకుంటారు. కానీ వాళ్లు ఎన్ని మార్కులు వస్తే అంతగొప్ప అనేవిధంగా తృప్తిపడుతుంటారు. కానీ చాలా వరకు పిల్లల్లో మానసిక ఒత్తిడిని గమనించరు. ట్యూషన్ పెట్టి మరీ చదివించే విధంగా చేస్తారు. అందులో తప్పు లేదు. కానీ ప్రాక్టికల్ చదువులు చదివించే విధంగా చేయకపోవడం గమనార్హం.

-కిరణ్ ఫిషర్, హైదరాబాద్

## నామినేటెడ్ పదవులు ఇవ్వాలి

తెలంగాణ రాష్ట్ర సాధనంలో భాగంగా జరిగిన అనేక రకాల పోరాటాలలో పాల్గొన్న ఉద్యమకారులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం త్వరలో నియమించబోయే నామినేటెడ్ పదవులలో మండలస్థాయి, జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి పదవులలో తెలంగాణ ఉద్యమకారులకు ఎస్సీ, ఎస్టీ బిసి వికలాంగులు విద్యావంతులకు నామినేటెడ్ పదవులలో తగిన ప్రాధాన్యత కల్పించాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

## నిధులు కేటాయించాలి

తెలంగాణ రాష్ట్రంలో చాలాశాఖలు నిధులలేమితో కొట్టుమిట్టాడుతున్నాయి. కనీసం కార్యాలయ నిర్వహణ కొరకు నిధులు కూడా లేవు. కొన్ని శాఖలలో స్టేషనరీ కొనుగోలు చేయడానికి సైతంనిధులు లేకపోవడం విస్మయానికి గురిచేస్తుంది. గతంలో ఒకవెలుగు వెలిగిన చాలాశాఖలు ప్రస్తుతం నిధుల లేమితోఉండటం బాధాకరం. నిధుల లేమితో కొట్టుమిట్టాడుతున్న శాఖలపై ప్రస్తుతంప్రభుత్వం పూర్తి స్థాయిలో దృష్టిపెట్టి, నిధుల లేమితో కొట్టుమిట్టాడుతున్న శాఖలకు అధిక నిధులు కేటాయించాలి. ఇలాంటి శాఖలకు ప్రభుత్వం పూర్వవైభవం తీసుకురావాలి.

-అరుణసాగర్, జోగులాంబ, గద్వాల

## అందరికి ప్రవేశం కల్పించాలి

భారతదేశం సంస్కృతి, సంప్రదాయాలకు ప్రపంచంలోనే ఒక ప్రత్యేక స్థానాన్ని కలిగిఉన్నది. భిన్నత్వంలో ఏకత్వం భారతదేశ విశిష్ట లక్షణం. రామాయణం, భారతం, భాగవతం కేవలం ఇతిహాసాలు, పుస్తకాలు ఎవరో రయితలు రాసిన పుస్తకాలుగా మాత్రమే భావించకుండా ఆ పాత్రలు సజీవంగా భారతదేశంలో ఉన్నాయి. ఆ పాత్రల ప్రభావం భారతీయులు వ్యక్తుల మీద అంత ఎక్కువగా ఉంటుంది. అయోధ్య సమస్యను పరిష్కరించి అయోధ్యలో రామాలయ నిర్మాణం ప్రధానమంత్రి మోడీ సంకల్పమని కచ్చితంగా చెప్పవచ్చు. ఇప్పుడు సమస్య ఏమిటంటే ఆ రామాలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆ ఆలయ కమిటీ నిర్వాహకులు కేవలం రామభక్తులకు మాత్రమే ప్రవేశం కల్పిస్తామని భారీ ప్రకటనలు సోషల్ మీడియాలో హల్చల్ చేయిస్తున్నారు. భక్తులకు అన్యమనసులకు ఆ ఆలయ ప్రవేశం ఉండదని అంటున్నారు.

-వీరగంట భాస్కర్‌రావు, బొబ్బిలి

## సమసమాజం ఇంకెన్నాళ్లకు?

దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75సంవత్సరాలు అయినప్పటికీ సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో అసమానతలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. మనదేశంలో అత్యంత ధనవంతమైన ఒక శాతం జనాభా దగ్గర ముప్పైశాతం జాతీయ సంపద పోగుబడి ఉంది. అలాగే అత్యంత ధనవంతమైన 10 శాతం జనాభా దగ్గర 65శాతం దేశ సంపద ఉంది. దీనికి విరుద్ధంగా ఆర్థికంగా కింద ఉన్న 50 శాతం జనాభా కేవలం 13 శాతం జాతీయ ఆదాయానికి మాత్రమే ప్రాతినిధ్యం వహించడం ఏ విధమైన అభివృద్ధి నిదర్శనం? ప్రపంచంలో మనదేశంలో ఏ దేశంలో కూడా లేనన్ని సంక్షేమ పథకాలు రాశిపరంగా మనదేశంలో అమలు అవుతున్నాయి. కానీ అవి అవసరమైన వారికి చేరడం లేదు. మన రాజ్యాంగ పీఠికలో సమున్నత ఆదర్శమైన సామ్యవాదం సాకారం కావాలంటే ప్రభుత్వాలు ఇకనైనా చిత్తశుద్ధితో కృషి చేయాలి.

-శాగశ్రీనివాస్, చిన్నపెండ్యాల, జనగామ జిల్లా

## ప్రజాపాలన చేయాలి

తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోనికి వచ్చింది. ముఖ్యమంత్రి రేవంత రెడ్డి ప్రజాపాలన చేయాలి. వారు ఇచ్చిన హామీలను కచ్చితంగా నెరవేర్చాలి. ప్రజారంజకంగా పాలన చేయాలి.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేటజిల్లా

# మడికి దిగుబడి పెరగాలంటే 'పెట్టుబడి' అవసరమే!

డాక్టర్ సంగని మల్లేశ్వర్

నూతన రాష్ట్రంలో వ్యవసాయరంగ ముఖచిత్రాన్నే మార్చేసిన పథకం రైతుబంధు. అప్పు చేస్తే తప్ప ప్రారంభించలేని తెలంగాణ సాగుబడి చరిత్రను తిరగరాసింది. ఇది రైతుల్లో ఆర్థిక ధీమాను పెంచింది. దాని ప్రభావం ఇవాలా రాష్ట్రంలో పెరుగుతున్న ధాన్యం ఉత్పత్తిలో కనబడుతున్నది. కాబట్టే రైతుబంధుకు విశేష ప్రశంసలు వచ్చాయి. రాష్ట్రంలోని 90శాతానికిపైగా అప్పుల ఊబిలో చిక్కుకున్న రైతాంగాన్ని ఆదుకోవాలని, రైతు తలెత్తుకొని సగర్వంగా చెప్పుకొని బతికే స్థితికి తెచ్చింది. ముమ్మాటికీ కెసిఆర్ ఆలోచనే. తెలంగాణ ఏర్పడే నాటికి రైతుల దైన్యాన్ని గమనించిన వారికి, రాష్ట్రంలో చోటు చేసుకుంటున్న మార్పులు కలా? నిజమా? అనే దిగ్భ్రమను కలిగిస్తున్నాయి. 1990 దశకం నుంచి దేశంలో వ్యవసాయం మరింత సంక్షోభంలో పడిపోయింది. నాటి నుంచి ఏపార్టీ అధికారంలో ఉన్నా రైతుల సమస్యలకు పరిష్కారం దొరకలేదు. స్థూలంగా వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న సమస్యలతో, రైతులు అనుభవిస్తున్న ఖ్లేషాన్ని దూరం చేయడానికి కెసిఆర్ అహరహరం తప్పించారనడంలో ఎలాంటి సందేహం అవసరం లేదు. రాష్ట్ర రైతులను సాగులో నిలబెట్టి ఆర్థిక భరోసా కల్పించిన రైతుబంధు రాష్ట్ర చరిత్రలో అద్భుతఘట్టం. వడ్డీ వ్యాపారులను ఆశ్రయించేది లేదు. పంటను కుదువ పెట్టుకునేది లేదు. సబ్బండ వర్గాలకు రైతుబంధు సాగు సంజీవిని అయింది. స్వాతంత్ర్యం వచ్చిననాటి నుంచి వ్యవసాయరంగం పట్ల పాలకులు శ్రద్ధ కనబరిస్తే రైతులు ఇలాంటి వ్యథను అనుభవించేవారు కాదు. రైతుల సంక్షేమం కోసం కెసిఆర్ చేపట్టిన పథకాన్ని రైతు భరోసా పేరుతో సిఎం రేవంత్ అమలు అసలైన రైతు సమాజం స్వాగతిస్తున్నది. దుబారా ఖర్చును కట్టడి చేసి నిజమైన రైతు కష్టార్జితం వృథా కాకుండా చేయాలని ఎదురుచూస్తుంది. ప్రతి యేటా పెట్టుబడి సాయం కింద ఇచ్చే 12వ రైతుబంధు ఎన్నికల కోడ్ కారణంగా అందలేదు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతులకు రైతుభరోసా స్కీమ్ కింద ఎకరాకు యేటా రూ.15 వేలు అందిస్తామని మేనిఫెస్టోలో కాంగ్రెస్ హామీ ఇచ్చి, విజయం సాధించింది. గత ప్రభుత్వంలో బీడు భూములు, భూస్వాములకు వందల కోట్లు దోచి పెట్టారని, వీటన్నింటిపై సమీక్షించిన తర్వాతే నిధులు విడుదల చేస్తామని గత కొంత కాలంగా చెప్పినప్పటికీ, ట్రెజరీలో నిధులు లేవని, ఇప్పటికిప్పుడు రైతు భరోసా అమలుకాదని దాని కోసం రూ.11వేల కోట్లు అవసరమవుతాయని వార్తలు వెలువడ్డాయి. నాలుగు రోజులు కూడా గడవకముందే అంతమొత్తం ఖజానాలో లేవని, రైతు భరోసా నిధులు ఇప్పట్లో విడుదల కావంటూ సోషల్ మీడియాలో ప్రచారం ఊపందుకుంది. రైతు భరోసా విధి, విధానాలు ఖరారు కానందునే ఆలస్యానికి కారణం అయితే, రైతులు ఇబ్బంది పడుతారని ఈ దఫా రైతులకు యధావిధిగా రైతుబంధు నిధులు ఎప్పుడెప్పుడు రిలీజ్ అవుతాయా అని ఎదురుచూస్తున్న రైతుల ఖాతాల్లో జమ చేయాలని సిఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రైతుభరోసా అమలు కావాలంటే మరింత సమయం పట్టే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది. ఇచ్చేది ఐదెకరాలా? పదెకరాలా? స్పష్టత రావాల్సి ఉంది. అదేవిధంగా సిఎం రేవంత్ ఇచ్చినా హామీ ప్రకారం కౌలు రైతులను గుర్తించే విధానాన్ని సైతం ఖరారు చేయాల్సి ఉంది. ఏదిఏమైనా ఇన్నాళ్లు పెళ్ల కదిలించని భూస్వాముల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. రైతుభరోసా అమలులో పారదర్శకత ఉంటేవెంకి పెళ్లి సుబ్బిచావు కొచ్చినట్టేనని ఇన్నాళ్లు లక్షలాది రూపాయలు దండుకున్న బడా భూస్వాములు కుక్క పేరు మీద, నక్క పేరు మీద రాసే ప్రయత్నం ముమ్మరంగా సాగుతోంది. రాష్ట్రంలో కోటి 40 లక్షల ఎకరాల సాగుభూమి ఉన్నది. 70.54 లక్షల మంది రైతులు లబ్ధి పొందుతున్నారు. వీరిలో ఐదు ఎకరాలలోపు 50లక్షల రైతులు ఉన్నారు. 20 లక్షల మంది రైతులు ఐదు ఎకరాలకు పైగా ఉన్న వాళ్లే. ఇందులో వారసత్వంగా ఉన్న ధనికులు కొందరైతే, నడమంత్రపు భూస్వాములు, రాజకీయ నాయకులు కోట్లాది రూపాయలు లబ్ధి పొందుతున్నారు. రైతుబంధు రాష్ట్ర చరిత్రలో నూతన అధ్యాయం అందులో ఇసుమంతా అనుమానం లేదు. నేరుగా రైతుకు నగదు బదలీచేసే సాహసం మును పెన్నడూ దేశంలో ఏ ప్రభుత్వం అమలు చేసిన చరిత్రలేదు. కలిసిరాని కాలాలతో సతమవుతూ కాడి-మేడి వదిలేయడానికి సిద్ధమైన రైతాంగానికి నేనున్నానని ధైర్యమిచ్చే ఆత్మబంధు ప్రయత్నమే రైతుబంధు. అమలుకోసం రాష్ట్రంలో ఉన్నభూముల వివరాలు మొత్తం 'ధరణి' తప్పుల తడకగా అభివర్ణించారు. రైతుబంధు అనేది ధనిక రైతులకు, భూస్వాములకు లాభం చేకూర్చడానికే తప్ప, అసలు వ్యవసాయం చేసి కష్టనష్టాలు అనుభవించే కౌలు రైతులకు దీనివల్ల రూపాయి కూడా లాభం లేదని విమర్శించారు. కానీ ప్రపంచ దేశాల్లో రైతుల అభివృద్ధి కోసం చేపట్టిన వినూత్న కార్యక్రమాల్లో ఐక్యరాజ్యసమితి ఎంపిక చేసిన 20 పథకాలలో రైతుబంధు ఒకటి. ఇప్పటికి 11 విడతల్లో మొత్తం రైతుబంధు పథకం ద్వారా 72,931కోట్ల రూపాయలు రైతులకు పెట్టుబడి సాయంగా అందించింది. ఎన్నికల ముందునాలుగు రోజులు ఆగండి. 15వేలు ఇస్తాం అంటూ పదేపదే చెప్పినప్పటికి, ఎన్ని ఎకరాలవరకు ఇవ్వాలనే దానికి తర్జన భర్జనతో ఈ దఫా 'రైతు భరోసా' జమకు నోచుకోలేదు. ఇంకా కౌలు రైతులను గుర్తించే విధానాన్ని సైతం ఖరారు చేయాల్సి ఉంది. అందుకే సిఎం రైతు భరోసా అమలుకు సాంకేతిక ఇబ్బందుల కారణంగా ఈ దఫా పెట్టుబడి సాయం పాత పద్ధతిలో అమలుకు ఆదేశించారు. వచ్చే ఖరీఫ్ సీజన్లో రైతు భరోసా అమలు అయితే భూస్వాములకు 'తడి' రాక 'మడి' ఎండినట్టేనని విశ్లేషకులు భావిస్తున్నారు. ●

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

03-1Pg5exCRP:Layout 1 1/1/02 6:13 AM Page 1



# జపాన్‌లో ఒకేరోజు 155 భూకంపాలు

## న్యూఇయర్ విషాదం, 24కు చేరిన మృతులు



**టోక్యో, జనవరి2:** జపాన్ భూకంపంలో కీలక విషయాలు వెల్లడవుతున్నాయి. ఒక్క సోమవారమే ఈ దేశంలో తీవ్రమైన 155 ప్రకంపనలు వచ్చినట్లు గుర్తించారు. రిక్టర్ స్కేల్‌పై వీటి తీవ్రత 3.7, 6 మధ్యలో నమోదైంది. మంగళవారం కూడా ఇక్కడ ఆరుసార్లు భూమి కంపించింది. మృతుల సంఖ్య వేగంగా పెరుగుతోంది. ఈ ఉదయం 13 వరకు ఉన్న ఈ సంఖ్య ప్రస్తుతం 24కు చేరిందని జపాన్ టైమ్స్ పత్రిక వెల్లడించింది. భవనాలు కూలడం, అగ్నిప్రమాదాల కారణంగానే అత్యధిక మంది ప్రాణాలు కోల్పోయినట్లు పేర్కొంది. ఇక నీగట, టొయామా, ఫుకుయ్, గిఫూ నగరాల్లో క్షతగాత్రులను గుర్తించారు. 45 వేల ఇళ్లకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. అటు భూకంపం కారణంగా నిన్న జారీ చేసిన సునామీ హెచ్చరికల తీవ్రతను తాజాగా తగ్గించారు. పర్యాటక కారణంగా పేరున్న వాజిమా నగరంలోని అసైచి వీధిలో భూకంపం కారణంగా భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రాంతం కేవలం 280 చదరపు మీటర్లలోనే ఉండటంతో అగ్నికీలలు వేగంగా వ్యాపించాయి. మంటల ధాటికి 200 భవనాలు కాలిపోయాయి. ఈ విషయాన్ని జపాన్ పబ్లిక్ బ్రాడ్ కాస్టర్ ఎన్‌హెచ్‌కె వెల్లడించింది. ఈ నగరంలోనే ఇప్పటివరకు 14 మరణాలు నమోదయ్యాయి. కొన్ని భవనాలు ఇప్పటికీ మంటల్లోనే ఉన్నాయి. ఈ నగరంలో 6 తీవ్రతతో భూకంపం సంభవించింది. నగరానికి వచ్చే ప్రధాన రహదారులన్నీ బీటలు వారి వాహనాలు కదలడం అసాధ్యంగా మారాయి. ఇక సుజు ప్రాంతంలో 50కిపైగా భవనాలు కూలిపోయాయని అధికారులు ధృవీకరించారు. వీటిల్లో ఓ ప్రార్థనా మందిరం కూడా ఉంది. ఇక్కడి పోర్టునుసునామీ అలలు తాకడంతో చాలా పడవలు బోల్తాపడ్డాయి. షికా ప్రాంతంలో సోమవారం అత్యధికంగా 7 తీవ్రతతో భూకంపం వచ్చింది. ఇక్కడ టోగి వైద్యశాల భవనం ధ్వంసమైంది. చాలా ఇళ్లు కూలిపోయాయి. హిమి ప్రాంతంలో అత్యధికంగా కర్రలతో నిర్మించిన ఇళ్లు ఉంటాయి. తాజాగా వచ్చిన భూకంపంలో ఇవి చాలా వరకు దెబ్బతిన్నాయి. జపాన్‌లో మంగళవారం కూడా భూప్రకంపనలు ఆగకపోవడం సహాయక చర్యలకు పెద్ద అడ్డంకిగా మారింది. అసలు ప్రాణనష్టం ఎంతో తెలుసుకోవడం ఇప్పుడు జపాన్ ముందున్న ప్రధాన సమస్య. వేల సంఖ్యలో జపాన్ సెల్ఫ్ డిఫెన్స్ ఫోర్స్, ఫైర్ ఫైటర్లు, పోలీసులను భూకంప ప్రభావిత ప్రాంతాలకు తరలించారు. దారుణంగా దెబ్బతిన్న ప్రధాన రహదారుల కారణంగా సహాయక చర్యలకు ఆటంకం కలుగుతోంది. ఈ ప్రాంతంలో ఉన్న ఏకైక ఎయిర్‌పోర్టులోని రన్‌వే భారీ పగుళ్లు ఏర్పడడంతో మూసివేయాల్సి వచ్చింది. ఇప్పుడు కాలంతో పోటీపడుతూ గాలింపు, సహాయకచర్యలు చేస్తున్నామని జపాన్ ప్రధాని కిషిద స్వయంగా వెల్లడించారు. ముఖ్యంగా భూకంప ప్రభావిత నోటో ద్వీపకల్పానికి సహాయక బృందాలు చేరడం ప్రధాన సమస్యగా మారిందని ఆయన వెల్లడించారు. సాధారణంగా భూకంపం నేరుగా మనిషి ప్రాణం తీయదు. కేవలం కూలిన భవనాలతోనే ప్రాణనష్టం ఉంటుంది. గత చరిత్రను పరిశీలిస్తే భూకంపాలు వచ్చిన సమయంలో 90 శాతం మందిని తొలి మూడు రోజుల్లోనే రక్షించగలిగినట్లు గణాంకాలు చెబుతున్నాయని యూనివర్సిటీ కాలేజ్ లండన్‌కు చెందిన డిజాస్టర్ అండ్ హెల్త్ విభాగ ప్రొఫెసర్ ఇలాన్ కెల్మన్ చెబుతున్నారు. దీనికి తోడు వాతావరణం, సహాయక బృందాలు ఎంత వేగంగా చేరుకున్నాయి. పరికరాలు ఎంత తొందరగా అందుబాటులోకి వచ్చాయి అనేది కీలకం. భూకంపం వచ్చిన తొలి 24 గంటల్లో స్థానికులు చేతులు, చిన్న చిన్న పరికరాలతో చేపట్టే సహాయక చర్యలు అత్యంత కీలకం. వీరే అత్యధిక మందిని కాపాడుతుంటారు. జపాన్‌లో భూకంపం వచ్చి 24 గంటలు ఇప్పటికే గడిచిపోయాయి. కూలిన భవనాల శిథిలాల వద్ద సహాయక చర్యలు వేగవంతం సవాళ్లతో కూడుకున్నవని. మరోవైపు అర్ధంతరంగా నిలిచిపోయిన నాలుగు బుల్లెట్ రైళ్ల సేవలను జపాన్ పునరుద్ధరించింది. వీటి కారణంగా దాదాపు 1400 మంది చిక్కుకుపోయారు. ఈ రైళ్లు టోయామా స్టేషన్, కంజావా స్టేషన్ మధ్య చిక్కుకున్నాయి.



### మణిపూర్‌లో మళ్లీ చెలరేగిన హింస

## పోలీసు కమాండోలపై మిలిటెంట్ల దాడి

**ఇంఫాల్, జనవరి 2:** ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో మరోసారి ఉద్రిక్త నెలకొంది. మయన్మార్ సరిహద్దుల్లోని మోరే నగరంలో మిలిటెంట్లు రెచ్చిపోయారు. పోలీసు కమాండోలపై మెరుపుదాడి చేశారు. అప్రమత్తమైన భద్రతా బలగాలు ఎదురుకాల్పులు జరిపాయి. ఈ ఘటనలో నలుగురు పోలీసు కమాండోలు, ముగ్గురు బిఎస్ఎఫ్ జవాన్లు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను వెంటనే వాయు మార్గంలో ఇంఫాల్ ఆసుపత్రికి తరలించినట్లు అధికారులు తెలిపారు. వీరి పరిస్థితి నిలకడగా ఉన్నట్లు తెలిసింది. కాగా మణిపూర్‌లో సామాన్య పౌరులపై దుండగులు కాల్పులు జరిపిన మరుసటి రోజే, భద్రతాదళాలపై మిలిటెంట్లు దాడి చేయడం విశేషం. నూతన సంవత్సర వేడుకల వేళన థౌబాల్ జిల్లాలో హింసాత్మక ఘటన చోటు చేసుకున్న విషయం విదితమే. భద్రతా బలగాలను పోలిన దుస్తులు ధరించిన దుండగులు, పౌరులపై కాల్పులు జరిపారు. ఈ ఘటనలో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. దీంతో ఆగ్రహించిన స్థానికులు వాహనాలను తగులబెట్టారు. దీంతో మరో సారి ఉద్రిక్త పరిస్థితులు చోటు చేసుకున్నాయి. ఈ ఘటనతో లోయ ప్రాంతాలైన థౌబాల్, ఇంఫాల్ తూర్పు, పశ్చిమ, కాక్చింగ్, బిష్ణుపూర్ జిల్లాల్లో ప్రభుత్వం కర్ఫ్యూ విధించింది. గతేడాది మణిపూర్‌లో హింసాత్మక ఘర్షణలు చోటు చేసుకున్న విషయం విదితమే. దీంతో పలు జిల్లాల్లో నెల తరబడి ఆంక్షలు విధించాల్సి వచ్చింది. ఆ అల్లర్ల సద్దుమణిగి ఇప్పుడిప్పుడే శాంతియుత పరిస్థితులు నెలకొంటున్న వేళ, మరోసారి హింస చెలరేగడం ఆందోళన కలిగిస్తోంది.



## వేలానికి దావూద్ చిన్ననాటి ఇల్లు!

**న్యూఢిల్లీ, జనవరి 2:** ముంబై బాంబే పేలుళ్ల సూత్రధారి, భారత మోస్ట్‌వాంటెడ్ ఉగ్రవాది దావూద్ ఇబ్రహీం చిన్ననాటి ఇంటిని వేలం వేయనున్నారు. దీంతో పాటు అతడి కుటుంబానికి చెందిన మరికొన్ని ఆస్తుల్ని కూడా ఈ వేలం ప్రక్రియలో ఉంచారు. మహారాష్ట్రలోని రత్నగిరిలోని ముంబాకే గ్రామంలో శుక్రవారం ఈ వేలం జరగనుందని ఎల్లు కథనాలు వెలువడ్డాయి. ఇప్పటికే దర్యాప్తు సంస్థలు ఈ ఆస్తులను స్వాధీనం చేసుకున్నాయి. వీటిని జనవరి 5న ముంబైలో వేలం వేయనున్నట్లు తెలిసింది. గత 9 యేళ్లలో దావూద్ కుటుంబానికి చెందిన రెస్టారెంట్, ఫ్లాట్స్, గెస్ట్ హౌస్ సహా 11 ఆస్తుల్ని వేలం వేసి సుమారు రూ.12 కోట్లు సమీకరించినట్లు కూడా ఆ కథనాల్లో వెల్లడయ్యాయి. దావూద్ ఇబ్రహీం 1980ల్లోనే పాకిస్థాన్‌కు పారిపోయాడు. 1993లో జరిగిన ముంబై వరుస పేలుళ్ల ప్రధాన సూత్రధారి. అమెరికాతోపాటు, ఐక్యరాజ్యసమితి కూడా అతడిని అంతర్జాతీయ ఉగ్రవాదిగా ప్రకటించింది. ఐక్యరాజ్య సమితి జాబితాలో అతడి చిరునామా కరాచీలో ఉన్నట్లు పేర్కొంది. అయితే అతడు తమ దేశంలో తలదాచుకున్న విషయాన్ని చెప్పడానికి పాక్ వెనకాడుతూనే ఉంది. ఎఫ్ఎటిఎఫ్ గ్రే లిస్టు నుంచి బయటపడేందుకుగాను తప్పని పరిస్థితుల్లో 2020లో ఒకసారి మాత్రం అంగీకరించినట్లు తెలిసింది. ఇటీవల దావూద్ చనిపోయాడనే వార్తలు వినిపించాయి. ఈ అంతర్జాతీయ ఉగ్రవాదిపై విషప్రయోగం జరిగిందని, కరాచీలో ఓ ఆసుపత్రిలో చేరాడని కథనాలు వెలువడ్డాయి. అయితే వీటిపై ఎలాంటి ధ్రువీకరణ లేదు.

## 'హిట్-అండ్-రన్' రూల్ ఏమిటి ? డ్రైవర్లకు ఎందుకింత ఆందోళన?

**న్యూఢిల్లీ, జనవరి 2:** భారత న్యాయ సంహిత చట్టంలో 'హిట్ అండ్ రన్ 'కేసులకు సంబంధించి తీసుకొచ్చిన కఠిన నిబంధనను వ్యతిరేకిస్తోన్న ట్రక్కు డ్రైవర్లు దేశవ్యాప్త ఆందోళనకు దిగారు. న్యాయ శిక్షాస్మృతుల్లో గణనీయమైన మార్పులతో కేంద్ర ప్రభుత్వం ఇటీవల కొత్తచట్టాలను తీసుకువచ్చిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా భారతీయ న్యాయ సంహిత చట్టంలో 'హిట్ అండ్ రన్' కేసులకు సబంధించి తీసుకొచ్చిన కఠిన నిబంధన ట్రక్కుడ్రైవర్ల ఆగ్రహానికి కారణమయ్యింది. త్వరలో అమల్లోకి రానున్న ఈ చట్టానికి వ్యతిరేకంగా మూడు రోజుల పాటు దేశవ్యాప్త నిరసనకు పిలుపు నిచ్చారు. దీంతో దేశంలోని అనేక నగరాల్లో భారీ ట్రాఫిక్ జామ్‌లు, పెట్రోల్ బంకుల వద్ద క్యూ లైన్లు, హింసాత్మక ఘటనలు, లాఠీఛార్జీలకు దారి తీశాయి. ఈ నేపథ్యంలో డ్రైవర్లను ఆందోళనకు గురిచేస్తోన్న ఈ 'హిట్-అండ్ -రన్' నిబంధనను ఓసారి పరిశీలిస్తే.. భారతీయ న్యాయ సంహిత ప్రకారం 'హిట్ అండ్-రన్. ర్యాష్ డ్రైవింగ్ అనేవి నిర్లక్ష్య పూరిత డ్రైవింగ్ కిందకు వస్తాయి. ఇందుకులోని సెక్షన్ 104లో రెండు నిబంధనలు ఉన్నాయి. నిర్లక్ష్యంగా వాహనం నడిపి వ్యక్తి మరణానికి



కారణమైతే గరిష్ఠంగా ఏడేళ్ల వరకు జైలు శిక్ష ఉంటుంది. దీంతో పాటు జరిమానా కూడా విధించే అవకాశం ఉందని మొదటి నిబంధనలో పేర్కొన్నారు. రెండో నిబంధనలో రోడ్డు ప్రమాదాలకు కారణమైన వాహన డ్రైవర్లు ఘటన గురించి పోలీసులకు లేదా మేజిస్ట్రేట్‌కు సమాచారం ఇవ్వాలి. అలా ఇవ్వకుండా అక్కడ నుంచి పారిపోతే గరిష్ఠంగా పదేళ్ల వరకు జైలు శిక్ష,రూ.7 లక్షల వరకు జరిమానా విధించే అవ కాశం ఉంటుంది.ప్రస్తుతం భారతీయ శిక్షాస్మృతిలో ఇవి సెక్షన్ 304 ఏ కిందకు వస్తాయి. నిర్లక్ష్యంగా వాహనం నడిపి, ప్రమాదంలో ఎవరైనా చనిపోతే ఐపీసీలో గరిష్ఠంగా రెండేళ్ల వరకు మాత్రమే జైలు శిక్ష ఉంది.' హిట్ అండ్ రన్' కేసులో గరిష్ఠంగా పదేళ్ల జైలు శిక్ష, భారీ జరిమానా పైనే ట్రక్కులు, లారీలు, ప్రైవేటు బస్సుడ్రైవర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఒక వేళ జైలు శిక్షపడితే పదేళ్లపాటు కుటుంబాలకు దూరంగా ఉండాల్సి వస్తుందని, తమ కుటుంబాలు రోడ్డున పడతాయిని ఆందోళన చెందుతున్నారు. ఈ నిబంధన వల్ల కొత్తవారు ఈ వృత్తిని చేపట్టేందుకు ముందుకు రారని డ్రైవర్ల సంఘాలు పేర్కొంటున్నాయి. అందుకే శిక్షతో పాటు జరి మానా కూడా తగ్గించాలని డిమాండ్ చేస్తున్నాయి. 'హిట్ అండ్ రన్' నిబంధనకు వ్యతిరేకంగా ట్రక్కుడ్రైవర్లు దేశవ్యాప్తంగా చేపట్టిన నిరసనలు ఉధృతంగా మారుతున్నాయి. పెద్ద సంఖ్యలో ట్రక్కులు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. పలుచోట్ల ఈ ఆందోళనలు హింసాత్మకంగా మారాయి. ఆందోళనకారులు రహదారులను దిగ్బంధించడంతో వాహనాల రాకపోకలు స్తంభించాయి. ఇంధన ట్రక్కులు నిలిచిపోవడంతో చాలా నగరాల్లో పెట్రోల్ బంకులు మూతపడ్డాయి. మిగిలిన బంకుల వద్ద భారీ సంఖ్యలో వాహనదారుల క్యూకట్టిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఇలా దేశవ్యాప్తంగా కొనసాగుతోన్న డ్రైవర్ల ఆందోళన కారణంగా పెట్రోల్, డీజిల్ సరఫరాకు అంతరాయం ఏర్పడటంతో పలు రాష్ట్రాల్లో పెట్రోల్ బంకులు ఖాళీ వుతాయనే ఆందోళన నెలకొంది. ఈ ప్రభావం రోజువారీ ప్రయాణాలు, నిత్యవసర సరుకుల రవాణా,పాఠశాలలపైనా పడనున్నట్లు కన్పిస్తోంది.



## ట్రక్కు డ్రైవర్ల నిరసన.. పెట్రోల్ బంక్‌లకు పోటెత్తిన వాహనదారులు

**న్యూఢిల్లీ, జనవరి 2:** కేంద్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భారత న్యాయ సంహిత చట్టంలో హిట్ అండ్ రన్' కేసులకు సంబంధించి తీసుకొచ్చిన కఠిన నిబంధనకు వ్యతిరేకంగా ట్రక్కు డ్రైవర్లు చేపట్టిన ఆందోళన మంగళవారం కూడా కొనసాగుతోంది. దేశంలోని వివిధ ప్రాంతాల్లో వీరు రాస్తారోకోలు, ర్యాలీలు చేపడుతున్నారు. అయితే డ్రైవర్ల నిరసనతో ఇంధన ట్రక్కులు నిలిచిపోయాయి. దీంతో ఇంధన కొరత ఏర్పడనుందన్న భయంతో పలు రాష్ట్రాల్లో వాహనదారులు పెట్రోల్ బంక్‌లకు పోటెత్తారు. మహారాష్ట్రలోని నాగ్‌పుర్‌లో సోమవారం రాత్రి నుంచి పెట్రోల్ బంక్‌లు కిటకిటలాడుతున్నాయి. హిమాచల్‌ప్రదేశ్, మధ్య ప్రదేశ్, జమ్మూకశ్మీర్, లద్ధఖ్‌లోనూ ఇదే పరిస్థితి కనిపించింది. కొన్ని చోట్ల అయితే బంకుల వద్ద వందల మీటర్ల వరకు వాహనాలు బారులుతీరాయి.

# కొత్తప్రపంచాన్ని సృష్టిస్తున్న యువత నైపుణ్యం

### భారతీదాసన్ వర్సిటీ స్నాతకోత్సవంలో ప్రధాని మోడీ

**తిరుచ్చిరాపల్లి,జనవరి 2:** భారతీయ యువత తమ నైపుణ్యాలతో కొత్తప్రపంచాన్ని సృష్టిస్తోందని ప్రధానిమోడీ అన్నారు. చంద్రయాన్ వంటి ప్రయోగాలతో మన శాస్త్రవేత్తలు భారత్ సత్తాను ప్రపంచానికి చాటారని ప్రశంసించారు. భారతీదాసన్ విశ్వవిద్యాలయం స్నాతకోత్సవంలో మోడీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. యువత ధైర్యవంతమైన సరికొత్త ప్రపంచాన్ని సృష్టించాలనే నినాదంతో భారతీదాస్ విశ్వవిద్యాలయాన్ని స్థాపించారు. ప్రస్తుతం దేశ యువత అదేపనిలో నిమ్నగం అయి ఉందని యువత అంటేనేశక్తికి నిదర్శనమని, నైపుణ్యంతో వేగంగాపనిచేయడం వారికున్న సామర్థ్యానికి నిదర్శనమన్నారు. దేశాభివృద్ధిని ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లేందుకు యువతకు ఇది మంచి సమయం అన్నారు. మారుతున్న ప్రపంచానికి అనుగుణంగా నైపుణ్యాలను పెంచు



కుంటూ కొత్త అంశాలను ఆకళింపుచేసుకుంటూ ముందుకు సాగాలని యువతకు మోడీ సూచించారు. 2014లో భారత్ నాలుగువేల ఆవిష్కరణలకు పేటెంట్లు పొందితే ప్రస్తుతం ఆ సంఖ్య 50వేలకు చేరిందని ప్రధాని తెలిపారు. చంద్రయాన్ వంటిప్రయోగాలతో భారత శాస్త్రవేత్తలు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందారని, మును పెన్నడూ లేనివిధంగా శాస్త్రవేత్తలు భారత ప్రతిభను ప్రపంచానికి చాటిచెపుతున్నారని ప్రశంసించారు. భారతీయ కళాకారులు సంగీతకారులు ఎన్నో ప్రతిష్టాత్మక అంతర్జాతీయ అవార్డులను గెలుచుకున్నారని తెలిపారు. ఆ తర్వాత ప్రధాని మోడీ తిరుచ్చిరాపల్లిలో 20,140 కోట్ల విలువైన అభివృద్ధిపనులకు శంకుస్థాపన చేసారు. గత పదేళ్లలో విమానాశ్రయాలు, జాతీయరహదారుల సంఖ్యను రెట్టింపుచేసినట్లు ప్రధాని పేర్కొన్నారు.

### 2 లక్షల మంది మహిళలతో భారీ సభ ప్రసంగించనున్న ప్రధాని మోడీ

**తిరువనంతపురం,జనవరి 2:** రానున్న లోక్‌సభ ఎన్నికల సమరానికి ప్రధాని మోడీ సన్నద్ధమవుతున్నారు.బుధవారం ఆయన కేరళలోని త్రిసూర్‌లో మహిళలనుద్దేశించి ఏర్పాటు చేసిన భారీ బహిరంగసభలో ప్రసంగించనున్నారు. ఈ కార్యక్ర మానికి 2 లక్షల మంది వనితలు హాజరవుతారని అంచనా. ఈ కార్యక్రమంలో పార్లమెంటులో ప్రవేశపెట్టిన మహిళా రిజర్వేషన్ బిల్లు,మహిళా సంక్షేమం కోసం చేపడుతున్న పథకాలను ప్రధాని వివరించనున్నారు. బేజీపీ రాష్ట్రశాఖ తెక్కిం కాడు మైదానంలో అన్ని ఏర్పాట్లు పూర్తిచేసింది. అంగన్‌వాడీ టీచర్లు, ఆశావర్కర్లు, పారిశ్రామి కవేత్తలు, కళాకారులు, సామాజిక సాంస్కృతిక కార్యక్రమాలతోపాటు వివిధ రంగాల మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని బీజేపీ నేతలు చెప్పారు. కేరళలో వచ్చే ఎన్నికల్లో సత్తా చాటాలని బీజేపీ ప్రయత్నిస్తోంది. లోక్‌సభ ఎన్నికలకు ముందు మరికొంతమంది జాతీయ నేతలు కేరళలో పర్యటించి ప్రజలతో మమేకమవుతారని బీజేపీ రాష్ట్ర నాయకత్వం ఇటీవల తెలిపింది. మోడీ త్రిసూర్ పర్యటన మైలురాయిగా నిలుస్తుం దని ఆ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు సురేంద్రన్ అన్నారు. రాష్ట్రంలో అధికార ఎల్‌డీఎఫ్, ప్రతిపక్ష యుడీఎఫ్ త్వరలో రాజకీయ పతనాన్ని చవిచూస్తాయని సురేంద్రన్ విమర్శించారు.

## విండ్‌ఫాల్ టాక్స్ టన్నుధరలు భారీగా పెంపు

### రూ.1300 నుంచి 2300గా నిర్ణయించిన కేంద్రం

**న్యూఢిల్లీ,జనవరి 2:** కేంద్రప్రభుత్వం ముడి చమురుపై విండ్‌ఫాల్ ట్యాక్స్‌ను మరింత పొడిగించింది. ఇప్పటివరకూ టన్నుక 1300గా ఉన్న ఈ పన్నును ఇకపై టన్ను ఒకింటికీ 2300 రూపాయలుగా నిర్ణయించింది. అదే సమయంలో ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్ అంటే ఎటిఎఫ్‌ను మాత్రం మినహాయించింది. మొత్తం విండ్‌ఫాల్ ట్యాక్స్‌ను తొలగించింది. అలాగే డీజిల్‌పై లీటరుకు 0.5 చొప్పున ఉండే పన్నును తొలగించింది. అలాగే ఎటిఎఫ్‌పై లీటరుకు రూపాయి చొప్పున ఉండే ట్యాక్స్‌ను కూడా తొలగిస్తున్నట్లు కేంద్రం ప్రకటించింది. ముడిచమురు ఉత్పత్తిదారులు గత ఏడాదిజులైలో విండ్‌ఫాల్ ట్యాక్స్ విధించాలని నిర్ణయించారు. దీనివల్ల ఈ పన్ను గ్యాసోలిన్, డీజిల్, ఏవియేషన్ ఫ్యూయల్‌లపై విధించేందుకు వీలవుతుంది.ప్రైవేటు రిఫైనర్లు విదేశాల్లో తమ చమురు విక్రయించుకునేందుకు వీలవుతుంది. దేశీయంగా విక్రయాలకంటే విదేశాల్లో అమ్మకాలు జరిపితే భారీ మార్జిన్లు వస్తున్నాయి. అందుకే ఉత్పత్తిదారులు ఈనిర్ణయం తీసుకున్నారు.దేశీయ వినియోగాన్ని ప్రోత్సహించేందుకు వీలుగా కేంద్రం ఇపుడు విండ్‌ఫాల్ ట్యాక్స్‌ను ముడిచమురుపై పెంచి ఎటిఎఫ్‌పై తొలగించింది. డీజిల్‌పైనా ఈ పన్ను మినహాయింపు నిచ్చింది.



## యుపి సిఎం యోగిపై మహువా ఫైర్

**న్యూఢిల్లీ, జనవరి 2:** తృణమూల్‌కాంగ్రెస్‌పార్టీ నాయకురాలు మహువా మొయిత్రా యుపి ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌పై విమర్శలు ఎక్కుపెట్టారు. యుపిలోని వారణాసిలో ఉన్న ఐఐటి బెనారస్ హిందూ విశ్వవిద్యాలయం విద్యార్థినిపై లైంగిక వేధింపులకు పాల్పడిన దోషులపై ఎందుకు బుల్డోజర్ చర్యలు తీసుకోవడంలేదని మహువా సూటిగా ప్రశ్నించారు. 2013 నవంబరు ఒకటవ తేదీ ఐఐటి బిహెచ్‌యులో ముగ్గురు వ్యక్తులు ఓ విద్యార్థినిపై లైంగిక వేధింపులకు పాల్పడానదరు. ఈ ఘటనలోని నిందితులు బిజెపి పార్టీ ఐటి సెల్‌కు చెందినవారని ప్రతిపక్షాలు మండిపడ్డాయి. వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసాయి. వారిని ఆలస్యంగా అరెస్టుచేయడం వల్ల సాక్ష్యాలను తప్పుదోవ పట్టించే అవకాశం ఉందని దుయ్యబట్టారు.విద్యార్థినిపై లైంగిక వేధింపులకు పాల్పడిన నిందితులపై సీఎం యోగి బుల్డోజర్ చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు? ఈ ఘటన జరిగి రెండునెలలు గడిచిపోయిందని, వారంతా బిజెపి ఐటి సెల్‌కు చెందినవారే అంటూ ఆమె నిందితులు సీఎంయోగితో దిగిన ఫోటోలను ఎక్స్‌లోప్రశ్నించారు. అయితే లైంగిక వేధింపులకేసులో అరెస్టు అయిన ముగ్గురు నిందితులను పార్టీనుంచి బిజెపి బహిష్కరించింది.ఇక నిందితులను కునాల్ పాండే,ఆనంద్‌చౌహాన్, సాక్షం పటేల్‌గా పోలీసులు గుర్తించారు. ఆదివారమే పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని 14 రోజుల జ్యుడిషియల్ కస్టడీకి తరలించారు. కాగా విద్యార్థినిపై లైంగిక వేధింపులకేసులో అరెస్టు అయిన నిందితులు బిజెపి సభ్యులని సమాజ్‌వాది పార్టీ అధ్యక్షుడు అఖిలేష్‌యాదవ్ ఆరోపించారు.

## భద్రతాబలగాలపై దాడిలో విదేశీ కిరాయి సైనికుల హస్తం: సిఎం బీరేన్‌సింగ్



**ఇంఫాల్, జనవరి 2:** మణిపూర్‌లోని మోరేలో భద్రతా బలగాలపై జరిగిన దాడిలో మయన్మార్‌కు చెందిన విదేశీ కిరాయి సైనికుల హస్తం ఉందని అనుమానిస్తున్నట్లు సీఎం బీరెన్ సింగ్ తెలిపారు. మణిపూర్‌లో మరోసారి ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. మయన్మార్ సరిహద్దులోని మోరే నగరంలో భద్రతాబలగాలపై మిలిటెంట్లు మెరుపుదాడికి పాల్పడిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో నలుగురు పోలీసు కమాండోలు, ఒబీఎస్ఎఫ్ జవాను తీవ్రంగా గాయపడ్డారు. ఇంఫాల్‌లో చికిత్స పొందుతున్న బాధితులను మణిపుర్ ముఖ్యమంత్రి ఎన్.బీరెన్ సింగ్ పరామర్శించారు. అనంతర ఆయన మాట్లాడుతూ ఈ దాడిలో మయన్మార్‌కు చెందిన విదేశీ కిరాయి సైనికులు పాల్గొన్నట్లు తెలుస్తోందన్నారు. వారు ఆధునిక ఆయుధాలను వాడినట్లు తెలిపారు. నిందితులను పట్టుకునేందుకు కూబింగ్ ముమ్మరం చేశాం. ఈ మేరకు అదనపు బలగాలను తరలించాం.ఈ దాడిలో మయన్మార్‌కు చెందిన విదేశీ కిరాయి సైనికుల ప్రమేయంపై అనుమానాలు ఉన్నాయి. ఇటువంటి ఉగ్ర కార్యకలాపాలను ఎదుర్కొనేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటాం అని చెప్పారు. మణిపూర్‌లో థౌబాల్ జిల్లాలో పౌరులపై దుండగులు కాల్పులు జరిపిన మరుసటి రోజు భద్రతా దళాలపై మిలిటెంట్లు దాడిచేయడం గమనార్హం. థౌబాల్‌లో నూతన సంవత్సర వేడుకల్లో హింసాత్మక ఘటన చోటు చేసుకుంది. భద్రతా బలగాలను పోలిన దుస్తులు ధరించిన దుండగులు పౌరులపై కాల్పులు జరిపారు. ఈ ఘటనలో నలుగురు ప్రాణాలు కోల్పోయారు. మరో వైపు మోరేలో డిసెంబర్ 30నుంచి భద్రతా బలగాల, మిలిటెంట్ల మధ్య కాల్పుల ఘటన చోటు చేసుకుంటున్నాయి.



## చత్తీస్‌గఢ్ నుంచి అయోధ్యకు సుగంధ భరిత బియ్యం, భారీగా కూరగాయలు

**రాయ్‌పూర్, జనవరి 2:** రాజధాని రాయ్‌పూర్‌లోని రామాలయంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో చత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవసాయి పాల్గొని, ఆలయ ప్రాంగణం నుంచి 300 మెట్రిక్ టన్నుల సుగంధభరిత బియ్యంతో అయోధ్యకు బయలు దేరిన 11 ట్రక్కులకు పచ్చజెండా ఊపారు. ఇదిలా ఉండగా సిఎం విష్ణు దేవ్‌సాయి తన సోషల్ మీడియా ఖాతాలో రాముని దర్శనం కోసం ఆతృతగా ఎదురు చూస్తున్నాం. జనవరి 22న అయోధ్యలో మర్యాద పురుషోత్తముడైన శ్రీరామ చంద్రుని విగ్రహాన్ని ప్రతిష్టించబోతున్నారు. రాష్ట్రంలోని రైతులు వారి పొలాల్లో పండించిన 100 టన్నుల కూరగాయలను అయోధ్యకు పంపాలని నిర్ణయించుకున్నారు. శ్రీరాముడు ప్రతి వ్యక్తి హృదయంలో ఉన్నాడు. ఈ మహత్కార్యంలో భాగస్వాములవుతున్న రాష్ట్రంలోని రైతులు అభినందనీయులు అని పేర్కొన్నారు. కాగా చత్తీస్‌గఢ్ రైస్‌మిల్లర్లు అయోధ్యకు సుగంధభరిత బియ్యం పంపినందుకు సిఎం వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## విపక్ష ఎంపిల సస్పెన్షన్‌పై వచ్చేవారం హక్కుల కమిటీ విచారణ

**న్యూఢిల్లీ, జనవరి 2:** లోక్‌సభలో ముగ్గురు ఎంపిల సస్పెన్షన్‌పై చర్చించేందుకు సభాహక్కుల కమిటీ వచ్చేవారం సమావేశం అవుతోంది. పార్లమెంటు శీతాకాలసమావేశాల్లో ముగ్గురు కాంగ్రెస్ ఎంపిలు అనుచితంగా ప్రవర్తించారని వారిని సస్పెండ్‌చేసిన సంగతి తెలిసిందే. బిజెపి సభ్యుడు సునీల్‌కుమార్‌సింగ్ అధ్యక్షతన ఈనెల 12వ తేదీ జరిగే సమావేశంలో కాంగ్రెస్‌సభ్యులు కె.జయకుమార్, అద్బుల్ ఖాలిక్, విజయకుమార్ విజయ్‌వసంత్‌ల మౌఖిక వాంగ్మూలం తీసుకుంటారని తేలింది. గతనెల 18వ తేదీ సభలో అనుచితంగా వ్యవహరించి నైతిక నియమావళిని ఉల్లంగించారని ముగ్గురినీ సస్పెండ్‌చేసిన సంగతి తెలిసిందే. పార్లమెంటు శీతాకాల సమావేశంల్లో మొత్తం 100 మంది విపక్ష సభ్యులను సస్పెండ్‌చేసిన సంగతి తెలిసిందే. సస్పెండ్ అయిన ముగ్గురుఎంపిలు సింగ్, ఖాలిక్, విజయకుమార్‌ల సస్పెన్షన్ విషయం ప్రిసైడింగ్ అధికారి నిర్ణయం ప్రకారం హక్కుల కమిటీకి నివేదించారు. కమిటీ నివేదిక ఇచ్చేంతవరకూ వారి సస్పెన్షన్ కొనసాగుతుంది. రాజ్యసభలో కూడా 46 మంది విపక్ష ఎంపిలను శీతాకాల సమావేశంలో సస్పెండ్ చేసారు. వారిలో 11మంది సభ్యుల సస్పెన్షన్‌ను రాజ్యసభ హక్కుల కమిటీకి నివేదించారు.

## రైలు ప్రమాదాల నివారణ చర్యలపై వివరాలు ఇవ్వండి: సుప్రీం

**న్యూఢిల్లీ, జనవరి 2:** ఆటోమేటిక్ ట్రైన్ ప్రొటెక్షన్ సిస్టమ్ 'కవచ్'తోపాటు రైల్వే ప్రమాదాల నివారణ తీసుకుంటున్న భద్రతా చర్యల గురించి తెలియజేయాలని భారత సర్వోన్నత న్యాయస్థానం ప్రభుత్వాన్ని ఆదేశించింది. రైల్వేలో ప్రమాదాలు నివారించడానికి 'రైల్వే ప్రమాదాల రక్షణ'చర్యలు అమలు చేసేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని కొరుతూ దాఖలైన పిటిషన్ విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ఈ వివరాలను కోరింది. ఒడిశాలోని బాలేశ్వర్‌లో గతేడాది జూన్ లో జరిగిన ఘోర రైలు ప్రమాదంలో దాదాపు 290మంది ప్రాణాలు కోల్పోయారు.

ఈ నేపథ్యంలో రైల్వే తీసుకుం టున్న భద్రతా చర్యలు వెల్లడించాలని సుప్రీం కోర్టులో ఓ పిటిషన్ దాఖలు చేశారు. గత మూడు దశాబ్దాల్లో రైళ్ల ఢీకొట్టడంవల్ల జరిగిన అనేక ప్రమాదాలను న్యాయస్థానం దృష్టికి పిటిషన్ దారుడు తీసుకెళ్లారు. భద్రతా చర్యలను బలోపే తం చేయడంలో భారతీయ రైల్వే తాత్సారం చేస్తోందన్నారు. పిటిషన్ వాదనలు విన్న సుప్రీం ధర్మాసనం ప్రస్తుతం అమలు చేస్తున్న భద్రతా చర్యలపై వివరాలు తెలియజేయాలని కేంద్రప్రభుత్వాన్ని ఆదేశించింది. ఒకవేళ దేశవ్యా ప్తంగా కవచ్ అందుబాటులో ఉంచాలంటే ఆర్థిక ప్రభావం ఏమేరకు ఉంటుందనే విషయం కసరత్తు చేశారా? అని ప్రశ్నించింది.

భారతీయ రైల్వే ప్రమాదాల నివారణకు రైల్వే ప్రమాదాల రక్షణ'అమలు చేసేలా ప్రభుత్వానికి నిర్దిష్ట ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ విశాల్ తివారీ అనే వ్యక్తి సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిని జస్టిస్ సూర్యకాంత్,జస్టిస్ కేవీ విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం విచారించింది.

రక్షణ చర్యల గురించి తెలియజేయాలని అటార్నీ జనరల్‌ను ఆదేశించింది. పిటిషన్ విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది.



# అందరికీ సంతృప్తికరంగా వైకుంఠద్వార దర్శనం :టిటిడి ఇఒ ధర్మారెడ్డి

**తిరుమల,జనవరి 2ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలోపల మోక్షమార్గం వైకుంఠద్వారాన్ని పదిరోజులపాటు 6.47 లక్షల మంది భక్తులకు సంతృప్తికరంగా దర్శనం చేయించినట్లు టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి తెలిపారు. రాజ్యాంగహోదాలోని ప్రముఖులతోపాటు వివిఐపి, సామాన్యభక్తులకు చిన్నపాటి అసౌకర్యం కలగకుండా వారికి నిర్దేశించిన సమయంలో ప్రశాంతంగా...తక్కువ సమయంలో వెంకన్న వైకుంఠద్వార దర్శనం కల్పించామన్నారు. డిసెంబర్ 23వతేదీ నుండి జనవరి 1వరకు పదిరోజులపాటు బ్రేక్ దర్శనాలకు సంబంధించి 19,255 టిక్కెట్లు జారీచేయగా 18,578మంది భక్తులు హాజరయ్యారన్నారు. దాతలకు బ్రేక్ దర్శనాలకు సంబంధించి ఆన్‌లైన్‌లో 6,858టిక్కెట్లు బుక్ చేసుకున్నారని 6,388మంది దర్శనానికి వచ్చారన్నారు. శ్రీవాణి దాతలకు 20వేల ఎస్‌ఇడి టిక్కెట్లు జారీచేయగా 19,083మంది దర్శనం చేసుకున్నారన్నారు. 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనాలకు సంబంధించి 2.25లక్షలటిక్కెట్లు ఆన్‌లైన్‌లో బుక్‌చేసుకున్న భక్తుల్లో 1,97,524 మంది భక్తులు తిరుమలకు వచ్చి వైకుంఠద్వారంలో స్వామివారిని దర్శించుకున్నారు. సర్వదర్శనం టైమ్‌స్లాట్ టోకెన్లు 4.23లక్షలు మంజూరుచేశారు. 3,24,102మంది హాజరయ్యారు. 90,850మంది సామాన్యభక్తులు పదిరోజులపాటు తిరుపతిలో ఉండలేక దర్శనానికి రాలేకపోయారనేది టిటిడి వర్గాల అంచనా. పదిరోజులపాటు వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి తిరుమల తిరుపతి దేవస్థానం కల్పించిన సౌకర్యాలు, ఆదాయం, భక్తుల దర్శనం వివరాలను మంగళవారం ఉదయం తిరుమల అన్నమయ్యభవనంలో తిరుమల శ్రీవారి ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, వివిఎస్‌ఒ నందకిశోర్, క్యాటరింగ్ ప్రత్యేకాధికారి జిఎల్ఎన్ శాస్త్రితో కలిసి ఇఒ ధర్మారెడ్డి మీడియాప్రతినిధులకు వెల్లడించారు. పదిరోజులు తిరుమలకు వచ్చి వెంకటేశ్వరస్వామిని దర్శించుకుని మొక్కుబడుల రూపంలో హుండీ కానుకల ఆదాయం 40.20 కోట్లు చేకూరాయి. 17.81 లక్షల మంది అన్నప్రసాదాలు స్వీకరించారని, 35.60 లక్షల మంది లడ్డూ ప్రసాదాలు కొనుగోలు చేసుకున్నారు.2.14 లక్షల మంది భక్తులు తలనీలాలు సమర్పించినట్లు గణాంకాల రూపంలో ఇఒ తెలిపారు. పురాతన కట్టడాలను పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందని, అదే సమయంలో భక్తులకు అసౌకర్యం కలగకుండా చూడాల్సిన బాధ్యత ఉందని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి తెలిపారు. తిరుమలలో అలిపిరి పాదాల మండపం వద్ద ఉన్న రాతిమండపం కూలిపోయే స్థితికి చేరుకుందని,దీని పునర్నిర్మాణానికి సంబంధించి భారత పురావస్తు శాఖకు పలుమార్లు లేఖలు రాసినా స్పందనలేదని చెప్పారు. మంటపం పునఃనిర్మాణంపై టిటిడిపై రాజకీయాలు చేయడం బాధాకరమన్నారు. నందలూరులోని శ్రీ సౌమ్యనాథస్వామివారి ఆలయ గోడకూలిందని,దీనికి సంబంధించి పురావస్తు శాఖకు లేఖలు రాసినా స్పందించడం లేదని చెప్పారు. రాతిమండపాలు,ఆలయాల పునర్నిర్మాణానికి సంబంధించి టిటిడి ప్రత్యేకంగా ఆలయ నిర్మాణ విభాగం ఉందని, ఇక్కడ నిపుణులైన స్థపతులు ఉన్నారని వివరించారు. ఎస్వీ శిల్పకళాశాల ఆధ్వర్యంలో ఎంతోమంది నిపుణులు తయారవుతున్నారని పేర్కొంటూ విగ్రహాల తయారీతోపాటు, చక్కగా ఆలయాలు నిర్మించ గలరని ఇఒ వివరించారు. ఇటీవల జమ్ముకాశ్మీర్, వైజాగ్,హైదరాబాద్, ఒడిశా, కన్యాకుమారి, సీతంపేట, రంపచోడవరం ప్రాంతాల్లో అత్యంత సుందరంగా రాతి కట్టడంతో ఆలయాలు నిర్మించామని పేర్కొన్నారు. అలిపిరి నడక మార్గంలో ఏర్పాటుచేసిన ట్రాప్ కెమెరాల ద్వారా చిరుత, ఎలుగుబంటి సంచారాన్ని గుర్తించినప్పుడు వెంటనే భక్తులను అప్రమత్తం చేసి తగిన చర్యలు తీసుకుంటున్నామని ఇఒ ధర్మారెడ్డి వివరించారు. భక్తుల భద్రత దృష్ట్యా రాష్ట్ర అటవీశాఖకు 35 కోట్లు రూపాయలు అందించామని, దీంతో అత్యాధునిక ట్రాప్ కెమెరాలు కొనుగోలుతోపాటు ఇతర చర్యలు చేపడతారని చెప్పారు.

# ప్రధాన మంత్రి జన్ మన్ కార్యక్రమంపై కేబినెట్ కార్యదర్శి రాజీవ్ గౌబ సమావేశం

**విజయవాడ, జనవరి2, ప్రభాతవార్త ప్రతినిధి:** దేశ వ్యాప్తంగా ఆదివాసీ, మారుమూల గిరిజన ప్రాంతాల ప్రజల సంక్షేమం కోసం త్వరలో అమలు చేయనున్న ప్రధాన మంత్రి జాన్ జాతి ఆదివాసి న్యాయం మహా అభియాన్ పథకం (పిఎమ్ జేఎమ్ఏఎన్‌యుఏఎన్) అమలు చేస్తున్నారు. ఈ కార్యక్రమ అమలుపై మంగళవారం ఢిల్లీ నుండి కేబినేట్ కార్యదర్శి రాజీవ్ గౌబ వివిధ రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులతో వీడియో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా గిరిజన,ఆదివాసీల ప్రయోజనానికి ఉద్దేశించిన ఈ పథకాన్ని విజయవంతంగా అమలు చేయాలని కోరారు.కార్యక్రమానికి సంబంధించి ఆయన రాష్ట్రాలకు దిశానిర్దేశం చేశారు.వివిధ రాష్ట్రాలతో పాటుగా ఏపీలో ఈ పథకం అమలుకు సంబంధించి పలు సూచనలు చేసారు.అమలు ఏర్పాట్లు వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ వీడియో సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా కెఎస్ జవహర్ రెడ్డి, ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు కె విజయానంద్, బి రాజశేఖర్, యం.టి.కృష్ణబాబు, గోపాల కృష్ణ ద్వివేది, ముఖ్య కార్యదర్శులు ప్రవీణ్ ప్రకాశ్, జి జయలక్ష్మి, గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి కాంతిలాల్ దండే, పాఠశాల విద్యాశాఖ కమిషనర్ సురేష్ కుమార్, డైరెక్టర్ ట్రైబల్ వెల్ఫేర్ డైరెక్టర్ జె మురళి తదితర అధికారులు పాల్గొన్నారు.



ధ్వజస్తంభం వద్ద మాట్లాడుతున్న బొజ్జల సుధీర్‌రెడ్డి

# సంప్రదాయాలకు తిలోదకాలు ఇష్టారీతిన నిర్ణయాలు

## శ్రీకాళహస్తీశ్వరాలయం వైఎస్సార్సీపీ రాజ్యమా?

**టిడిపి నేత బొజ్జల సుధీర్‌రెడ్డి**

**శ్రీకాళహస్తి,జనవరి 2 ప్రభాతవార్త** పవిత్రమైన శ్రీకాళహస్తీశ్వరాలయాన్ని అధికార పార్టీ నాయకులు ఇష్టం వచ్చినట్లు వాడుకుంటూ సంప్రదాయాలకు తిలోదకాలిస్తున్నారని ఇష్టారీతిన నిర్ణయాలు తీసుకుంటూ గందరగోళం సృష్టిస్తున్నారని మంగళవారం శ్రీకాళహస్తి తెలుగుదేశం నాయకుడు బొజ్జల సుధీర్‌రెడ్డి ధ్వజమెత్తారు. కాగా ఈ సంఘటనలపై సమగ్ర విచారణ జరపాలని అధికార బలం ఉందని ధీమాతో శాసనసభ్యుడు బియ్యపు మధుసూదనరెడ్డి ఆలయంలో చేస్తున్న పాపాలను ఖండిస్తున్నామని జాతీయ తెలుగుదేశం కార్యదర్శి నారాలోకేష్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో మృత్యుంజయస్వామి ఆలయానికి పక్కనే ఉన్న ఒకదాని తొలగించటాన్ని తెలుగుదేశం ఖండించింది. వివరాలు ఇలా ఉన్నాయి. శ్రీకాళహస్తీశ్వరాలయంలో మృత్యుంజయస్వామి ఆలయం పక్కన పురాతన కాలం నాటి నుంచి ఓ గది ఉంది.దానిని స్టోర్స్‌గా ఉపయోగిస్తున్నారు.అయితే ఈ గదిని తొలగించటాన్ని తెలుగుదేశం తప్పు పట్టింది.

**ఆశీర్వచనాల కోసం సంప్రదాయాలకు తిలోదకాలివ్వాలా?**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే అతిథులకు ఆశీర్వచనాల కోసం పురాతన కాలం నాటి కట్టడాలను కూల్చి వేయడం సబబా? అని తెలుగుదేశం నాయకుడు బొజ్జల సుధీర్‌రెడ్డి ప్రశ్నించారు. మంగళవారం ఆయన ఆలయంలోని మృత్యుంజయుని ఆలయం పక్కన గల ఓ గదిని కూల్చివేయటం పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. 11 ఎకరాల ఆలయం విస్తీర్ణంలో ఇక్కడే కొట్టాలా? అని ప్రశ్నించారు.ఇలాంటి చర్యలు హిందువుల మనోభావాలను దెబ్బతీయటమే అవుతుందని ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి చర్చిల మీద ప్రేమను తాము తప్పు పట్టటం లేదని కాని హిందువుల మనోభావాలను వారి ఆచారాలకు తిలోదకాలివ్వడాని ధ్వజమెత్తారు.పంచభూత లింగాల్లో వాయు లింగేశ్వరుడు న్యాయముఖుడై వెలసిన దివ్యక్షేత్రంలో రాజుల కాలంలో నిర్మించిన కట్టడాన్ని తొలగించటం సబబా? అని ప్రశ్నించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఆగమశాస్త్ర నియమాలకు విరుద్ధంగా అధికారులు నిర్ణయాలు తీసుకోవటం దారుణమన్నారు. అలా నిర్ణయం తీసుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని సుధీర్‌రెడ్డి డిమాండ్ చేసారు.ఆలయంలో గత నాలుగుసంవత్సరాలుగా అక్రమాలకు అంతేలేకుండా ఎక్కించారు.అర్హత లేని వారికి అధికారం కట్టబెట్టి తమ పక్షం గడుపుకోనేటుకు శాసనసభ్యుడు పూనుకోవటం దారుణమన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని వివరించారు. నిర్మాణాల పేరుతో శివయ్య సొమ్మును స్వాహా చేస్తున్నారని ధ్వజమెత్తారు.రాష్ట్రంలో శ్రీకాళహస్తీశ్వరాలయంలో పని చేయటానికి రెండెక్కువ రెగ్యులర్ అధికారి లేదా? అని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు కంఠా ఉదయ్ కుమార్, కామేష్‌యాదవ్,అశ్వద్ధామ, నెమళ్ళూరు బుజ్జి, సుబ్బయ్య, ధశరధాచార్య, వక్రాల ఉష పాల్గొన్నారు. ఆలయాన్ని పాపాలకు నిలయంగా మార్చిన నాయకులు: నారాలోకేష్ శ్రీకాళహస్తీశ్వరాలయాన్ని పాపాలకు నిలయంగా మార్చారని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారాలోకేష్ ఓ ప్రకటనలో ధ్వజమెత్తారు. తాము తెలిసి తెలియక చేసిన పాపాలు పోవాలని, సన్మార్గంలో నడిచేలా దీవించాలని భక్తులు శ్రీకాళహస్తీశ్వరుని వేడుకుంటారని పేర్కొన్నారు. అధికారం తలకెక్కిన స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూదనరెడ్డి శ్రీకాళ హస్తీశ్వరాలయంలోనే పాపాలకు పాల్పడుతున్నారని స్వామి అమ్మవార్లకే అపచారం తలపెడుతున్నారని ధ్వజమెత్తారు. పురాతన ఆలయం చారిత్రక కట్టడాలను కూల్చుతూనే పునఃకోటం దారుణమన్నారు. పురావస్తు దేవాదాయశాఖ నిబంధనలు పట్టించుకోకుండా వివిఐపి ఆశీర్వాదాల కోసం శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో సంప్రదాయాలకు తిలోదకాలివ్వటం దారుణమన్నారు. ఈ చర్యలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని నారాలోకేష్ డిమాండ్ చేసారు. అయితే ఈ కట్టడాలు పురాతనమైనవి కాదని ఇటుకరాయి కట్టడమని, రాష్ట్ర దేవాదాయశాఖ స్థపతి సూచనమేరకే నిర్ణయం తీసుకున్నట్లు మంగళవారం ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు వివరణ ఇచ్చారు.



జాతీయ స్థాయి టెన్నిస్‌టోర్నమెంట్‌కు సిద్ధమౌతున్న విక్రమ్ కోర్టు

# నేటి నుంచి శ్రీకాళహస్తిలో జాతీయస్థాయి టెన్నిస్ పోటీలు సిద్ధమౌతున్న విక్రమ్ టెన్నిస్ అకాడమీ కోర్టు

**శ్రీకాళహస్తి,జనవరి 2 ప్రభాతవార్త** తిరుపతిజిల్లా శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో నేటి నుంచి జాతీయ స్థాయి టెన్నిస్ పోటీలకు విక్రమ్ ఆడిటోరియం సిద్ధమౌతుంది.క్రీడలు, క్రీడాకారులకు నిలయమైన శ్రీకాళహస్తిలో నాటి రాజులు ఏర్పాటు చేసిన రిపబ్లిక్ క్లబ్ సుమారు 35 సంవత్సరాల పాటు జాతీయ అంతర్జాతీయస్థాయిలో టెన్నిస్ పోటీలను నిర్వహించారు. నందన్‌బాల్ సోదరులు ఇక్కడ పోటీల్లో పాల్గొన్నారు. అలాంటి చరిత్ర కల్గిన పుణ్యక్షేత్రంలో టెన్నిస్ క్రీడల్లో ప్రవేశం, ఉత్సాహం ఉన్న డాక్టర్ చంద్రశేఖర్ విక్రమ్ టెన్నిస్ క్లబ్‌ను స్థాపించారు. కొన్ని సంవత్సరాలు రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహించిన ఆయన గత ఏడాది జాతీయ స్థాయి పోటీలకు శ్రీకారం చుట్టారు.ఈ ఏడాది అంతర్జాతీయస్థాయిలో పోటీలు నిర్వహించుటకు రంగం సిద్ధం చేస్తున్నారు. ఈ మేరకు విక్రమ్ టెన్నిస్ కోర్టును సిద్ధం చేస్తున్నారు.బుధవారం మధ్యాహ్నం పోటీలను స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ పోటీల ప్రారంభానికి తెలుగుదేశం నాయకుడు బొజ్జల సుదీర్‌రెడ్డి,శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, బిజెపి నాయకుడు కోలా ఆనంద్‌కుమార్, మాజీ శాసనసభ్యులు ఎస్‌సివి నాయుడు, సత్రవాడ మునిరామయ్య ఇతర నాయకులను ఆహ్వానించారు.

**300 మంది క్రీడాకారులకు ఆహ్వానం:** శ్రీకాళహస్తి విక్రమ్ టెన్నిస్ క్లబ్ బుధవారం నుంచి ప్రారంభించనున్న జాతీయ స్థాయి సీనియర్ల టెన్నిస్ టోర్నమెంట్‌కు సుమారు 300 మంది క్రీడాకారులు హాజరు కావచ్చునని ఏర్పాట్లు చేస్తున్నారు. మంగళవారం సాయంత్రానికి ఏర్పాట్లు పూర్తి చేసి ముస్తాబు చేసారు. ఈ నెల 3 నుంచి 9 వరకు ఏడు రోజుల పాటు నిర్వహించే పోటీలకు ఆరు కోర్టులను సిద్ధం చేసారు. అవసరమైతే రేయింబవళ్ళు నిర్వహించుటకు లైటింగ్‌కూడా సిద్ధం చేసారు.ఈ పోటీల్లో 35+,45+,65+,70+,75+ల వయస్సు కల్గిన వారికి పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహాకులు వివరించారు.పోటీల్లో పాల్గొని గెలిచిన వారికి రూ.5లక్షల విలువ కల్గిన బహుమతులు అందించబడుతుందని రన్నర్స్ కూడా షీల్డ్‌లు ఇవ్వబడుతుందన్నారు. అలాగే పాల్గొన్న వారికి ధృవీకరణ పత్రాలను అందిస్తామన్నారు.ఇక పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు బస వసతితో పాటు భోజన వసతులు ఏర్పాటు చేసినట్లు నిర్వాహాకులు వివరించారు.ఈ మేరకు మంగళవారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నిర్వాహాకులు డాక్టర్ చంద్రశేఖర్, డివి వేణుగోపాల్,మన్మధరావు, ధనంజయులు డాక్టర్ చైతన్య, చంద్రశేఖర్,చంద్రరాజు పాల్గొన్నారు.

# సుబ్రమణ్యస్వామికి విశేష అలంకరణ



**శ్రీకాళహస్తి,జనవరి 2 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో అధ్యాత్మిక చింతన వెల్లి విరుస్తుంది.ధార్మిక దివ్యక్షేత్రంలో ప్రతి రోజూ ధార్మిక కార్యక్రమాలతో తులతూగుతుంది.స్థానిక భక్తులే కాకుండా దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు కూడా ఆధ్యాత్మిక చింతతనలో తన్మయత్వం పొందుతున్నారు.మంగళవారం సుబ్రమణ్యం స్వామి ఆలయాలు కిట కిటలాడాయి.అయితే భక్తుల తాకిడిని బట్టి ఆలయాధికారులు భక్తులు ఏ ఆలయం వద్ద అధికంగా ఉంటున్నారో అక్కడ సదుపాయాలు కల్పిస్తున్నారు. ఆలయంలో చెంగల్వరాయస్వామి ఆలయం వద్ద విశేష పూజలతో పాటు అలంకారాలు నిర్వహించారు.హారతి ఇవ్వటానికి ప్రత్యేక అర్చకుని ఏర్పాటు చేసారు. పట్టణానికి ఓ వైపు దుర్గంబా కొండ మరో వైపు సుబ్రమణ్యం స్వామి ఆలయం కుమారస్వామి తిప్పగా వెలసి భక్తుల కొంగుబంగారంగా విరాలజిల్లుతుంది.మంగళవారం పట్టణంలోని సుబ్రమణ్యం స్వామి ఆలయాలు భక్తులతో కిట కిట లాడుతున్నాయి.ఈ నేపధ్యంలో శ్రీకాళహస్తి పట్టణంలోని తేరువీధిలో వెలసిన షణ్ముఖ స్వామి ఆలయం అలాగే శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న కుమారస్వామి కొండపై వెలసిన సుబ్రమణ్యం స్వామి ఆలయం,శ్రీకాళహస్తీశ్వరాలయంలో రంగుల గోపురం పక్కన వెలసిన స్వామి,ఆలయంలోని చెంగల్వరాయస్వామి ఆలయంలో విశేషాభిషేకాలు నిర్వహించారు. ముఖ్యంగా తేరువీధిలో వెలసిన' షణ్ముఖ స్వామి' ఆలయంలో స్వామికి షోడషాభిషేకాలు నిర్వహించారు. వందలాది లీటర్ల పాలు, పెరుగు,తేనే,విభూది,గంధం, కుంకుమ, పసుపు,సకల సుగంధ ద్రవ్యాలతో పూజలు అభిషేకాలు నిర్వహించారు.చూపరులను ఇట్టు ఆకట్టుకునే రీతిలో అర్చకులు ప్రసాద్,మురళిలు తీర్చి దిద్దుతున్నారు. శ్రీకాళహస్తి పట్టణంలోనూ, ఆలయంలో పలు సుబ్రమణ్యం స్వామి ఆలయాలున్నాయి. అయితే తేరువీధిలో ఆలయప్రధానార్చకులు స్వర్గీయ బాబు గురుకుల్స్‌కు చెందిన ఆలయం షణ్ముఖ స్వామి ఆలయం. ఇక్కడ సుబ్రమణ్యం స్వామి ఆరుముఖాలతో వెలసి దర్శనమిస్తున్నారు.ఈ ఆలయం పట్టణ నడిబొడ్డులో ఉండటంతో ఇక్కడకు పట్టణ నలు మూలల నుంచి భక్తులు తండోపతండాలుగా కదలి వస్తున్నారు. భక్తులు ప్రతి ఒక్కరు పాలను, పెరుగును అందిస్తున్నారు. వాటితో అభిషేకాలు నిర్వహిస్తున్నారు.ఇక ఇక్కడ స్వాములు నిర్వహిస్తున్న అలంకారాలు ఇట్టే ఆకట్టుకుంటున్నాయి.ఇక భక్తులు వచ్చిన వారికి దాన ధర్మాలు చేస్తున్నారు. ఇక్కడ వెలసిన వినాయకుడు మహిమాన్వితుడని చెబుతారు. ఉదయం సూర్యోదయం నుంచి రాత్రి 9గంటల వరకు ఈ ఆలయంలో విశేష పూజలు, అలంకారాలు నిర్వహిస్తున్నారు.కాగా ఆలయంలోని రంగుల గోపురం పక్కనే వల్లిదేవసేన సమేత సుబ్రమణ్యం వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు. ముఖ్యంగా ఇక్కడి ఆలయాల్లో కణితలు వచ్చిన వారు స్వామికి బెల్లం ముద్దలను నైవేద్యంగా పెట్టి పట్టణ నడిబొడ్డులోని నారద పుష్కరణిలో వేస్తున్నారు. కొన్ని వారాలకు వారికి నయం అవుతుందనే నమ్మకం ఉంది.

# నేడు రాష్ట్రస్థాయి పంచాయతీరాజ్ సదస్సు

## - ముఖ్యఅతిథిగా చంద్రబాబునాయుడు

**అమరావతి, జనవరి 2, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రస్థాయి పంచాయతీరాజ్ సదస్సును ఈనెల 3వ తేదీన (బుధవారం) మంగళగిరిలోని సికె కన్వెన్షన్‌లోమధ్యాహ్నం 2 గంటలకు జరుగుతుందని రాష్ట్రంలోని అన్ని పార్టీలకు చెందిన సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, కౌన్సిలర్లు, కార్పొరేటర్లు పాల్గొనాల్సిందిగా ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర అధ్యక్షుడు వైవిబి రాజేంద్రప్రసాద్, సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వానపల్లి లక్ష్మీ ముత్యాలరావు పిలుపునిచ్చారు.ఆంధ్రప్రదేశ్ సర్పంచ్‌ల సంఘం, ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్‌ల ఆధ్వరనయంలో జరిగే పంచాయతీరాజ్ సదస్సుకు ముఖ్యఅతిథిగా మాజీ సిఎం చంద్రబాబునాయుడు హాజరుకానున్నారని తెలిపారు. ప్రభుత్వం సర్పంచ్‌ల నిధులు, అధికారాలను దొంగించి 3కోట్ల 50లక్షల గ్రామీణ ప్రజలకు అన్యాయం చేస్తోందని పేర్కొన్నారు. అందుకే రాజకీయాలకు అతీతంగా సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, కౌన్సిలర్లు, కార్పొరేటర్లు ఐక్యమై 16 డిమాండ్ల సాధన కోసం భవిష్యత్ ఉద్యమ కార్యాచరణను ఈ రాష్ట్ర సదస్సులో రూపొందించటం జరుగుతుందని తెలిపారు.. ఈ సమావేశానికి రాష్ట్రంలోని 12,918 నరగామాల నుంచి రాజకీయాలకు అతీతంగా ప్రస్తుత, మాజీ సర్పంచ్‌లను, ఎంపిటిసిలను, జడ్పీటిసీలను, ఎంపిపిలను , జిల్లా పరిషత్ చైర్మన్‌లను, పట్టణాల్లో ప్రాతినిధ్యం వహిస్తున్న కౌన్సిలర్లను, కార్పొరేటర్లను ఆహ్వానించాలని రాష్ట్ర కమిటీ నిర్ణయించటమైందని పేర్కొన్నారు.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావటానికి రాష్ట్ర పంచాయతీరాజ్ సదస్సుకు ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడును రాష్ట్రకమిటీ ఆహ్వా నించటం జరిగిందని, వారు అంగీకరించి సదస్సు లో పాల్గొని మద్దతును ప్రకటిస్తామని చెప్పా రన్నారు. ఈ సదస్సును జయప్రదం చేసి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకొచ్చి మన హక్కులను సాధించుకోవటంలో భాగస్వాములు కావాలని కోరుతున్నామని ఎపి పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్రప్రధాన కార్యదర్శి బిర్రు ప్రతాప్‌రెడ్డి, ఎపి సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పగడాల రమేష్ కోరారు.



ర్యాంకింగ్ కోఆర్డినేటర్ డాక్టర్ రవిని సన్మానిస్తున్న విసి ప్రొఫెసర్ రాజశేఖర్

# ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయానికి అంతర్జాతీయ ర్యాంక్

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, జనవరి 2,ప్రభాతవార్త :** యూనివర్సిటీ ఆఫ్ ఇండోనేషియా ఆధ్వర్యంలో ప్రకటించిన యూఐ గ్రీన్ మెట్రిక్ వరల్డ్ యూనివర్సిటీ ర్యాంకింగ్స్ 2023లో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం అంతర్జాతీయంగా 298వ మరియు జాతీయంగా 10వ ర్యాంక్‌ని సొంతం చేసుకుంది.మౌలిక సదుపాయాలు, ఎనర్జీ, స్మార్ట్ భవనాలు,పునరుత్పాదక శక్తి,వ్యర్థాల నిర్వాహన మరియు పునర్వినియోగం,నీటి పరిరక్షణ,రవాణా విద్య మరియు పరిశోధనాంశాలను పరిశీలించి ర్యాంక్‌లను విడుదల చేసింది.ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పి.రాజశేఖర్,

ర్యాంకింగ్స్ కో-ఆర్డినేటర్ డాక్టర్ పి.రవిని అభినందించారు.కార్యక్రమంలో రెక్టార్ పి.వరప్రసాదమూర్తి,రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి.కరుణ,ఐక్యూఏసి డైరెక్టర్ ప్రొఫెసర్ సంధ్య కోల్,ఐక్యూఏసి అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం.గోపికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రయాణికుల రక్షణే ధ్యేయం: గుంతకల్లు రైల్వే ఎస్పీ కె.చౌడేశ్వరి

**గుంతకల్లు రైల్వే, జనవరి 2 ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజనల్‌ప్రధాన కేంద్రంలో నూతన సంవత్సర వేడుకలు ఉత్సాహభరితంగా వాతావరణంలో అట్టహాసంగా ఘనంగా జరిగాయి. ఆయా రైల్వే విభాగాలకు చెందిన సంబంధిత ఉన్నతాధికారులు, సిబ్బంది, కార్మిక సంఘాల, పెన్షనర్స్ అసోషియేషన్‌లు నాయకులు డిఆర్‌ఎం మనీష్ అగర్వాల్, రైల్వే గుంతకల్లు జిల్లా ఎస్పీ కె.చౌడేశ్వరి, అదనపు డిఆర్‌ఎంలు సూర్యనారాయణ, సుధాకర్లకు పూలమాలలు, పుష్పగుచ్చాలు పండ్లు, మిఠాయిలు అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రైల్వే ఎస్పీ చౌడేశ్వరి తమ కార్యాలయంలో జరిగిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. రైలు ప్రయాణీకులకు తగిన రక్షణ కల్పించే విధంగా నిత్యం అప్రమత్తంగా ఉండాలన్నారు. జి.ఆర్‌పి విభాగం, రైల్వే రక్షక దళం సిబ్బందితో సమన్వయంతో కలిసి పని చేయడం ద్వారా ప్రయాణికులకు పూర్తి స్థాయిలో రక్షణ కల్పించాలన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగిసేందుఏకు మరో మూడు మాసాలు మాత్రమే ఉన్నందున రైల్వే బోర్డు నిర్దేశిత కాల వ్యవధిలో లక్ష్యాలను సాధించేందుకు నిబద్ధతతో కృసి చేయాలని కోరారు. వేర్వేరుగా జరిగిన ఈ కార్యక్రమాల్లో రైల్వే అధికారులు డాక్టర్ ప్రభావతి గజలక్ష్మి, గంగరాజు, మనోజ్, శ్రావణ్‌కుమార్, సుదర్శన్‌రెడ్డి, వీరయ్య, అక్కిరెడ్డి, అనిల్‌కుమార్, మంగాచార్యులు, ఆర్.నాగేశ్వరరావు, జయశంకర్‌చౌహాన్, కుందా ప్రదీప్‌బాబు, టి.మురళీకృష్ణ, వైపి.సింగ్, అనిల్‌కుమార్, శీతల్‌బన్సల్, డిఎస్‌ఆర్‌పి షేక్ అబ్దుల్ అజీజ్, ఐఆర్‌పిలు నగేష్‌బాబు, సాయినాథ్, ఐపిఎఫ్ బేనయ్య, ఎస్‌ఐపిఎఫ్‌లు ఆనందప్ప, జయప్రకాష్‌రెడ్డి, లక్ష్మి తిరుమల, ఆయా విభాగాలకు చెందిన సంబంధిత అధికారులు, సీనియర్ సబార్డినేట్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# జర్నలిస్టుల ఇళ్ల స్థలాలకు చివరి నాలుగు రోజుల సమయం మాత్రమే

## 6 జనవరి, 2024తో ముగియనున్న గడువు సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ తుమ్మా విజయ్ కుమార్ రెడ్డి

**విజయవాడ, జనవరి 2:** 6 జనవరి 2024తో గడువు ముగుస్తున్నందున అర్హులైన జర్నలిస్టులందరూ ఇళ్ల స్థలాల కోసం దరఖాస్తులు చేసుకోవాలని సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ శ్రీ తుమ్మా విజయ్ కుమార్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన జర్న లిస్టులందరికీ సంతృప్తస్థాయిలో ఇళ్ల స్థలం కేటాయించడానికి రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని ఆయన పేర్కొన్నారు. జర్నలిస్టులు ప్రభుత్వం విడుదల చేసిన జీవో నంబర్ 535లో పేర్కొన్న నిబంధనలకు అనుగుణంగా ప్రభుత్వ, ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్న వారి దరఖాస్తులను, నిర్ధేశించిన వయస్సు, సరైన సమాచారం పొందుపరచని, మీడిమాలో పనిచేసిన అనుభవ పత్రాలు పొందుపరచని, మీడియాలో పనిచేసిన అనుభవ పత్రాలు పొందుపరచకపోవడం, సరైన అర్హతలు లేకపోవడం వంటి అంశాలకు సంబంధించిన అసంపూర్తిగా ఉన్న 935 మంది జర్నలిస్టుల దరఖాస్తులను సరిదిద్దుకునేందుకు మరో అవకాశం కల్పించామన్నారు. ఈ విసయమై ఇప్పటికే సంబంధిత జర్నలిస్టులకు సందేశాలు పంపడం జరిగిందన్నా వివరాలు సరిచేసుకున్న అనంతర సదరు జర్నలిస్టుల దరఖాస్తులను వెరిఫై చేసి కలెక్టర్లకు పంపిస్తామని పేర్కొన్నారు.

ఇప్పటికి 79 మంది జర్నలిస్టుల దరఖాస్తులు మాత్రమే ధృవీకరణ కోసం పెండింగ్‌లో ఉన్నాయని, వాటి వెరిఫికేషన్ ప్రక్రియను కూడా త్వరితగతిన పూర్తిచేస్తామని స్పష్టం చేశారు.జిల్లా ఇన్ చార్జ్ మంత్రి చైర్ పర్సన్‌గా, జిల్లా కలెక్టర్, జిల్లా రెవెన్యూ అధికారి, సబ్ కలెక్టర్ లేదా రెవెనూనయ డివిజనల్ అధికారి, డీఐపీఆర్వో, ముగ్గురు జర్నలిస్టులు సభ్యులుగా జిల్లా స్థాయి హౌసింగ్ కమిటీని రాష్ట్రంలోని 26 జిల్లాలకు ఏర్పాటు చేశామని కమిసనర్ విజయ్ కుమార్ రెడ్డి తెలిపారు.

# దు:ఖం సాగరంలో ఎమ్మెల్యే పొన్నాడ కుటుంబ సభ్యులు

## - అమెరికా నుండి అమలాపురానికి మృతదేహాలు
## - ఓదార్చిన మంత్రులు వేణు, విశ్వరూప్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జనవరి 2, (ప్రభాతవార్త):** అమెరికా టెక్సాస్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన అమలాపురం వాసుల 5గురి మృతదేహాలను తీసుకువచ్చారు. టెక్సాస్ ట్రక్ ఢీకొని 5గురు దుర్మరణం పాలయ్యారు. వీరంతా ముమ్మిడివరం ఎమ్మెల్యే పొన్నాడ సతీష్ కుటుంబ సభ్యులు. చిన్నాన పొన్నాడ నాగేశ్వరరావు (68), చిన్నమ్మ సీతామహాలక్ష్మి (65), వారి కుమార్తె నవీన (38), మనువడు కృతిక్ (11), మనువరాలు నిషిద (9) అసువులు బాసారు. అమలాపురంలోని ఎమ్మెల్యే పొన్నాడ సతీష్ ఇంటికి మృతదేహాలు చేరడంతో దు:ఖ సాగరమైంది. పట్టణంలో విషాదం నెలకొంది. మృతదేహాలను చూసి కన్నీరు మున్నీరుగా కుటుంబ సభ్యులు, బంధువులు విలపిస్తున్నారు. మృతదేహాలను చూసి ఎమ్మెల్యే సతీష్ ఎక్కి ఎక్కి రోదించారు. వారందరినీ ఆపడం సాధ్యం కాలేదు. 5 రోజుల క్రితం జరిగిన ప్రమాదంలో ప్రాణాలు కొల్పోయిన వీరిని రాష్ట్రప్రభుత్వం సహకారంతో 5 మృతదేహాలను అమలాపురం రప్పించారు. భౌతిక ఖాయం వద్ద రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖా మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస్ వేణుగోపాల కృష్ణ, రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పినిపే విశ్వరూప్, మాజీ ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు తదితరులు నివాళులు అర్పించి ఎమ్మెల్యే పొన్నాడను ఓదార్చారు. అనంతరం అంతిమ యాత్రలో పాల్గొన్నారు. పార్థీవ దేహాలను ఇంటి నుంచి ఊరేగింపుగా రాజమహేంద్రవరం తరలించారు. అక్కడ కైలాస భూమిలో దహన సంస్కారాలు నిర్వహించారు. అమలాపురం, ముమ్మిడివరానికి చెందిన పలువురు నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# పింఛనుదారులు యాన్యువల్ వెరిఫికేషన్ సర్టిఫికెట్లు సమర్పించాలి

**విజయవాడ,జనవరి2,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వ పెన్షన్‌దారులు జీవన ప్రమాణ ప్రతాలను ఆయా జిల్లాలోని ఉప ఖజానా కార్యాలయాల పరిధిలో సమర్పించాలని ట్రెజరీ శాఖ ప్రకటించింది. పింఛన్ డ్రా చేయు పింఛనుదారులు లైఫ్ సర్టిఫికెట్ మరియు నాన్ ఎంప్లాయిమెంట్ సర్టిఫికెట్లు, ఫ్యామిలీ పింఛను డ్రా చేయు పింఛనుదారులు లైఫ్ సర్టిఫికెట్స్,నాన్ ఎంప్లాయిమెంట్ సర్టిఫికెట్లతో పాటు నాన్ రీ మ్యారేజ్ సర్టిఫికెట్లను జనవరి 1వ తేదీ నుంచి ఫిబ్రవరి 29లోగా సమర్పించాలని జిల్లా ఖజానా మరియు లెక్కల శాఖ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. పింఛనుదారులకు మెరుగైన వసతులు కల్పించాలన్న సంకల్పంతో ప్రభుత్వం డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ల స్వీకరణకు శ్రీకారం చుట్టిందని పేర్కొన్నారు. జిల్లా లోని ప్రతీ పింఛనుదారు ఈ విధానం ద్వారా తమ లైఫ్ సర్టిఫికెట్స్ సమర్పించవలసి ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం పింఛనుదారులు తమ నివాసిత ప్రాంతంలో అందుబాటులో ఉన్న మీ సేవా కేంద్రాలు, నెట్ సెంటర్‌లు మరియు పోస్టాఫీసులలో సంప్రదించి తమ తమ లైఫ్ సర్టిఫికెట్స్ సమర్పిచవచ్చునని తెలిపారు. లైఫ్ సర్టిఫికెట్స్ సమర్పణకు ఖజానా కార్యాలయాలను సంప్రదించే పింఛనుదారులకు అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలియచేసారు. కనుకపైన తెలియజేసిన విషయాల దృష్ట్యా జిల్లాలోని పింఛనుదారులందరు ప్రభుత్వం నిర్ధేశించినకాల పరిమితిలోగా తమ లైఫ్ సర్టిఫికెటన్సను సమర్పించి వారి పెన్షన్ చెల్లింపులను క్రమబద్ధీకరించుకోవాలని సూచించారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
బుధవారం, 3 జనవరి, 2024






విశాఖపట్నం, జనవరి 2, ప్రభాతవార్త

మత్స్యకారుల కోసం ప్రత్యేకంగా ఫిషింగ్ హార్బర్‌లో ప్రతి మంగళవారం నిర్వహిస్తున్న ప్రజా దర్బారులో దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ ఫిర్యాదులు స్వీకరించారు.

# ఫిషింగ్ హార్బర్‌లో ప్రజా దర్బార్

## 11 నెంబర్ జెట్టి పరిశీలించిన ఎమ్మెల్యే వాసుపల్లి -నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరించిన వాసుపల్లి

ముందుగా మత్స్యకార సంఘాల నాయకులు వార్డు వైసీపీ నేతలు అభిమానులు నూతన సంవత్సర దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని పుష్పగుచ్ఛాలు అందజేసి జయహో వాసుపల్లి అంటూ నినాదాలు చేశారు. విశాఖ కోటస్టల్ మెకానైజ్డ్ ఫిషింగ్ బోటు ఆపరేటర్స్ అసోసియేషన్ క్యాలెండర్ను ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ ఆవిష్కరించారు కాగా ఇటీవల అగ్ని ప్రమాదంలో కాలి బూడిదైనా బోట్లను 11నవంబర్ జెట్టి లో స్క్రాప్‌గా అక్కడే పరివేశారు. వాటిని ఖాళీ చేయాలంటూ ఇప్పటికే నోటీసులు రావడంతో ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లాగా వెంటనే స్పందించిన మిగతా 8లో

### అవ్వా తాతలకు అండగా

# జగనన్న ఉండగా దిగులు లేదు : ముత్తంశెట్టి


8లో

# గెలుపే లక్ష్యంగా వైసిపి అధిష్టానం అడుగులు

## వైసిపి అరకు పార్లమెంట్ అభ్యర్థిగా కొట్టగుల్లి భాగ్యలక్ష్మి -అరకు ఎమ్మెల్యే అభ్యర్థిగా గొడ్డేటి మాధవి -పాడేరు ఎమ్మెల్యే అభ్యర్థిగా మత్స్యరాస విశ్వేశ్వరరాజు -పాయకరావుపేట నియోజకవర్గానికి వైకాపా సమన్వయ కర్తగా కంబాల జోగులు -అనకాపల్లి అసెంబ్లీ సమన్వయకర్తగా మలసాల భరత్ కుమార్


8లో

# విశాఖ వచ్చే పర్యాటకులు కొత్త అట్రాక్షన్

## 6కోట్ల రూపాయలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో నిర్మాణం : మంత్రి అమర్నాథ్ వెల్లడి



విశాఖపట్నం, జనవరి 2, ప్రభాతవార్త

స్థానిక కైలాసగిరిపై నిర్మించనున్న లాడ్వాన్స్డ్ సైన్స్ అండ్ టెక్నాలజీ మ్యూజియంకు రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ మంగళవారం శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 4.69కోట్ల కేంద్ర నిధులు, 93.80లక్షల రూపాయల తో అత్యాధునికమైన మ్యూజియం నిర్మాణాన్ని కైలాసగిరిపై నిర్మించనున్నారని చెప్పారు. పర్యాటక ప్రాంతమైన విశాఖ నగానికి ఈ మ్యూజియం తలమానికంగా నిలవబోతోందని అన్నారు. సంవతసర కాలంలో ఈ మ్యూజియం నిర్మాణాన్ని పూర్తిచేసి వివిధ రాష్ట్రా నుంచి విశాఖకు వచ్చే పర్యటనకు కొత్త ఎట్రాక్షన్‌గా తీసుకురానున్నామని తెలిపారు. సహజసిద్ధ అందాల నగరమైన విశాఖ నగరాన్ని 30ఏళ్ల గా అనేక హంగులు కల్పిస్తున్నామని మిగతా 8లో



### ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సంకల్పం...జన సంక్షేమం...

## 11వవార్డులో కొనసాగుతున్న ఎంవివి పాదయాత్ర -13వ రోజు 8కిలోమీటర్ల మేర కొనసాగిన పాదయాత్ర


8లో

# విశాఖలో కీచకులు

## బాలికపై అత్యాచారం కేసులో 11 మంది అరెస్ట్ -మరో ఇద్దరు నిందితుల కోసం పోలీసుల వేట -ఈ ఘటనలో ఓ వైద్యుడి పాత్రపైనా అనుమానాలు..?


8లో

## మావోయిస్టు ప్రభావిత గ్రామాలను సందర్శించిన చింతపల్లి అదనపు ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్, పాడేరు సబ్ కలెక్టర్ ధాత్రిరెడ్డి 8లో

# పేదవారికి గొప్పవరం జగనన్న ఆరోగ్య సురక్ష

## ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి -పిలుపు నిచ్చిన జిల్లా కలెక్టర్ డాఎ మల్లికార్జున

విశాఖపట్నం, జనవరి 2, ప్రభాతవార్త

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేదవారికి గొప్ప వరం లాంటిదని దీన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్ట్టర్ డా ఎ మల్లికార్జున పిలుపునిచ్చారు. ప్రజల చెంతకే వైద్యులు వెళ్లి వైద్య పరీక్షలు నిర్వహించి వారికి అవసరమైన వైద్యాన్ని అందించడంతో పాటు ఉచితంగా మందులను పంపిణీ చేయడం గతంలో ఎన్నడూ లేదని తెలిపారు. జగనన్న ఆరోగ్య సురక్ష రెండవ విడత కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా ప్రారంభం కాగా ప్రారంభోత్సవం కార్య్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిధిగా పాల్గొని లాంఛనంగా ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండు మాసాల క్రితం వరకు జగనన్న ఆరోగ్య సురక్ష మొదటి విడత కార్యక్రమాన్ని 414 వైద్య శిబిరాల ద్వారా నిర్వహిచుకున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభించిందని ఇందులో 2లక్షల మందికి పైగా రోగులు వైద్య సదుపాయాలను పొందినట్ల చెప్పారు. ప్రతి గ్రామ వార్డు సచివాలయ పరిధిలోని ఇంటింటికి వెళ్లి జల్లెడ పట్టి రోగులను గుర్తించడం వారిని ఆ గ్రామంలో నిర్వహించే వైద్య శిబిరానికి తరలించి వైద్య పరీక్షలు చేసి వైద్యంతో పాటు ఉచితంగా మందులు అందించడం దీని ముఖ్య ఉద్దేశ్యమని మిగతా 8లో



# జనం కననిది-చరిత్ర రాయనిది ఒక్క జగనన్నతోనే సాధ్యమైంది : ముత్తంశెట్టి






విశాఖపట్నం, జనవరి 2, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని అందిస్తున్న నూతన పెన్షన్ లు పంపిణీ కార్యక్రమం విశాఖ జిల్లా కలెక్ట్టర్ మల్లికార్జున ముఖ్య అతిధిగా మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ముఖ్య అతిధిగా వైస్ ఎంపిపి పాండ్రంగి శ్రీను సమలీకృతతో గిడిజాలలో ఘనంగా సన్మానించడం జరిగింది. పంపిణీ కార్యక్రమంకి విచ్చేసిన ముత్తంశెట్టి శ్రీనివాసరావు వైస్ యంపిపి శ్రీను, ఘనమైన సాదర స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో భాగంగా వృద్ధ మహిళా అయ్యా అవంతి బాబూ జగన్‌బాబు దయ వలన నీవు ఇక్కడ మాకు అందించే ఈ పెన్షన్ వలన మాకు కొండంత ఆసరా కలుగుతుంది మళ్ళీ మీరే మాకు ఉండాలి బాబూ నా ఆయుష్షు పోసుకొని ఆ జగన్‌బాబు నీవు నిండు నూరేళ్ళు చివరగామిగతా 8లో

# వైసీపీకీ మరో షాక్ ...





విశాఖపట్నం, జనవరి 2,ప్రభాతవార్త

ఉమ్మడి విశాఖలో వైసీపీ కలకలం చెలరేగింది. ఆ పార్టీకి మరో ఎదురుదెబ్బ తగిలింది. మాజీ మంత్రి, సీనియర్ వైసిపి నేత దాడి వీరభద్రరావు ఆ పార్టీకి మంగళవారం రాజీనామా చేసారు. ఈ మేరకు వైసిపి అధినేత, సిఎం జగన్‌కు లేఖ పంపించారు. తనతోపాటు తన అనుచరులంతా వైసిపికి రాజీనామా చేస్తున్నట్టు ఆ లేఖలో దాడి వీరభద్రరావు పేర్కొన్నారు. కొంతకాలంగా దాడి వీరభద్రరావు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. నాలుగేళ్లుగా మౌనంగా ఉన్నారు. వైసీపీ నుంచి సరైన గౌరవం దక్కలేదని అసంతృప్తితో దాడి వైసీపీకి రాజీనామా చేశారు. దాడి వీరభద్రరావు తనయుడు దాడి రత్నాకర్ 2014 విశాఖ పశ్చిమ నియోజకవర్గంలో వైసిపి తరుపున పోటీచేసి ఓడిపోయారు. తర్వాత దాడి, తనయుడు రత్నాకర్ పార్టీలో ఉన్నా మిగతా 8లో

మాజీ మంత్రి దాడి వీరభద్రరావు, తనయుడు రత్నాకర్‌లు రాజీనామా... టీడీపీలో చేరిక !

### ఇండస్ట్రీ 4.0 దశాబ్ధపు కెరీర్

# అవకాశాలపై వెబ్‌నార్



8లో

### నిత్య ఆరాధికుడుకి దైవభక్తి అంటే

# ఎంత విధేయత భక్తితో పాటు...


8లో

పెద్దలంటే అంతే విధేయతలు అనటానికి ఎన్నో మచ్చుతునకలు ఉన్నాయి...వాటిలో ఇదొకటి : భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే అవంతి

### జాయింట్ కలెక్టర్ విశ్వనాథన్‌కి

# పంపాన కనకబాబు నూతన సంవత్సర శుభాకాంక్షలు


8లో

## ఫిషింగ్ హార్బర్‌లో ప్రజా దర్బార్

7వ పేజీ తరువాయి..

వాసుపల్లి సంఘటన స్థలాన్ని పరిశీలించారు అలాగే ఫిషింగ్ హార్బర్ ఆధునీకరణకు 152 కోట్ల రూపాయలలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టేందుకు నాలుగో తేదీన కేంద్ర కమిటీ రానున్నట్లు జెడి దృష్టికి తీసుకువెళ్లారు. ఈనెల నాలుగో తేదీన ఫిషింగ్ హార్బర్ సందర్శించునున్న నేపథ్యంలో అక్కడి ప్రాంతాన్ని క్లీన్ చేయాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. ఈ మేరకు అధికారులు మత్స్యకారులు నాయకులతో ఎమ్మెల్యే వాసుపల్లి చర్చించారు. ఫిషరీస్ జాయింట్ డైరెక్టర్ లాల్ మొహమ్మద్, ఏడి విజయ్, ఎఫ్‌డిఓ ఆశాజ్యోతి వివిధ మత్స్యకార సంఘాల నాయకులు, వీర్రాజు, కొండబాబు, కార్పొరేటర్లు మండల ప్రెసిడెంట్లు వార్డు ప్రెసిడెంట్స్, క్లస్టర్ ఇంచార్జిస్ స్టేట్ డైరెక్టర్లు, స్టేట్ జిల్లా సీనియర్ నాయులు ఆలయ చైర్మన్లు సచివాలయం సిబ్బంది, కన్వీనర్లు, గృహసారథులు పాల్గొన్నారు.

## విశాఖ వచ్చే పర్యాటకులు కొత్త అట్రాక్షన్

7వ పేజీ తరువాయి..

ముఖ్యమంత్రి ఈ ప్రాంతాన్ని మరింత సుందరీకరించాలన్న ఆలోచనతో ఉన్నారని అమర్నాధ్ తెలపారు. ఈ మ్యూజియంలో త్రీడీ ఆర్ట్ గ్యాలరీ సిలికాన్ మ్యూజియంలో పొందుపరచనున్నామని చెప్పారు. భవిష్యత్తులో అందుబాటులోకి రానున్న సాంకేతిక పరిజ్ఞానం గురించివిద్యార్థులకు యువకులకు తెలియజేయాలన్న సంకల్పంతో ఈ మ్యూజియం నిర్మాణం చేపడుతున్నామని ఆయన చెప్పారు. విశాఖకు వచ్చే పర్యాటకులను మరింత ఆకర్షించేదుకు ఎంజీఎం పార్కు దగ్గర సీడెక్ ఏర్పాటు చేస్తున్నామని ఇప్పటికే విశాఖబీచ్ తీరంలోని ఐదు, ఆరు బీచ్లను సందరీకరించామని మంత్రి వివరించారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, సైన్సు సీటి ఆఫ్ ఆంధ్రప్రదేశ్ సీఈవో డా.కె జయరామి రెడ్డి, జిల్లా కలెక్టర డా.ఎ.మల్లికార్జున, వీఎంఆర్డీఏ జాయింట్ కమిషనర్ రవీంద్ర, సెక్రటరీ డి.కీర్తి, స్థానిక కార్పొరేటర్ కోరుకొండ వెంకటరత్న స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## పేదవారికి గొప్పవరం జగనన్న ఆరోగ్య సురక్ష

7వ పేజీ తరువాయి..

అన్నారు. ఆ గ్రామ పిహెచ్‌సి పరిధిలో వైద్యం కాని రోగులను ఆరోగ్య శ్రీనెడ్ వర్క్ ఆసుపత్రిలకు పంపి వారికి అవసరమైన వైద్యాన్ని ఆందించి సురక్షితంగా ఇంటికి పంపడం జరుగుతుందని అన్నారు. జీవన భృతి కోల్పొయే రోగులకు ఆరోగ్య ఆసరా: కార్పొరేట్ ఆసుపత్రుల్లో శస్త్ర చికిత్సలు చేయించు కొని ఇంటివద్దనే విశ్రాంతి తీసుకునే రోగులు 10రోజులు వరకు జీవన భృతి కోల్పోతారనే ఉద్దేశంతో ఆరోగ్య ఆసరా పేరుతో వారి భృతి కోసం 2,250 లను ప్రభుత్వమే చెల్లిస్తుందని జిల్లా కలెక్టర్ తెలిపారు.

### వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు.....

గతంలో చూడని విధంగా వైద్య రంగంలో అనేక విప్లవాత్మకమైన మార్పులు వచ్చాయనితెలిపారు. గతంలో నాలుగైదు సభ్ సెంటర్స్ ఉండగా ప్రసుతతం ప్రతి గ్రామంలో ఒక గ్రామ ఆరోగ్య కేంద్రంతో పాటు ఒక ఎ ఎన్ఎం హెల్త్ ఆఫీసర్, వైద్య పరికరాలు, వైద్యసదుపాయాలు మందులు అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. ఆ గ్రామంలో ఉండే రోగులు అదే గ్రామంలో వైద్యం పొందేలా మార్పులు వచ్చాయన్నారు. పాత పిహెచ్చ సి లను ఆధునీకరించి ఆధునాతన వైద్యంతో పాటేఉ మందులు సరఫరా పుర్తిస్థాయిలో వైద్య సిబ్బంది నియామకాన్ని ఆయన వివరించారు. భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పేదవాడికి ఉచిత వైద్యం అందించారని చెప్పారు. ఆ తరువాత ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తన పాదయాత్రలో వైద్యం అందక చనిపోయిన పేద వారి దుస్థితి ని చూసి చలించిపోయి ఆరోగ్య శ్రీ పథకాన్ని మరింత విస్తరించి పేదలకు ఉచిత ఆరోగ్య సేవలు అందిస్తున్నారని తెలిపారు అంతేకాకుండా గ్రామ వార్డు స్థాయిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేసి కార్పొరేట్ స్థాయి వైద్య సేవలను ఇంటివద్దకే తీసుకురావడం జరిగిందన్నారు. నేరుగా డాక్టర్లు నే మీ వద్దకు పంపి మీ అనారోగ్యం తెలుసుకొని మీకు ఏ సేవలు అవసరమో వాటిని ఉచితంగా అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆరోగ్యశ్రీ సేవలను రూ.25లక్షల వ్యయం పెంపు దేశంలో మరెక్కడా లేదన్నారు తొలుత మహనీయులు విగ్రహాలను పూలమాలలు వేసి సమాంజలి ఘటించారు. అనంతరం వైద్య శిబిరాన్ని సందర్శించి డాక్టర్లు అందిస్తున్న వైద్య సేవలను గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య కిట్లను మహిళలకు పంపిణీ చేశారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖధికారి డా పి జగదీశ్వరరావు నోడల్ అధికారి డా ఉమావతి వైద్య సిబ్బంది, ప్రజా ప్రతినిధులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఇండస్ట్రీ 4.0 దశాబ్దపు కెరీర్....

విశాఖపట్నం, జనవరి 2, ప్రభాతవార్త

భారతదేశంలో మెకానికల్ ఇంజినీరింగ్ పరిధితో పాటు ఆటోమొబైల్ ఏరోస్పేస్ ఎనర్జీ కన్స్ట్రక్షన్ వంటి అనేక రంగాల్లో ఎన్నో అవకాశాలు ఉన్నాయని ప్రొ. స్కై ఫాస్ట్ లర్ గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ ప్రొఫెసర్ వై గౌతమరావు అన్నారు. దశాబ్దపు పరిశ్రమ 4.0కెరీర్ అవకాశాలు వెబ్‌నార్ బ్రోచర్ ను మంగళవారం ఆయన ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతికతలను అందిపుచ్చుకునేందుకు ఈ వెబ్‌నార్ నిర్వహిస్తున్నామన్నారు. జనవరి 6న నిర్వహిస్తున్న ఉచిత వెబ్‌నార్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన అభిప్రాయపడ్డారు. మిలీనియం సాఫ్ట్‌వేర్ అనంతరం హోప్‌జీ మెకానికల్ విభాగం హెచ్ఓడీ డాక్టర్ వి శ్రీనివాస్ మాట్లాడుతూ గత 23ఏళ్లుగా సాఫ్ట్ వేర్ సొల్యూషన్స్ అగ్రగామిగా నిలుస్తోందన్నారు., దీనిలో భాగంగా నిర్వహించే ఈ వెబ్‌నార్ మెకానికల్ కు ఎంతగానో ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు. మిలనియం సాఫ్ట్ వేర్ సొల్యూషన్స్ సెంట్రల్ మేనేజర్ వి రవికుమార్ మాట్లాడుతూ వెబ్‌నార్ లో పాల్గొనేవారు కంపెనీ వెబ్‌సైట్ హెచ్‌టీటీపీఎస్://డబ్ల్యూడబ్ల్యూ డబ్ల్యూ.మిలినియంసాఫ్ట్ వేర్‌నెట్.కామ్ లో జనవరి 2నుంచి జనవరి 6సాయంత్రం 5.30 గంటలవరకు నమోదు చేసుకోవాలని వెల్లడించారు. ఉచిత వెబ్‌నార్‌కు ముఖ్య అతిథిగా గాయత్రీ విద్యాపరిషత్ మెకానికల్ విభాగం హెచ్ఓడీ డాక్టర్ సిహెచ్ హిమగిరిష్, ఇప్పటి మిలీనియం సాఫ్ట్ వేర్ సొల్యూషన్స్ ప్రాక్టికల్ శివకోటి శ్రీధర్ పాల్గొంటున్నారు. ఇతర వివరాలకు 9248753099, 9154084157 నంబర్లలో సంప్రదించాలని రవికుమార్ కోరారు. ఈకార్యక్రమంలో బీడీఈ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నిత్య ఆరాధకుడుకి దైవభక్తి అంటే ...

విశాఖపట్నం, జనవరి 2, ప్రభాతవార్త

గిడిజాలలో జరిగిన పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో జగనన్న పెంచిన 3వేలు నూతన పెన్షన్ అందుకున్న ఒక వృద్ధి మహిళ అయ్యా అవంతి బాబు జగన్‌బాబు దయ వలన భీమిలిలో నీ దయ వలన ఈ పండు వయసులో మీరు అందించే ఈ డబ్బులే మాకు కొండంత అండగా దొరకుతుంది..... అయ్యా మా లాంటి పేదల వృద్ధులు సంతోషంగా బ్రతకాలి మళ్లీ అక్కడ జగన్ బాబు.....భీమిలిలో మీరు రావాలి కావాలి ఇంత మంచి సేవలు అందించే నీవు నా ఆయుష్షు కూడా పోసుకొని నిండు నూరేళ్ళు బ్రతకాలి మీలాంటి వారిని బ్రతికించాలి అంటూ సంతోషంతో అవంతి ని దీవించగా...మీలాంటి పెద్దల ఆశీస్సులు దీవెనలే నన్ను విజయపథంలో నడిపిస్తున్నాయి ఈ నీ అవంతి కొడుకు మీకు మళ్లీ మరిన్ని సేవలు అందించేలా దీవించమ్మా అంటూ ఓ తల్లి మోకాళ్ళ మొక్కి ఆశీర్వాదాలు తీసుకున్న వైనం ఒక్క అవంతికే సొంతం.

## అవ్వా తాతలకు అండగా....

విశాఖపట్నం, జనవరి 2, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాలతో మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జీవీఎంసీ 1, 2 వార్డులు సంయుక్తంగా తగరపువలస బంతాట మైదానంలో నూతన పెన్షన్ లు పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈకార్యక్రమంలో భాగంగా 1వ వార్డులో జీవీఎంసీ సాధారణ నిధులు తో 86.75 లక్షల రూపాయలతో పలు అభివృద్ధి పనులకు ముత్తంశెట్టి శంకుస్థాపన చేశారు. ఈకార్యక్రమంలో జగనన్న పాలనపై ఇచ్చిన హామీలను గాను మాట మార్చకుండా మడం తిప్పకుండా నెరవేర్చిన ఏకైక ముఖ్యమంత్రి జగనన్న అని ఆయన మళ్ళీ రావాలి మేమంతా బాగుండాలి అంటూ సంతోషంతో పలువురు మహిళలు లబ్దిదారులు జగనన్న పాలనపై హర్షం వ్యక్తం చేస్తూ తెలిపారు. అనంతరం నూతన పెన్షన్‌లను లబ్దిదారులకు అందించడం తో పాటు నూతనంగా నియమించబడిన వాలంటీర్లు కు ముత్తంశెట్టి చేతులు మీదుగా నియామక పత్రాలు అందివ్వడం జరిగింది. ప్రభుత్వ అధికారులు జీవీఎంసీ 1, 2 వార్డు వైసీపీ శ్రేణులు, ఆయా ఆయా పదవుల్లో ఉన్న వారు సచివాలయం సిబ్బంది , గృహసారధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 'గోల్డెన్ గర్ల్ జ్యోతి'కి క్రెడాయ్ లక్ష బహుమతి




జగదాంబ, జనవరి 2, ప్రభాతవార్త

విశాఖపట్నంకు చెందిన విద్యార్థిని జ్యోతి 100 పరుగుల పందెంలో స్వర్ణపతకాన్ని సొంతం చేసుకుంది. అంతర్జాతీయ, జాతీయ క్రీడలలో మీటర్ హార్డిల్స్ ఈవెంట్ ప్రదర్శించడంతో సోమవారం ఇక్కడ జరిగిన సాధారణ సమావేశంలో క్రెడాయ్ చైర్మన్ కెఎస్ఆర్‌కె రాజా అధ్యక్షుడు ధర్మేంద్ర వరాడ, గౌరవ కార్యదర్శి వి.శ్రీను ఆమెను కిరీటంలో ఆభరణంగా వర్ణించారు. ఆమె స్వర్ణపతకాన్ని సాధించడంను కిరీటంలో ఆభరణంగా అభివర్ణించారు. ఈ అధ్యాయం తన కదలికకు కృతజ్ఞుతలు తెలుపుతూ జ్యోతి ఈ విషయాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె ఎదుర్కొన్న ఇబ్బందులు, ఇందులో ప్రాక్టీసు చేయడానికి ఒక ట్రాక్స్ కనుగొనడం, తల్లిదండ్రుల నుచి నిరాశ. ఇది ఆట కోసం ఆమె అభిరుచి ఆమె బంగారు పతకాన్ని సాధించడంలో సహాయపడిందని ఆమె చెప్పింది.



## ఉత్తరాంధ్రలో నారా భువనేశ్వరి పర్యటన

విశాఖసిటీ జనవరి 2, ప్రభాతవార్త

టీడీపీ అధినేత చంద్రబాబు సతీమణి నారాభువనేశ్వరి ఈ నెల 5న ఉత్తరాంధ్రలో పర్యాటించనున్నారు. నిజంగెలవాలని పర్యటనలో భాగంగా ఆమె చంద్రబాబు జైలుకెళ్ళిన వార్త విని మృతి చెందిన కుటుంబాలను ఓదార్చడానికి ఆమె నడుంబించారు. అయితే గతంలో కొంత మేరకు ఆమె ఓదార్చి మిగిలిన ప్రాంతాలు పర్యటించడానికి రంగం సిద్ధం చేసారు.

## జాయింట్ కలెక్టర్ విశ్వనాధన్‌కి ...

విశాఖపట్నం, జనవరి 2, ప్రభాతవార్త

జాయింట్ కలెక్టర్ విశ్వనాధన్‌కి నూతన సంవత్సర శుభాకాంక్షలను ఆంధ్రప్రదేశ్ సర్వేయర్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఏపిఎస్ఈఏ విశాఖ జిల్లా అధ్యక్షుడు పంపాన కనకబాబు తెలిపారు. ఈనేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ సర్వేయర్స్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ 2024 నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా జాయింట్ కలెక్టర్ విశ్వనాధన్ మాట్లాడుతూ సర్వేయర్ అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా వైసీపీ జగనన్న భూ హక్కు భూసర్వే పథకం సర్వేయర్లందరూ పూర్తి స్థాయిలో ప్రతిభను కనబరుచాలని తెలియజేశారు. ఈసందర్భంగా ఎంప్లాయిస్ అసోసియేషన విశాఖ జిల్లా అధ్యక్షుడు పంపాన కనకబాబు మాట్లాడుతూ జగనన్న సంపూర్ణ భూ హక్కు రీసర్వే, భూమికి సంబంధించిన హద్దుల కొరకు ఎటువంటి ప్రజలకు సమస్యలు ఉన్న వెనువెంటనే స్పందన కార్యక్రమంలో తెలియజేయాలని కోరారు. అదేవిధంగా డయల్ యువర్ డిప్యూటీ ఇన్స్పెక్టర్ కార్యక్రమంలో ప్రతి సోమవారం అందుబాటులో ఉంటామని వివరించారు. ఈకార్యక్రమంలో ఎస్ వి ప్రసాద్, పంపాన చరణ్‌తేజ, సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీకీ మరో షాక్ ...

7వ పేజీ తరువాయి..

సముచిత స్థానం మాత్రం దక్కలేదు. అనకాపల్లి ప్రాంతంలో దాడి కుటుంబానికి ఉన్న ప్రాధాన్యం మరో నేతకు లేదు. టిడిపి హయాంలో మంత్రిగా దాడి వీరభద్రరావు తన పెద్దరికం నిలబెట్టుకున్నారు. కౌన్సిల్‌లోను, ఆయన గొంతు తనదైనశైలిలో వినిపించారు. మాస్టారుగా అందరినోటా పలికే దాడి వీరభద్రరావుకు అధిక సంఖ్యలో అనుచరులున్నారు. నేపథ్యంలో ఇన్నాళ్ళుగా వైసిపిలో చోటు చేసుకున్న పరిణామాలు వారిని ఆవేదనకు గురిచేశాయి. గతంలో పార్టీతో కనీసం సంబంధం లేని వ్యక్తుల్ని అనకాపల్లికి తీసుకొచ్చే ప్రయత్నాల్లో వైసిపి ఉండడం, అనకాపల్లి ఓటేసి గెలిపించిన మంత్రి గుడివాడ అమర్‌నాధ్ ఆ ప్రాంత అభివృద్ధికోసం పట్టించుకోకపోవడం, సీనియర్లుగా ఉన్నప్పటికి వైసిపిలో దాడి కుటుంబానికి ప్రాధాన్యత దక్కకపోవడంతో వీరభద్రరావు, ఆయన అనుచరులు ఆ పార్టీకి రాజీనామా చేశారు.. ఇదీ ఇలా ఉండగా, ఇప్పటికే మాజీ మంత్రి దాడివీరభద్రరావు టీడీపీఅధినేత చంద్రబాబుతో మంతనాలు చేశారు. గత కొద్ది రోజులుగా చంద్రబాబుతో దాడి వీరభద్రరావు సమాలోచనలు చేస్తున్నారు. మాజీ మంత్రి దాడి వీరభద్రరావు, తనయుడు రత్నాకర్‌లు టీడీపీలో చేరనున్నారు. ఈమేరకు వీరభద్రరావు కుమారుడు రత్నాకర్ టీడీపీలో చేరనున్నామని మంగళవారం ప్రకటించారు. టీడీపీ అధిష్టానంతో బుధవారం చర్చిస్తామని రత్నాకర్ ప్రకటించారు.

## ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సంకల్పం...జన సంక్షేమం...

విశాఖపట్నం, జనవరి 2, ప్రభాతవార్త

విశాఖ తూర్పు నియోజకవర్గంలో విశాఖ పార్లమెంట్ సభ్యులు వైసీపీ తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ఎంవివి సత్యనారాయణ పాదయాత్రకు ప్రజలు ప్రతి అడుగుకు ప్రజలు నీరాజనాలు పడుతున్నారు. 13వ రోజు మంగళవారం విశాఖ ఆరిలోవ 11వ వార్డు 18, 30 సచివాలయం పరిధి అన్ననగర్, బాలాజీ నగర్, తోటగురువు, గాంధీనగర్, ప్రాంతాలలో పాదయాత్ర జరిగింది. ప్రాంతాల్లో పాదయాత్రగా ఎంవివి సత్యనారాయణ గడపగడపకు వెళ్లి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విశాఖ స్థానిక జీవీఎంసీ 11వ వార్డు కార్పొరేటర్ , నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి శ్రీనివాస్ లతో కలిసి మంగళవారం 13వ రోజు 8కిలోమీటర్లు పాదయిత్ర కొనసాగింది. ఈసందర్భంగా ఎంవివి మాట్లాడుతూ ప్రజా సంకల్ప యాత్రలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రంలో నవరత్నాలతో సంక్షేమ భాట పరిచారని అన్నారు. 2024లో మళ్లీ అతనే ముఖ్యమంత్రి కావాలని ఆంధ్ర రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నా రన్నారు. సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళుగా భావించొఇ రాష్ట్రాన్ని పరిపాలిస్తున్న జగన్మోహన్‌రెడ్డి ని రానున్న ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలంతా ముక్త కంఠంతో సమర్ధిచాలని కోరారు. కార్యక్రమంలో తూర్పు నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు మొల్లి అప్పారావు, చొక్కర శేఖరరావు, బొండా శ్రీనివాసరావు, అధిక సంఖ్యలో మహిళలు, పార్టీ శ్రేణులు అనుబంధ సంఘాలు, పలు కార్పొరేషన్ డైరెక్టర్లు, చైర మన్లు తదితరులు పాల్గొన్నారు.

## జనం కననిది-చరిత్ర రాయనిది ఒక్క జగనన్నతోనే సాధ్యమైనది : ముత్తంశెట్టి

7వ పేజీ తరువాయి..

ఉండాలని సంతోషం తో దీవించగా ముత్తంశెట్టి శ్రీనివాసరావు తల్లివి ఈ నీ కొడుకు మరిన్ని సేవలు అందించేలా దీవించమ్మా అంటూ కోరారు. అనంతరం విశాఖ జిల్లా కలెక్టర మల్లికార్జున తో కలిసి జ్యోతిప్రజ్వలన చేశారు. అనంతరం కార్యక్రమం ను ఉద్దేశించి మాట్లాడుతూ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండే గొప్ప పాలన నైజం కలిగిన పాలకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి అని నాడు ఆయన ఏదైతే మాటిచ్చారో మన ప్రభుత్వం వచ్చాక పెన్షన్‌ను దపాదపాలుగా పెంచి ఈ నూతన సంవత్సరంలో 3వేల రూపాయలు అందివ్వడం చేసిన ఏకైక ముఖ్యమంత్రి జగనన్న అని దేశంలో ఎక్కువ పెన్షన్ ఇస్తున్న రాష్ట్రం ఏపీ అని, మాటలు చెప్పి అవసరం తీరాక ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చని గత ప్రభుత్వాలు లా మాకు రాదు అని చెప్పినవి హామీలను ఓ బైబిల్ భగవద్గీత, ఖురాన్ లా భావించి చేతలతో చూపడడమే మాకు తెలసిన పాలన అని అన్నారు. గత ప్రభుత్వం హయాంలో కొత్త పెన్షన్‌లు పెట్టి మంజూరు చేయాలంటే పడిగాపులు కాయడం తోపాటు నరకయాతన అనుభవించే పరిస్థితి ఉండేదని అన్నారు. గడపగపకు వెళ్ళి తెలుసుకుని వారికి ఆ ఒదేలా చేయాలని జగనన్న నీవే మా నమ్మకం, జగనన్న రాష్ట్రానికి ఎందుకు కావాలి, జగనన్న ఆరోగ్య సుకక్ష ఇలా వినూత్న కార్యక్రమాలు చేపట్టి తక్షణ సేవలు అందించడం జరిగింది. అనంతరం కలెక్టర్ మల్లికార్జున ముత్తంశెట్టి చేతుల మీదుగా వృద్ధులకు నూతన పెన్షన్ లను అందివ్వడం జరిగింది. అనంతరం 5వేల మందికి ప్రేమ విందు భోజనం ఏర్పాటు చేయగా అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది. ఈకార్యక్రమంలో విశాఖ కలెక్టర్ మల్లికార్జున, ప్రభుత్వ అధికారులు, ఆనందపురం వైసీపీ శ్రేణులు ఆయా పదవుల్లో ఉన్నవారు సచివాలయం కన్వీనర్ లు గృహసారధులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## బాలికపై అత్యాచారం కేసులో 11 మంది అరెస్ట్

(విశాఖ క్రైమ్ - ప్రభాత వార్త)

విశాఖలో పదహారేళ్ల మైనర్ బాలిక పై జరిగిన అత్యాచారం కేసులో పలు దిగ్భ్రాంతికమైన విషయాలు వెలుగు చూస్తున్నాయి. విచారణ సందర్భంగా ఆమెపై వారంలో తొమ్మిది మంది ఫోటోగ్రాఫర్‌లతో సహా 13 మంది అత్యాచారం చేశారు. 11 మంది నిందితులను అరెస్ట చేసి కోర్టులో హాజరుపరిచి 14 రిమాండ్‌కు తరలించారు. పరారీలో ఉన్న ప్రధాన నిందితుడు ఇమ్రాన్, షోయబ్ పట్టుకునేందుకు స్పెషల్ టీమ్స్ రంగంలో దిగాయి. మరోవైపు గ్యాంగ్ రేప్ ఘటనపై ఏపి మహిళా కమిషన్ సుమోటోగా స్పందిచింది ఇదిలా ఉండగా ఈ ఘటనలో ఓ వైద్యుడి పాత్రపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి..

### అసలేం జరిగిందింటే...

విశాఖలోని కంచరపాలెంలో ఒక అపార్ట్ మెంట్‌ల ఒడిశా నంఉచి వచ్చిన ఓ కుటుంబం తమ కుమార్తెతో కలిసి జీవిస్తున్నారు. అక్కయ్యపాలెం సమీపంలో పోర్ట్ క్వార్టర్స్ ఏరియా సమీపంలోని మిలిటరీ ఇంజనీరింగ్ సర్వీసెస్ విభాగంలో పని చేస్తున్న ఒక కుటుంబం నివాసం ఉంటుంది. ఈ మేరకు వారి ఇంటిలో కుక్కలకు ఆహారం పెట్టి పని కోసం ఒక మనిషి కావాలని తెలిసిన వారు కోరడంతో ఒడిశ్శా కుటుంబం తమ కుమార్తెను ఆ పనిలో కుదిర్చారు. ఇదిలా ఉండగా ఆ ఇంటికి ఎదురుగా ఉన్న బిల్డింగ్‌లో టైల్స్ వర్క్ చేసే ఇమ్రాన్ అనే యువకుడితో బాలికకు పరిచయం ఏర్పడింది. ఇమ్రాన్ బాలికను ప్రేమిస్తున్నానని చెప్పడంతో నమ్మింది. ఆ బాలిక కూడా ఇమ్రాన్‌ను ప్రేమించింది. దీంతో డిసెంబర్ 17న అతడు బయటకు రమ్మని పిలిస్తే బాలిక వెళ్ళింది. చీకటి పడినా తమ కుమార్తె ఇంటికి చేరుకోకపోవడంతో బాలిక తండ్రి 18న పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు. ఆ బాలికను వెతికే క్రమంలో ఝూర్ఖండ్ కూడా వెతికారు. పోలీసులు, బాలిక తల్లిదండ్రులు, ఆమె పనిచేసిన చోట స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు ఏపీలోని కొన్ని జిల్లాలు, ఝూర్ఖండ్‌లో వెలికారు. అయితే ఎటువంటి సమాచారం లభించలేదు. ఈ క్రమంలో బాలిక ఒడిశాలోనే ఉన్నట్లు గుర్తించారు.

### బాలికను గుర్తించి విశాఖకు తీసుకొచ్చారు...

విశాఖలో కనిపించకుండా పోయిన బాలిక, సొంత గ్రామమైన ఒడిశాలోని పనిముంద్రకు వెళ్లిందని పోలీసులు గుర్తించారు. ఒడిశా నుంచి విశాఖ తీసుకుని వచ్చిన ఆ బాలిక రెండు, మూడు రోజుల పాటు మాట్లాడలేకపోయింది. చివరకు డిసెంబర్ 31న అసలేం జరిగిందో వివరించింది. డిసెంబర్ 17న ఇమ్రాన్‌తో కలిసి బయటకు వెళ్లిన బాలికను ఒక హోటల్‌లో రేప్ చేశారు. ఆ తర్వాత అతడి స్నేహితుడిని ఆ హోటల్‌కు రమ్మని ఫోన్ చేశాడు. అతడు కూడా ఆ బాలికను బెదిరించి రేప్ చేశాడు. అక్కడ నుంచి ఆ బాలిక తప్పించుకుంది. తాను ప్రేమించిన వ్యక్తి తనని ఇలా మోసం చేయడంతో ఆ బాలిక కుంగిపోయింది. ఏం చేయాలో తెలియక బీచ్‌కు చేరుకుని అక్కడ ఏడుస్తూ కూర్చుంది. బాలిక ఏడవడాన్ని అక్కడున్న సందర్శకులు చాలా మంది గమనించారు. కానీ ఎవరూ ఆమెను ప్రశ్నించలేదు. అయితే బీచ్‌లో సందర్శకులకు ఫొటోలు తీసే ఒక వ్యక్తి ఆ బాలికను చేరుకుని విషయం అడిగి తెలుసుకున్నాడు. ఆమెను ఓదారుస్తూ ఆమెకు మంచి మాటలు చెప్పాడు. ఆమెను తనతో ఫ్రెండ్ రూంకి తీసుకుని వెళ్లాడు. అక్కడ అతనితో పాటు మరో ఏడుగురు కలిసి ఆ బాలికను అత్యాచారం చేశారు. ఆ తర్వాత సిటీలోని పలు లాడ్జీలు, హోటల్స్ తిప్పుతూ ఆ బాలికపై డిసెంబర్ 22వ తేదీ వరకు ఈ ఎనిమిది మంది పలుమార్లు అత్యాచారం చేశారు. ఆ తర్వాతవారి నుంచి ఎలాగోలా తప్పించుకుని ఆ బాలిక తన గ్రామానికి చేరుకుంది. ఆ విషయం తెలిసిన పోలీసులు ఆ గ్రామానికి బాలిక తల్లిదండ్రుల సహాయంతో చేరుకుని విశాఖ తీసుకుని వచ్చారు.

### పోక్సో కేసు నమోదు... నిందితుల అరెస్ట్....

బాలికను గుర్తించి విశాఖకు తీసుకొచ్చిన తర్వాత బాలిక ఏం మాట్లాడలేకపోయింది. తర్వాత డిసెంబర్ 30న తల్లిదండ్రులు, పోలీసులు మెల్లగా ఆమెతో మాట్లాడి అసలు విషయం తెలుసుకునే ప్రయత్నం చేశారు. డిసెంబర్ 31న బాలిక ధైర్యం తెచ్చుకుని అసలేం జరిగిందో వివరించింది. డిసెంబర్ 17వ తేదీ నుంచి డిసెంబర 22 వ తేదీ వరకు తనను కొంత మంది మలు మార్లు అత్యాచారం చేశారని బాలిక పోలీసులకు చెప్పింది. బాలిక చెప్పిన వివరాలు ఆధారంగా పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. 13 మందిలో మొత్తం 11 మంది నిందితులను అరెస్టు చేశామని, మిగిలిన ఇద్దరి కోసం ప్రత్యేక బృందాలను నియమించామని డీసీపీ శ్రీనివాస్ తెలిపారు. 11 మంది నిందితులను 14 రోజులు రిమాండ్‌కు తరలించారు. బీచ్ ఫొటో గ్రాఫర్లలో కొందరి నిర్వాకం స్థానికంగా సంచలనం రేపింది. జరిగిన ఘటనపై చిరువ్యాపారులు, పర్యాటకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి దారుణాలు జరగకుండా ఉండాలంటే నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

## గెలుపే లక్ష్యంగా వైసిపి అధిష్టానం అడుగులు...

పాడేరు, జనవరి2, ప్రభాతవార్త

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ప్రత్యేక దృష్టి కేంద్రీకరించింది. ఇందులో భాగంగా అల్లూరిసీతారామరాజు జిల్లాలో జరగనున్న ఎన్నికల్లో ఎంపి, ఎమ్మెల్యే అభ్యర్థులను మార్చుతూ నిర్ణయం తీసుకుంది. మంగళవారం రాత్రి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, ప్రభుత్వ ముఖ్య సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి సమక్ష ంలో 27 మంది ఎంపి, ఎమ్మెల్యే అభ్యర్ధులను ప్రకటించారు. వైసిపి అరకు పార్లమెంట్ అభ్యర్థిగా పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మిని, పాడేరు వైసిపి ఇన్‌చార్జి ఇన్‌చార్జిగా మత స్యరాస విశ్వేశ్వరరాజును అలాగే అరకు అసెంబ్లీ ఇన్‌చార్జిగా గొడ్డేటిమాధవి(అరకు ఎంపి) ప్రకటించారు. అయితే అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణను అధిష్టాణం ప్రక్కన పెట్టింది. అయితే అరకు ఎంపి మాధవిని ఎవరూ ఊహించని విధంగా అరకు అసెంబ్లీ ఇన్‌చార్జిగా వైసిపి అధిష్ఠాం ప్రకటించడంతో ఎమ్మెల్యేపాల్గుణ వర్గం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మికి మళ్లీ అధిష్ణాణం పాడేరు టిక్కెట్ ఇచ్చి పోటీ చేయిస్తుందని అనుకున్న తరుణంలో అనూహ్యంగా అరకు ఎంపి టిక్కెట్ ఖరారు చేయడంతో ఎమ్మెల్యే అనుచరులు షాక్ గురయ్యారు. పాడేరు ఎమ్మెల్యే టిక్కెట్ కోసం మత్స్యరాస విశ్వేశ్వరరాజు, జి.మాడుగుల జెడ్పీటిసి డా.మత్స్యరాస వెంకటలక్ష్మి ప్రయత్నాలు తీవ్రంగా చేసారు. చివరికి పాడేరు ఇన్‌చార్జిగా మత్స్యరాస విశ్వేశ్వరరాజు వైసిపి అధిష్ణాణం ఎంపిక చేసింది. పాడేరు ఎంపి గొడ్డేటి మాధవి గర్భందాల్చి ఉన్న సమయంలో కూడా పార్టీ అధిష్ణాణం ఎంపి మాధవి వైపు అరకు టిక్కెట్ ఇవ్వాలని నిర్ణయంకు రావడం అందరినీ ఆశ్చర్యపరిచింది.

అనకాపల్లి అసెంబ్లీ సమన్వయ కర్తగా కశింకోటకు చెందిన మలసాల భరత్‌కుమార్‌ను డా.సత్యవతి స్థానంలో నియమించినట్లు తెలుస్తోంది.

## పాయకరావుపేట నియోజకవర్గానికి వైకాపా సమన్వయకర్తగా కంబాల జోగులు

నక్కపల్లి, జనవరి 2, ప్రభాతవార్త

పాయకరావుపేట నియోజవర్గం వైకాపా సమన్వయకర్తగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రస్తుత విజయనగరం జిల్లా రాజాం నియోజక వర్గం ఎమ్మెల్యే కంబాల జోగులను నియమిస్తూ కేంద్ర కార్యాలయం నుంచి మంగళవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. ఇక్కడ ప్రస్తుతం ఎమ్మెల్యేగా ఉన్న గొల్ల బాబురావును రాజ్యసభకు ఫిబ్రవరిలో పంపిస్తున్నట్లు చెప్పడంతో ఇక్కడ నుంచి జోగులకు ప్రాధాన్యత కల్పించారు. ఇప్పటివరకు ఈ నియోజకవర్గంలో ఎవరికి ఎవరికని తర్జనభజన పడిన పాయకరావుపేట నియోజకవర్గ ప్రజలకు పార్టీ నాయకులకు ఎప్పుడైతే కంబాల జోగులు పేరు ఖరారు అయిందో అప్పుడే ఒకసారిగా నియోజకవర్గంలో చర్చనీయాంశం అయింది కంబాల జోగులు శ్రీకాకుళం జిల్లా రాజాం మండలం సారధి గ్రామంలో గవరయ్య(దివంగత)కు 1968లో జన్మించారు. అతను 1984లో శ్రీకాకుళం మునిసిపల్ హైస్కూల్ నుండి ఎస్ఎస్‌సీ పూర్తి చేసారు. 1991లో శ్రీకాకుళంలోని ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల నుండి బిఎ పూర్తి చేసాడు. ఆల్ సెయింట్స్ క్రిస్టియన్ లా కాలేజీ, విశాఖపట్నం, ఆంధ్ర విశ్వవిద్యాలయం నుండి ఎల్ఎల్‌బి పూర్తి చేసాడు. పీఆర్పీ (ప్రజారాజ్యం పార్టీ)లో చేరారు. 2004లో, ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికలలో, పీఆర్పీ నుండి అత్యధిక మెజారిటీతో 27,923 ఓట్లతో శాసనసభ (ఎమ్మెల్యే)గా ఎన్నికయ్యారు. అతను వైఎస్సార్‌సీపీ (యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీలో) చేరాడు. 2014లో ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ నుంచి అత్యధికంగా 69,192 ఓట్ల మెజారిటీతో శాసనసభ సభ్యుడిగా (ఎమ్మెల్యే) గెలుపొందారు. 2019లో, ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికలలో, అతను వైఎస్సార్‌సీపీ నుండి రాజాం నియోజకవర్గం నుండి అత్యధికంగా 83561 ఓట్ల మెజారిటీతో శాసనసభ (ఎమ్మెల్యే)గా ఎన్నికయ్యారు.

## మావోయిస్టు ప్రభావిత గ్రామాలను సందర్శించిన చింతపల్లి అదనపు ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ పాడేరు సబ్ కలెక్టర్ ధాత్రి రెడ్డి

### గిరి యువకులకు క్రీడ సామాగ్రి పంపిణీ -పలు గ్రామాల సమస్యలపై వినతుల స్వీకరణ -గిరి గ్రామాల అభివృద్ధికి సహకరిస్తాం : అదనపు ఎస్పీ, సబ్ కలెక్టర్

గూడెంకొత్తవీధి, జనవరి 2, ప్రభాతవార్త

మావోయిస్టు ప్రభావిత గిరి గ్రామాల అభివృద్ధికి సహకరిస్తామని చింతపల్లి అదనపు ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్, పాడేరు సబ్ కలెక్టర్ ధాత్రి రెడ్డి అన్నారు. మంగళవారం మావోయిస్టు ప్రభావిత గ్రామాలైన జి.కొత్తపాలెం, కొమ్ము సంపంగి, కొయ్యూరు మండల పరిధిలోని మండపల్లి గ్రామాలను సందర్శించారు. కొద్దిరోజులు క్రితం జీకేవీది పోలీసులు పర్యటించి ఆ గ్రామాల్లో ఉన్న సమస్యలను చింతపల్లి అదనపు ఎస్పికు తెలియజేయగా అదనపు ఎస్పీ సంబంధిత సమస్యలను పరిష్కరించే దిశగా పాడేరు సబ్ కలెక్టర్ తో ఆ గ్రామాలను పర్యటించి ఆ ప్రజలతో మమేకమై వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మండపల్లి గ్రామ ప్రజలు రేషన్ బియ్యం, అంగన్వాడీల సరుకులు తీసుకోవడానికి సుమారు 70 కిలో మీటర్లు ప్రయాణం చేసి రెండు రోజులపాటు నడిచి మఠం భీమవరం వెళ్లి రేషన్ తీసుకువచ్చే పరిస్థితి ఉందని తమకు సమీపంలో ఉన్న జీకేవీధి మండలానికి చెందిన పీకే గూడెంలో రేషన్ ఇచ్చేలాగా చర్యలు చేపట్టాలని కోరారు. అందుకు సానుకూలంగా స్పందించిన సబ్ కలెక్టర్ సమస్యను పరిష్కరిస్తామని జీకేవీది మండలంలో రేషన్ ఇచ్చేలాగా చర్యలు చేపడతామన్నారు. కొంతమంది వయో వృద్ధులకు, వితంతువులకు పెన్షన్ రావట్లేదని అదేవిధంగా ఆధార్ కార్డు లేని కారణంగా పెన్షన్లు నోచుకోవడం లేదని స్కూల్లో పిల్లలకు అడ్మిషన్ కష్టమవుతుందని తెలియజేయగా వెంటనే ఆధార్ సెంటర్ జీకేవీధి మండల కేంద్రంలో వారపు సంత రోజున ప్రత్యేకంగా ఏర్పాటు చేసి సమస్య తీర్చమని అలాగే ఆర్ఓఎఫ్ఆర్ అందరికీ అందేలాగా చొరవ చూపాలని కొత్తపాలెం గ్రామంలో రేషన్ పంపిణీని పీకే గూడెంలో అందించే విధంగా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మారుమూల ప్రాంతాలలో ఆర్ఓఎఫ్ ఆర్ పట్టాల పంపిణీలు, ఆధార్ క్యాంపులు నిర్వహించుట, పెన్షన్ల పంపిణీ వంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. యువత చెడు మార్గాలు ఎంచుకోవద్దని పిల్లల్ని జాగ్రత్తగా చూసుకోవాల్సిన అవసరం తల్లిదండ్రులపై ఉందని రేపటి భవిష్యత్తుకు నేటి నుండే పునాదులు నిర్మించాలని సలహాలు సూచనలు ఇచ్చారు. యువత గ్రామాలలో ఖాళీగా ఉండకుండా ప్రభుత్వం అందిస్తున్న వివిధ ఉపాధి మార్గాలను ఎంచుకొని స్వయం అభివృద్ధి దిశగా మార్పు చెందాలన్నారు. చట్రాయి గ్రామంలో పాఠశాల సమస్యను పరిష్కరిస్తామని అన్నారు. గ్రామాలలో ఎటువంటి సమస్యలు ఉన్న సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలన్నారు. గ్రామాలలో సమస్యల వినతులు స్వీకరించి యువతకు వాలీబాల్ కిట్లు ఇతర క్రీడా సామాగ్రిని అందించారు. రక్తహీనతతో బాధపడుతున్న గర్భిణీలను ఆస్పత్రికి తరలించాలని సక్రమంగా పోషకాహార విలువలతో కూడిన ఆహారాన్ని అందించాలన్నారు. విద్యార్థులతో ముచ్చటించి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. తమ గ్రామాలను సందర్శించి సమస్యలు తెలుసుకోవడంపై పలు గ్రామాల ప్రజలు ఆనంద వ్యక్తం చేస్తూ పోలీసు వ్యవస్థ ద్వారా తమకు రహదారులు గ్రామాల అభివృద్ధి సాధ్యపడుతుందని అన్నారు. తమ అభివృద్ధికి సహకరిస్తున్న పోలీసు శాఖ మరియు ఇతర శాఖలకు అధికారులకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. జీకేవీధి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అశోక్ కుమార్, సబ్ ఇన్‌స్పెక్టర్ అప్పల సూరి, ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, డిప్యూటీ తహశీల్దార్ కుమార స్వామి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ మహాదేవ్, ఈఓపిఆర్డి పాపారావు, కో ఆప్షన్ సభ్యులు షేక్ దావూద్, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, మహిళా పోలీసులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## 10, 11 తేదీలలో గీతం ఎక్సలెన్స్‌మీట్-2024

విశాఖపట్నం, జనవరి 2, ప్రభాతవార్త




వాణిజ్య విద్యను అభ్యసించే విద్యార్థు లలో నాయకత్వ లక్షణాలతో పాటు క్రీడా సాంస్కృతిక నైపుణ్యాలను వెలికి తీయడానికి గీతం డీమ్డ్ విశ్వవిద్యాల యం బిజినెస్ స్కూల్ డీన్ ప్రొఫెసర్ రాజాఫణి పప్పు తెలిపారు. మంగళవారం ఆహ్వానం కమిటీతో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో జెమ్ వివరాలను వెల్లడించారు జెమ్ కన్వీనర్, సీనియర్ ప్రొఫెసర్ కె అశోక్ వివరాలను తెలియజేస్తూ గత 30సంవత్సరాలుగా జెమ్‌ను జాతీయ స్థాయిలో నిర్వహిస్తూ వస్తున్నామని ఎందరో విద్యార్థుల ప్రతిభకు వేదికగా జెమ్ నిలించిందన్నారు. ఈ ఏడాది కర్తవ్య పేరిట నిర్వహిస్తున్న జెమ్- 24 యువజనోత్సవాన్ని బాధ్యతాయుతమైన సంస్థల నిర్మాణంలో యువజనుల పాత్రను తెలిపే విధంగా వాణాజ్య అంశాలపై వర్క్‌షాప్‌లు సమకాలీన కార్పొరేట్ రంగం ఎదుర్కొంటున్న సవాళ్ళ పై చర్చలతో పాటు స్టార్టప్‌ల ప్రోత్సహంపై ప్రముఖల ప్రసంగాలను ఏర్పాటు చేస్తున్నామని అదే విధంగా జెమ్-24 నిర్వహణలో విద్యార్థులు చీఫ్ ఎక్సిక్యూటివ్ ఆఫీసర్, సెక్రటరీ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్, చీఫ్ ఫైనాన్స్ ఆఫీసర్ క్రియోటివ్ ఆఫీసర్ క్రియెటివ్ డైరెక్టర్ కల్చరల్ డైరెక్టర్, స్పోర్ట్సు డైరెక్టర్ మీడియ4ఆ డైరెక్టర్ హోదాలో అనుభవ పూర్వకంగా తెలుసుకునేందుకు పనిచేస్తారని పేర్కొన్నారు. వాణిజ్య విద్యను అభ్యసించే విద్యార్థులకు నిర్వహణ సామర్థ్యం పెంచడానికి జెమ్ 24 వేదికగా ఉపయోగపడుతుందన్నారు. జెమ్ 24, చీఫ్ ఎక్సిక్యూటివ్ ఆఫీసర్ వ్యవహరిస్తున్నా ఐ సింధువర్మ మాట్లాడుతూ యువజనోత్సవంలో భాగంగా విద్యార్థులలో మేనేజ్ మెంట్ నైపుణ్యాలను వెలికి తీసే విధంగా యంగ్ మేనేజర్ కౌటిల్య విజ్ఞాన సభ బ్రాండ్ ట్రక్, స్వపోలీ, ఇగ్రైటర్స్ పాథ్, క్విజ్ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వీటితో పాటు క్రికెట్, బ్యాడ్మింటన్, త్రోబాల్, బాస్కెట్‌బాల్, వాలీబాల్, చెస్, అథ్లెంటిక్స్, పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జెమ్ 24 ఛీఫ్ ఎక్సిక్యూటివ్ ఆఫీసర్‌గా వ్యవహరిస్తున్నా ఐ సింధు వర్మ మాట్లాడుతూ యువజనోత్సవంలో భాగంగా విద్యార్థులలో మేనేజ్‌మెంట్ నైపుణ్యాలను వెలికి తీసే విధంగా యంగ మేనేజర్ కౌటిల్య విజ్ఞాన సభ, బ్రాండ్ ట్రక్, స్వపోలీ, బాస్కెట్‌బాల్, వాలీబాల్, చెస్, అథ్లెంటిక్స్ పోటీలను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. విజేతలకు నగదు బహుమతులను సర్టిఫికేట్‌లను అందజేస్తామన్నారు. విద్యార్థుల ఆధ్వర్యంలో ఫా ్యషన్ షో , రాక్‌బాండ్, సాంస్కృతిక ప్రదర్శనలు ఉంటాయని తెలియజేశారు. విలేకర్లు సమావేశంలో కార్యక్రమంలో జెమ్ 24 నిర్వాహక కమిటీ కో-కన్వీనర్ డాక్టర్ జోషఫ్‌పాల్, వి చందనతో పాటు నిర్వహక కమిటీ బృందం సభ్యులు పాల్గొన్నారు.

## వెనక్కు వెళ్లిన సముద్రం -ఆందోళనలో ప్రజలు

విశాఖపట్నం, జనవరి 2, ప్రభాతవార్త

జపాన్‌లో భారీ భూకంపం ప్రభావమో అమావాస్య, పౌర్ణమి సమయాల్లో కలిగే వాతావరణ ప్రభావమో తెలియదు గానీ విశాఖలో సోమవారం సముద్రం కాస్త వెనక్కు మళ్ళింది ఇదే సమయంలో నూతన సంవత్సర వేడుకలు కూడా కలిసి రావడంతో విశాఖ బీచ్‌కు సందర్శకులు పోటేత్తారు సుదూర ప్రాంతాల నుంచి విశాఖలో గడిపేందుకు పర్యాటకలు భ్భారీ ఎత్తున రాగా, ఆది సోమవారాల్లో ఎక్కువ సేపు ఇక్కడ ఉన్నారు. నగర వాసులు కూడా జతకలడంతో బీచ్ ప్రాంతాలు కిటకిటలాడయి ఆదివారం రాత్రి పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు. వాహనాల్ని లోనకు అనుమతించలేదు ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం కూడా ఆర్కే బీచ్ కు భారీగా జనం చేరుకుని కేరింతులు కొట్టారు. సముద్రంలో జలకాలాడారు రాళ్ళ మధ్య సెల్ఫిలు దిగి ఆనందంగా గడిపారు. జంటలుగా సంబరాలు జరుపుకొన్నారు. హ్యాపీ న్యూ ఇయర్ అంటూ కేకలు వేశారు.

# నేటి కమ్యూనిస్టులకు ఆదర్శం బర్దన్ జీవితం



విశాఖసిటీ జనవరి 2, ప్రభాతవార్త

నేటి యువతరం కమ్యూనిస్టులకు కామ్రేడ్ ఎబి.బర్దన్ జీవితం ఆదర్శమని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు పేర్కొన్నారు. సీపీఐ మాజీ జాతీయ కార్యదర్శి కార్మిక సంఘం నేత కామ్రేడ్ ఎబి.బర్దన్ వర్ధంతి సభ సీపీఐ విశాఖ జిల్లా కార్యాలయంలో మంగళవారం జరిగింది. ముందుగా బర్దన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పైడిరాజు మాట్లాడుతూ బర్దన్ విద్యార్థి ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారు. అనంతరం పార్టీ జాతీయ కార్యదర్శి బాధ్యతలు చేపట్టిన తరువాత వామపక్ష ఐక్య ఉద్యమ కార్యాచరణకు విశేష కృషి చేశారని అన్నారు. ఆయన కమ్యూనిస్టు జీవితంలో సుమారు 20 సార్లు అరెస్టు కాబడి నాలుగేళ్లకు పైగా జీవితం గడిపారని అన్నారు. 1957లో మహారాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో నాగ్‌పూర్ స్థానం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా గెలుపొందిన సిపిఐ అనుబంధ కార్మిక సంఘం ఏఐటీయూసీకి పనిచేశారని అన్నారు. 1990 లో దేశ రాజకీయాల్లో ప్రవేశించి సిపిఐ జాతీయ ఉప ప్రధాన కార్యదర్శిగా ఎదిగారు. 1996 లో యూపీఏ 1 సంకీర్ణ ప్రభుత్వంలో సీపీఐ చేరడంలో బర్దన్ కీలక పాత్ర పోషించారన్నారు. అప్పటివరకు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఉన్న ఇంద్రజిత్ గుప్త హోంమంత్రి కావడంతో బర్దన్ ప్రధాన కార్యదర్శి అయ్యారని ,2012 మార్చి వరకూ ఆయన ఆ పదవిలోనే కొనసాగుతూ పార్టీ పటిష్టతకు విశేష కృషి చేశారని అన్నారు. నాటి కాంగ్రెస్, భాజపాయేతర పక్షాలను థర్డ్ ఫ్రంట్‌గా ఒక్క తాటిపైకి తీసుకురావడంలో బర్దన్ విశేషంగా కృషి చేశారని కొనియాడారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎ.విమల, జిఎస్‌జె అచ్యుతరావు, సిఎస్ ప్రసాద్, నాయకులు ఎస్.బేగం, బి.వప్పు, కె.వనజాక్షి, జి.కాసులరెడ్డి, ఎ.దేవుడమ్మ, గాయత్రి వై.రాంబాబు, ఎం.శ్రీనివాస్, బి.అశోక్ పాల్గొన్నారు.

# జగనన్న గోరుముద్ద పథకం అమలుతీరు పరిశీలించిన ఎపిఎస్సీపీసీఆర్

జగదాంబ, జనవరి 2, ప్రభాతవార్త



రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం అమలు చేస్తున్న విద్యార్థుల మధ్యాహ్న భోజన పథకం జగనన్నగోరుముద్ద అమలు తీరును ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ (ఎపిఎస్సీపీసీఆర్) సభ్యులు డా.గొండుసీతారాం సీతమ్మధార జీవిఎంసి ఎన్ఎంసిహెచ్ స్కూల్‌లో భోజన సమయంలో పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేసారు. అనంతరం విద్యార్థులతోను, విద్యాశాఖాధికారులు, మధ్యాహ్న భోజన పథక నిర్వాహకులు, అక్షయ పాత్ర ప్రతినిధులతో మాట్లాడారు. మొత్తం ఎంత మంది విద్యార్థులు ఈ భోజనాన్ని స్వీకరిస్తున్నారు. స్వీకరించని వారి శాతం ఎంత, ఇటువంటి పిల్లలు, వారి తల్లిదండ్రులకు పౌష్టికాహారంపై ఎటువంటి అవగాహనా చర్యలు చేపడుతున్నారు, కోడిగుడ్డు నాణ్యత, బరువుపై ఆరా తీశారు. ప్రతి దినం అందించే మెనూపైనా పూర్తి వివరాలను సేకరించారు. అనంతరం ఎపిఎస్సీపీసీఆర్ చైర్మన్ కేసలిఅప్పారావు సూచనల మేరకు రాష్ట్రవ్యాప్తంగా అన్నిజిల్లాల్లో మధ్యాహ్న భోజన పథకం పరిశీలన జరుపుతున్నామన్నారు. ఈ భోజన పథకాన్ని శతశాతం పిల్లలు స్వీకరించి పౌష్టికాహార లోపం లేని విద్యార్థులుగా నిలవాలన్నదే తమ లక్ష్యమన్నారు. ఈ పథకంలోఅమలులో ఏవైనా ఇబ్బందులు, సమస్య ఉంటే ఎపిఎస్సీపీసీఆర్ 2018 ఆధ్వర్యంలో అందించాలని కోరారు. ఈ పర్యటనలో సీతమ్మధార మండల విద్యాశాఖాధికారి డి.రమారావు, మధ్యాహ్న భోజన పథకం పనితీరు పరిశీలన అధికారి జెఎస్.శాస్త్రి, అక్షయపాత్ర ఫౌండేషన్‌మేనేజర్ వి.రామ్‌మోహన్, స్కూల్ ప్రిన్సిపాల్ రామ్‌ప్రసాద్, స్కూల్ పేరెంట్స్‌కమిటీ చైర్‌పర్సన్ పి.లక్ష్మి, ఎస్.కరుణాకర్, ఇ.హేమా, వార్డుసచివాలయం మహిళా సంరక్షణ కార్యదర్శులు, సంక్షేమ,ఆరోగ్య, కార్యదర్శులు పాల్గొన్నారు.

# వైసీపీ పాలనలో మహిళలపై అఘాయిత్యాలు పెరిగిపోయాయి : వంగలపూడి అనిత

విశాఖసిటీ జనవరి 2, ప్రభాతవార్త



వైసీపీ ప్రభుత్వంలో మహిళలపై అఘాయిత్యాలు పెరిగిపోయాయని గత ఏడాది డిసెంబర్‌లో ఎక్కువ కేసులు నమోదు అయ్యాయని టిడిపి రాష్ట్ర మహిళాధ్యక్షురాలు వంగలపూడి అనిత అన్నారు. మంగళవారం ఎన్‌టీఆర్ భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అంతకు ముందుకూడా మహిళలను నా అక్కచెల్లెమ్మలు అని అంటున్నారని కొన్ని గణాంకాలు చూస్తుంటే జగన్ ఆలోచనలు మహిళలకు వ్యతిరేకంగా ఉంటాయని ఆమె ఆరోపించారు. జగన్ చేతగాని తనం ధనదాహం వలన ఇప్పటికి 1లక్ష578 కేసులు రికార్డు అయ్యాయని ఆమె తెలిపారు. ఇంకా నమోదు కాని కేసులు ఎన్ని ఉన్నాయోనని ఆమె ఆరోపించారు. దేశంలో మొదటిస్థానంలో ఆంధ్రని ఉంచాలని చెప్పి ఏపి ని ఇప్పుడు నాశనం చేసారని ఇదే అక్కచెల్లెమ్మలు ఇప్పుడు జగనన్‌ని వద్దు అనుకుంటున్నారని ఆమె చెప్పారు. ప్రకాశ్మాలో ఒడిషా నుండి బ్రతుకు తెరువుకోసం ఒక కుటుంబం నగరానికి వచ్చిందని ఆటువంటి వారిపై మానవమృగాలు సుమారు11 మంది అత్యాచారం చేసారని వినగానే ఎంతో ఆవేదన చెందామని తెలిపారు. దీంతో ఆమెను పలకరించడానికి ప్రయత్నిస్తే వారిని ఎక్కడ ఉంచారో ఈ ప్రభుత్వం తెలియడంలేదని , పోలీసులు ఆసుపత్రిలో ఉన్నారని చెప్పితే అక్కడకు కూడా వెళ్ళామని అక్కడ చూస్తే అక్కడ కూడాలేదని వారు అసలు ఎక్కడ ఉన్నారో తెలపాలని ఆమె డిమాండ్ చేసారు. డిసెంబర్ 18 న బాధితురాలు తండ్రి తమ కుమార్తె కనిపించడంలేదని పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని అసలు అప్పుడే పోలీసులు చర్యలు తీసుకొని ఉంటే ఇంత అఘాయిత్యం జరిగేది కాదని ఆమె తెలిపారు. దీనిపై బాధ్యత ఎవరు తీసుకుంటారని దళితులు ఆయన హోమ్‌మినిస్టర్ ఎక్కడ ఉన్నారని, మహిళాకమిషన్ చర్యలు తీసుకోమని సూచించారు కాని బాధితురాలు కనీసం పరామర్శించడానికి రాలేదని ఆమె దుయ్యబట్టారు. బాధితురాలు ఈ మానవమృగాలు బయపడి ఒడిషా పారిపోయిందని వారి తల్లిదండ్రులు ఆమె ఒడిషాలో ఉందని గుర్తించి తెచ్చేసినట్లు తప్పా పోలీసులు ఏమి పట్టించుకోలేదని ఆమె తెలిపారు. వచ్చిన తరువాత బాధితురాలు ప్రశ్నిస్తే అప్పుడు ఆమె జరిగిన విషయాన్ని చెప్పిందని అసలు దిశాచట్టం ఏమిచేస్తున్నది , పోలీసులు ఎక్కడ ఉన్నారని ఆమె ఆవేదన వ్యక్తంచేసారు. వైసీపీ పాలనలో ఆడపిల్లలు అదృశ్యమైపోతున్నారని జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ చెప్పితే ఆయన పై కేసులు పెట్టారని అసలు గడిచిన 4న్నర సంవత్సరాలలో ఎంతమంది ఆడపిల్లలు కనిపించడంలేదో పోయారో తెలపాలని ఆమె ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో తెలుగుమహిళలు పాల్గొన్నారు.

# రోడ్లు వేస్తున్నారు.... కాలువలు మరిచారు ...

## వర్షం నీరు రోడ్డుమీదకే రావచ్చు.. స్థానికుల మండిపాటు

జ్ఞానాపురం, జనవరి 2, ప్రభాతవార్త



రహదారి విస్తరణలో మౌళిక వసతుల కల్పనపై జీవియంసి దృష్టి సారించడం లేదు. జాతీయ రహదారి నుంచి బర్మాక్యాంపు శ్రీనివాసనగర్‌కు కొత్తగా రహదారి విస్తరణ పనులు జరుగుతున్నాయి. ఈ పనుల నాణ్యత ప్రమాణాలు పక్కన పెడితే విస్తరణలో రోడ్డుకు ఇరువైపుల వేయాల్సిన కాలువలు నిర్మించడం లేదు. బర్మాక్యాంపు రహదారి రెండు వార్డుల పరిధిలోకి వస్తుందని స్థానికులు చెబుతున్నారు. ఈ రోడ్డు 48, 49 వార్డుల పరిధిలో ఉండటంతో స్థానిక కార్పొరేటర్లు దీనిపై పూర్తిస్థాయిలో శ్రద్ధ పెట్టడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. 48వ వార్డు పరిధిలో ఉన్న రోడ్డువైపు మురుగునీరు, వర్షం నీరు పోయేందుకు అవసరమైన కాలువలను జీవియంసి ఏర్పాటు చేస్తోంది. అలాగే రోడ్డుకు మరో వైపు 49వ వార్డు ఉంది. దీని పరిధిలో ఉన్న రహదారికి కాలువ నిర్మాణం చేపట్టడం లేదు. కొండ ఏటవాలు ఎక్కువగా ఉండటంతో వర్షం నీరు రోడ్డుపైనే పారే అవకాశాలు ఎక్కువగా ఉన్నట్లు స్థానికులు చెబుతున్నారు. 40 అడుగులకు పైగా విస్తరణలో నిర్మిస్తున్న రహదారిలో రెండు వైపుల కాలువల నిర్మాణం చేపట్టవలసి ఉంది. ఒకవైపు కాలువ లేకుండా వేయడం, ఆ వైపు భారీగా గృహాలు ఉండటంతో వర్షాకాలం ఎలా నెట్టుకొస్తారో అధికారులకే తెలియాలి. ప్రణాళిక, ఆలోచన లేకుండా రోడ్డు విస్తరణ పనులు నిర్వహించడంపై స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 49వ వార్డు పరిధిలో కాలువ నిర్మిస్తే రోడ్డువైపు ఉన్న స్థానికుల స్థలాలు కోల్పోవలసి ఉంటుందని, వారికి లబ్ధి చేకూర్చేందుకు స్థానికులు కార్పొరేటర్‌పై ఒత్తిడి పెంచడంతోనే ఈ వార్డు పరిధిలో ఉన్న రహదారివైపు కాలువలు లేకుండా రోడ్డు వేస్తున్నట్లు తెలుస్తుంది. దీనిపై స్థానికంగా పరిశీలన చేస్తున్న జీవియంసి అధికారులు ప్రశ్నిస్తే ఒకవైపు కాలువ ద్వారానే నీరు వెళతుందని చెబుతున్నారు. రాజకీయ అండదండలుంటే మేము ఏమి చేయలేమని అధికారులు చెబుతున్నారు. భవిష్యత్‌లో అటువైపు కాలువలు నిర్మిస్తామన్నారు. రోడ్డు వేసిన తర్వాత ఎప్పుడో కాలువలు నిర్మిస్తే అప్పుడైనా ఆక్రమణలను కొట్టడం, నూతనంగా వేసిన రోడ్డును తవ్వడం యధావిధిగా చేయాల్సి వస్తోంది. ఈ పనుల ద్వారా జీవియంసికి అదనపు నిధుల భారమే కాని పనికొచ్చే పనులని స్థానికులు చెబుతున్నారు. అధికారులు ఎలా స్పందిస్తారోనని వేచి చూడాలి.

# ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా గ్రీవెన్స్ నిర్వహించిన కెకె రాజు

విశాఖపట్నం, జనవరి 2, ప్రభాతవార్త



విశాఖ ఉత్తర నియోజకవర్గంలో ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ ఛైర్మన్ కెకె రాజు మంగళవారం విశాఖ ఉత్తర నియోజకవర్గం పార్టీ కార్యాలయం నుంచి పలువురు కార్యాలయానికి విచ్చేసి తమ సమస్యలను కెకె రాజుకి స్వయంగా వచ్చి విన్నవించారు. వారి వద్ద నుంచి సంబంధిత వినతి పత్రాలు దరఖాస్తులు తీసుకొని అధికారులతో మాట్లాడి కొన్ని వెంటనేపరిష్కరించారు. మరికొన్ని సంబంధిత అధికారులకు రిఫర్ చేసి త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

# సీతంలో యూనిటీ గేమింగ్ టూల్‌పై వారం రోజులు కార్యశాల



మాధవధార, జనవరి 3, ప్రభాతవార్త

స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతం ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీరింగ్ రెండవమూడవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు యూనిటీ గేమింగ్ టూల్ పైన ఈనెల 2వ తేది నుంచి 8 తేది వరకు కార్యాశాలను నిర్వహిస్తున్నారు. ఈ కార్యశాల ముఖ్య ఉద్దేశం విద్యార్థులు అందరిలో గేమింగ్ అభివృద్ధి పెంపొందించడం. ఈ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ వారి ఆధ్వర్యంలో నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థకు చెందిన ట్రైనర్ ఎం.సతీష్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఇంజనీరింగ్‌లోని అన్ని విభాగాలకు గేమింగ్ అభివృద్ధి, సాఫ్ట్వేర్‌లో సమాన అవకాశాలు ఉన్నాయని, వాటిని అందిపుచ్చుకోవడంలో విద్యార్థులంతా సఫలీకృతం కావడానికి ఇటువంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని ఆయన విద్యార్థులకు సూచించారు. కళాశాల డైరెక్టర్ డా.మజ్జి శశిభూషణ రావు మాట్లాడుతూ కల్పన, గేమింగ్ పరికల్పన, రూపకల్పన, కార్యనిర్వహణ, కార్యాసాధన ఉండాలని విద్యార్థులకు సూచించారు. అందువల్ల విద్యార్థులంతా తప్పనిసరిగా ఈ కార్యశాలకు హాజరు కావాలని విద్యార్థులకు సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.డి.వి.రామమూర్తి మాట్లాడుతూ గేమింగ్ అభివృద్ధి వల్ల విద్యార్థులకు భవిష్యత్తులో ఎంతగానో లాభం చేకూరుతుందని తెలిపారు. కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి డాక్టర్ జి.వేణుమాధవరావు, ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# స్థానికులకే టికెట్ కేటాయించండి..

## వైసీపీని గెలిపించుకునే బాధ్యత తీసుకుంటాం.. ఆశావాహుల సమావేశంలో స్పష్టీకరణ

అరకులోయ, జనవరి 2, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా, అరకులోయ నియోజకవర్గంలో ఎన్నికల వాతావరణం రోజురోజుకి వేడెక్కుతుంది. అసెంబ్లీ ఎన్నికల సమయం దగ్గర పడుతుండడంతో రాజకీయ పార్టీలు తమ గెలుపు కోసం ఎత్తుకు పై ఎత్తులు వేస్తున్నాయి. అలాగే మరో వైపు ఆయా పార్టీల నుండి పోటీ చేయడానికి టికెట్ ఆశిస్తున్న ఆశావాహుల సంఖ్య కూడా రోజుకి పెరుగుతుండడంతో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. దీనిలో భాగంగా మంగళవారం స్థానిక గిరిజన ఉద్యోగుల భవనంలో వైసిపి పార్టీ నుండి అరకు అసెంబ్లీ, పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేసేందుకు టికెట్ ను ఆశిస్తున్న అసెంబ్లీ టికెట్ ఆశావాహులు సమర్ధి రఘునాథ్, కోడా సింహాద్రి, శెట్టి గంగాధర్ స్వామి, నైని సత్తిబాబు, రేగం మత్స్యలింగం, అరకు పార్లమెంటు టికెట్ ఆశిస్తున్న ఆశావాహి కొరతం ఈశ్వరరావులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి పార్టీ తరఫున అరకు అసెంబ్లీ అభ్యర్థిగా అధిష్టానం స్థానికులకే టికెట్ కేటాయించాలన్నారు. అరకులోయ నియోజకవర్గం పరిధిలోకి వచ్చే స్థానికులకు ఎవరికి టికెట్ కేటాయించిన తామంతా ఏకతాటిపై వైసీపీని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని స్పష్టం చేశారు. నియోజకవర్గ ప్రజలంతా స్థానిక నినాదంతో ఉన్నారని, పార్టీ అధిష్టానం దీనిని గుర్తించాలని కోరారు. తాము కూడా నియోజకవర్గం నకు చెందిన వారికే టికెట్ ఇవ్వాలని అధిష్టానాన్ని విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలియజేశారు. తామంతా నిరంతరం వైసిపి బలోపేతానికి, విజయానికి కృషి చేస్తున్నామని చెప్పారు. స్థానిక నినాదంతో ముందుకు వెళ్తున్నామని, అధిష్టానం స్థానికులకు టికెట్ కేటాయించే దిశగా ప్రకటన చేయాలని కోరారు. స్థానికులకు టికెట్ కేటాయించినట్లయితే వైసిపి విజయానికి తిరుగుండదన్నారు. ప్రతి పక్షాలన్నింటికీ సవాలు విసురుతున్నామని, ఎవరు ఎన్ని కుయుక్తులు పన్ని నా వైఎస్ఆర్సీపీ గెలుపు ఖాయమని వారంతా ముక్త కంఠంతో చెప్పారు. ప్రజలు వైసిపి పక్షాన ఉన్నారని, రాష్ట్రమంతా అన్ని సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని తెలిపారు. ఈ సమావేశంలో వైసీపీ పార్టీకి చెందిన నాయకులు పాల్గొన్నారు.

# డయల్ యువర్ పోలీస్ కమిషనర్‌కు 23 ఫిర్యాదులు

## వృద్ధుల ఫిర్యాదుల కోసం అదనంగా 30 నిముషాలు కేటాయించిన సీపీ రవిశంకర్

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



విశాఖ నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ ఏ. రవిశంకర్ శుక్రవారం డయల్ యువర్ సీపీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి నెల 1, 15వ తేదీల్లో ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకూ ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. శుక్రవారం జరిగిన కార్యక్రమంలో నగర పోలీస్ కమిషనర్ 0891-2523408 నంబరులో అందుబాటులో ఉండి 18 మంది కాలర్స్‌తో ఫోన్ మాట్లాడి, తమ సమస్యలను తెలుసుకొన్నారు. అనంతరం సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి ఫిర్యాదుదారుల సమస్యలకు చట్టపరమైన చర్యలు తీసుకొని పరిష్కరించాలని ఆదేశించారు.

### వృద్ధుల నుండి వెల్లువెత్తిన ఫిర్యాదులు ...

డయల్ యువర్ పోలీస్ కమిషనర్ కార్యాలక్రమంలో వృద్ధుల ఫిర్యాదుల కోసం సీపీ అదనంగా 30 నిముషాలు కేటాయించారు. దీంతో పలువురు వృద్ధులు తమ సమస్యలను సీపీకి వెల్లడించుకొన్నారు. ఎంవిపికి చెందిన 74 ఏళ్ళ వృద్ధుడు తన కోడలు వేరొకరితో అక్రమ సంబంధం పెట్టుకొని కొడుకుని, పిల్లలని, వారిని ఇబ్బంది పెడుతున్నారని న్యాయం చెయ్యమని ఫిర్యాదు చేసారు. టూ టూన్‌కి చెందిన 74 ఏళ్ళ వృద్ధురాలు తను అపార్ట్మెంట్‌లో నాలుగు ఫ్లాట్స్‌ను వారికీ తెలియకుండా రిజిస్ట్రేషన్ చేయించుకొని మోసం చేసారని న్యాయం చెయ్యమని ఫిర్యాదు చేసారు. తగరపువలసకు చెందిన 55 ఏళ్ల వృద్ధురాలు తన భర్త చనిపోయిన తర్వాత నుంచి తన కుమారుడు తనని పట్టించుకోవటం లేదని తనని వదిలేసి వేరొక ఇంటిలో ఉంటున్నారని న్యాయం చెయ్యమని ఫిర్యాదు చేసారు. గడిచిన డిసెంబర్ 15న జరిగిన డయల్ యువర్ సి.పి కార్యక్రమానికి 23 ఫిర్యాదులు రాగా, వాటిలో ట్రాఫిక్ సమస్యలకు సంబంధించి రాష్ డ్రైవింగ్, రాంగ్ రూట్‌లో వస్తూ ట్రాఫిక్‌కు అంతరాయం కలగిస్తున్నారని, ఫుట్‌పాత్‌లు ఆక్రమించి దుకాణాలు నడుపుతున్నారని వచ్చిన ఫిర్యాదులకు ఏ.సి.పి స్థాయి అధికారితో దర్యాప్తు చేయించి, ఆయా ప్రాంతాలను ప్రత్యేకముగా సందర్శించి, ప్రత్యామ్నాయ మార్గాలపై పలు ఆదేశాలు జారీ చేసి ఫిరాదులను పరిష్కరించారు, గత డయల్ యువర్ సి.పి కార్యక్రమానికి వచ్చిన 23 ఫిర్యాదులలో 21 ఫిర్యాదులు పరిష్కారం కాగా, మిగిలిన 2 ఫిర్యాదుదారుల ఫిర్యాదులు పరిష్కారం చేశారు. డయల్ యువర్ సి.పి కార్యక్రమానికి 0891-2523408 నంబరుకు కాల్ చేసి నేరుగా ప్రజల సమస్యలను నగర పోలీస్ కమిషనర్ డా.ఏ. రవి శంకర్‌కి తెలియజేయవచ్చు. అదేవిధంగా సిపి రవిశంకర్‌కి వాట్సాప్ ద్వారా ఫొటోస్, వీడియోస్‌తో కూడిన ఫిర్యాదులు 9493336633 నంబరుకు ఇవ్వవచ్చని అధికారులు పేర్కొన్నారు. అలాగే ప్రతీ సోమవారం జరిగే స్పందన కార్యక్రమం ద్వారా కూడా ప్రజలు పోలీస్ కమిషనర్‌కి ఫిర్యాదులు ఇవ్వవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో జి-సెక్షన్ సూపరింటెండెంట్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కార్మికుల ఉమ్మడి ప్రయోజనాల సాధన కోసం కృషి జరగాలి



గాజువాక, జనవరి 2,ప్రభాతవార్త

ఉక్కు ఉద్యమం 1055వ రోజు రిలే నిరాహార దీక్షలో భాగంగా మంగళవారం ఎస్ఎంఎస్ 2 కార్మికులు పాల్గొన్నారు. వారిని ఉద్దేశించి పోరాట కమిటీ సభ్యులు వరసాల శ్రీనివాసరావు మాట్లాడుతూ, నాడు ఉత్తరాంధ్ర జీవనాడి విశాఖ ఉక్కు ఆవిర్భావం కొరకు మన పూర్వీకులు ఎన్నో పోరాటాలు, బలిదానాలు, ప్రాణత్యాగాలు, ద్వారా సాధించిన భారీ పరిశ్రమను 100% అమ్మేస్తాం, అమ్మనివ్వకపోతే మూసేస్తాం కేంద్ర పాలకుల హెచ్చరికలు చేయడం దుర్మార్గమన్నారు. నేడు పూర్వీకుల త్యాగాలను వృధా కానీయం, అని ప్రతిన భూనడం తెలుగు వారి కర్తవ్యం అన్నారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు ఆకాంక్షను దెబ్బతీసే శక్తులను తరిమికొడదాం. సిద్ధంగా ఉండాలన్నారు. తెలుగువారి పట్ల వివక్షత ఈనాటిది కాదని దక్షిణాది రాష్ట్రాల నేతలు తెలుగువారి పట్ల అభ్యంతరకరంగా వ్యవహరించిన ఉదంతాలు ఎన్నో ఉన్నాయి అన్నారు. కాబట్టి మన తెలుగు నేతలు హిందీ పాలకుల గుండెల్లో దడ పుట్టించి,100 ఏళ్ల పార్టీల, నేతల పునాదులపై ప్రకంపనలు సృష్టించి తెలుగోడి దెబ్బ కేంద్రం అబ్బా సత్తా చాటిన స్వర్గీయ నందమూరి తారకరామారావు, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి స్ఫూర్తితో తెలుగు రాష్ట్రాల పాలక, విపక్షాలు, కేంద్రంపై సమిష్టి పోరుకు సమరభేరి మ్రోగించి తెలుగువారి ఆత్మగౌరవ ఆకాంక్ష విశాఖ ఉక్కు తెలుగోడి హక్కును ప్రభుత్వ రంగంలో కొనసాగించి పరిరక్షించాలి, ప్రత్యేక హోదాసాధన కొరకు, కృషి జరగాలని తెలుగువారు కోరుకుంటున్నారన్నారు. పక్క రాష్ట్రాల్లో ఆ రాష్ట్ర ప్రయోజనాల కొరకు అన్ని రాజకీయ పార్టీలు ఏకమై రాష్ట్ర ప్రయోజనాలను కాపాడుకున్న ఉదంతాలు ఎన్నో ఉన్నాయి అన్నారు. ఆ దిశగా మన రాష్ట్రంలో ప్రయత్నాలు జరగకపోవడం దురదృష్టకరమన్నారు. మన రాష్ట్ర ప్రయోజనాలు కొరకు ఇప్పటికైనా కృషి జరగాలన్నారు. ఈ దీక్ష శిబిరంలో పోరాట కమిటీ నాయకులు డి ఆదినారాయణ, నాయుడు, గుమ్మడి నరేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## జనవరి 5న నారా భువనేశ్వరి

# గాజువాక పర్యటన విజయవంతం చేయండి

## -పార్టీ శ్రేణులకు పల్లా పిలుపు

గాజువాక, జనవరి1,ప్రభాతవార్త



నిజం గెలవాలి.....న్యాయమే గెలవాలి అనే కార్యక్రమానికి గాజువాక విచ్చేస్తున్న నారా భువనేశ్వర్‌కు జనవరి 5న అపూర్వమైన స్వాగతం పలకాలని విశాఖ పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులు గాజువాక మాజీ శాసన సభ్యులు పల్లా శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం గాజువాక నియోజవర్గ తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో ముఖ్య ప్రతినిధులు సమావేశం నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవస్థలు అడ్డుపెట్టుకొని జగన్మోహన్ రెడ్డి అన్యాయంగా నారా చంద్రబాబునాయుడుపై అక్రమ కేసులు పెట్టి 53 రోజులపాటు వికృతమైన ఆనందం పొందాడని అన్నారు. నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు మనస్థాపంనకు గురై గాజువాక ప్రాంతంలో మరణించిన 3 కుటుంబాలకు భువనేశ్వరి పరామర్శించి ఎన్టీఆర్ ట్రస్ట్ తరఫున తగిన సహాయాన్ని అందిస్తారని అన్నారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ

# పేదవారికి శ్రీరామరక్షగా జగనన్న ఆరోగ్య సురక్ష పథకం

## పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబురావు -పేట పీహెచ్‌సిలో రెండవ విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం



పాయకరావుపేట, జనవరి 2, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రెండో విడత ఎంతో ప్రతిష్టాత్మక ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష పథకం పేదవాడికి శ్రీరామరక్ష కానున్నట్లు పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబురావు తెలిపారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రెండవ విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఆయన స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రెండవ విడత ఆరోగ్య సురక్ష పథకాన్ని ప్రారంభించారు. ఇందులో భాగంగా ఎమ్మెల్యే గొల్ల బాబురావు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారులు, సిబ్బంది, వైసిపి నాయకులు, పార్టీ శ్రేణులతో కలిసి ఈ పథకానికి సంబంధించి బ్రోచర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాబురావు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి ఒక్క పేదవాడికి ప్రభుత్వ వైద్యం అందాలన్నదే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి లక్ష్యం పెట్టుకుని పనిచేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలన్న ఉద్దేశంతో మరలా రెండో విడత ఈ పథకానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. జగనన్న ఆరోగ్య సురక్ష పథకం పేద బడుగు, బలహీన, అట్టడుగు వర్గాల వారికి శ్రీరామరక్ష కానున్నందున ఈ పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే బాబు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పార్వతి తాతారావు, జడ్పిటిసి లంక సూరిబాబు, వైసిపి అనకాపల్లి జిల్లా ప్రచార వింగ్ అధ్యక్షులు దగుపల్లి సాయిబాబా,సర్పంచ్ గారా ఉషశ్రీ ప్రసాద్, మండల వైసిపి నాయకులు, ఉప సర్పంచ్ జనతా శ్రీనివాస్,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే సార్వత్రిక ఎన్నికలలో వైసిపి విజయ ప్రభంజనం ఖాయం

## పార్టీ శ్రేణులంతా మరింత ఉత్సాహంతో పనిచేయాలి -అల్లూరి జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు బొబ్బిలి లక్ష్మణ్

గూడెంకొత్తవీధి, జనవరి 2 ప్రభాతవార్త



రాబోయే 2024 సార్వత్రిక ఎన్నికలలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయ ప్రభంజనం ఖాయమని అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు బొబ్బిలి లక్ష్మణ్ అన్నారు. పార్టీ శ్రేణులు కార్యకర్తలు ఉత్సాహంతో ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని పార్టీని బలోపేతం చేసే దిశగా అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను 90 శాతానికి పైగా అమలు చేస్తూ బడుగు బలహీన వర్గాల వారికి పెద్దపీట వేశారని అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ముఖ్యమంత్రి నేతృత్యంలో పనిచేస్తుందని కొనియాడారు. వాలంటరీ వ్యవస్థ దేశానికే ఆదర్శమని 3000 రూపాయలు పెన్షన్ అందిస్తున్న ఘనత జగన్మోహన్ రెడ్డికి మాత్రమే దక్కుతుందని అన్నారు. ప్రజల అండదండలతో మరో మారు జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీ బలోపేతానికి అందరూ కృషి చేయాలని కోరారు.

# వైసీపీ నేత శీరం నర్సింహమూర్తికి ప్రమాదం

నక్కపల్లి, జనవరి 2, ప్రభాతవార్త

వైసీపీ నక్కపల్లి మండల శాఖ అధ్యక్షులు వీరం నర్సింహమూర్తికి మంగళవారం రాత్రి ప్రమాదం జరిగింది. ఆయన సారిపల్లివానిపాలెం గ్రామం నుంచి అడ్డరోడ్డు బైక్‌పై వెళ్తుండగా, కుక్క అడ్డుగా రావడంతో బైక్ పై నుంచి పడిపోయినట్లు తెలిసింది. దీంతో గాయపడిన నర్సింహమూర్తిని హుటాహుటిన పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు, వైసీపీ నేత యలమంచిలి తాతబాబు తదితరులు అనకాపల్లి ఒక ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లగా అక్కడ నుంచి విశాఖపట్నం ఎంబి హాస్పిటల్‌కు తరలించారు. నర్సింహమూర్తి వెంట పాయకరావుపేట శాసనసభ్యులు గొల్ల బాబూరావు అంబులెన్స్‌లో దగ్గరుండి తీసుకువెళ్లారు. నరసింహమూర్తి త్వరగా కోలుకోవాలని గ్రామస్తులు అభిమానులు అమ్మవారి వద్ద ప్రత్యేక పూజలు చేశారు.

# ఏఎల్ పురంలో గ్రామసభ...

## ఆర్థిక సంవత్సరంలో ముందస్తు ప్రణాళికపై చర్చ

గొలుగొండ, జనవరి 2, ప్రభాతవార్త



ఎల్ పురం మేజర్ పంచాయతీలో నూతన సంవత్సరంలో ఖర్చు చేయబోయే నిధులపై ముందస్తు ప్రణాళికపై గ్రామసభ నిర్వహించారు. సర్పంచ్ లోచుల సుజాత అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ నూతన సంవత్సరంలో పంచాయతీ నిధులను ఏ విధంగా ఖర్చు చేయాలో ముందస్తు ప్రణాళిక ద్వారా సద్విని యోగం చేసుకోవాలని సర్పంచ్ అన్నారు. పంచాయతీ నిర్వహణ పారిశుద్ధ్యం, అభివృద్ధి కార్యక్రమాలు, త్రాగునీరు మెరుగైన సౌకర్యాలు కల్పనకు తగిన నిధులను ఖర్చు చేయాలని ఈ సమావేశంలో తీర్మానించారు. ఓ ప్రణాళిక బద్ధంగా పంచాయతీ నిర్వహణ కార్మికుల జీతభత్యాలు, నూతనంగా చేపట్టి పై ప్రాధాన్యత పనులపై గ్రామసభలో చర్చించారు అదేవిధంగా కొన్ని అంశాలను జతపరిచి తీర్మానం చేశారు. ఈ సమావేశంలో ఎంపీటీసీలు బుల్లి ప్రసాద్, మామిడి కృష్, కార్యదర్శి శ్రీనివాసరావు, సచివాలయ కార్యదర్శి రాజేష్, వార్డు మెంబర్లు, పంచాయతీ కార్యాలయం సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

# పప్పుశెట్టిపాలెంలో ఓటు హక్కు వినియోగంపై.. అవగాహన



గొలుగొండ, జనవరి 2, ప్రభాతవార్త

సార్వత్రిక ఎన్నికల్లో ఓటర్లు తమ ఓటు హక్కును ఎలా వినియోగించుకోవాలో తెలియజేస్తూ మాక్ ఓటింగ్ కార్యక్రమాన్ని పప్పు శెట్టి పాలెంలో పోలింగ్ బూత్ అధికారి అప్పారావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఓటర్ల జాబితాలో పేర్లు ఆధారంగా ప్రతి ఒక్కరూ తమ గుర్తింపు కార్డుతో పోలింగ్ కేంద్రానికి వెళ్లి తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే ఓటు హక్కును నిర్భయంగా ఎలా వినియోగించుకోవాలో తెలియజేస్తూ యంత్రాల మీద స్థానిక వాటర్ ఇచ్చే మాకు ఓటింగ్ ఏర్పాటు చేశారు. మండలంలో అన్ని గ్రామ పంచాయతీల్లో ఓటు హక్కు వినియోగం ఓటర్ల జాబితా పై అవగాహన ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఓటర్లతో పాటు, సర్పంచ్ మాకిరెడ్డి విజయలక్ష్మి, వైసీపీ యూత్ అధ్యక్షుడు మాకిరెడ్డి రామకృష్ణ, రెవెన్యూ సహాయ సిబ్బంది, స్థానిక పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఎపిఎస్ఈఎ-2024 క్యాలెండర్ ఆవిష్కరణ



జగదాంబ, జనవరి 2, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ సర్వేయర్స్ ఎంప్లాయిస్ లెల్ఫేర్ అసోఇయేషన్ (ఎపిఎస్ఇఎ-2024) కేలెండర్‌ను జాయింట్ కలెక్టర్ విశ్వనాథన్ ఆవిష్కరించారు. ఆయనకు సంఘం సభ్యుల పుష్పగుచ్ఛం అందచేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జాయింట్‌కలెక్టర్ విశ్వ నాథన్ మాట్లాడుతూసర్వేయర్‌లందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అధేవిధంగా వైయస్సార్ జగనన్న భూహక్కు భూసర్వే పథకం సర్వేయరలందరూ పూర్తిస్థాయిలో ప్రతిభను కనబరచాలన్నారు. అసోసి యేషన్‌జిల్లా అధ్యక్షడు పంపాన కనకబాబు మాట్లాడుతూ వైయస్ఆర్ జగనన్న పూర్ణ భూహక్కు, రీసర్వే, భూమికి సంబంధించిన హద్దులకోసం ఎటువంటి ప్రజలకు సమస్యలు ఉన్నా, వెనువెంటనే స్పందనలో తలియచేయాని, ఎపిఎస్ఇఎ జిలాల అధ్యక్షుడిగా విశాఖ జిల్లాలో గల సమస్యలన్నింటినీ పరిష్కరించేందుకు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంటామన్నారు. అధేవిధంగా డయల్ యువర్ డిప్యూటీఇన్‌స్పెక్టర్ కార్యక్రమం లో ప్రతి సోమవారం అందుబాటులో ఉంటామని తెలిపారు. ఏవిధమైన సమస్యలున్నా వెంటనే 96652 810886 సెల్‌కు ఫోన్‌చేయాల్సిందిగా కోరారు. ఎస్‌వి ప్రసాద్, పంపాన చరణ్‌తేజ, సర్వేయర్లు,పాల్గొన్నారు.

# ఓటును మిషను ద్వారా వినియోగంపై అవగాహన సదస్సులు

రాజవొమ్మంగి, జనవరి 2, ప్రభాతవార్త :అల్లూరి జిల్లా ఒనాజ వొమ్మంగి మండలంలో గల అన్ని సచివాలయాల సమీప గ్రామాల్లో ఈనెల 4 తేదీ నుండి 10 తేదీ వరకూ మిషన్ల ద్వారా ఓటు వేయ డంపై అవగాహన కార్యక్రమాలను రాజవొమ్మంగి తహాశీల్దారు వై.వి.సుబ్రమణ్యాచారి తెలిపారు. 4న రాజవొమ్మంగి, బడదనాంపల్లి, 5న కొండపల్లి, శరభ వరం, కింద్ర, లాగరాయి గ్రామాలు, 6న దూసరపాము, తంటికొండ, లబ్బర్తి, అనంతగిరి, చీడిపాలెం, 8న ఉర్లాకులపాడు, చెరుకుంపాలెం, జెడ్డంగి, దోనెలపాలెం, 9తేదీన అమీనాబాద్ కాలనీ, వాతంగి, లోదొడ్డి, 10న కొమరాపల్లం, చీడిలింత, వంచంగి, బలిజిపాడు, మారేడుబాక ముగుస్తాయన్నారు.

**మహా విశాఖ నగర పాలక సంస్థ**

**పబ్లిక్ నోటీసు**

Rc.No.E-327566/2022/ACP-II Dt. 02-01-2024

కమీషనర్, మహా విశాఖ నగర పాలక సంస్థ, విశాఖపట్నం వారు చంద్రమపాలెం వద్ద NH-16 రోడ్డు నుండి (Sy.no169) వాంబే కాలనీ వరకు 80 అడుగుల రహదారి వరకు ప్రధాన రహదారికి అనుసంధానించే 60'-00" వెడల్పు గల రహదారి అభివృద్ధిని చూపుతూ రోడ్డు అభివృద్ధి ప్రణాళికను నిబంధనలు అనుసరిచంచి ఆమోదించియున్నారు. ప్రతిపాదిత రహదారి అభివృద్ధిని చూపుతూ రోడ్డు అభివృద్ధి ప్రణాళికను నిబంధనలు అనుసరిచంచి ప్రతిపాదిత 18 మీ.. (60 అడుగులు) రహదారి చంద్రమపాలెం వద్ద NH-16 రోడ్డు నుండి (సర్వే నెం.169) వాంబే కాలనీ వరకు 80 అడుగుల రహదారి వరకు మధురవాడ గ్రామంలోని సర్వే నెం 167పార్ట్, 169పార్ట్, 170పార్ట్, 172పార్ట్, 174పార్ట్,175పార్ట్ తయారుచేయడమైనది. ప్రస్తుతముఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము వారు టి.డి.ఆర్. లు ఆమోదము కొరకు నూతన నిబంధనలు జారిచేసియున్నారు. (Govt Memo.No.2250050/M2/2023, Dt.30.10.2023).

| | | | |
|---|---|---|---|
| RDP No. L-20 | M/S Heritage Builders & Developers Rep by Managing Partner Sri Earedla Ashok Kumar S/o late Pandu Ranga Rao | Survey No. 171/1P | EXTENT IN 268.681 Sq mts |

ప్రభుత్వము వారు నూతనముగా సదలించిన నిబంధన ప్రకారము చంద్రమపాలెం వద్ద NH-16 రోడ్డు నుండి (Sy.no169) వాంబే కాలనీ వరకు 80 అడుగుల రహదారి వరకు రోడ్డు వెడల్పు చేయుటలో కోల్పోయిన నిర్వాసితులు (M/S Heritage Builders & Developers Rep by Managing Partner Sri Earedla Ashok Kumar S/o late Pandu Ranga Rao) కు టి.డి.ఆర్. ఇచ్చు విషయమై ఏవైనా అభ్యంతరములు/ సూచనలు ఉన్న యెడల జి.వి.యం.సిద్వారా ఈ నోటిఫికేషన్ వేదుపడిన తేది నుండి 15 రోజులలోపు జి.వి.యం.సి. వారికి తెలియజేయవలెను. అభ్యంతరములు / సూచనలు మొదలగునవి లేని యెడల పై అభ్యర్థికి టి.డి.ఆర్. ఇచ్చు విషయమై నిబంధనల ప్రకారము ఆమోదము తెలుపబడునని తెలియజేయడమైనది.

Sd/- కమీషనర్, జి.వి.యం.సి.

## 87వ వార్డులో వికసిత భారత్



గాజువాక, జనవరి 2, ప్రభాతవార్త

కేంద్ర పథకాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాలని గాజువాక బీజేపీ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు అన్నారు. వికసిత్ భారత్ కార్యక్రమంలో భాగంగా జీవీఎంసీ 87వ వార్డ్ వడ్లపూడి పిహెచ్‌సీ ప్రాంగణంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అన్ని వర్గాల సంక్షేమాన్ని కోరి పథకాలకు నిధులు కేటాయిస్తున్న ప్రధాని మోదీ దేశానికి ఎంతో అవసరమని అన్నారు. కేంద్రం నిధులు మంజూరు చేస్తున్నా ఆయా పథకాలకు రాష్ట్రమే నిధులు మంజూరు చేస్తున్నట్లు చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. అనంతరం కేంద్ర పథకాలను తెలియజేసేలా ముద్రించిన వార్షిక క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. లబ్దిదారులకు ఐదు లక్షల ఉచిత ఆరోగ్య సదుపాయం గల ఆయుష్మాన్ భారత్ కార్డులు అందజేసారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బొండా ఎల్లాజీ, వార్డు అధ్యక్షులు సురేష్, ఉత్తరాంధ్రా ఇంచార్జ్ కట్టా పద్మ, మండల అధ్యక్షురాలు బొండా శ్రీదేవి, డా. శివయ్య, వార్డు ప్రధాన కార్యదర్శి కరణం వెంకట్రావు, 86వ వార్డు అధ్యక్షులు తండాస వెంకట్రావు కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ పార్టీలో నక్కపల్లికి పలువురికి చోటు

### జిల్లా ఉపాధ్యక్షులుగా మేడేటి, ఎన్‌వీఎస్

నక్కపల్లి, జనవరి 2, ప్రభాతవార్త



జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన కార్యవర్గాన్ని ఏఐసిసి ఆదేశాల మేరకు రాష్ట్ర పార్టీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు మంగళవారం ప్రకటించారు. ఈ ప్రకటించిన జాబితాలో నక్కపల్లి మండలానికి చెందిన పలువురు కాంగ్రెస్ సీనియర్ నాయకులకు చోట్ల లభించింది జిల్లా పార్టీ ఉపాధ్యక్షులుగా నక్కపల్లికి చెందిన మేడేటి శంకర్ తోపాటు గొడిచర్ల గ్రామానికి చెందిన ఎన్ఎస్‌వి సత్యనారాయణ లను నియమించారు. ఈ మేరకు ఉత్తర్వులు అందాయి. జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా తనపై ఉన్న నమ్మకంతో రాష్ట్ర పార్టీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఉత్తరాంధ్ర పార్టీ ఇంచార్జ్ రాకెట్ రెడ్డి, పిసిసి ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీరామ్ మూర్తి, పీసీసీ కార్యదర్శి జగతా శ్రీనివాసరావు, పీసీసీ ప్రధాన కార్యదర్శి మీసాల సుబ్బన్న, జిల్లా పార్టీ అధ్యక్షులు బొడ్డు శ్రీనివాసరావు లతోపాటు పలువురుకు అభినందనలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అనకాపల్లి జిల్లాలో అభివృద్ధిపరిచేందుకు గడపగడపకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని శంకర్ చెప్పారు. నక్కపల్లి మండలం కాగిత గ్రామానికి చెందిన గుమ్మెల్ల గోవిందను జిల్లా ప్రధాన కార్యదర్శిగా, మండల ప్రెసిడెంట్ ప్రగడ చక్రి రావు నియమించారు. వీరి నియామకం పట్ల నక్కపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మండల కాంగ్రెస్ అధ్యక్షులుగా మండలంలోని డొంకాడ గ్రామానికి చెందిన ప్రగడ చక్ర రావు లను నియమించారు. చక్కరావు నియామక పట్ల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులకు ఉపాధ్యక్షులకు రాష్ట్ర పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో కాంగ్రెస్ పార్టీ విజయానికి అహర్నిశలు కృషి చేస్తానని చక్రరావు తెలిపారు.

## రాజాధిరాజ వాహనంపై స్వామివారి గ్రామ తిరువీధి సేవ



నక్కపల్లి, జనవరి 2, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం ఉపమాక గ్రామంలో గరుడాద్రి పర్వతంపై స్వయం వ్యక్తంగా వేంచేసియున్న శ్రీ కల్కి వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలు సందర్భంగా మంగళవారం ఉదయం రాజాధిరాజ వాహనంపై స్వామివారి గ్రామ తిరువీధి సేవ నిర్వహించారు. ఆలయంలో ఉదయం నిత్య కార్యక్రమాలు పూర్తి చేసిన తరువాత శ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వర స్వామి వారిని రాజాధిరాజ వాహనంపైన, గోదాదేవి అమ్మవారిని పల్లకిలోనూ అధిష్టింపజేసి గ్రామంలో తిరువీధి సేవ నిర్వహించారు. అనంతరం గోదాదేవి అమ్మవారి మూలవిరాట్ సన్నిధిలో తిరుప్పావై వ్రతంలో భాగంగా ఉన్దు మదగలిత్తన్ ఓడాద తోళ్వలైయ్యిన్ 18వ పాశురంతో ప్రత్యేక నీరాజనాలు సమర్పించారు. అనంతరం తీర్థ గోష్టి భక్తులందరకూ ప్రసాద వినియోగం జరిగింది.సాయంత్రం నిత్య కార్యక్రమాలు యధావిధిగా నిర్వహించిన తర్వాత అధ్యయన ఉత్సవములలో పరమపదానికి చేరుకున్న నమ్మాళ్వార్ వారిని తిరిగి భూలోకానికి తీసుకుని రావడంలో భాగంగా శ్రీవైష్ణవ స్వాములచే నమ్మాళ్వార్ రామానుజుల వారిని పల్లకీలో అధిష్టింపచేసి అధ్యాపక స్వామి తిరువాయ్ మొజి నూశ్చందాది పాశురాలు విన్నపం చేస్తుండగా ఆలయ ప్రాకార సేవ నిర్వహించారు. అనంతరం నిత్య సేవాకాలం, విశేష ప్రసాద నివేదనలు తీర్థ గోష్టి భక్తులందరకూ ప్రసాద వినియోగం నిర్వహించారు.దేవస్థానం సిబ్బంది పలువురు భక్తులు పాల్గొన్నారు.

## రాజకీయ పక్షాలతో ఆర్వో సమావేశం..

నక్కపల్లి, జనవరి 2, ప్రభాతవార్త



పాయకరావుపేట నియోజకవర్గం ఎన్నికల రిటర్నింగ్ అధికారి రామలక్ష్మి మంగళవారం రాజకీయాలతో చీఫ్ ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వైకాపా నుంచి మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ మండల పార్టీ అధ్యక్షులు సీరం నరసింహమూర్తితోపాటు రోకల శ్రీను తదితరులు హాజరయ్యారు. ఓటరు జాబితాలకు సంబంధించి వారితో చర్చించారు. తాసిల్దార్ అంబేద్కర్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో నాలుగు మండలాల తాసిల్దారులు ఎండిఓ శ్రీనివాసరావుతోపాటు ఎండిఓలు ఎన్నికల డ్యూటీ తాతాచార్యులు, ఉపతాహసిల్దార్ నీరజ బంగారం పాప తదితరులు ఉన్నారు.

## మంత్రి అమర్నాథ్ బొడ్డేడ ప్రసాద్‌లను కలిసిన పేట వైకాపా నాయకులు



నక్కపల్లి, జనవరి 2, ప్రభాతవార్త

రాష్ట్ర పరిశ్రమల శాఖామాత్యులు గుడివాడ అమర్నాథ్, వైకాపా జిల్లా ఉపాధ్యక్షులు బొడ్డేడ ప్రసాదులను వేరు వేరు చోట్ల పాయకరావుపేట నియోజకవర్గానికి చెందిన వైకాపా నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా వారిని సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. శాసనసభ్యులు గొల్ల బాబూరావు నాయకత్వంలో జిల్లా వ్యవసాయ మండలి చైర్మన్ చిక్కాల రామారావు నాయకత్వంలో వీరిని వైకాపా పార్టీ మండల జిల్లా నాయకులు సీరం నరసింహమూర్తి, లోడగల చంద్రరావు, దగ్గుపల్లి సాయి, సురకాసుల గోవిందు, గొర్ల బాబురావు, జనపరెడ్డి శేషారత్నం, పైల రమేష్, రాజా కన్నా, గొర్ల నాగ అప్పలరాజు, పెద్దలు ఉన్నారు.

## ఆరోగ్య సురక్ష రెండో దశ ప్రారంభం

యలమంచిలి, జనవరి 2, ప్రభాతవార్త



యలమంచిలి మండలం ఏటికొప్పాక గ్రామంలో ఆరోగ్య సురక్ష రెండో దశ జిల్లా పరిషత్ హైస్కూల్ సచివాలయంలో ఎమ్మెల్యే యువి రమణ మూర్తి రాజు డిసిసిబి మాజీ చైర్మన్ సుకుమార్ వర్మ ఎంపీపీ బోదుపు గోవింద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యువి రమణ మూర్తి రాజు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి పేద ప్రజలకు ఆరోగ్య అవసరాల నిమిత్తం ఈ ఆరోగ్య సురక్ష ప్రారంభించారని మొదటి దశలో పేద ప్రజలకు అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ఈ ఆరోగ్య సురక్ష ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. గత ప్రభుత్వంలో ప్రభుత్వ ఆసుపత్రిలో కనీసం డాక్టర్లు లేకుండా పోయారని ప్రస్తుతం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ప్రభుత్వ ఆసుపత్రులను అన్ని వసతులు ఏర్పాటు చేసి డాక్టర్లందర్నీ నియమించారని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సేనాపతి సంధ్యారాణి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎర్రయ్య దొర, ఎలమంచిలి మండల వైసీపీ అధ్యక్షుడు కొల్లి త్రినాథ్ ఎంపీడీవో ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది సచివాలయ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.



పాయకరావుపేట శాసనసభ్యులు, ఎస్సీ ఎస్టీ అసెంబ్లీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ గొల్ల బాబూరావుకు నూతన సంవత్సర సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన సర్కిల్ ఇన్స్పెక్టర్లు అప్పలరాజు, అప్పన్న ఎస్సైలు ఏ.విభూషణరావు, ప్రసాద్, జోగారావుతోపాటు నరసింహారావు తదితరులు ఉన్న దృశ్యం... (నక్కపల్లి, ప్రభాతవార్త)

## నేడు మంగళగిరిలో రాష్ట్ర స్థాయి పంచాయితీరాజ్ సదస్సు



ఎస్.రాయవరం, జనవరి 1, ప్రభాతవార్త

బుధవారం మంగళగిరిలో ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంఘం, ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్‌ల ఆధ్వర్యంలో జరగనున్న పంచాయతీరాజ్ సదస్సు ఏర్పాటు చేసినట్లు పంచాయితీ రాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షుడు యేజర్ల వినోద్ రాజు తెలిపారు. మంగళవారం ఆయన స్థానిక విలేఖరులకు తెలిపిన వివరాల ప్రకారం ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు హాజరవుతారన్నారు. రాష్ట్రంలోని అన్ని పార్టీలకు చెందిన సర్పంచులు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, కార్పొరేటర్స్ పాల్గొనవలసిందిగా అధ్యక్షులు రాజేంద్రప్రసాద్, లక్ష్మీ ముత్యాలరావుల పిలుపునిచ్చారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సర్పంచ్‌ల నిధులు, అధికారాలను దొంగిలించి 3 కోట్ల 50 లక్షల గ్రామీణ ప్రజలకు అన్యాయం చేస్తోందనే అంశంపై చర్చిస్తామన్నారు. అందుకే రాజకీయాలకతీతంగా సర్పంచులు, ఎంపీటీసీలు, కౌన్సిలర్స్, కార్పొరేటర్స్ ఐక్యమై 16 డిమాండ్ల సాధన కోసం భవిష్యత్ ఉద్యమ కార్యాచరణను ఈ రాష్ట్ర సదస్సులో రూపొందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. రాష్ట్రంలోని 12,918 గ్రామాల నుండి రాజకీయాల కతీతంగా ప్రస్తుత, మాజీ సర్పంచులను, ఎంపీటీసీలను, జడ్పీటీసీలను, ఎంపీపీలను, జిల్లా పరిషత్ చైర్మన్‌లను, పట్టణాలలో ప్రాతినిధ్యం వహిస్తున్నటువంటి కౌన్సిలర్లను, కార్పొరేటర్లను ఆహ్వానించాలని రాష్ట్ర కమిటీ నిర్ణయించడమైనది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావడానికి రాష్ట్ర పంచాయతీరాజ్ సదస్సుకు ప్రతిపక్ష నాయకులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని రాష్ట్ర కమిటీ ఆహ్వానించామన్నారు. వారు అంగీకరించి మీ సదస్సులో పాల్గొని మద్దతును ప్రకటిస్తానని తెలపడం జరిగింది.

### సమావేశం యొక్క ముఖ్య ఉద్దేశం....

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సర్పంచులు ఎంపీటీసీలు, జడ్పిటిసిలు, జిల్లా పరిషత్ చైర్మన్లు, కౌన్సిలర్లు, కార్పొరేటర్లు ఎన్నికై దాదాపు మూడు సంవత్సరాలు కావస్తున్నా నిధులు, అధికారాలు లేక నమ్మి ఓటేసిన గ్రామీణ ప్రజలకు కనీస మౌళిక సదుపాయాలైన త్రాగునీరు శానిటేషన్, లైటింగ్, రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ మొదలగునవి కల్పించలేకపోతున్నారు. గ్రామ పంచాయతీలకు, మండల పరిషత్లకు, జిల్లా పరిషత్‌లకు రాష్ట్ర ప్రభుత్వం వాటా నిధులు ఇవ్వకపోగా కేంద్ర ప్రభుత్వం పంపినటువంటి 14,15వ ఆర్థిక సంఘం నిధులు రూ.8660 కోట్లు దారి మళ్లించి సొంత పథకాలకు వాడుకుందన్నారు. అంతేకాకుండా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా కేంద్ర ప్రభుత్వం మన గ్రామాలకు మన గ్రామీణ ప్రజలకు సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసిల ద్వారా ఖర్చు చేయవలసిన 36 వేల కోట్ల రూపాయలు దారి మళ్లించి సొంత భవనాలకు వాడేసుకోవడం జరిగిందన్నారు. ఈ నిధులన్నీ తిరిగి గ్రామపంచాయతీలకు, మండల పరిషత్తులకు, జిల్లా పరిషత్లకు జమచేసి సర్పంచుల, ఎంపీటీసీల, జడ్పిటిసిలతో పనులు చేయించాలని రాష్ట్ర ప్రభుత్వంపై గత 3సంవత్సరాలుగా ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర అధ్యక్షులు వై. వి .బి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు రాజకీయాలకతీతంగా ఉద్యమం చేపడుతున్నా రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడంతో జనవరి ఒకటో తారీకు నుండి రెండో దశ ఉద్యమాన్ని పంచాయతీరాజ్ సమర శంఖారావం పేరుతో ప్రారంభించాలని రాష్ట్ర కమిటీ నిర్ణయించామన్నారు. కావున జనవరి 3వ తారీకు మంగళగిరిలో జరిగే పంచాయతీరాజ్ రాష్ట్ర సదస్సుకు రాష్ట్రంలోని అన్ని గ్రామాల నుండి రాజకీయాలకతీతంగా ప్రస్తుత మరియు మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పిటిసిలు మరియు అన్ని పట్టణాల నుండి కౌన్సిలర్లు, కార్పొరేటర్లు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకొచ్చి మన హక్కులను సాధించుకోవడంలో భాగస్వాములు కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు.

## రేషన్ సరుకులు సక్రమంగా అందించడం లేదు...

హుకుంపేట, జనవరి 2, ప్రభాతవార్త



హుకుంపేట మండలం సూకూరు పంచాయతీ మేబ రేషన్ డిపో పరిధిలో రేషన్ సరుకులు సక్రమంగా అందించడం లేదని మాజీ సర్పంచ్ జన్నీ జానకమ్మ, గేమ్మెలి నాగరాజు బోయిని బొంజుబాబు, తెలిపారు. వారు మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ గత మూడు మాసాలుగా మాకు ఉచిత బియ్యము అందించడం లేదని వాపోయారు. మాకు బియ్యం ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నిస్తే పొంతన లేని సమాధానాలు చెబుతూ జాప్యం చేస్తున్నారు తప్ప మాకు రేషన్ బియ్యం అందించట్లేదని పేర్కొన్నారు. మేబా గ్రామంలో సుమారుగా 20 కుటుంబాల వరకు ఉన్నామని ఏ ఒక్కరికి కూడా బియ్యం అందలేదన్నారు. మాకు బియ్యం అందలేదని అధికారులకు తెలిపిన వారు స్పందించటం లేదని చెప్పారు. ఈ విషయంపై ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు. ఇప్పటికైనా స్పందించి అధికారులు చర్యలు చేపట్టి మాకు సక్రమంగా రేషన్ బియ్యం అందేటట్లు చర్య తీసుకోవాలని కోరారు.

### తహాశీల్దార్ రాజ్యలక్ష్మి వివరణ......

మేబా గ్రామంలో రేషన్ బియ్యం అందలేదని తమ దృష్టికి రాలేదని ఈ విషయంపై దర్యాప్తు జరిపి చర్యలు చేపడతామని ఆమె తెలిపారు.

## ఎన్నికల ప్రక్రియలో జోనల్ అధికారులు అప్రమత్తం జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

### శిక్షణకు అలస్యంగా వచ్చిన అధికారులపై ఆగ్రహం



పాడేరు, జనవరి 2, ప్రభాతవార్త

రానున్న ఎన్నికల ప్రక్రియలో జోనల్ అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ స్పష్టం చేశారు. శిక్షణకు ఆలస్యంగా హాజరైన అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసారు. ఐటిడిఏ సమావేశ మందిరంలో మంగళవారం సెక్టార్ అధికారులతో ఒక రోజు అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో జోనల్ అధికారులు నిర్వహించ వలసిన బాధ్యతలు, విధి విధానాలపై దిశా నిర్దేశం చేసారు. వివిఎంలు, పోలింగ్ కేంద్రాలు, పోలింగ్ సబ్బందిపై పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలన్నారు. వివి ఎంలు, వివిప్యాట్లు, పోలింగ్ అధికారులు సిబ్బంది నిర్దేశించిన బస్సులలో మాత్రమే పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని స్పష్టం చేసారు. మార్గ మధ్యలో ఎక్కడా పోలింగ్ కేంద్రాలకు వెళ్లే వాహనాలను నిలుపుదల చేయకూడదని చెప్పారు. పోలింగ్ ప్రక్రియం ఉదయం ఏడుగంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు కొనసాగు తుందన్నారు. మాక్ పోలింగ్, పోలింగ్ ప్రారంభంపై అవగాహన ఉండాలని చెప్పారు. ప్రిసైడింగ్ అధికారుల డైరీ సక్రమంగా నిర్వహించి ఎప్పటికప్పుడు పోలింగ్ శాతాన్ని జిల్లా ఎన్నికల అధికారికి సమాచారం అందించాలని అన్నారు. వచ్చే 20 రోజుల్లో జోనల్ అధికారులకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలను సందర్శించి రవాణాకు అనుకూలంగా రహదారులు ఉన్నాయా లేదా పరిశీలించాలని చెప్పారు. సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి నివేధించాలన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో వెబ్కాస్టింగ్, అదనపు పోలీసు బలగాలను నియమిస్తామని పేర్కొన్నారు. ఐటిడిఏ పిఓ వి.అభిషేక్ మాట్లాడుతూ జోనల్ అధికారులకు కేటాయించి పోలింగ్ కేంద్రాలను సందర్శించి, స్థానిక సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, పోలీసు అధికారులతో గత అనుభవాలపై చర్చించాలని సూచించారు. సమస్యాత్మక ప్రాంతాలు, సమస్యలు సృష్టించే వారిని ముందుగానే గుర్తించాలని చెప్పారు. పాఠశాలలు లేదా ప్రభుత్వ శాశ్వత భవనాలలో మాత్రమే ఓటింగ్ ప్రక్రియ నిర్వహించాలని స్పష్టం చేసారు. రూట్ మ్యాప్లను తయారు చేసుకోవాలని చెప్పారు. పోలింగ్ కేంద్రాలకు అవసరమైన అవసరమైన మౌలిక సదుపాయలపై నివేధించాలని సూచించారు. ఈ సమాపేవంలో జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్, డి.ఆర్.ఓ వి.వి.రమణ, ఎస్.డి.సి, పి. అంబేద్కర్, పాడేరు, అరకు నియోజక వర్గాల జోనల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అఖిలభారత క్రాఫ్ట్ మేళా స్టాల్స్ ప్రారంభం

పీఎం పాలెం, జనవరి 2, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శిల్పారామం ఆర్ట్స్, క్రాఫ్స్ అండ్ కల్చరల్ సొసైటీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ వారి ఆధ్వర్యంలో మధురవాడ శిల్పారామంలో అఖిలభారత క్రాఫ్ట్ మేళా స్టాల్స్‌ను భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు, మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు ప్రారంభోత్సవం చేశారు. అనంతరం వివిధ రాష్ట్రాల నుండి మంచి నైపుణ్యంతో తయారుచేసిన క్వాలిటీ కలిగిన వివిధ రకాలైన చేనేత వస్త్రముల స్టాల్స్‌ను సందర్శించారు. మీడియాతో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ పాలనలో ఆర్ట్స్, క్రాఫ్ట్స్, చేనేత రంగంలో ఉన్న కళాకారులను అన్ని విధాలుగా ప్రోత్సహిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మధురవాడ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆయా పదవుల్లో ఉన్న పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## చంద్రంపాలెం జాతర గట్టు శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి 2024 సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ



పీఎం పాలెం, జనవరి 2, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా మధురవాడ చంద్రంపాలెం జాతర గట్టు శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి 2024 సంవత్సరం క్యాలెండరు మాజీ మంత్రి భీమిలి శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు చేతులు మీదుగా ఆవిష్కరించారు. అవంతి శ్రీనివాసరావు మాట్లాడుతూ చంద్రంపాలెం జాతర గట్టు శ్రీ దుర్గాలమ్మ అమ్మవారు శక్తివంతమైన అమ్మవారని ఆ తల్లిని తలుచుకొని ఏ కార్యక్రమం తలపెట్టిన దిగ్విజయంగా పూర్తి అవుతుందని ఆ తల్లి ఆశీస్సులు అందరికీ ఉండాలని, తాను కూడా అమ్మవారని అనేక మార్లు దర్శించుకున్నానని తెలిపారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త పిళ్లా చంద్రశేఖర్, సింహాచలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులు పిళ్ళా కృష్ణమూర్తి పాత్రుడు, ఆలయ కమిటీ ప్రతినిధులు పిళ్లా సూరిబాబు, చంద్రంపాలెం గ్రామ పెద్దలు పిళ్లా శ్రీనివాసరావు జగుపిల్లి నాని, పీస రామారావు, ఆలయ కమిటీ ప్రతినిధులు పి.వి.జి.అప్పారావు, దుక్క వరం, పిళ్లా వెంకటరమణ, గూడేల రాజు, మరుపిల్లి ఆనంద్, జగుపిల్లి అప్పారావు, పిళ్ళా అప్పన్న, పిళ్ళా పోతరాజు, తదితరులు పాల్గొన్నారు. ఆలయ కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ అమ్మవారి క్యాలెండరులో అమ్మవారు ఆలయంలో జరుగు ప్రత్యేక కార్యక్రమాలతో పాటు తిధి, వార, నక్షత్ర, పండగలతో కూడిన క్యాలెండరు అని ఇది ప్రతీ దేవాలయం, ప్రతీ ఇంట్లో ఉండవలసిన క్యాలెండరు అని తెలిపారు.

## పెన్షన్లను సద్వినియోగం చేసుకోవాలి: అరకు ఎంపి మాధవి

పాడేరు, జనవరి 2, ప్రభాతవార్త



సామాజిక పెన్షన్లను సద్వినియోగం చేసుకుని ఆర్థిక అవసరాలను తీర్చుకోవాలని అరకు పార్లమెంటు సభ్యురాలు గొడ్డేటి మాధవి అన్నారు. స్థానికి ఎంపిడిఓ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలో రూ.మూడు వేలకు పెన్షన్లు పెంచిన రాష్ట్రం ఆంధ్ర ప్రదేశ్ అని పేర్కొన్నారు. పాదయాత్రలో సి.ఎం.జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన వాగ్దానాలను అములు చేస్తున్నారని చెప్పారు. 2018లో రూ.1000 ఉన్న పెన్షన్ ను 2019 సంవత్సరంలో రూ.2250లకు పెంచి 2024 లో రూ.3 వేలకు పంచడం జరిగిందన్నారు. పాడేరు మండలంలో 6788 మంది పింఛను దారులకు రూ.2 కోట్ల 76లక్షల 67 వేల 500లను లబ్దిదారులకు వైఎస్ఆర్ పెన్షన్ కానుక పంపిణీ చేయడం జరుగుతోందన్నారు. పెన్షన్ల కోసం ప్రభుత్వ కార్యాలయాలకు బ్యాంకులకు రావలసిన అవసరం లేకుండా వాలంటీర్లు నేరుగా లబ్దిదారుల ఇళ్లకు వెళ్లి పెన్షన్లను అందించడం జరుగుతోందన్నారు. ఐటిడిఏ పిఓ వి.అభిషేక్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా ఆంధ్ర ప్రదేశ్ లో ప్రతీ ఏడాది పెన్షన్లును పెంచుతున్నారని చెప్పారు. జనవరి 1వ తేదీ నుండి పెన్షన్ల పెంపు అమలులో ఉంటుందన్నారు. సికిల్ సెల్ ఎనీమియా బాధితులకు రూ10 వేల పెన్షన్లు అందిస్తున్నారని అన్నారు. సామాజిక పింఛన్లు వృద్ధులు, వికలాంగులు, మహిళలకు, సికిల్ సెల్ ఎనిమియా బాధితులు ఆర్థిక అవసరాలకు ఉపయోగ పడుతున్నాయని చెప్పారు. అనంతరం లబ్దిదారులకు పెంచిన పింఛన్లు పంపిణీ చేశారు. డిఎల్‌డిఓ డి.శాంత లక్ష్మి, ఎంపిడిఓ నవీన్, ఈఓ పిఆర్‌డి రమేష్, ఎఎంసి చైర్మన్ పోతంగి సూరిబాబు, గొందూరు సర్పంచ్ సీదరి రాంబాబు, పలువురు లబ్దిదారులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్-2024 డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ



పాడేరు, జనవరి 2, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ చేతుల మీదుగా ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్-2024 నూతన డైరీ మరియు క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కలెక్టర్ మాట్లాడుతూ విద్యాసంవత్సరం అందరూ బాగా పనిచేసి జిల్లాకు మంచి పేరు తేవాలని కోరారు. ఏపిటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాట్లడుతూ ఏపిటిఎఫ్ నినాదం బాధ్యతలకు నిలబడటం, హక్కులకు మాట్లాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జగన్ మోహనరావు, కొర్ర. ధనుంజయ్ ,జిల్లా నాయకులు శ్యామ్ సుందర్, ఎస్‌బిఐ స్వామీ, పోతురాజు, చిన్నారావు, శాంతకుమారి తదితరులు పాల్గొన్నారు.

## చీడికాడ వాసవి క్లబ్ నూతన కమిటీ ఏర్పాటు

మాడుగుల, జనవరి 2, ప్రభాతవార్త



మాడుగుల నియోజకవర్గ పరిధిలో గల చీడికాడ వాసవి క్లబ్ నూతన కార్యవర్గ ఎన్నికలు నిర్వహించారు. కొత్తపల్లి వాసవి మాత ఆలయ ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షునిగా శ్రీనాథ్ అప్పారావు, కార్యదర్శిగా భత్తుల వెంకట నాగేశ్వరరావు, ఉపాధ్యక్షుడిగా పుట్టా ఈశ్వరరావు, సంయుక్త కార్యదర్శిగా పుట్ట రాము, కోశాధికారిగా డోకపర్తి వెంకట నాగేశ్వరరావుతో పాటు మరో ఐదుగురు పాల్గొని సభ్యులు ఎన్నికయ్యారు. క్లబ్ అధ్యక్షుడు పుట్టా నానాజీ అధ్యక్షుడు జరిగిన ఈ సమావేశంలో వాసవి క్లబ్ జిల్లా గవర్నర్ నర్సింగరావు, పూర్వపు గవర్నర్ వరహాలరావు, అంతర్జాతీయ వాసవి క్లబ్ ప్రతినిధులు కలగళ్ల శేషగిరిరావు, ఎస్ శ్రీనివాసరావు, పూర్ణిమ, సోమరాజు, రీజనల్ చైర్మన్ కన్నయ్య శెట్టి, జిల్లా ఇన్చార్జి పుట్ట మల్లికార్జునరావు, పుట్ట మురళి, బత్తుల కొండలరావు, పుట్టా నాగేశ్వరరావు, మేడిసెట్టి ఆర్జునరావు,పుట్టా మోహనరావు, పాలకుర్తి సర్వారావు తదితరులు పాల్గొన్నారు. అలాగే జోన్ చైర్మన్ గా పుట్టా నానాజీ ఎన్నికవుగా వారందరి చేత గవర్నర్ నరసింహ రావు పదవి ప్రమాణం చేయించారు. సందర్భంగా కొత్త సంవత్సరంలో చేపట్టబోయే కార్యక్రమాల గురించి వివరిస్తూ సమాజ సేవలో వాసవి క్లబ్ ముందుండాలని కోరారు. వివిధ వాసవి క్లబ్‌లకు చెందిన పిఎస్‌టిలు, స్థానిక ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఇండియన్ ఎయిర్ ఫోర్స్ ఫ్లైయింగ్ ఆఫీసర్ గా బెన్నవోలు యువకుడు వెంకటసాయి



చోడవరం. జనవరి 2, ప్రభాతవార్త

చోడవరం మండలంలోని మారుమూల బెన్నవోలు గ్రామం నుంచి సాధారణ రైతు కుటుంబానికి చెందిన మజ్జి వెంకట సాయి దేశ రక్షణ రంగమైన ఇండియన్ ఎయిర్ ఫోర్స్‌లో యుద్ధ విమానాలు నడిపే ఫ్లయింగ్ ఆఫీసర్ స్థాయికి చేరడం విశేషం. ఈ సందర్భంగా సాయిని జిల్లా కలెక్టర్ రవి పట్నం శెట్టి కూడా అభినందించారు. ఇతడు చోడవరం రవి కాన్వెంట్లో 5వ తరగతి వరకూ చదివి. ఆ తరువాత కోరుకొండ సైనిక్ స్కూల్‌లో 12వరకూ చదివారు. విజయనగరం జిల్లా కోరుకొండ సైనిక్ స్కూల్లోలో చదువు అనంతరం, 2019లో సాయి ఇండియన్ ఎయిర్ ఫోర్స్‌కు ఎంపికయ్యారు. ఎయిర్ ఫోర్సులో యుద్ధ విమానం పైలట్గా నాలుగు సంవత్సరాలు శిక్షణ పూర్తి చేసుకుని ఇటీవలే హైదరాబాదులోని దుండిగల్ ఎయిర్ ఫోర్స్‌లో చివరి విడత శిక్షణ పూర్తి చేసుకున్నారు. ఫ్లయింగ్ ఆఫీసర్గా శిక్షణ అనంతరం బెంగళూరులో విధుల్లో చేరారు. బెంగుళూరులో విధులు నిర్వహించనున్నారు వెంకట సాయి తండ్రి మజ్జి గౌరీ శంకరు వ్యవసాయ కమిటీ మాజీ చైర్మన్‌గా కూడా పనిచేశారు వెంకట సాయి తల్లి లక్ష్మి. తమ్ముడు దుర్గ ప్రసాద్ ఇంజనీరింగ్ ఫైనల్ ఇయర్ చదువుతున్నాడు. సాధారణ వ్యవసాయ కుటుంబం నుంచి ఎదిగి ఆర్మీలో ఫ్లయింగ్ ఆఫీసర్ క్యాడర్‌కు వెంకట సాయి ఎదగడం పలువురు అభినందిస్తున్నారు ఉమ్మడి జిల్లాల నుంచి ఈ పోస్ట్‌కు ఎంపికైంది వెంకట సాయి ఒక్కరే కావడం విశేషం. మారుమూల గ్రామం నుంచి సాధారణ రైతు కుటుంబం నుంచి చదివి దేశ రక్షణ రంగంలో పెద్ద విమానం నడిపే ఫ్లయింగ్ ఆఫీసర్ స్థాయికి చేరిన బెన్నవోలు గ్రామానికి చెందిన మజ్జి వెంకట సాయి జిల్లా కలెక్టర్ రవి పట్నం శెట్టి అభినందించారు మజ్జి వెంకట సాయి ప్రాథమిక విద్యాభ్యాసం పట్టణంలోని రవి కాన్వెంట్లో సాగింది తరువాత విజయనగరం జిల్లా కోరుకొండ సైనిక్ స్కూల్లో దీవెన వెంకట సాయి ఎయిర్ ఫోర్స్ కు ఎంపికయ్యారు ఎయిర్ ఫోర్సులో ఎద్దు విమానం పైలట్గా శిక్షణ పూర్తి చేసుకున్న వెంకట సాయి ఇటీవలే హైదరాబాదులో పూర్తి చేసుకొని చేసుకున్నారు. ఫ్లయింగ్ ఆఫీసర్ లో బాధ్యతలు చేపట్టిన వెంకట సాయికి బెంగుళూరులో విధులు నిర్వహించనున్నారు వెంకట సాయి తండ్రి మజ్జి గౌరీ శంకరు వ్యవసాయ కమిటీ మాజీ చైర్మన్‌గా కూడా పనిచేశారు వెంకట సాయి తల్లి మధ్య లక్ష్మి తమ్ముడు దుర్గ ప్రసాద్ ఇంజనీరింగ్ ఫైనల్ ఇయర్ చదువుతున్నారు. సాధారణ వ్యవసాయ కుటుంబం నుంచి ఎదిగి ఆర్మీలో ఫ్లయింగ్ ఆఫీసర్ క్యాడర్‌కు వెంకట సాయి ఎదగడం పలువురు అభినందిస్తున్నారు ఉమ్మడి జిల్లాల నుంచి ఈ పోస్ట్‌కు ఎంపికైంది వెంకట సాయి ఒక్కరే కావడం విశేషం. స్వగ్రామానికి వచ్చిన సాయి మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ ఆర్మీ లో చేరాలన్నది నా కల. చిన్నపటినుంచి యుద్ధ విమానాలు నడపాలన్నది నా లక్ష్యం. ఇండియన్ ఎయిర్ ఫోర్స్‌లో ఆఫీసర్‌గా చేరడం ఆనందంగా ఉంది. కష్టపడి చదివి లక్ష్యం దిశగా పని చేస్తే అనుకున్నది సాధించ వచ్చున్నారు.

## వృద్ధురాలి మృతదేహం లభ్యం



మాడుగుల, జనవరి 2, ప్రభాతవార్త

ఒక వృద్ధురాలు మృతదేహాన్ని మంగళవారం ఉదయం ముకుందపురం తాచేరు నదిలో స్థానికులు కనుగొన్నారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించడంతో ఎస్సై దామోదర్ నాయుడు సిబ్బందితో సంఘటన స్థలం చేరుకుని పరిశీలించి విచారణ జరిపారు. ఈమె మాడుగుల మండలం ఎం కోటపాడు కు చెందిన మట్ట కొండబాబు భార్య రాజులమ్మ (72) గా గుర్తించారు. మృతురాలు గత నెల 27న ఎంకోటపాడు తాచేరు నది అవతల గల తమ పొలంలో పనిచేసుకోవడానికి వెళ్లి తిరిగి రాలేదు. అప్పటినుంచి కుటుంబ సభ్యులు ఎంత వెతికిన కనిపించకపోవడంతో ఎక్కడికో వెళ్ళిపోయింది అనుకున్నారు. అయితే తాజాగా మంగళవారం ఉదయం బయటపడ్డ మృతదేహాన్ని ఆ కుటుంబ సభ్యులు పరిశీలించి రాజులమ్మ గా గుర్తించారని ఎస్సై చెప్పారు. తాచేరు నది దాటుతూ ప్రవాహానికి ఆమె కొట్టుకుపోయి ఉండవచ్చని భావిస్తున్నారు.దీంతో ఆమె పెద్ద కుమారుడు మట్టా నాయుడు ఇచ్చిన ఫిర్యాదు పై కేసు నమోదు చేసినట్టు చెప్పారు.

## ఇటు భక్తి అటు సమాజ సేవలో చిన్నారులు



మాడుగుల, జనవరి 2, ప్రభాతవార్త

మాడుగుల సీతారామ స్వామి కోవెలలో ధనుర్మాసం సందర్భంగా నిత్యం తెల్లవారుజామున నిర్వహిస్తున్న మేలు కొలుపు కార్యక్రమాలలో పాల్గొంటున్న చిన్నారులు అనంతరం శ్లోకాలు పఠిస్తూ సమాజ సేవ కార్యక్రమంలో భాగంగా కాళీ సమయాలలో ప్లాస్టిక్ వ్యతిరేక సిద్ధాంతంతో బహిరంగ ప్రదేశాలలో ఉన్న చెత్తా చెదారాలను, రాత్రులు త్రాగి పడేసిన మద్యం బాటిల్ గాజు ముక్కలు, త్రాగి పడేసిన వాటర్ పాకెట్స్ ఏరి పారేస్తూ పారిశుధ్య కార్యక్రమం నిర్వహిస్తున్న చిన్నారులను పలువురు అభినందిస్తూ.. వీరిని ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరు ఇలాంటి కార్యక్రమాలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

## ప్రారంభమైన ఉచిత గాలి కుంటు వ్యాధి నివారణ టీకా కార్యక్రమం

మాడుగుల, జనవరి 2, ప్రభాతవార్త

జాతీయ పశు వ్యాధి నియంత్రణ కార్యక్రమం కింద రాష్ట్ర ప్రభుత్వం జనవరి 2వ తేదీ నుంచి ఫిబ్రవరి 1వ తేదీ వరకు నిర్వహిస్తున్న ఉచిత గాలికుంటు వ్యాధి టీకా కార్యక్రమాన్ని పాడి రైతులందరూ సద్వినియోగపరచుకొని వారి వద్ద ఉన్న నాలుగు నెలల వయసు దాటిన ప్రతి పాడి పశువు కు టీకాలు ఇప్పించాలని మాడుగుల పశువైద్య శాల సహాయ సంచాలకులు డా.చిట్టి నాయుడు విజ్ఞప్తి చేశారు మంగళవారం ఆయన మాట్లాడుతూ మండలంలోని శంకరం పంచాయతీ పరిధిలో కొత్తవలస, వీరనారాయణం, చింతలూరు, కె.జె పురం, పోంగలిపాక గ్రామాలలో మొత్తం 383 పశువులకు ఈ టీకాలు వేయడమైనదన్నారు. ఈ కార్యక్రమం నకు సంబంధించి చీడికాడ మండలానికి 16550, మాడుగుల మండలానికి 16450 డోసులు టీకా మందు వచ్చినట్లు ఆయన తెలిపారు.

## జనసేన పార్టీలో చేరిన యువకులు

అగనంపూడి, జనవరి 2, ప్రభాతవార్త



జనసేన పార్టీ 79వ వార్డు అధ్యక్షులుగా పిళ్ళా శివకృష్ణ ఆధ్వర్యంలో దేశ పాత్రునిపాలెం జనసేన పార్టీ కార్యా లయంలో దేశపాత్రునిపాలెం సాయినగర్ కాలనీ, జూజులవాని పాలెం జనం సైనికులు, వీర మహిళలు అందరూ కలిసి నూతన వార్డు అధ్య క్షులుకి అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. ఈ అభినందన కార్యక్రమంలో జనసేన పార్టీకి ఆకర్షితులై పువ్వు కృష్ణ సూర్యనారాయణ, చరణ్ 79వ వార్డు జనసేన పార్టీ అధ్యక్షులు పిళ్ళా శివకృష్ణ చేతుల మీదుగా పార్టీలో జాయిన్ అయ్యారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున జనసైనికులు. వీర మహిళలు పాల్గొన్నారు.

## అగనంపూడి హార్టికల్చర్ సొసైటీ న్యూ క్యాలెండర్ ఆవిష్కరణ



**-సొసైటీ అధ్యక్షులు నెల్లి శ్రీనివాసరావు**

అగనంపూడి, జనవరి 2, ప్రభాతవార్త

నూతన సంవత్సరం పురస్కరించుకొని అగనంపూడి ఆర్టికల్చర్ సొసైటీ క్యాలెండర్లు నెల్లి శ్రీనివాసరావు ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉక్కు నగరంలో నివసిస్తున్న ఉక్కు ఉద్యోగుల వారి కుటుంబ సభ్యులు ప్రశాంతంగా ఆనందంగా జీవించడానికి ఆహ్లాదకరమైన పార్కులు రోడ్ల ఇరు ప్రక్కల మొక్కలు సుందరంగా తీర్చిదిద్దడానికి హార్టికల్చర్ సొసైటీ ఉద్యోగులు కృషి చేస్తున్నారని వారి సంక్షేమానికి ఉక్కు యాజమాన్యం సహకరించాలని కోరారు. సొసైటీ గౌరవ అధ్యక్షులు బలిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ ఇటీవల సొసైటీ ఎన్నికల్లో ఏకగ్రీవంగా సభ్యులు ఎన్నుకోవడం జరిగిందని ఉకుక యాజమాన్యానికి ఉక్కు ఉద్యోగులకు యాజమాన్యానికి సొసైటీ సభ్యులు వాళ్ళు కుటుంబ సభ్యులు సుఖసంతోషాలతో ఉండాలని స్టీల్‌ప్లాంట్ ప్రైవేట్ పరం కాకుండా ప్రభుత్వం రంగంలోనే నడవాలని స్థానిక దేవుని ఆశీస్సులు కలుగచేయాలని కోరారు. సొసైటీ కార్యదర్శి విందుల ఈశ్వరరావు సభ అధ్యక్షతన జరిగి కార్యక్రమంలో సొసైటీ కోశాధికారి మింది కన్నారావు అగనంపూడి ఉక్కు నిర్వాసిత నాయకులు వంకర రాము డైరెక్టర్ దాసరి సన్యాసిరావు సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ప్రారంభించిన మంత్రి అమర్నాథ్

అనకాపల్లి, జనవరి 2, ప్రభాతవార్త



రాష్ట్ర వ్యాప్తంగా ప్రాంభమైన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం అనకాపల్లి మండలం వెంకుపాలెం గ్రామం తగరంపూడి పిహెచ్ పరిధిలో మంగళవారం జరిగింది. ఈ ఆరోగ్య శిబిరాన్ని రాష్ట్ర పరిశ్రమల మంత్రి గుడివాడ అమర్నాథ్ ప్రారంభించారు. అనంతరం అక్కడున్న వైద్య సిబ్బందితో మంత్రి మాట్లాడుతూ ఈ శిబిరానికి వచ్చే రోగులకు నిర్వహిస్తున్న వైద్య పరీక్షలు గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే శిబిరంలో అందుబాటులో ఉన్న మందుల గురించి కూడా అనకాపల్లి జిల్లా ఆసుపత్రిలో వైద్యుల కొరత లేకుండా ఎటువంటి చర్యలు తీసుకుంటున్నా రన్న విషయాన్ని సంబంధిత అధికారులను ఆడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన రాష్ట్రంలో పేదవారికి పూర్తి స్థాయిలో వైద్యం అందించేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేపెట్టారని చెప్పారు. ఇందులో అవసరమైతే నిపుణులైన డాక్టర్లతో కూడా వైద్య పరీక్షలు చేయించడమే కాకుండా ఉచితంగా మందులు అందించే సౌకర్యం కల్పిస్తున్నారని చెప్పారు. ఈ వైద్య శిబిరాలను గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అమర్నాథ్ సూచించారు.

## సామాజిక సాధికారక బస్సు యాత్ర ఏర్పాట్లు పరిశీలించిన కె కె రాజు

విశాఖపట్నం, జనవరి 2, ప్రభాతవార్త



ఈనెల 6న జరుగనున్న సామాజిక సాధికారక బస్సుయాత్ర కోసం కైలాస పురం పోర్ట్ హస్పిటల్ దగ్గర గల ఇనార్బిట్ మాల్ రోడ్డులో సభా ప్రాంగనం ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో ఆ ప్రదేశంలో ఏర్పాట్లు విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు మంగళవారం పరిశీలించారు. డిప్యూటీ మేయర్ మండల అధ్యక్షులు కట్టుమూరి సతీష్, ఫ్లోర్ లీడర్ మండల అధ్యక్షులు బాణాల శ్రీనివాసరావు కార్పొరేటర్లు కె అనిల్‌కుమార్ రాజు, అక్కి లీలావతి, శ్రీనివాస్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కిరణ్‌రాజు యువజన విభాగం అధ్యక్షులు అల్లు శివగణేష్ గుడ్ల భాస్కర్ రెడ్డి, బొట్టేటి కిరణ్ ఏం సునీల్, కె చిన్న గుడ్ల ఆశోరెడ్డి, కృపా పాల్గొన్నారు.



## 4న రాజవొమ్మంగిలో ఎమ్మెల్సీ ఎమ్మెల్యే చేతుల మీదుగా నూతన పింఛన్ల పంపిణీ

రాజవొమ్మంగి, జనవరి 2, ప్రభాతవార్త

అల్లూరిజిల్లా రాజవొమ్మంగి మండలపరిషత్ కార్యాలయం వద్ద 4 తేదీ గురువారం 10 గంటలకు నూతన పింఛన్ల పంపిణీ కార్యక్రమం జరుగుతుందని మండల వైసిపి కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ తెలిపారు. మండలంలో 6,597 మంది పింఛన్ల లబ్ధిని పొందుతుండగా నూతనంగా 75 పింఛన్లు మంజూరు అయ్యాయన్నారు. అందరికీ ఈనెల నుండి రూ.2750లు నుండి రూ.3వేలు పింఛన్ల పెంపుదల సొమ్ములను ఇవ్వడం జరుగుతుందన్నారు. మండలంలో గల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్య కర్తలు ఈకార్యక్రమంలో పాల్గొనాలని రామకృష్ణ కోరుతున్నారు. సచివాలయాల వారీగా నూతన పింఛన్లు మంజూరు వివరాలు ఇలా ఉన్నాయి. అమీనాబాద్..7 పింఛన్లు, జడదనపాలెం..4, చెరుకుంపాలెం..3, బిబీలింత..5, దూసరపాము..3, గడుకుర్తి..7, జడ్డంగి..6, కింర..3, లబ్బర్తి..7, లోదొడ్డి..6, రాజవొమ్మంగి.1 సచివాలయం 4, రాజవొమ్మంగి..2 సచివాలయం..2, శరభవరం..8, వాతంగి..6, వంచంగి..4పింఛన్లు మంజూరు అయ్యాయన్నారు.

## అంగన్వాడీల సమస్యలను చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్తాం

**అరకు పార్లమెంట్ టిడిపి ఉపాధ్యక్షులు డి.శివరామచంద్రరాజు**

రాజవొమ్మంగి, జనవరి 2, ప్రభాతవార్త



అంగన్వాడీల సమస్యలను టిడిపి అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకుని వెళ్లడం జరుగుతుందని అరకు పార్ల మెంట్ టిడిపి ఉపాధ్య క్షులు దంతులూరి శివరామ చంద్రరాజు అన్నారు. అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండల కేంద్రంలో ఆర్అండ్‌బి గెస్ట్‌హౌస్ ఎదురుగా అంగన్వాడీ యూనియన్ అధ్యక్షులు చిన్ని కుమారి, మండల కార్యదర్శి కలికోట వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో అంగన్వాడీలు చేపట్టిన నిరవధిక సమ్మె దీక్షలు 22 రోజుకు చేరాయి. మంగళవారం మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు ఆధ్వర్యంలో అరకు పార్లమెంట్ ఉపాధ్యక్షులు దంతులూరి శివరామచంద్రరాజు, తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షులు మఠం విజయభాస్కర్‌లు అంగన్‌వాడీ దీక్షల వద్దకు వెళ్లి సంఘీభావం తెలిపారు. సిఐటియు నాయకులు పుట్టా రామరాజు, చిన్ని కుమారి, కలికోట వెంకటలక్ష్మి, అంగన్వాడీ యూనియన్ నాయకులు ఎల్.సత్యవతి, నూకరత్నం, కె.లక్ష్మి, చిన్నమ్ములు, రమణి, రమణ, రత్నం, రాజేశ్వరి, మంగ, రాధ, సుందరమ్మ, వర్కర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.

## అంగన్వాడీలను గుర్రాలతో తొక్కించిన చంద్రబాబు పదేళ్ళు ప్రతిపక్షపాత్ర

**గిరిజన సంఘ జిల్లా అధ్యక్షులు సిరిమల్లెరెడ్డి**

అంగన్వాడీల తమ సమస్యల పరిష్కారం కోసం టిడిపి పాలనలో పోరాటం చేయగా అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గుర్రాలతో తొక్కించడం జరిగిందన్నారు. దానికి ప్రతిఫలంగా పదేళ్ళు ప్రతిపక్షంలో ఉండాల్సి వచ్చిందని గిరిజన సంఘ జిల్లా ఉపాధ్యక్షులు సిరిమల్లెరెడ్డి అన్నారు. మంగళవారం రాజవొమ్మంగిలో అంగన్‌వాడీ దీక్ష శిబిరానికి వచ్చిన సిఐటియు, మిడ్‌మీల్స్‌వర్కర్లు యూనియన్ నేతలు, డివైఎఫ్ఐ, గిరిజన సంఘం నాయకులు సంఘీభావం తెలిపారు. ఈసందర్బంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శాంతిరాజు మాట్లాడుతూ అంగన్వాడీల డిమాండ్లను నెరవేర్చేటట్లు మంత్రి బొత్స సత్యనారాయణ అవాస్తవాలు చెప్పడం సరికాదన్నారు. జగన్‌పై అంగన్వాడీల సత్తా ఏమిటో చూపిస్తామన్నారు. ఈకార్యక్రమంలో పుట్టా రామరాజు, సిరిమల్లెరెడ్డి, శాంతిరాజు, తాటితూరి శ్రీనివాస్,అంగన్వాడీ యూనియన్ లీడర్లు, వర్కర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.

## దేనంకొండ కృష్ణంరాజు పావని ఆధ్వర్యంలో నంది అవార్డు గ్రహీతకు ఘన సత్కారం



గాజువాక జనవరి 2, ప్రభాతవార్త

ఇటీవల విజయవాడలో జరిగిన నంది నాటకోత్స వాలలో పద్యనాటకంలో ఉత్తమ ప్రతిభ కనబర్చి ద్వీతీయ నంది మహుమతిని పొందిన జి.ఎల్.నాయుడును ఘనంగా సత్కరించారు. నంది అవార్డు గ్రహీతను శాలువకప్పి, పుష్పగుచ్ఛానిచ్చి, ఘనంగా సత్కరించారు. జీవీయంసీ 70వ వార్డులో సోమవారం బిజేపి నేత, మానవత స్వచ్ఛంద సంస్థ చైర్మన్ దేనంకొండ కృష్ణంరాజు పావని దంపతుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ పద్యనాటకంలో జి.ఎల్.నాయుడు ప్రదర్శిస్తున్న ప్రతిభను కొనియాడారు. ముందుగా జీవీయంసీ 70వ వార్డు పరిధిలో సుమారు 200 మంది వివిద గ్రామాలకు చెందిన మహిళలందరూ కలిసి ఏర్పాటు చేసుకున్న శ్రీ వాగ్దేవి ఉజ్వల మహిళా సంక్షేమ సంఘం ప్రారంభోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ డిఇవి అప్పారావు మాట్లాడుతూ ప్రతీ స్త్రీలోనూ ఆదిపరాశక్తి అమ్మవారిలో ఉన్నంత శక్తి దాగి ఉన్నదని, అటువంటి స్త్రీలు అందరూ ఏకమై ముందుకు కదిలితే ఎటువంటి అన్యాయానైనా, సమస్యలైనా న్యాయపరంగా సమర్ధవంతంగా ఎదర్కోన గలరని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న దేనంకొండ కృష్ణంరాజు పాల్గొని మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రాణించాలని, అందుకు తగ్గట్టుగా కృషి చేయాలని అన్నారు. సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ స్థానిక సమస్యలు, అభివృద్ధి, గ్రామంలోని పేద ప్రజలను ఆదుకోవాడానికే ప్రధాన లక్ష్యంగా ఈ సంఘం పనిచేస్తుందని అన్నారు. అనంతరం దేనంకొండ కృష్ణంరాజు పావని దంపతుల ఆర్థిక సహాయంతో మహిళా సంఘానికిరూ.25వేలు నగదు, 5కుట్టు మిషన్లను అనందజేసారు. ఈ కార్యక్రమంలో ఎల్.నగర్.అధ్యక్షులు కె.సింహాచలంనాయుడు, ప్రధాన కార్యదర్శి కె.సూరిబాబు,ఎడ్వైజర్ ఎస్.శ్రీనివాసవారు గ్రామ పెద్దలు జోజు మాస్టర్,స్థానిక మహిళా సంక్షేమ మండలి నాయకురాలు కె.దుర్గమ్మ,శిరీష, సమ్మెట శ్రీనివాస్, శ్రీ వాగ్దేవి ఉజ్వల మహిళా మండలి అధ్యక్షురాలు, బెవర సత్యవతి, ప్రధాన కార్యదర్శి రెడ్డి కామేశ్వరి, కోశాధికారి పెద్దిరెడ్డి లక్ష్మి, సంఘం సభ్యులు, భూషణం, జి.వెంకటలక్ష్మి, గునుపురి లక్ష్మినాయుడు, పి.కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ విజయదుర్గా పీఠం 2024 సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ



గాజువాక జనవరి 2, ప్రభాతవార్త

స్టీల్‌ప్లాంట్ సెక్టర్-6 శివాలయంలో శ్రీ విజయదుర్గా సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీ విజయదుర్గాదేవి, గాడ్ గురువదేవుల ఆశిస్సులతో శ్రీ విజయదుర్గా పీఠం, వెదురుపాక 2024 నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణను ఘనంగా నిర్వహించారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా తుమ్మిడి రామ్‌కుమార్, డా.భారత్‌కుమార్ పాల్గొన్నారు. శ్రీ విజయదుర్గా సేవా సమితి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నూతన పింఛన్ల పంపిణీ కార్యక్రమం: ఎంపిడిఓ ఎం.విజయ రంగారావు

రాజవొమ్మంగి, జనవరి 2, ప్రభాతవార్త

అల్లూరి రాజవొమ్మంగి మండలపరిషత్ కార్యాలయం వద్ద 4తేదీ 10 గంటలకు జరిగే నూతన పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి లబ్ధిదారులు అందరినీ వచ్చేలా పంచాయతీ కార్యదర్శులు, వెల్ఫేర్ అసిస్టెంట్లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని యంపిడిఓ ఎం.విజయరంగారావు ఆదేశించారు. మంగళవారం సాయంత్రం రాజవొమ్మంగి మండలపరిషత్ మీటింగు హాలులో పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, వెల్ఫేర్ అసిస్టెంట్లుతో సమావేశం జరిగింది. నూతన పింఛన్ల పంపిణీ ఉమ్మడి తూర్పుగోదావరిజిల్లా ఎమ్మెల్సీ అనంత సత్య ఉదయ్‌బాస్కర్, ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి చేతులు మీదుగా జరుగుతుందన్నారు. కొండరెడ్ల సర్వే 5తేదీకి పూర్తి చేయాలన్నారు. యంపిడిఓ విజయరంగారావు, పంచాయతీ కార్యదర్శులు, వెల్ఫేర్, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



## పివిటిజి గ్రామాల్లో హౌసింగుసర్వే

కొయ్యూరు, జనవరి 2, ప్రభాతవార్త

ప్రధానమంత్రి జన్‌మాన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని బూదరాళ్ల పంచాయితీ, ముకుడుపల్లి, కొత్తపల్లి పివిటిజి గ్రామాల్లో హౌసింగుఅధికారులు సర్వేనిరంచారు. హౌసింగు నిర్మాణాలకు సంభంధించి జియోట్యాగింగ్ కూడా నిర్వహించి, గ్రామాల్లో కావాల్సిన మౌళికవసతులు, ఇతరత్రా సామాజిక, వ్యక్తిగత అవసరతగూర్చి సర్వేనిర్వహించారు. కార్యక్రమంలో మండల హౌసింగుఅధికారి గోవింద్, డేటా ఆపరేటర్ దినేష్, స్థానిక వాలంటీర్లు, పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.

## సీకాయిపాలెంలో ఇంటింటికీ కుళాయి..!

**ప్రారంభించిన ఎంపిపి బడుగు రమేష్, వైసిపి నేతలు**

కొయ్యూరు, జనవరి 2, ప్రభాతవార్త



మంగళవారం మండలంలోని వెలగలపాలెం పంచాయితీ సీకాయిపాలెంలో ఇంటింటికీ నిర్మించిన మంచినీటికుళాయిలను ఎంపిపి బడుగురమేష్, మండలవైసిపి అధ్యక్షుడు జల్లిబాబులు, ఎంపిటిసి లోకుల సోమగాంధీ, స్థానిక సర్పంచ్ సత్యనారాయణ ప్రారంభించారు. రూ.4లక్షల ఎంపిపి నిధులతో గ్రామంలో ఇంటింటికీ కుళాయిలను నిర్మించారు. గ్రామంలో తాగునీటి అవసరతను గుర్తించి ఇంటింటికీకుళాయిలను నిర్మించేందుకు నిధులు మంజూరు చేయడం జరిగిందని, అలాగే మండలంలో ఏఏ గ్రామాల్లో ఏఏ సమస్యలును గుర్తించామో, వాటిని పరిష్కరించదానికి కృషిచేస్తున్నట్టు ఎంపిపి రమేష్ తెలిపారు. కార్యక్రమంలో పలువురు గ్రామపెద్దలు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## పేదల ఆరోగ్యరక్షణే జగనన్న లక్ష్యం!

**అంతాడ జగనన్న ఆరోగ్య సురక్షలో ఎంపిపి బడుగు రమేష్**



కొయ్యూరు, జనవరి 2, ప్రభాతవార్త

పేదల ఆరోగ్యరక్షణే జగనన్నప్రభుత్వ లక్ష్యమని, అందుకే జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని ఎంపిపి బడుగురమేష్ తెలిపారు. మంగళవారం మండలంలోని అంతాడ గ్రామసచివాలయం పరిధిలో జగనన్న ఆరోగ్యసురక్ష రెండోవిడత కార్యక్రమం నిర్వహించారు. నేడు పేదలచెంతకు వైద్యం అందుతుందంటే దానికి జగన్ ప్రభుత్వమే కారణమన్నారు. ఎంతోమంది పేదలకు అందదు అనుకున్న ఉన్నతవైద్యం ఆరోగ్యసురక్షతో చెంతకు చేరిందన్నారు. ఎంతో ఉన్నత లక్ష్యంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని ప్రతీఒక్కరూ సద్వినియోగపర్చుకోవాలని ఎంపిపి రమేష్ కోరారు. మండలవైసిపి అధ్యక్షుడు జల్లిబాబులు, స్థానిక సర్పంచ్ సుర్లచంద్రరావు, జెసిఎస్ కన్వీనర్ బండిసుధాకర్, వైసిపి సీనియర్ నేత గాడిసత్యనారాయణ, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ రేమెలగంగాధర్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు రేగటి ముసిలినాయుడు, గైనకాలజిస్టు డా.సుధాసారద,వైద్యసిబ్బంది, స్థానిక సచివాలయసిబ్బంది, వాలంటీర్లు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

### అంతాడ ఆరోగ్యసురక్షకు డిఎంహెచ్ఓ జమీల్‌భాషా

కాగా మంగళవారం మండలంలోని అంతాడ గ్రామసచివాలయం పరిధిలో స్థానిక సర్పంచ్ సుర్లచంద్రరావు నేతృత్వంలో జరిగిన జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమానికి జిల్లా వైద్యఆరోగ్య శాఖాధికారి జమీల్‌భాషా విచ్చేసారు. సురక్ష కార్యక్రమం జరుగుతున్నతీరును వైద్యాధికారులను, సిబ్బందిని అడిగితెలుసుకున్నారు. ఈ కార్యక్రమం సత్ఫలితాలిచ్చేలా వైద్యసిబ్బంది ప్రత్యేకచొవర తీసుకోవాలని డిఎంహెచ్ఓ సూచించారు. కాగా పంచాయితీపరిధి గ్రామాల్లో ప్రజలకు అందుతున్న వైద్యసౌకర్యాలపై డిఎంహెచ్ఓకు సర్పంచ్ సుర్లచంద్రరావు ప్రత్యేకంగా వివరించారు.

## పశువుకు 'వినతి'నిస్తూ అంగనవాడీల నిరసన

కొయ్యూరు, జనవరి 2, ప్రభాతవార్త



ఉద్యోగభద్రత కల్పించాలంటూ, నెలవారీ వేతనం రూ.26వేల వరకు పెంచాలంటూ గతకొన్ని రోజులుగా సిఐటియు ఆధ్వర్యంలో వివిధ రూపాల్లో ఆందోళనలు, నిరశన కార్యక్రమాలు నిర్వహిస్తున్న అంగనవాడీకార్యకర్తలు, హెల్పర్లు మంగళవారం పశువుకు వినతి పత్రం ఇచ్చి తమ నిరశనను, ఆవేదనను వినూత్న రీతిలో వెలియబుచ్చారు. 22రోజులుగా నిరశన తాము నిరశన కార్యక్రమాలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పందించడంలేదంటూ, కనీసం పశువులైనా తమ గోడును వింటాయేమోనన్న ఆశతో వినతినిచ్చినట్టు అంగనవాడి వర్కర్స్,హెల్పర్ల యూనియన్‌నేత జి.అచ్చియమ్మ తెలిపారు. కాగా కార్యక్రమంలో సిఐటియునేతలు వై.అప్పలనాయుడు, ఎస్.సూరిబాబు, అంగనవాడి కార్యకర్తలు ముత్యాలమ్మ, జిపిరమ్య లత, వెంకటరమణమ్మ, రాజేశ్వరి, దివ్యకుమారి, దేవి, బేబీరాణి, డివిరమణమ్మ పాల్గొన్నారు.

### ప్రభుత్వాదేశాలను వినిపించిన ఐసిడిఎస్ అధికారులు

కాగా ఈనెల5లోగా అంగనవాడికార్యకర్తలు, హెల్పర్లు సమ్మెను విరమించి, విధుల్లోనికి చేరాలని, లేదంటే శాఖాపరమైన చర్యలు తీసుకోకతప్పదంటూ ఉన్నతాధికారులు ఇచ్చిన లిఖితపూర్వక ఆదేశాలను మంగళవారం స్థానిక ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సునీత, జూనియర్‌అసిస్టెంటు ప్రవీణ్ ఆందోళనలో ఉన్న అంగనవాడికార్యకర్తలకు చదివి వినిపించారు. 11డిమాండ్లలో కొన్నింటిని పరిష్కరించేందుకు ప్రభుత్వం సంసిద్ధంగా ఉన్నట్టు వారు తెలిపారు.



## 6న మండలంలో 'వైఎస్ఆర్ పెన్షన్‌కానుక'

కొయ్యూరు, జనవరి 2, ప్రభాతవార్త

ప్రభుత్వం పెన్షన్‌ను రూ.2750ల నుండి రూ.3వేల వరకు పెంచిన నేపథ్యంలో ఈనెల6న మండలంలో పెన్షన్‌కానుక కారక్రమాన్ని ప్రత్యేకంగా నిర్వహించేందుకు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. 2024జనవరి1 నుండి 8వరకు షెడ్యూలు ప్రకారం వివిధ మండలాల్లో నిర్వహిస్తున్న పెన్షన్‌కానుక కార్యక్రమాల్లో భాగంగా మండలంలో 6నతేదీన నిర్వహించేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సన్నద్ధమవుతున్నారు. ప్రభుత్వం ఎంతోప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ పెన్షన్ పెంపు కార్యక్రమానికి ఎమ్మెల్యే భాగ్యలక్ష్మిగాని, ఎంపి గొడ్డేటిమాధవి గాని హాజరుకానున్నట్టు తెలుస్తోంది. ఈ కార్యక్రమం అనంతరం ఎప్పటిలాగే గ్రామవాలంటీర్లు లబ్ధిదారుల చెంతకు వెళ్లి పెన్షన్ సొమ్మును అందించనున్నారు. ఇదిలా ఉండగా పండగనెల కావడంతో పెన్షన్ సొమ్ము ఎప్పుడు అందుతుందోనంటూ? లబ్ధిదారులు ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారు.

## సంక్రాంతికి స్పెషల్ రైళ్ళు ..

**బెర్హంపూర్ - సికింద్రాబాద్ ... బెర్హంపూర్-వికారాబాద్‌ల మధ్య రైళ్ళ ప్రయాణాలు**

ఇచ్ఛాపురం, జనవరి 2, ప్రభాతవార్త

సంక్రాంతికి సొంత ఊళ్లకు వెళ్ళే ప్రయాణికుల కోసం ఈస్ట్‌కోస్ట్ రైల్వే ప్రత్యేక రైళ్లను నడుపనుంది. ప్రయాణికులు సౌలభ్యంగా ప్రయాణించేందుకు రైల్వే అదనపు రైళ్ళను నడుపనుంది. దీనలో భాగంగా సికింద్రాబాద్ -బెర్హంపూర్ - వికారాబాద్ మరో రైలు సూరత్ - బెర్హంపూర్ - సూరత్‌ల మధ్య ప్రత్యేక రైళ్లను నడిపనుంది. సికింద్రాబాద్ నుంచి బెర్హంపూర్‌ల మధ్య నడిచే (07089) స్పెషల్ రైలు జనవరి 7, 14తేదీలలో నడపనున్నారు. ఈ రైలు సికింద్రాబాద్‌లో ఈ నెల 7వ తేదీ, 14వ తేదీల్లో రాత్రి 7.45 గంటలకు బయలుదేరి మరుసటి రోజు ఉదయం 05.45 గంటలకు దువ్వాడ స్టేషన్‌కు చేరనుంది. అదే విదంగా ఈ రైలు దువ్వాడలో 05.47 గంటలకు బయలుదేరి అదే రోజు దుయం 11.15 గంటలకు బెర్హంపూర్ చేరనుంది. ఈ రైళ్లు లింగంపల్లి, సికింద్రాబాద్, నల్గొండ మిర్యాలగూడ, సత్తినపల్లి, గుంటూరు, విజయవాడ, ఏలూరు, తాడేపల్లి, గూడేం, రాజమండ్రి, సామర్లకోట, అన్న వరం, అనకాపల్లి, దువ్వాడ, పెందుర్తి, కొత్తవలస, విజయనగరం, చీపురుపల్లి, శ్రీకాకుళం రోడ్డు, పలాసా, సోంపేట, ఇచ్చాపురం, బెర్హంపుర్‌కు చేరనుంది. బెర్హంపూర్ - వికారాబాద్ ( 07090)ల మధ్య మరో రైలు నడపనున్నారు. ఈ రైలు ఈ నెల 8, 15వ తేదీల్లో రెండు ట్రిప్పుల చొప్పున నడవనుంది. ఈ రైలు బెర్హంపూర్‌లో మధ్యాహ్నం 12.30 గంటలకు బయలుదేరి అదే రోజు సాయంత్రం 05.10 గంటలకు దువ్వాడ రైల్వేస్టేషన్‌కు చేరుతుంది. తిరిగి ఈ రైలు 05.12 గంటలకు బయలుదేరి మరు నాడు ఉదయం 08.30 గంటలకు వికారాబాద్‌కు చేరున్నుట్టు సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ ఎ.కె.త్రిపాఠి తెలిపారు. వికారాబాద్- బెర్హంపూర్-సికింద్రాబాద్ (07091) ఈ రైలు ఈ నెల 9, 16వ తేదీల్లో నడుపనున్నారు. ఈ రైలు వికారాబాద్‌లో ఈ నెల 9వ తేదీన సాయత్రం 6 గంటలకు వికాకా బాద్‌లో బయలుదేరి మరునాడు ఉదయం దువ్వాడకు 05.45 గంటలకు చేరుతుందనా న్నరు. అలాగే దువ్వాడ నుంచి తిరిగి 05.47 గంటలకు బయలుదేరి అదే రోజు మధ్యాహ్నం 11.10 గంటలకు బెర్హంపూర్‌కు చేరుతుందన్నారు. ఈ రైలు తిరుగు ప్రయాణంలో (07092) బెర్హంపూర్‌లో ఈ నెల 10, 17వ తేదీల్లో ప్రయాణించనుంది. ఈ రైలు బెర్హంపూర్‌లో మధ్యాహ్నం 12.30గంటలకు బయలుదేరి అదే రోజు సాయం త్రం 05.10 గంటలకు దువ్వాడ స్టేషన్‌కు చేరనుంది. అక్కడ నుంచి 05.12 గంటలకు బయలుదేరి మరునాడు ఉదయం 06.30 గంటలకు సికింద్రాబాద్ స్టేషన్‌కు చేరనున్నట్టు సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ త్రిపాఠి తెలిపారు. ఈ రైళ్లు లింగంపల్లి, సికింద్రాబాద్, నల్గొండ మిర్యాలగూడ, సత్తినపల్లి, గుంటూరు, విజయవాడ, ఏలూరు, తాడేపల్లి, గూడేం, రాజ మండ్రి, సామర్లకోట, అన్నవరం, అనకాపల్లి, దువ్వాడ, పెందుర్తి, కొత్తవలస, విజయనగరం, చీపురుపల్లి, శ్రీకాకుళం రోడ్డు, పలాసా, సోంపేట, ఇచ్చాపురం, బెర్హంపూర్‌ల మధ్య నిలుస్తుందన్నారు. సూరత్-బెర్హంపూర్‌ల (09069)ల మధ్య రైలు సూరత్‌లో ఈ నెల 17, 24, 31వ తేదీల మధ్య నుడపనున్నారు. ఈ రైలు మధ్యాహ్నం 2.20 గంటలకు సూరత్ నుంచి బయలుదేరి మరునాడు రాత్రి 8.10గంటలకు దువ్వాడ స్టేషన్‌కు చేరనుంది. అక్కడ నుంచి రాత్రి పెందుర్తి 08.58 గంటలకు, విజయనగరంకు 21.35 గంటలకు చేరుతుంది. అక్కడ నుంచి మూడో రోజు మధ్యాహ్నం 01.15 గంటలకు బెర్హంపూర్‌కు చేరనుంది. ఈ రైలు తిరుగు ప్రయాణంలో బెర్హంపూర్-సూరత్ (09070) ఈ నెల 19, 26, ఫిబ్రవరి 2వ తేదీల్లో నడుపనున్నారు. ఈరైలు బెర్హంపూర్‌లో తెల్లవారుజామున 03.30 గంటలకు బయలుదేరి విజయనగరంకు అదే రోజు ఉదయం 06.20 గంటలకు చేరనుంది. ఈ రైలు పెందుర్తికి 07.10 గంటలకు చేరుతుంది. అక్కడ నుంచి ఉదయం 08.20 గంటలకు దువ్వాడకు చేరనుంది. దువ్వాడ నుంచి మూడో రోజు మధ్యాహ్నం 01.45 (13.45) గంటలకు సూరత్ చేరనుంది. ఈ రైలు నందుబార్, ధనరంగన్, జలగన్, బుసవల్, అకోలా, వార్‌దా, బలర్‌షా, వరంగల్, విజయవాడ, ఏలూరు, రాజమండ్రి, సామర్ల కోట, దువ్వాడ, పెందుర్తి, కొత్తవలస, విజయనగరం, శ్రీకాకుళం, పలాసాల మధ్య రైలు నిలుస్తుంది.

## మాజీ సిఎం చంద్రబాబు దృష్టికి అంగన్‌వాడీల సమస్యలు : రాష్ట్ర ఉపాధ్యక్షులు బొర్రా నాగరాజు

పాడేరు,జనవరి 2,ప్రభాతవార్త



ఈనెల 3న మంగళగిరిలో రాష్ట్ర పంచాయితీరాజ్ చాంబర్ ఆధ్వర్యంలో పార్టీలకు అతీతంగా జరగనున్న సర్పంచులు సదస్సు సమావేశానికి మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ముఖ్యఅతిథిగా హాజరు కానున్నారని ఆ సమావేశంలో అంగన్‌వాడీలు ఎదెర్కోం టున్న సమస్యలు గత కొన్ని రోజులుగా విధులు బహిష్కరించి చేపడుతున్న సమ్మెను చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లనున్నామని పంచాయితీరాజ్ చాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు తెలిసారు. మంగళవారం అంగన్ వాడీలు చేపట్టిన సమ్మె దీక్షా శిబిరాన్ని బొర్రా నాగరాజు సందర్శించి సంపూర్ణమద్దతు తెలియజేసారు. రాష్ట్రముఖ్యమంత్రి జగన్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను మాత్రమే అమలు చేయాలని కోరడంతో ఏ మాత్రం తప్పుకాదని తక్షణమే అంగన్ వాడీల సమస్యలను పరిష్కరించి సమ్మెను విరమింపజేయాలని ప్రభుత్వాన్ని నాగరాజు డిమాండ్ చేసారు.అంగన్‌వాడీల సమస్యలను మాజీ సిఎం చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకువెళ్లి ప్రభుత్వంపై మరింత ఒత్తిడి తీసుకు వచ్చేలా తనవంతు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మంగళగిరిలో పార్టీలకు అతీతంగా సర్పంచుల సదస్సు

**పంచాయితీరాజ్ ఛాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బొర్రా**



పాడేరు,జనవరి 2,ప్రభాతవార్త

రాష్ట్రంలో ఉన్న పంచాయితీ సర్పంచుల హక్కులు,మన గ్రామం-మన అభివృద్ధి,ఆత్మగౌరవం నినాదంతో ఈనెల 3వ తేదీన మంగళగిరి సికె కన్వెన్షన్ హాలులో సర్పంచుల సదస్సు పార్టీలకు అతీతంగా రాష్ట్ర పంచాయితీరాజ్ చాంబర్ మరియు రాష్ట్ర సర్పంచులు సంఘం ఆధ్వర్యంలో జరగనుందని రాష్ట్ర పంచాయితీరాజ్ చాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు,అల్లూరి జిల్లా అధ్యక్షులు బొర్రా నాగరాజు పేర్కొన్నారు.ఈ సమావేశానాకి రాష్ట్రంలో ఉన్న సర్పంచులంతా పార్టీలకు అతీతంతా ఈసదస్సులో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు.ఈ సమావేశానికి మాజీ ముఖ్యమంత్రి నారాచంద్ర బాబునాయుడు ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారని ఆయన తెలిపారు. సర్పంచుల సదస్సులో గ్రామాల్లో సర్పంచులు ఎదుర్కోంటున్న సమస్యలపై.నిధులు రాష్ట్ర ప్రభుత్వం మళ్లింపులపై పంచాయితీ వ్యవస్థ బలోపేతానికి తీసుకోవలసిన భవిష్యత్ ప్రణాళికలపై చర్చించను న్నామని కావునా ఈ సదస్సుకు రాష్ట్రంలో ఉన్న సర్పంచులందరూ విధిగా హాజరుకావాలని ఆయన కోరారు.ఈ సదస్సుకు పంచాయితీరాజ్ చాంబర్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వైవిబి రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన జరగనుందని కావునా అల్లూరి సీతా రామరాజు జిల్లానుంచి విధిగా సర్పంచులు హాజరు కావాలని రాష్ట్ర ఉపాధ్యక్షులు బొర్రా నాగరాజు విజ్ఞప్తి చేసారు.

## 15వ తేదీలోగా డిగ్రీ విద్యార్థులు ఫీజులు చెల్లించాలి

పాడేరు,జనవరి 2,ప్రభాతవార్త

పాడేరు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అధ్యాన కేంద్రం-128పాడేరులో 2017 నుండి 2022 వరకూ అడ్మిషన్లు పొందిన విద్యార్థులు నవంబర్2023లో ట్యూషన్ ఫీజు కట్టిన విద్యార్థులు సెమిస్టర్2,ఐదుపరీక్షా ఫీజు ఈనెల 15వ తేదీలోగా చెల్లించాలని కళాశాల ప్రిన్స్‌పాల్ డా.వి.చిట్టిఅబ్బాయి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.అలాగే ఈ పరీక్షా ఫీజు వెబ్‌సైట్‌లో విద్యార్థులు నెట్ సెంటర్‌లో అప్లికేషన్ రిజిస్ట్రేషన్ చేయించుకుని అప్లికేషన్ డౌన్‌లోడ్ చేసుకుని ఫీజు చెల్లించాలన్నారు.మిరిన్న వివరాల కోస 9490458685 లేదా 7382929728 సెల్ నంబర్లను సంప్రదించాలని అధ్యాయన కేంద్రం కో ఆర్టినేటర్ మురళీధర్‌రావు తెలిపారు.

## భక్తిశ్రద్ధలతో హనుమాన్‌చాలీసా సంకీర్తనా గానం

జగదాంబ, జనవరి 2, ప్రభాతవార్త



నగరంలోని డాబాగార్డెన్స్‌లో గల శ్రీహరే రమ సంకర్తన భక్త బృందం కార్యాలయంలో శ్రీసీతారామచార్య మంగళా శాసనంతో యు.కృష్ణంరాజు లక్ష్మి దంపతుల సారథ్యంలో ప్రముఖ సకీర్తనా సేవ సంస్థ శ్రీహరేరామ సంకీర్తన భక్తబృందం వారి ఆధ్వర్యంలో ఆంజనేయ సావమికిప్రీతికర మైన మంగళవార సందర్భంగా నుమాన్ చలీసా సంకీర్తనా గానం,శ్రీరామదాసు కీర్తనలు, భక్తిగీతాల నూలపంచారు. ఎస్.సీతాపతిరావు, ఆధ్యాత్మికవేత్త ఎంవిరాజశేఖర్ సంకీర్తనలు భక్తిగతాలు మధురంగా ఆలపించారు. శ్రీకాంతాచార్యులు లక్ష్మీపతిరాజు భక్తులు పాల్గన్నారు. విచ్చేసిన భక్తులందరిక తీర్థప్రసాదములు అందచేసారు.

## పండుగ సీజన్‌లో బాదంపప్పును జోడించాలి

జగదాంబ, డిసెంబర్ 2, ప్రభాతవార్త

నూతన సంవత్సరం, పండుగ సీజన్ సందర్భంగా జరిగేవేడుకలలో బాదంపప్పును జోడించాలని ప్రముఖ బాలీవుడ్ నటి,సెలబ్రిటీ సోహా ఆఈఖాన్, ఫిట్‌నెస్, సెలబ్రిటీ ఇన్‌స్ట్రక్టర్, యాస్మిన్ కరాచీవాలా, ఢిల్లీ మాక్స్ హెల్త్‌కేర్ డైటెటిక్‌స రీజినల్ హెడ్ రితికా సమద్దర్, న్యూట్రిషన్ అండ్ వెల్‌నెస్ కన్సల్టెంట్, షీలా కృష్ణస్వామి పిలుపునిచ్చారు. ఈ మేరకు రిగిన అవగాహన కార్యక్రమంలో వారు ట్లాడుత ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ఐసిఎంఆర్) మద్రాస్ డయాబిటిస్ రీసెర్చ్ ఫైడేషన్‌నిర్వహించిన ఒక అధ్యయనం ప్రకారం భారతదేశంలో సుమాఉ 101 మిలియన్ల మంది మధుమేహంతో జీవిస్తున్నారని మరో 136 మిలియన్లమంది ప్రజలు ప్రీ-డయాబెటిస్ దశలోఉన్నారన్నారని అంచనా వేసినట్టు తెలిపారు. బాదములోశరీరానికి ముఖ్యమైన విటమిన్ ఈ, మెగ్నిషియం, రైబ్ఫాఆలవిన్, జంక్, ప్రోటీన్ వంటి 15 పోషకాలకు మూలం ఉన్నాయన్నారు. బాదం గింజలను మన రోజువారీ సమతుల్య ఆహరంలో క్రమం తప్పకుండా భుజించడం వలన రక్తంలోచక్కెర స్థాయిలను అదుపులో ఉంచడంతో గుండె ఆరోగ్యాన్ని కాపాడకోవడంలో సహాయపడుతుందన్నారు.



జ్యోతిసురేఖను సత్కరిస్తున్న కలెక్టర్ తదితరులు

# దేశభవిష్యత్‌ను నిర్ణయించేది ఓటు

## : ఇసిఐ బ్రాండ్ అంబాసిడర్ జ్యోతిసురేఖ

**విజయవాడ(గన్నవరం), జనవరి 2, ప్రభాతవార్త :** దేశభవిష్యత్‌ను నిర్ణయించేది ఓటు మాత్రమేనని అర్జున అవార్డు గ్రహీత, భారత ఎన్నికల కమీషన్ బ్రాండ్ అంబాసిడర్ వెన్నం జ్యోతిసురేఖ పేర్కొన్నారు. ఓటు విలువను తెలుసుకుని ప్రతిఒక్కరూ ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. విజయవాడ కానూరులోని వెలగపూడి రామకృష్ణసిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాల ఆడిటోరియంలో మంగళవారం ఉదయం ఓటర్లను జాగృతం చేసే స్వీప్(సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జ్యోతిసురేఖ విద్యార్థులనుద్దేశించి ప్రసంగిస్తూ 5సంవత్సరాలకు ఒకసారి జరిగే సార్వత్రిక ఎన్నికల్లో మంచి నాయకులను ఎన్నుకోవటం ద్వారా దేశ అభివృద్ధి చెందుతుందని, దాని ప్రభావం దేశంలోని అందరిపైనా ఉంటుందన్నారు. 18సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలని సూచించారు. ఒక్క ఓటుతో అభ్యర్థుల గెలుపుఓటములు తారుమారయ్యే అవకాశం ఉంది కనుక ప్రతిఒక్కరూ ఓటుహక్కును వినియోగించుకోవాలని కోరారు. ఓటు ప్రాధాన్యతను అందరికీ తెలియచేయాల్సిన బాధ్యత యువతపై ఉందన్నారు. తనను బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించిన ఎన్నికల కమీషన్‌కు ఈసందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాకలెక్టర్ పి.రాజాబాబు మాట్లాడుతూ యువత తమ భవిష్యత్‌కోసం ఓటుహక్కును వినియోగించుకోవాలన్నారు. ఓటు ఉంటేనే మంచి పౌరునిగా గుర్తించబడతారని, కళాశాల విద్యార్థుల్లో ఇప్పటికి 90శాతం మంది ఓటు నమోదు చేసుకున్నారని మిగిలిన 10శాతం మందికూడా ఓటు నమోదు చేసుకోవాలని కోరారు. ఈసందర్భంగా జ్యోతిసురేఖను శాలువాతో సత్కరించారు. ఈకార్యక్రమంలో కళాశాల డీన్ పాండురంగారావు, పెనమలూరు ఈఆర్ఓ డి.రాజు, తాహసీల్దార్ శివయ్య, ప్రిన్సిపాల్ డాక్టర్ ఏవి.రత్నప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జనవరి 2, (ప్రభాతవార్త):** తూర్పుగోదావరి జిల్లా దేవరపల్లి మండలం బందపురం సమీపంలో 16వ నెంబరు జాతీయ రహదారిపై మంగళవారం మధ్యాహ్నం ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ప్రమాదానికి సంబంధించిన వివరాలను దేవరపల్లి సిఐ అనసూరి శ్రీనివాసరావు తెలిపిన వివరాల ప్రకారం.. నందిగామ నుండి విశాఖపట్నం వెళ్తున్న కారు అతివేగంగా డివైడర్ ఢీకొనడంతో డివైడర్‌ను దాటుకుని వెళ్లి, అవతల వైపు వైజాగ్ నుండి హైదరాబాద్ వెళ్తున్న కారును బలంగా ఢీకొనడంతో ప్రమాదం జరిగిందని తెలిపారు. విశాఖపట్నం నుండి హైదరాబాద్ వెళ్తున్న కారులో ప్రయాణిస్తున్న ఏడుగురిలో హైదరాబాద్‌కు చెందిన ఇద్దరు మహిళలతో పాటు 19 నెలల చిన్నారి మృతి చెందింది. మృతులు దివ్యప్రియ (25), రమాదేవి (50), గనిష్క (19) నెలలు మిగిలిన నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. నందిగామ నుండి వైజాగ్ కారులో వెళ్తున్న వేల్పుల విజయ్ మోహన్, అమృత, శ్రీ సజనీ, గ్రేస్ రోవిన్‌లకు తీవ్రంగా గాయాలు అయ్యాయి. వీరిని వైద్య చికిత్స నిమిత్తం కొవ్వూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మెరుగైన వైద్యం నిమిత్తం రాజమండ్రి ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ శ్రీనివాసరావు తెలిపారు. అదే సమయంలో గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు గోరేపల్లంలో జగనన్న సురక్ష కార్యక్రమం ముగించుకుని హైవే మార్గంలో నల్లజర్ల వెళ్తుండగా ఘోర ప్రమాదానికి గురైన బాధితులకు అండగా నిలిచి ప్రమాదంలో తీవ్ర గాయాలతో ఉన్న వారిని తరలించడానికి అధికారులను అంబులెన్స్‌కు విషయాన్ని తెలియజేశారు.

# వైఎస్సార్సీపీ రెండో జాబితాలో ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఐదుగురికి చోటు

- రెండు ఎంపి స్థానాలు, మూడు అసెంబ్లీ స్థానాలకు అభ్యర్థుల ఖరారు
- ఇన్‌చార్జ్‌లను ప్రకటించిన మంత్రి బొత్స సత్యనారాయణ

**అనంతపురం, జనవరి 2 ప్రభాతవార్త బ్యూరో** రాబోయే లోక్ సభ, శాసనసభ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని అభ్యర్థుల ఎంపికలో భాగంగా ముందస్తుగా ఆయా నియోజకవర్గాలకు వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లను గురువారం సాయంత్రం ప్రకటించింది. రాష్ట్ర మంత్రి బొత్స సత్యనారాయణ, రాష్ట్రప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి ఈమేరకు నియోజకవర్గ ఇన్‌చార్జ్‌ల జాబితాను అధికారికంగా ప్రకటించారు. రాబోయే ఎన్నికల్లో వీరు అభ్యర్థులుగా వైసీపీ తరఫున బరిలో ఉంటారు. వైసీపీ అధికారికంగా ప్రకటించిన జాబితాలో ఉమ్మడి అనంతపురం జిల్లాకు సంబంధించి కింది పేర్లు ఉన్నాయి. వైసీపీ తరఫున అనంతపురం ఎంపి స్థానానికి కురుబ సామాజిక వర్గానికి చెందిన మాలగుండ్ల శంకర్‌నారాయణ (పెనుకొండ ఎమ్మెల్యే), హిందూపురం ఎంపి స్థానానికి వాల్మీకి సామాజిక వర్గానికి చెందిన జె.శాంత (బళ్లారి మాజీ ఎంపి), కదిరి అసెంబ్లీ నియోజకవర్గానికి ముస్లిం మైనార్టీ సామాజిక వర్గానికి చెందిన మక్బూల్ అహ్మద్‌ను, పెనుకొండ శాసనసభ నియోజకవర్గానికి కురుబ సామాజిక వర్గానికి చెందిన ఉషశ్రీ చరణ్ (ప్రస్తుత మంత్రి), కళ్యాణదుర్గం అసెంబ్లీ స్థానానికి తలారి రంగయ్య (అనంతపురం ఎంపి), వైసీపీ ఇన్‌చార్జ్‌గా ప్రకటించారు.



న్యాయవాదుల దీక్షకు సంఘీభావం తెలుపుతున్న నాదెండ్ల, ఆలపాటి

# అనాలోచిత చట్టాలను తిప్పికొడదాం

## నాదెండ్ల మనోహర్, ఆలపాటి రాజా

**తెనాలి, డిసెంబర్ 2, ప్రభాత వార్త :** ప్రజాస్వామ్య భారతదేశంలో రాజ్యాంగం అందించిన చట్టాలను సైతం తుంగలో తొక్కి ఇష్టానుసారంగా తమ అవసరాల కోసం తీసుకువస్తున్న అనాలోచిత చట్టాలను రద్దు చేసే వరకు సంఘటితమై పోరాడాల్సిన ఆవశ్యకత ఉందని ఈ విషయంపై గ్రామస్థాయిలో సభలు నిర్వహించి ప్రజలను చైతన్య వంతులను చేయాలని జనసేన, తెలుగుదేశం నాయకులు భూ హక్కు చట్టం రద్దు చేయాలనే న్యాయవాదుల దీక్షకు మద్దతు పలికారు. మంగళవారం స్థానిక కోర్టు హాలు బయట బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని జనసేన పిఏసి చైర్మన్ నాదెండ్ల మనోహర్, తెలుగుదేశం పార్టీ నాయకులు, మాజీ ఎమ్మెల్యే ఆలపాటి రాజేంద్రప్రసాద్‌లు సందర్శించి శిబిరంలో బైఠాయించి తమ పూర్తి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా భూ హక్కు చట్టం 512జీవోను తక్షణమే రద్దు చేయాలని న్యాయవాదులు తమ నిరసన గళాన్ని పెంచారు. 27/2023భూ హక్కు చట్టం వల్ల ప్రజల ఆస్తులకు భద్రత ఉండదని, ప్రైవేటు ఆస్తులపై ప్రభుత్వ పెత్తనం ఏమిటని ఈ విషయంలో న్యాయ వ్యవస్థను కూడా నిర్వీర్యం చేస్తున్న తీరును నిరసిస్తూ న్యాయవాదులు విధులు బహిష్కరించి రిలే దీక్షలను కొనసాగిస్తున్నారు. శిబిరానుద్దేశించి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ ప్రభుత్వం వాస్తవంగా ప్రజలకు మేలు చేసే చట్టాలను చేసే ప్రజాభిప్రాయం సేకరించి తదనుగుణంగా చట్టాలు చేయాలని, ఇందుకు విరుద్ధంగా జగన్మోహన్‌రెడ్డి పాలనలో వారికి, వారి తాబేదారులకు మేలు జరిగే విధంగా చట్టాలను చేసుకుంటూ ప్రశ్నించే వారి గొంతు నొక్కే విధానాన్ని అమలు చేస్తున్నారని ఆరోపించారు.

# విశాఖలో బాలికపై అత్యాచారం - 11 మంది అరెస్ట్

## మరో ఇద్దరు నిందితుల కోసం గాలింపు

**(విశాఖ క్రైమ్ - ప్రభాత వార్త) :** విశాఖలోని కంచరపాలెంలో ఒక అపార్ట్ మెంట్‌లో ఒడిశా నుంచి వచ్చిన ఓ కుటుంబం తమ కుమార్తెతో కలిసి జీవిస్తున్నారు. అక్కయ్యపాలెం సమీపంలో పోర్ట్ క్వార్టర్స్ ఏరియా సమీపంలోని మిలిటరీ ఇంజనీరింగ్ సర్వీసెస్ విభాగంలో పని చేస్తున్న ఒక కుటుంబం నివాసం ఉంటుంది. ఈ మేరకు వారి ఇంటిలో కుక్కలకు ఆహారం పెట్టి పని కోసం ఒక మనిషి కావాలని తెలిసిన వారు కోరడంతో ఒడిశ్శా కుటుంబం తమ కుమార్తెను ఆ పనిలో కుదిర్చారు. ఇదిలా ఉండగా ఆ ఇంటికి ఎదురుగా ఉన్న బిల్డింగ్‌లో టైల్స్ వర్క్ చేసే ఇమ్రాన్ అనే యువకుడితో బాలికకు పరిచయం ఏర్పడింది. ఇమ్రాన్ బాలికను ప్రేమిస్తున్నానని చెప్పడంతో నమ్మింది. ఆ బాలిక కూడా ఇమ్రాన్‌ను ప్రేమించింది. దీంతో డిసెంబర్ 17న అతడు బయటకు రమ్మని పిలిస్తే బాలిక వెళ్లింది. చీకటి పడినా తమ కుమార్తె ఇంటికి చేరుకోకపోవడంతో బాలిక తండ్రి 18న పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు.ఆ బాలికను వెతికే క్రమంలో ఝార్ఖండ్ కూడా వెళ్లారు పోలీసులు, బాలిక తల్లిదండ్రులు, ఆమె పనిచేసిన చోట స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు ఏపీలోని కొన్ని జిల్లాలు, ఝార్ఖండ్‌లో వెలికారు. అయితే ఎటువంటి సమాచారం లభించలేదు. ఈ క్రమంలో బాలిక ఒడిశాలోనే ఉన్నట్లు గుర్తించారు. బాలికను గుర్తించి విశాఖకు తీసుకొచ్చారు. డిసెంబర్ 17న ఇమ్రాన్‌తో కలిసి బయటకు వెళ్లిన బాలికను ఒక హోటల్‌లో రేప్ చేశారు. ఆ తర్వాత అతడి స్నేహితుడిని ఆ హోటల్‌కు రమ్మని ఫోన్ చేశాడు. అతడు కూడా ఆ బాలికను బెదిరించి రేప్ చేశాడు. అక్కడ నుంచి ఆ బాలిక తప్పించుకుంది. తాను ప్రేమించిన వ్యక్తి తనని ఇలా మోసం చేయడంతో ఆ బాలిక కుంగిపోయింది. ఏం చేయాలో తెలియక బీచ్‌కు చేరుకుని అక్కడ ఏడుస్తూ కూర్చుంది. బాలిక ఏడవడాన్ని అక్కడున్న సందర్శకులు చాలా మంది గమనించారు. కానీ ఎవరూ ఆమెను ప్రశ్నించలేదు. అయితే బీచ్‌లో సందర్శకులకు ఫోటోలు తీసే ఒక వ్యక్తి ఆ బాలికను చేరుకుని విషయం అడిగి తెలుసుకున్నాడు. ఆమెను ఓదారుస్తూ ఆమెకు మంచి మాటలు చెప్పాడు. ఆమెను తనతో ఫ్రెండ్ రూంకి తీసుకుని వెళ్లాడు. అక్కడ అతనితో పాటు మరో ఏడుగురు కలిసి ఆ బాలికను అత్యాచారం చేశారు. ఆ తర్వాత సిటీలోని పలు లాడ్జీలు, హోటల్స్ తిప్పుతూ ఆ బాలికపై డిసెంబర్ 22వ తేదీ వరకు ఈ ఎనిమిది మంది పలుమార్లు అత్యాచారం చేశారు. ఆ తర్వాతవారి నుంచి ఎలాగోలా తప్పించుకుని ఆ బాలిక తన గ్రామానికి చేరుకుంది. ఆ విషయం తెలిసిన పోలీసులు ఆ గ్రామానికి బాలిక తల్లిదండ్రుల సహాయంతో చేరుకుని విశాఖ తీసుకుని వచ్చారు. డిసెంబర్ 17వ తేదీ నుంచి డిసెంబర 22 వ తేదీ వరకు తనను పలు మార్లు అత్యాచారం చేశారని బాలిక పోలీసులకు చెప్పింది. బాలిక చెప్పిన వివరాలు ఆధారంగా పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. 13 మందిలో మొత్తం 11 మంది నిందితులను అరెస్టు చేశామని, మిగిలిన ఇద్దరి కోసం ప్రత్యేక బృందాలను నియమించామని డీసీపీ శ్రీనివాస్ తెలిపారు. 11 మంది నిందితులను 14 రోజులు రిమాండ్‌కు తరలించారు.

# రైల్వే అభివృద్ధి పనులపై జిఎంతో చర్చించిన ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి

**గుంతకల్లు రైల్వే, జనవరి 2 ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజనల్‌ప్రధాన కేంద్రంలో దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న పలు ప్రజా సమస్యలు, వివిధ అభివృద్ధి పనులను చేపట్టే అంశాలపై స్తానిక ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ దృష్టికి తీసుకెళ్లారు. పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న గుంతకల్లు-ధర్మవరం సెక్షన్‌లోని గూళ్యపాలెం-గుంతకల్లు రైల్వే స్టేషన్ల మధ్య గల ధర్మవరం లెవెల్ క్రాసింగ్ గేట్‌కు సంబంధించిన ఆర్‌యుబి వంతెన పనులను, కసాపురం వంతెనను వెడల్పు చేయడంతోపాటు, స్థానిక రోటరీ క్లబ్ వద్ద ఫుట్ ఓవర్ బ్రిడ్జిను తగినన్ని నిధులు కేటాయించి వాటిని తక్షణ నిర్మించాలని ఆయన జీఎం జైన్‌ను కోరారు. అలాగే రైల్వే సర్వీసులపై, పలు ప్రజా సమస్యలకు సంబంధించి వాటి పరిష్కారానికి వివరించి చర్చించారు. ఇందుకు జీఎం సానుకూలంగా స్పందించినట్లు రైల్వే వర్గాల సమాచారం. సమావేశంలో వైసీపీ స్థానిక నాయకులు, రైల్వేకు చెందిన ప్రిన్సిపాల్ ఉన్నతాధికారులు కెఆర్‌కె.రెడ్డి, కె.రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కార్యకర్తలు విధుల్లోకి చేరండి, లేదంటే కఠిన చర్యలు : కలెక్టర్ గౌతమి

**అనంతపురం, జనవరి 2 ప్రభాతవార్త బ్యూరో** అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు వెంటనే తమ ఆందోళనలను వీడనాడి ఉద్యోగాల్లోకి చేరాలని జిల్లా కలెక్టర్ గౌతమి విజ్ఞప్తి చేశారు. అంగన్వాడీ కార్యకర్తల ఆందోళనల వల్ల పిల్లలు, బాలింతలు, గర్భవతుల ఇక్కట్లకు గరవుతున్నందున అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు వెంటనే తమ ఆందోళనలను వీడనాడి విధుల్లోకి చేరాలి. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించిందన్న విషయాన్ని దృష్టిలో ఉంచుకుని నిరసన కార్యక్రమాలు వీడనాడి విధుల్లోకి చేరాలని, అట్లు చేరకపోతే ప్రభుత్వ ఆదేశాల మేరకు కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ గౌతమి ఒక ప్రకటనలో హెచ్చరించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు 11 డిమాండ్లతో డిసెంబర్ 12వ తేది నుంచి నిరవదిక సమ్మె చేస్తున్నారు.

మంత్రుల బృందం ప్రభుత్వ కార్యదర్శి, ముఖ్య కార్యదర్శి, మహిళా అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, ఆర్థిక శాఖ, వివిధ స్థాయిల్లో అనేక దఫాలుగా చర్చల తర్వాత ప్రభుత్వం కొన్ని డిమాండ్లను అంగీకరించిందని ఆమె తెలిపారు. అందుకు అనుగుణంగా ప్రభుత్వ జీవోలను కూడా జారీ చేసిందని అందుకు అవసరమైన నిధులను కూడా విడుదల చేసిందని ఆమె తెలియజేసిందన్నారు. పెండింగ్‌లో ఉన్న అద్దెలు, కూరగాయలు, పోపు దినుసులు, అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణ ఖర్చులు, నిర్వహణ చార్జీలును ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. అంగన్‌వాడీ సహాయకులను అంగన్‌వాడీ కార్యకర్తలుగా పదోన్నతి కల్పించేందుకు వయో పరిమితిని 45 ఏళ్ల నుంచి 50 ఏళ్లకు పెంచుతూ జీవో నెంబర్ 44ను జారీ చేసినట్లు ఆమె గుర్తు చేశారు. అంగన్‌వాడీ కార్యకర్తలకు



నెలకొకసారి, అంగన్‌వాడీ సహాయకులకు రెండు నెలలకోసారి టిఏడిఎ, క్లైం చేసుకోవడానికి గత డిసెంబర్ 20వ తేది నుంచి అమలు అయ్యే విధంగా ఉత్తర్వులు ఇచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. అంగన్‌వాడీ సహాయకుల, కార్యకర్తల గరిష్ట వయోపరిమితిని 62 సంవత్సరాలుగా నిర్ణయించినట్లు ఆమె తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాలకు అద్దెకింద 66.54 కోట్లు, పరిపాలన ఖర్చుల కింద 7.84 కోట్లు, చిన్నచిన్న మరమ్మత్తుల కోసం 6.36 కోట్ల రూపాయలను బడ్జెట్ కింద ప్రభుత్వం విడుదల చేసిందని ఆమె తెలిపారు.

2019 నుంచి అంగన్‌వాడీ వర్కర్ల జీతాలను 11,500, మినీ అంగన్‌వాడీ జీతాలను 7,000లకు, అంగన్‌వాడీ హెల్పర్ల జీతాలను 7వేలకు, అలాగే 2013 నుంచి అంగన్‌వాడీ కార్యకర్తలకు సూపర్‌వైజర్లుగా ప్రమోషన్లు ఇవ్వలేదు. రాష్ట్ర విభజన తర్వాత తొలిసారిగా ప్రమోషన్లు ఇచ్చి 560 గ్రేట్-2 సూపర్‌వసజర్ పోస్టులను భర్తీ చేయడం జరిగింది. ఇదే సందర్భంలో సూపర్‌వైజర్ పోస్టులకు పరీక్షలు రాసి వారి వయోపరిమితిని 45 ఏళ్ల నుంచి 50 ఏళ్లకు పెంచుతూ వారి అనుకూల నిర్ణయాన్ని ప్రభత్వం తీసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. దీంతో 9 ఏళ్లుగా ప్రమోషన్‌కోసం ఎదురు చూస్తున్న వారిలో ఎక్కువమంది పోటీ పడే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించిందన్నారు.

# ఎమ్మెల్యే ఎంఎస్ బాబు తిరుగుబాటు!

- నేను ఒక్కడినే ఓడిపోతానని నివేదిక వచ్చిందా?

ఆగ్రహం వ్యక్తం చేసిన నేత

**చిత్తూరు, కాణిపాకం, జనవరి 2 ప్రభాతవార్త:** పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్ బాబు వైకాపా అధిష్టానంపై తిరుగుబాటు జెండా ఎగురవేశారు.



ఐదేళ్ళు పూతలపట్టు నియోజకవర్గ ప్రజల సమస్యలను పరిష్కరించడానికి శక్తి వంచన లేకుండా కృషి చేసిన తనకు 2024 అసెంబ్లీ ఎన్నికల్లో వైకాపా అభ్యర్థిత్వం కేటాయించకుండా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సునీల్‌ను ఎంపిక చేయడం ఏమిటని ఎమ్మెల్యే ఎంఎస్ బాబు మంగళవారం అసంతృప్తి వెళ్ళగక్కారు. చిత్తూరులో ఆయన మాట్లాడుతూ పార్టీ అధిష్టానం ఖరారు చేసిన కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్ళి సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి ప్రజల్లో మంచి పేరు వచ్చేలా చేశానని, 2024 ఎన్నికల్లో తనను పూతలపట్టు వైకాపా అభ్యర్థిగా మరోసారి ఎంపిక చేయకపోవడానికి తాను చేసిన తప్పు ఏమిటో అర్థం కావడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఏర్పడిన ఈ నాలుగన్నర సంవత్సరాల కాలంలో సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఒక్కసారి సైతం తనతో మాట్లాడలేదన్నారు. ఏడాదిలో ఒకసారి ఎమ్మెల్యేలను పిలిచి నియోజక వర్గంలో మీరు చేస్తున్నది తప్పు! ఇలా చేయవద్దు! నేను చెప్పినట్లు చేయండి! అని చెప్పి వుంటే ఆ మేరకు నడుచుకొని వుండేవాళ్ళమన్నారు. ప్రజల్లో వున్న వారికే ఈ సారి అభ్యర్థిత్వాలు అని స్పష్టం చేయడంతో ఐదేళ్ళుగా తాను ప్రజల్లోనే వున్నానన్నారు. సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఖరారు చేయకముందే ఆరు నెలల క్రితమే తాను నియోజకవర్గంలో

గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించి ప్రజల సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించడానికి చిత్తశుద్ధితో కృషి చేశానన్నారు. ఇప్పుడేమో సర్వేలో నీ పనితీరు బాగలేదని చెప్తున్నారని, ఇప్పటి వరకు తాను నియోజకవర్గంలో ఇద్దరు నేతలు చెప్పినట్లే నడచుకొన్నారని, చెడ్డ పేరు వస్తే వారికి రావాలి, కానీ తాను ఏమి చేశానని ఎమ్మెల్యే ఎంఎస్ బాబు నిలదీశారు. పార్టీలో దళిత ఎమ్మెల్యేలు అంటేనే ఇలా చేస్తున్నారని, తిరుపతి జిల్లాలో పనితీరు బాగలేని ఎమ్మెల్యేలు వున్నప్పటికీ వారిని ఎవ్వరిని మార్చకుండా దళితుడైన తనను మాత్రమే మార్చడం ఏమిటని ఆయన ప్రశ్నించారు.



# వైఎస్సార్సీలో చేరిన బళ్లారి మాజీ ఎంపి జె శాంత

## - మాజీ మంత్రి శ్రీరాములు సోదరిగా గుర్తింపు

**అనంతపురం, జనవరి 2 ప్రభాతవార్త బ్యూరో** బళ్లారి జిల్లా రాజకీయాల్లో చక్రం తిప్పిన వాల్మీకి సామాజిక వర్గానికి చెందిన మాజీ మంత్రి శ్రీరాములు సోదరి బళ్లారి మ ఆజీ ఎంపి జె.శాంత మంగళవారం వైసీపీలో చేరారు. జె.శాంత భారతీయ జనతాపార్టీకి రాజీనామా చేసి రాష్ట్ర ము ఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో వైసీపీలో చేరి వైసిపి కండువా కప్పుకున్నారు. వైసీపీ రీజనల్ ఇన్‌చార్జ్, ఎంపి మిథున్‌రెడ్డి కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. తాడేపల్లిలోని సీఎం నివాసంలో మాజీ ఎంపి శాంత వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరిపోవడం ఉమ్మడి అనంతపురం జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. వాల్మీకి సామాజిక వర్గానికి చెందిన శాంత అనంతపురంజిల్లా గుంతకల్లులో వివాహం చేసుకుంది. సామాన్య మధ్య తరగతి కుటుంబానికి చెందిన శాంతకు గతంలో బళ్లారి ప్రాంతానికి చెందిన కీలక నేత, మాజీ మంత్రి శ్రీరాములు, ఓబులాపురం మైనింగ్ అధినేత గాలి జనార్ధన్‌రెడ్డి సహకారం వల్ల బళ్లారి ఎంపిగా 2009 ఎన్నికల్లో బరిలో దిగి ఎంపి అయ్యింది. తెలుగు, కన్నడ భాషల్లో ఎదుటివారిని ఆకట్టుకునే స్వభావం శాంతకు ఉంది. ఇదే సమయంలో 2009 లోక్ స భ ఎన్నికల్లో కడప స్థానం నుంచి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎంపిగా గెలిచి ల ఓక్ సభలో అడుగు పెట్టారు. ఆ విధంగా ఇద్దరు లోక్ సభలో ఒకేసారి ప్రవేశించారు. ఈ నేపథ్యంలో కొన్ని సార్లు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని పార్లమెంట్‌లోని సెంట్రల్ హాల్‌లో కలుసుకున్న సందర్భాలు ఉన్నాయి. కానీ ఆ తర్వాత సీఎం జగన్‌తో ఎప్పుడు కలవలేదని మాజీ ఎంపి శాంత తన సన్నిహితులతో చెబుతోంది. ప్రస్తుతం నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు మార్పులో భాగంగా వైసీపీ అధిష్టాన వర్గం పావులు కదుపుతోంది.

# మత్స్యకారుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు : కేంద్రమంత్రి పురుషోత్తం

**రేపల్లె (బాపట్ల జిల్లా), జనవరి 2, ప్రభాతవార్త :** సాగర్ పరిశ్రమతో సముద్ర తీర ప్రాంతాలలోని మత్యకారుల జీవితాలు అభివృద్ధి చెందుతాయని కేంద్ర మంత్రి పశుసంవర్ధకశాఖామంత్రి పురుషోత్తం రూపాల అన్నారు. మంగళవారం నియోజకవర్గంలోని నిజాంపట్నం హార్బర్‌ను ఆయన సందర్శించారు. ఫిషింగ్ హార్బర్ ప్రాంతాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్స్యకారులతో ముఖాముఃి మాట్లాడుతూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మత్స్యకార అభివృద్ధి పథకాలలో మత్స్యకారులకు మేలు జరిగేవిధంగా అభివృద్ధి చేస్తామని ఆయన తెలియచేశారు. 150 మంది మత్స్యకారులకు కిసాన్ క్రెడిట్‌కార్డుల ద్వారా 48లక్షల రుణాలను ఆయన అందచేశారు. అలాగే మత్స్యకారులకు, మత్స్య సంపద వేటకు అవసరమైన పరికరాలు, వారి ప్రాణ రక్షణకు అవసరమైన సాధనాలను మంత్రి చేతులమీదుగా పంపిణీ చేశారు. మత్స్యకారుల సమస్యలన్ని పరిష్కరించటానికి కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని కేంద్ర మంత్రి పురుషోత్తమ రూపాల అన్నారు. 2030 సంవత్సరం నాటికి విదేశాలకు లక్ష కోట్ల విలువైన మత్స్య సంపద ఎగుమతికి ప్రణాళిక బంధంగా పనిచేస్తుందని తెలియచేశారు. సాగర్ పరిశ్రమ కార్యక్రమాన్ని ఒకొక్క పరిశ్రమ ద్వారా 146.15 లక్షల మందికి లబ్ధి చేకూరుతుందన్నారు. 10 తీర ప్రాంత రాష్ట్రాలలో 88 ప్రాంతాలలో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. మత్స్య సంపదపై ఆధారు పడిన మత్స్యకారులకు అధికంగా రాయితీలు కల్పించాల్సిన అవసరం ఉందని బాపట్ల పార్లమెంట్ సభ్యులు నందిగామ సురేష్ అన్నారు. రాష్ట్రముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి మత్స్యకారుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు, రేపల్లె నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జి ఈవూరు గణేష్, బుడా చైర్మన్ దేవినేని మల్లిఖార్జునరావు, మత్స్యశాఖ అధికారి సురేష్ ఉన్నారు.

# ఇంద్రకీలాద్రిలో భవానీ దీక్ష విరమణ ఏర్పాట్లు పూర్తి

**ఇంద్రకీలాద్రి, జనవరి 2, ప్రభాతువార్త'** దుర్గమ్మ భక్తులు ఎంతో ప్రీతిపాత్రంగా స్వీకరించి భవానీ మాల ధారణ విరమణకు సంబంధించిన ఏర్పాట్లు పూర్తయ్యాయి. జరిగిన ఏర్పాట్లను విజయవాడ డిసిపి విశాల్‌గున్ని మంగళవారం పరిశీలించారు. కెనాల్‌రోడ్డు వినాయకుడి గుడి వద్దనుండి దుర్గమ్మను దర్శించుకోటానికి వచ్చే భక్తులకు క్యూలైన్లు, గిరిప్రదక్షిణ ఏర్పాట్లు, సీతమ్మవారి పాదాల వద్ద ఏర్పాట్లు చేసిన కేశఖండన శాలలు, స్నానపు ఘాట్లు, టికెట్‌కౌంటర్లు, హోల్డింగ్ ఏరియాలు, కొబ్బరికాయలు కొట్టేఏర్పాట్లు, ఇరుముడి పాయింట్లు, హోమగుండాలు, ప్రసాదం కౌంటర్లు, అన్నదానం ఏర్పాట్లు తదితర ఏర్పాట్లను ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు తో కలిసి పరిశీలించారు. విద్యుత్‌దీపకాంతులతో ఇంద్రకీలాద్రి దగద్ధగాయమానంగా శోభిస్తూ అపరకైలాసాన్ని తలపిస్తోంది. ఈ సందర్భంగా ఇఓ కెఎస్ రామారావు దీక్షా విరమణలకు చేసిన ఏర్పాట్లను వెల్లడించారు. బుధవారం 3వ తేదీ నుండి 7వ తేదీ వరకు దీక్ష విరమణలుంటాయన్నారు. ఈ సందర్భంగా మొదటిరోజు ఉదయం 6 గంటలకు దుర్గమ్మ దర్శనం ప్రారంభమవుతుందన్నారు. 7వ తేదీ



వరకు ఉదయం 3 గంటల నుండి రాత్రి 11 గంటలవరకు దుర్గమ్మ దర్శించుకునేలా ఏర్పాట్లు చేశామన్నారు. ప్రతిరోజూ సుమారుగా 50వేల నుండి లక్ష మంది వరకు భవానీ భక్తులు దుర్గమ్మ దర్శనానికి తరలి రావచ్చని, చివరి రెండు రోజులు లక్ష నుండి లక్షన్నర మంది వరకు భవానీలు తరలి రావచ్చని అంచనాతో ఏర్పాట్లు చేశామన్నారు. ఉచిత దర్శనానికి 2 క్యూలైన్లు, రు.100 ల టికెట్ దర్శనానికి, రు.300 ల టికెట్ బంగారు వాకిలి దర్శనానికి ఒక క్యూలైన్ చొప్పున మొత్తం 3 క్యూలైన్లు వినాయకుడి గుడి వద్ద నుండి ఏర్పాటు చేశామన్నారు. ఓం టర్నింగ్ పాయింట్ వద్ద అదనపు ఉచిత దర్శన క్యూలైన్, రు.300 దర్శనానికి ఒక క్యూలైన్ లతో కలిపి మొత్తం 5 క్యూలైన్లు ఏర్పాటు చేశామన్నారు. దర్శన టికెట్లు విఎంసి ఆఫీస్ (ప్రధాన మున్సిపల్ కార్యాలయం), ఆలయ టోల్‌గేట్, ఓం టర్నింగ్‌పాయింట్‌ల వద్ద కరెంట్ బుకింగ్ కౌంటర్లు ఏర్పాటు చేశామన్నారు. కొండకింద శివాలయం మెట్ల దిగువన 4 హోమగుండాలు ఏర్పాటు చేశామన్నారు. 3వ తేదీ ఉదయం 6 గంటలకు హోమగుండాలు ప్రారంభిస్తామన్నారు. 110 స్టాండ్‌లను ఇరుముడి సమర్పణలకు ఏర్పాటు చేశామన్నారు. తాత్కాలిక క్యూమార్గంలో వాటర్‌ప్రూఫ్ షామియానాలు, కోయిర్ మ్యాట్లు, తాత్కాలిక విద్యుదలంకరణ ఏర్పాటు చేశామన్నారు. తాగునీరు విఎంసి ద్వారా అందించేలా ఏర్పాటు జరిగిందన్నారు. 17లక్షల లడ్డూలు అందుబాటులో వుంచామన్నారు. కనకదుర్గానగర్‌లో 11 ప్రసాదం కౌంటర్లుఏర్పాటు చేశామన్నారు.

# కలెక్టరేట్లో ఆత్మహత్యాయత్నం

**నెల్లూరు అర్బన్,జనవరి2,ప్రభాతవార్త** నెల్లూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద మంగళవారం ఉదయం కిరోసిన్ పోసుకుని ఆత్మహత్య ప్రయత్నం చేసిన రైతు వెంకటరామయ్య సంఘటపై జిల్లా కలెక్టర్ హరి నారాయణన్ స్పందించారు.జలదంకి మండలం మద్దూరుపాడు గ్రామానికి చెందిన రైతు వెంకటరామయ్య తన భూమిలోకి తనను కొంతమంది రానివ్వడంలేదని, మండల స్థాయి అధికారులకు చెప్పినప్పటికీ ఉపయోగం లేకుండా పోయిందని ఆవేదనతో నెల్లూరు కలెక్టరేట్లో ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించాడు.విషయం తెలుసుకున్న జిల్లా కలెక్టర్ వెంటనే రైతు వద్దకు వెళ్లి సమస్య పరిష్కరించాలని డిఆర్ఓ లవన్నకు ఆదేశించారు.రైతు వద్దకు వెళ్లిన డిఆర్ఓ రైతు సమస్యలు తెలుసుకుని,సమస్యపై సమగ్ర నివేదిక ఇవ్వాలని జలదంకి తహశీల్దార్‌ను ఆదేశించారు.కావలి ఆర్డిఓ,డిఎస్పీలతో మాట్లాడారు.రైతును భూమిలోకి వెళ్లకుండా అడ్డుకుంటున్న వారిపై తగిన చర్యలు తీసుకోవాలని డిఆర్వో లవన్న ఆర్డీవోకు తెలిపారు.

# సచివాలయ భవన ప్రారంభోత్సవానికి పార్టీ శ్రేణులు దూరం

## వర్గాలుగా విడిపోతున్న నాయకులు, కార్యకర్తలు

**అంబాజీపేట,జనవరి 02, ప్రభాతవార్త..** మండలంలోని తొండవరం గ్రామంలో రూ.25 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని సర్పంచి పేరాబత్తుల రామలింగరాజు (దొరబాబు) ఆదర్వ్యంలో పి.గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు మంగళవారం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు వాకపల్లి శ్రీ వెంకట కాశీవిశ్వనాథం ( దొరబాబు),వైసీపీ నాయకులు మద్దింశెట్టి పుల్లయ్యనాయుడు,వాకపల్లి శ్రీను,కేతా రాజు,గోగి శ్రీరామమూర్తి,మద్దింశెట్టి మల్లిబాబు,పేరాబత్తుల కొండలరావు తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే వస్తున్నారంటే మండల కమిటీతో పాటు,ఆయా గ్రామ కమిటీలు చేసే హడా విడి అంతాయింతాకాదు.షామియానాల ఏర్పాటు నుండి కుర్చీలు వేయడం,ఫ్లెక్సీలు కట్టడం వంటి పనులు పార్టీ నాయకులే చేసేవారు.ఆయా గ్రామ కమిటీలు,మండల కమిటీలు పోటాపోటీగా పార్టీ నాయకులకు,అభిమానులకు, గ్రామస్తులకు సమాచారం అందించేవారు.ఆ సమాచారం అందలేదనే నెపంతో కొంతమంది,ఎమ్మెల్యే చిట్టిబాబు వ్యతిరేక వర్గంనకు చెందిన కొంతమంది ప్రారంభత్సవం



గ్రామ సచివాలయ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే చిట్టిబాబు

కార్యక్రమానికి రాకపోవడంతో వైసీపీ ఉనికి ఎక్కడా కనిపించకుండా పోయింది.తొండవరంలో సచివాలయ భవనం ప్రారంభత్సవం చేస్తున్నట్లు స్థానిక గ్రామ కమిటీలో కొంతమందికి సమాచారం లేకపోవడంతో పాటు,గ్రామశాఖ అధ్యక్షుడు,ఎంపీపీ, జెడ్పీటీసీ,సొసైటీ త్రిసభ్య కమిటీ చైర్‌పర్సన్, మండలశాఖ అధ్యక్ష,కార్యదర్శులు,మండలంలోని మండల,జిల్లా, రాష్ట్రస్థాయి నాయకులు పాల్గొనకపోవడంతో (కారణాలు ఏమైనా కావచ్చు) పలువురు పలు విధాలుగా చర్చించుకుంటున్నారు.

## ప్రజలకు సేవ చేయడం ఎంతో ఆనందకరం

### ఎబి చారిటబుల్ ట్రస్టు పౌండర్ డాక్టర్ స్వరూప్



విజయనగరం అర్బన్, జనవరి 2 ప్రభాతవార్త

మానవసేవే మాధవ సేవ అనే లక్ష్యంతో ఎబి చారిటబుల్ ట్రస్టు పని చేస్తుందని ట్రస్టు పౌండర్ డాక్టర స్వరూప్ అన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా ఎబి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో రైల్వేస్టేషన్ వద్ద అనాదులకు, అభాగ్యులకు బిక్షాటన చేసుకున్న వారికి, నిరుపేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పౌండర్ డాక్టర స్వరూప్ మాట్లాడుతూ నిరుపేదలకు అన్నంపెట్టడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అదేవిధంగా ఎబి చారిటబుల్ ట్రస్టు ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపడుతూనే నిరంతరం ప్రజలకు తోచిన సహాయం చేస్తున్నామన్నారు. ఉచిత వైద్య శిబిరాలతో పాటు, మెగా రక్తదాన శిబిరాలు, నిత్యావసర సరుకులు ఇస్తున్నామని తెలిపారు. అనాథ పిల్లల ఆశ్రమాలకు, వృద్ధశ్రమాలకు భోజనాలు ఏర్పాటు చేస్తామన్నారు. గిరిశిఖర గ్రామాల్లో అనేక కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో స్పందన దివ్యాంగుల సేవా సంఘం అధ్యక్షుడు కిందివలస సురేష, హ్యూమన్‌రైట్ ఆంధ్రప్రదేశ్ పాంద్రంకి సంతోష్, ఆశ్విని, అప్పారావు, సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బతుకు బండిని నిలబెట్టిన సిరిసహస్ర



విజయనగరం అర్బన్, జనవరి 2 ప్రభాతవార్త

కష్టాల్లో ఉన్న పేదవారికి నేనున్నానంటూ చిన్నసోల్జర్స్ అధ్యక్షురాలు సిరిసహస్ర తనకు తోచిన సహాయాన్ని అందజేయడంలో ముందుంటుందని చిన్నశ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరిసహస్ర పేర్కొన్నారు. విజయనగరం కనపాకలో తోపుడు బళ్లతో బతుకుబండిని నిలబెట్టిన జిల్లా పరిషత్ చైర్‌పర్సన్, వైఎస్సార్‌సిపి జిల్లా అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు కుమార్తె సిరిసహస్ర స్థానిక కనపాక తారకరామ కాలనీలో నివాసముంటున్న రెడ్డి తవుడు గతంలో తమ ఇంటి మెడపై నుంచి జారిపడిపోవడంతో వెన్నెముఖ దెబ్బతింది. ఆ విషయాన్ని తెలుసుకున్న చిన్నశ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరిసహస్ర ఆ కుటుంబం కోసం తెలుసుకుని అనారోగ్యంతో బాధపడుతున్న ఆ కుటుంబానికి బతుకు తెరువు కోసం తమవంతు సహాయాన్ని అందజేశారు. ఈ విషయం బాధితులు ఆమె కార్యాలయానికి వెళ్ళి ఆర్థిక సహాయాన్ని అభ్యర్థించగా వెను వెంటనే తోపుడు బండిని ఫ్యాన్సీ స్టోర్స్ సామాగ్రిని అందించి వారి జీవితాల్లో వెలుగును నింపారు. ఈ సందర్భంగా ఆమె మట్లాడుతూ జిల్లా ప్రజల కష్టాల్లో చిన్నశ్రీను సోల్జర్స్ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటారన్న భరోసా కల్పించారు. జిల్లాలో ఇలా తోపుడు బండ్లు ఇచ్చి పేద కుటుంబాలకు ఆదుకునే వ్యవస్థ చిన్నశ్రీను సోల్జర్స్ సంస్థ అని ఆమె తెలిపారు. ఈ కార్య క్రమంలో సంస్థ ఉపాధ్యక్షులు తోటవాసు, కార్యదర్శి జాకీర్ హుస్సేన్, రామకృష్ణ, శ్రీనివాస్, దక్షిణామూర్తి, శివ, జగదీష్, అభిరాం, జగన్ తదితర సభ్యులు పాల్గొన్నారు.

## దాడికి పాల్పడిన వారిని ఉపేక్షించం డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి




విజయనగరం అర్బన్, జనవరి 2 ప్రభాతవార్త

రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజనీ దాడికి దిగిన దుండగులు ఎంతటివారినైనా తగిన శిక్ష పడాలని వైసిపి రాష్ట్ర మహిళావిభాగం ప్రతినిధి, డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి అన్నారు. మంగళవారం డిప్యూటీ స్పీకర్ స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ఆరోగ్యశాఖమంత్రి విడదల రజిని కార్యాలయంపై గుర్తు తెలియని దుండగులు దాడి చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. బిసీ మహిళపై దాడి జరిగిన ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ నాయకులు నోరు మెదపకపోవడంతో శోచనీయమన్నారు. గత ప్రభుత్వ హయాంలో మహిళలపై అనేక అఘాయిత్యాలు, అకృత్యాలు జరిగాయన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నెతృత్వంలో పూర్తి రక్షణ కల్పిస్తున్నార న్నారు. ఈ విషయాన్ని తట్టుకోలేక మహిళలపై దాడులు ప్రోత్సహించే విధంగా చేస్తున్నారన్నారు. ఈ సమావేశంలో ఎ.ఎం.సి చైర్మన్ శశిబార్గవి, వివిధ డివిజన్ల మహిళా కార్పొరేటర్లు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ రఘురాజును సన్మానించిన భూనిర్వాసిత రైతులు

శృంగవరపుకోట, జనవరి 2 ప్రభాతవార్త



ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు దంపతులను మండలంలోని బొడ్డవర రఘురాజు నివాసంలో జిందాల్ భూ నిర్వాసిత రైతులు మంగళవారం ఘనంగా సన్మానించారు. మళ్ళీ రాష్ట్రానికి జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాలనే దృఢ సంకల్పంతో ఎమ్మెల్సీ రఘురాజు చేపట్టిన జయహో జగనన్న తిరుపతి పాదయాత్ర పూర్తి చేసుకుని వచ్చిన సందర్భంగా భూ నిర్వాసిత రైతులు శాలువా కప్పి ఎమ్మెల్సీ రఘురాజు దంపతలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు బుద్దరాజు మురళీమోహన్‌రాజు, దేవాపురపు దేముడు, చల్లా రాము, సిడిఒ సత్యనారాయణ, భూ నిర్వాసిత రైతులు పాల్గొన్నారు.

## ఆరోగ్య వంతమైన సమాజానికి ఆటలు అనివార్యం

గరివిడి, జనవరి 2 ప్రభాతవార్త



ఆడుదాం ఆంధ్రా ఆటలు ఆరోగ్యవంతమైౌన సమాజావిష్కరణకు వేదికగా నిలుస్తాయని కాపుశంభాం పిఎసిఎస్ అధ్యక్షుడు లెంక శ్రీరాములునాయుడు అన్నారు. ఆరోగ్యమే ధ్యేయంగా, క్రీడాకారుల ప్రతిభ వెలికి తీయడమే ఆశయంగా జగన్మోహన్ రెడ్డి ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం పేరిట ఆటల పోటీలు నిర్వహిస్తున్నామని ఆయనన్నారు. ఆటలు పోటీలతో ఆరోగ్యం మెరుగు పడుతుంని ఆయన స్పష్టం చేశారు. మంగళవారం కాపుశంభాం గ్రామంలో ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా క్రికెట్ పోటీలను సర్పంచ్ లెంక సుశీలతో కలిసి శ్రీరాములు నాయుడు ప్రారంభించారు. బ్యాట్ పట్టుకుని పరుగులు తీశారు. అలాగే పరుగు పరుగున వచ్చి బౌలింగ్ చేసి క్రీడా పోటీల్లో ఉత్సాహాన్ని, ఉత్తేజాన్ని నింపారు. ప్రతీ ఒక్కరూ నిత్యం ఆటలు ఆడాలని ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుశీల, ప్రాదేశిక సభ్యులు టొంపల సంజీవి, ఉప సర్పంచ్ చందక కృష్ణస్వామి హరిబాబు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏఐటియుసి ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికుల ర్యాలీ



విజయనగరం అర్బన్, జనవరి 2 ప్రభాతవార్త

మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయమంటే చర్చలతో కాలయాపన చేస్తున్నారని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బుగత అశోక్ ఆరోపించారు. మంగళవారం స్థానిక మూడులాంతర్ల నుంచి నగరపాలక సంస్థ వరకు మున్సిపల్ కార్మికులు ఏఐటియుసి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం కార్పొరేషన్ వద్ద బైఠాయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గంటస్తంభం కూడలిలో మానవహారం చేపట్టారు. ఎన్నికల ముందు చేసిన పాదయాత్రలో మున్సిపల్ కార్మికుల పెండింగ్ సమస్యలు మొత్తం పరిష్కరిస్తానని, సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు కు సమాన పనికి సమాన వేతనం ఇస్తామని చెప్పిన సీఎం మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారానికి నోచుకోకపోవడం ఆవేదన వ్యక్తం చేశారు. వైసిపి ప్రభుత్వానికి సలహాదారులకి లక్షల్లో జీతాలు ఇస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు 26 వేలు ఇవ్వడానికి ఎందుకు సంకోచిస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. అందుకే హామీలు అమల చేసేవరకు జనవరి 3 నుంచి దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు చేస్తూనే ఉంటామని అప్పటికీ ముఖ్యమంత్రి పట్టువిడకపోతే సమ్మెలోకి వెళ్లక తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు ఎస్.రంగరాజు, యూనియన్ ప్రధాన కార్యదర్శి జలగడుగుల కామేష్, తుపాకుల శ్రీను, కల్యాణం శ్రీను, దయాల్‌శ్రీను, మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నివారణకు పని చేయాలి

కురుపాం, జనవరి 2 ప్రభాతవార్త



బాల్య వివాహాల నివారణకు పనిచేయాలని పాలకొండ రవెన్యూ డివిజనల్ అధికారి ఎం.లావణ్య అన్నారు. మంగళవారం కురుపాం తహశీల్దార్ కార్యాలయంలో బాల్య వివాహాలు నివారణకై మండలస్థాయి అధికారులతో సమీక్ష సమావేశం శిక్షణా కార్యక్రమం జిల్లా బాలల సంరక్షణ విభాగం, మహిళా శిశు సంక్షేమశాఖ నిర్వహించారు. రెవెన్యూ డివిజనల్ అధికారి మాట్లాడుతూ బాల్య వివాహాలు చేయడానికి గల కారణాలు, చిన్న వయస్సులో బాలికలకు పెళ్లి చేస్తే కలిగేనష్టాలు, అనర్థాలను గ్రామంలో విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరిగినట్లయితే ఎం.ఆర్ఓలు బైండైవర్ లేబర్ కేసులుగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కురుపాం, గుమ్మలక్ష్మీపురం, జియ్యమ్మవలస తహశీల్దార్, ఎంపిడిఒలు, సిడిపిఒలు ఎస్.ఐలు, ఎస్.రాజ్యలక్ష్మి నోడల్ ఆఫీసర్, ఐసిడిఎస్ పర్యవేక్షులు, జిల్లా బాలల సంరక్షణ విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

## షూటింగ్ బాల్ పోటీలో గుర్లకు స్టేట్ సెకండ్ ర్యాంకు



గుర్ల, జనవరి 2 ప్రభాతవార్త

గుర్ల పాఠశాలలో చదువుతున్న విద్యార్థి కె.రాము షూటింగ్ బాల్ పోటీలో స్టేట్ సెకండ్ ర్యాంకు సాధించడంతో ఎంపిపి పొట్నూరు ప్రమీల, జిల్లా వైఎస్సార్ కార్యవర్గ సభ్యుడు సన్యాసినాయుడులు మంగళవారం ప్రశంసా పత్రాన్ని అందజేసి అభినందించారు. గత నెలలో ఒంగోలు జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లోగుర్ల పాఠశాలకు చెందిన కె.రాము అండర్ 17వ విభాగంలో షూటింగ్ బాల్ పోటీలో పాల్గొన్నారు. తనదైన శైలిలో క్రీడలో ప్రతిభను కనబరిచి స్టేట్ సెకండ్ ర్యాంకు సాధించడం ఈ మేరకు ఆ విద్యార్థిని మండల ఎంపిపి ప్రమీల, సన్యాసినాయుడులు, పాఠశాల ప్రదనోపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు.

## పోలమాంబ అమ్మవారి గోడపత్రిక ఆవిష్కరించిన డిప్యూటీ సీఎం



మక్కువ, జనవరి 2 ప్రభాతవార్త

మండలంలోని శంబర గ్రామంలో వేంచేయున్న ప్రముఖ ఇలవెల్పు ఉత్తరా ంధ్ర గిరిజన ఆరాధ్యదేవత పోలమాంబ అమ్మవారి జాతర మహోత్స వాలు 2024 సంవత్స రం సందర్భంగా ప్రచారం నిమిత్తం గోవ పత్రికలను ఆటో స్టిక్కర్లు, బ్యానర్లు మంగళవారం ఉప ముఖ్యమంత్రి గిరిజన సంక్షేమశాఖ మంత్రి పీడిక రాజన్నదొర ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా రాజన్నదొర మాట్లాడుతూ ఉత్తరాంధ్రలో ప్రముఖ గిరిజన అరాధ్య దైవమైన పోలమాంబ అమ్మవారి జాతరను రాష్ట్ర గిరిజన జాతరగా రాష్ట్ర గుర్తింపు పొందుటకు తీవ్ర కృషి చేయడం జరిగిందన్నారు. భక్తులందరూ అమ్మవారి జాతరను రాష్ట్ర గిరిజన జాతరగా రాష్ట్రగుర్తింపు పొందుటకు తీవ్ర కృషి చేయడం జరిగిందన్నారు. భక్తులందరూ ఈ నెలలో జరగనున్న అమ్మవారి జాతరకు ప్రతీ ఒక్కరూ వచ్చేసి అమ్మవారి ఆశీస్సులు పొందాలని మంత్రి కోరాఉ. గోడ పత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో మక్కువ మండలం జడ్పీటీసీ శ్రీనివాసరావు, వైఎస్సార్ పార్టీ అధ్యక్షుడు మావుడి రంగునాయుడు, ఆలయ కార్యానిర్వాహణాధికారి వి.వి సూర్యనారాయణ, మాజీ చైర్మన్ పూడి దాలినాయుడు, మండలంలో గల వివిధ గ్రామాల ఎంపిటిసిలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## చెవిలో పువ్వులు పెట్టారు



సాలూరు, జనవరి 2 ప్రభాతవార్త

సాలూరు పట్టణ మున్సిపల్ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె 8వ రోజు చెవిలో పువ్వులు పెట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎన్.వై.నాయుడు మాట్లాడుతూ ప్రజల మద్దతు కోరుతూ యూనియన్ ప్రచురించిన కరపత్రాన్ని 29వార్డులలో కార్మికులు మంగళవారం నుంచి పెట్టి ప్రచారం చేశారని, ప్రభుత్వం ఎలా మోసం చేస్తుందో ప్రజలకు వివరించారన్నారు. ఈ ప్రభుత్వం ఉద్యోగ భద్రత కల్పిస్తామని చెప్పి ప్రజల కోసం కష్టపడుతున్న మున్సిపల్ కార్మికులకు ఉద్యోగ భద్రత లేకుండా రిటైర్మెంట్ చేస్తుందని అందుకే సమ్మెలోకి వెళ్ళాల్సి వచ్చిందని స్పష్టం చేశారు. అలాగే రాష్ట్రంలో ప్రభుత్వం పోటీ కార్మికులను పెట్టి పని చేయించడం నిలిపివేయాలని చిత్తశుద్ధితో సమస్యలు పరిష్కారం చేయడానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. రవి శ్రీను పోలీరాజు, సీత, ఈశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## వికసిత్ భారత్ సంకల్పయాత్ర



లక్కవరపుకోట, జనవరి 2 ప్రభాతవార్త

మండలంలోని ఎల్.కోట సీతారాంపురం, పోతంపేట గ్రామ పంచాయతీలో మంగళవారం వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం అధికారులు బిజెపి నాయకులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగావిచ్చేసిన భారతీయ జనతాపార్టీ సీనియర్ నాయకులు దొడ్డి సూర్యారావు మాట్లాడుతూ ప్రధానమంత్రి మాతృ వందన యోజన పథకం ద్వారా మన రాష్ట్రంలో ఇప్పటివరు 65 వేల పైచిలుకు గర్భిణీ స్త్రీలు లబ్ది పొందారని ప్రధానమంత్రి ఉజ్వల యువజన పథకం ద్వారా పది కోట్ల మంది మహిళలు ఇప్పటివరకు 6,500 విలువ చేసి ఉచిత గ్యాస్ కనెక్షన్లుపొందారని ఈ ఉచిత గ్యాస్ కనెక్షన్లు కోసం కొత్తగా అనేకమంది మహిళలు దరఖాస్తు చేసుకుంటున్నారని వారికి కూడా రానున్న రోజుల్లో ఉచిత గ్యాస్ కనెక్షన్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ కన్వీనర్ వై. ప్రసాద్ పార్టీ నాయకులు మోహన్, గ్రామ కార్యదర్శులు, సర్పంచ్‌లు, వైద్య సిబ్బందితో పాటు ప్రజలు పాల్గొన్నారు.

## నేడు భువనేశ్వరి రాకకు ఏర్పాట్లు : బేబినాయన

బొబ్బిలి, జనవరి 2 ప్రభాతవార్త



ఇటీవల తెలుగుదేశం అబిమాని మృతి చెందడంతో తెలుగుదేశంపార్టీ రాష్ట్రనాయురాలు నారా భువనేశ్వరీ వస్తున్న సందర్భంగా రూట్ మ్యాప్ తయారు చేయడానికి తెలుగుదేశంపార్టీ ఇన్‌చార్జి ఆర్‌విఎస్‌కెకె రంగారావు పర్యటించారు. మంగళవారం స్థానిక తెర్లాం మండలం మోదుగువలస గ్రామం పర్యటిం చారు. తెలుగుదేశంపార్టీ అద్యక్షుడు నారాచంద్రబాబు నాయుడు జైల్‌కు వెళ్ళాడని తెలిసి మనస్థాపం చెంది మరణించిన కుటుంభాలు పరామార్షించడానికి బ నారాభువనేశ్వరి వస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో తెర్లాం మండలం ముఖ్యనాయకులతో కలసి మాజీ ఎమ్మెల్యే తెంటు లక్ష్మంనాయుడు నాయకులు పర్యటించారు.

## ఉత్తరాంధ్ర కాపుసంక్షేమ సేన ఇన్‌చార్జిగా బాబు



బొబ్బిలి, జనవరి 2 ప్రభాతవార్త

కాపు సంక్షేమ సంఘం ఉత్తరాంధ్రా వింగ్ ఇన్‌చార్జీగా పాలూరు బాబు నియామకం అయ్యారని రాష్ట్రకాపు సంక్షేమ సేన వ్యవస్థాపక అద్యక్షులు చేగొండ హారిరామ జోగయ్య తెలియజేసారు. ఉత్తరాంధ్రా కాపు సంక్షేమ సేన ఉత్తరాంధ్రా యూత్ వింగ్ ఇన్‌చార్జిగా ఈపదవి ఇచ్చారని దీనిద్వారా కాపుల సంక్షేమ సేనకు భాద్యత తీసుకొని సంఘం ఆశయ సాధనకు కృషి చేస్తానని బాబు పాలూరి అన్నారు.

## సురక్ష శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్సీ రఘురాజు

వేపాడ, జనవరి 2 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు కోరారు. మంగళవారం మండలంలోని ఆతవ గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఆరోగ్యపరంగా ఏ చిన్న సమస్య వచ్చినా తనిఖీలు చేయించుకోవాలని, తద్వారా మెరుగైన వైద్య సేవలు వినియోగించుకోవచ్చని సూచించారు. అలాగే శిబిరాలకు వచ్చిన 355 మంది రోగులకు మందులను, బ్యాగ్‌లను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ వి.వి.చినరాము నాయుడు, మండల ఉపాధ్యాక్షుడు ఎ.ఈశ్వరరావు, వైద్యాధికారులు ధరణి, వరలక్ష్మి, మల్లేశ్వరరావు, ఈశ్వరరావు, ఈవోపిఆర్‌డి ఉమాదేవి, స్థానిక ప్రజాప్రతినిదులు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## దున్నపోతుకు అంగన్వాడీలు వినతి



గజపతినగరం, జనవరి 2 ప్రభాతవార్త

22వ రోజు అంగన్వాడీలు తమ నిరసనను మంగళ వారం వినూత్నంగా తెలిపారు. తమ సమస్యలను పరిష్కారించాలని దున్నపోతుకు వినతి పత్రం సమర్పిం చారు. ఈ సమస్యలను పరిష్కరించకుండా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సబబుకాదని అంగన్వాడీలు వినతి పత్రంలో తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రదాన కార్యదర్శి కె.సురేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల పోరాటం పట్ల స్పందించకపోవడం దారుణమన్నారు. ఒకవైపు ఆకాశాన్ని అంటే ధరలు మరోవైపు చాలీచాలని జీతాలతో జీవనాన్ని సాగించడం కష్టంగా ఉందన్నారు. ఆదాని స్మార్ట్ మీటర్లు, బైజుస్ కంపెనీలకు వేలాది కోట్లు చెల్లిస్తున్న ప్రభుత్వం అంగన్వాడీలను స్కీం వర్కర్లను కాంట్రాక్టర్ అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను చాలీ చాలని జీతాలతో ఉండటం ఎంతవరకు సమంజసమని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రభుత్వం మోసాన్ని పోరాటాలతోనే తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు అధ్యక్ష, కార్యదర్శులు సుభాషిని, జ్యోతి, నారాయణమ్మ, రమణమ్మ, లక్ష్మి, పైడ్రాజు, వాణి, నాగమణి, సన్యాసమ్మ, పద్మ త్రివేణి, రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా నుంచి జనసేనలోకి

గరివిడి, డిసెంబర్ 2 ప్రభాతవార్త

మండలంలోని కొండదాడి గ్రామం వైకాపాకి చెందిన పది కుటుంబాలు వైకాపాని వీడి జనసేనలోకి చేరాయి. సోమవారం రాత్రి చీపురుపల్లి జనసేన పార్టీ కార్యాలయంలో చీపురుపల్లి నియోజక ఇన్‌చార్జి విసినిగిరి శ్రీనివాసరావు సమోంలో ఎం.సత్యం, మహేష్ పైడినాయుడు, రామకృష్ణ, కిట్టయ్య, దాలయ్య, పైడితల్లి, రమేష్, రాంబాబు, అప్పలనాయుడు,లు జనసేన తీర్థం పుచ్చుకున్నారు. వారిని విసినిగిరి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జనసే నాయకులు తుమ్మగుంట సూరినాయుడు, శిగ తవిటినాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# పార్వతీపురం మన్యం విజయనగరం వార్త

25 Glorious years

## 40వ డివిజన్‌లో బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకి గ్యారంటీ

విజయనగరం, జనవరి 2 ప్రభాతవార్త ప్రతినిధి



బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకి గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ అదితి గజపతిరాజు బుధవారం 40వ డివిజన్ పోలయ్యపేటలో పర్యటించారు. పోలయ్యపేటలో ఇంటింటి ప్రచారం నిర్వహించి బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకి గ్యారంటీ గురించి, చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ హామీలను ప్రజలకు వివరించారు. రాష్ట్ర భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలంటే టీడీపీ-జనసేన ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడాలని, ఈ కూటమిని ఆశీర్వదించాలని ఆమె కోరారు. టీడీపీ, జనసేన నాయకులు ముద్దాడ చంద్రశేఖర్, గురాన అయ్యలు పాల్గొన్నారు.

## జగనన్న మా నమ్మకం ఎమ్మెల్యే శంబంగి

రామభద్రపురం, జనవరి 2 ప్రభాతవార్త



పేద ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తూ పేదరిక నిర్మూలనే ధ్యేయంగా పని చేస్తున్న ముఖ్యమంత్రి జగనన్న మా నమ్మకం అని స్థానిక ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు అన్నారు. మంగళవారం ఉదయం స్థానిక మండల కేంద్రంలోని వైకాపా కార్యాలయంలో జరిగిన మండల వైకాపా పార్టీ కార్యవర్గ సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. నవరత్నాల పేరిట సంక్షేమ పథకాలు అవినీతికి తావులేకుండా పేద ప్రజల ముంగిటకు చేరే విధంగా దేశంలోనే ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా మన రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ముఖ్యమంత్రి ఒక్కరేనని అనానరు. 14 ఏళ్ళు ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిగా పని చేసిన చంద్రబాబు ఈ సంక్షేమ పథకాలు అమలును తట్టుకోలేక రాష్ట్రాన్ని అప్పులు పాలు చేస్తున్నాడని, ప్రతీ తలమీద రెండు లక్షల రూపాయలు అప్పు ఉందని అంటూ మరో శ్రీలంక అవుతుంది ఎద్దేవా చేసిన ఆయన తన మేనిఫెస్టోలో హామీలను ఇస్తున్నారని మరి వాటిని ఎలా అమలు చేస్తారని ప్రశ్నించారు. అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలపిఆరు. మండల పార్టీ అధ్యక్షుడు చొక్కాపు లక్ష్మణరావు, జడ్పీటీసీ అప్పికొండ సరస్వతమ్మ, రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ రాయలు, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు బెల్లాన ప్రసాద్ పాల్గొన్నారు.

## మండల పార్టీ ఉపాధ్యక్షుడుగా అట్టాడ అప్పలరాజు

గుర్ల, జనవరి 2 ప్రభాతవార్త



మండల పార్టీ ఉపాధ్యక్షునిగా అట్టాడ అప్పలరాజు నియామకం అయ్యారు. ఈ మేరకు ఆ పార్టీ అదిష్టానం నుంచి ఉత్తర్వులు అందాయి. నూతన సంవత్సర రోజున విషయం తెలియడంతో ఆనందం వ్యక్తం చేశారు. రాజకీయంలో పిన్న వయసు కావడం, పార్టీ కార్యకలాపాల్లో చురుగా పాలు పంచుకుంటూ సేవలు అందించిన తనదైశిలిలో పార్టీ పెద్దలు దగ్గర శభాష్ అనిపించుకున్న అప్పలరాజుకు ఈ గౌరవం దక్కింది. భార్య సంధ్యారాణి గుజ్జింగివలస గ్రామ ఎంపిటిసి సభ్యులురాలిగా కొసాగుతున్నారు. గతంలో మండల పార్టీ అద్యక్షుడు జమ్ము స్వామినాయుడును నియమితులు కాబడ్డారు. మళ్ళీ ఉపాధ్యక్షుడు పదవి నియమించడంతో అప్పలరాజుకు దక్కడంతో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణకు, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావుకు, ఎంపి బెల్లాన చంద్రశేఖర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. వైఎస్సార్ సిపి ప్రదాన కార్యదర్శి కె.వి.సూర్య నారాయణరాజు, ఎంపిపి పొట్నూరు ప్రమీల, జడ్పీటీసీ శీర అప్పలనాయుడు, జిల్లా వైఎస్సార్ పార్టీ కార్యవర్గ సభ్యులు సన్యాసినాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు జమ్ము స్వామినాయుడులు, మండల ముఖ్య నేతలు, గ్రామ పెద్దలు అభినందనలు తెలిపారు.

## ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను సద్వినియోగంచేసుకోవాలి

### ఎంఎల్‌సి డాక్టర్ సురేష్‌బాబు



నెల్లిమర్ల, జనవరి 2 ప్రభాతవార్త

ప్రభుత్వం అమలుచేస్తున్న ఆరోగ్య సురక్ష ఫేజ్-2 ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్విని యోగం చేసుకోవాలని ఎంఎల్‌సి డాక్టర్ పివివి సూర్యనారాయణరాజు (సురేష్‌బాబు) సూచిం చారు. సచివాలయాల స్థాయిలో జరిగే ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని మంగళవారం ఆయన రామతీర్థంలో లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భం గా ఎంపీపీ అంబళ్ల సుధారాణి అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యంపై ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని అన్నారు. గతంలో మండలానికి ఒక భారీ వైద్య శిబిరం నిర్వహించి ప్రజల ఆరోగ్య సమస్యలను ఆన్‌లైన్‌లో నమోదు చేయడం జరిగిందని అన్నారు. ఈ విడతలో వైద్య శిబిరాలను ప్రతి సచివాలయ పరిధిలో నిర్వహించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నదని అన్నారు. ఈ శిబిరాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచిం చారు. ఎంపీపీ అంబళ్ల సుధారాణితో పాటు దక్షిణ మధ్య రైల్వే సలహా మండలి సభ్యుడు అంబళ్ల శ్రీరాములునాయుడు, సర ్పంచ్ కంచరాపు సూర్యకళ, మాజీ సర్పంచ్ కంచరాపు రాము, మండల ప్రత్యేక అధికారి వి.శ్రీనివాసరావు, ఎంపీడీఓ జి.రామారావు, ఎంఇఓలు సూర్యనారాయణమూర్తి, ఈపు విజయ్‌కుమార్,సారిపల్లి గురునాధరావు,వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు

## టిడిపి మ్యానిఫెస్టోతో రాష్ట్ర ప్రజలకు భరోసా

### పార్టీ నియోజక వర్గ ఇన్‌చార్జ్ బంగార్రాజు

నెల్లిమర్ల, జనవరి 2 ప్రభాతవార్త

టిడిపి అధినేత చంద్రబాబునాయుడు రూపొందించిన మ్యానిఫెస్టో అంశాలు రాష్ట్ర ప్రజలకు పెద్ద భరోసా అని ఆ పార్టీ నెల్లిమర్ల నియోజక వర్గ ఇన్‌చార్జ్ కర్రోతు బంగార్రాజు అన్నారు. డెంకాడ మండలం జొన్నాడలో మంగళవారం రాత్రి 'బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ' కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మాజీ ఎంపీపీ కంది చంద్రశేఖరరావు, మాజీ జెడ్‌పిటిసి పతివాడ అప్పలనారాయణలతో కలిసి గ్రామంలో పర్యటించారు. ప్రజలతో మాట్లాడారు. వైసిపి ప్రభుత్వ లోపాలను ప్రజలకు వివరించారు. అలాగే భవిష్యత్తుకు గ్యారంటీ బాండ్లను పంపిణీ చేశారు. సందర్భంగా గ్రామంలో జరిగిన సభలో బంగార్రాజు మాట్లాడారు.సంక్షేమం, అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమని అన్నారు. టిడిపి, జనసేన కలయిక రాష్ట్ర ప్రజల అదృష్టమని అన్నారు. సంక్షేమ బాటే మా లక్ష్యమని అన్నారు. వైసిపి పాలనలో అభివృద్ధి శూన్యమని అన్నారు. అక్రమ కేసులు, బెదిరింపులతో కాలం గడుస్తున్నదని అన్నారు. అరాచక పాలనకు వైసిపి నాయకులు తెర లేపారని అన్నారు. రానున్న ఎన్నికల్లో టిడిపి , జనసేన పార్టీలను ప్రజలు ఆశీర్వదించాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో బంగార్రాజుతోపాటు మాజీ ఎంపీపీ కంది చంద్రశేఖరరావు, మాజీ జెడ్‌పిటిసి పతివాడ అప్పలనారాయణ, మాజీ సర ్పంచ్ సారిక అప్పారావు,కోరాడ రమాదేవి, మాజీ ఎంపీటీసీ కోరాడ రమేష్,టిడిపి గ్రామ శాఖ అద్యక్షుడు సారిక నాగరాజు,జనసేన నాయకులు దిండి రామారావు,టిడిపి నాయకులు త్రిపరగిరి పైడిరాజు, త్రిపరగిరి శ్రీను, బూత్ ఇన్‌చార్జ్‌లు, కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు

## రామతీర్ధం దేవస్థానం క్యాలెండర్ ఆవిష్కరణ



నెల్లిమర్ల, జనవరి 2 ప్రభాతవార్త

రామతీర్ధం శ్రీరామస్వామి వారి దేవస్థానం క్యాలెండర్ 2024ను దేవస్థానం కార్యనిర్వహణాధికారి బిహెచ్‌విఎస్ఎన్ కిషోర్‌కుమార్ మంగళ వారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీతారాముల వారి కరుణా కటాక్షాలు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఇఓ కిషోర్‌కుమార్‌తో పాటు దేవస్థానం అర్చకులు గొడవర్తి నరసింహాచార్యులు, పాణంగిపల్లి ప్రసాద్, ఖండవిల్లి కిరణ్‌కుమార్ రామ్‌గోపాల్, కార్యాలయ ఉద్యోగి రామారావు తదితరులు పాల్గొన్నారు

## దేశాభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

### డిసిసి అధ్యక్షుడు రమేష్‌కుమార్



నెల్లిమర్ల, జనవరి 2 ప్రభాతవార్త

దేశాభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సరగడ రమేష్‌కుమార్ అన్నారు. నగర పంచాయితీ పరిధిలోని జరజాపుపేటలో ఆయన మంగళవారం పర్యటించారు.ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం గ్రామస్తులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశాభివృద్ధి కాంగ్రెస్‌తోనే ముడిపడి ఉందని అన్నారు. దేశానికి అవసరాలు ఏమిటో కాంగ్రెస్ పార్టీ మాత్రమే గుర్తించగలదని అన్నారు. ప్రజలు కాంగ్రెస్ పాలనలో గతంలో అమలు చేసిన సంక్షేమ పథకాలను గుర్తు కు తెచ్చుకోవాలని అన్నారు. రానున్న రోజుల్లో తిరిగి కాంగ్రెస్ పార్టీని ఆదరించి పూర్వవైభవనానికి కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ నెల్లిమర్ల మండల శాఖ అధ్యక్షుడు కనకల పద్మనాభం, డెంకాడ మండల కమిటి అధ్యక్షుడు తెలుగుసూరిబాబు,పూసపాటిరేగ మండల కమిటి అధ్యక్షుడు గురువులు,పార్టీ నాయకుడు రామకృష్ణ, శ్రీను గ్రామస్తులు పాల్గొన్నారు.

# తెలంగాణ సిఎంను కలిసిన నిర్మాత బెల్లంకొండ సురేష్

ప్రముఖ నిర్మాత బెల్లంకొండ సురేష్, తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డిని సచివాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు.. సిఎంగా ప్రమాణస్వీకారం చేసిన సందరర్భంగా ఆయనకు పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సిఎం రేవంత్‌రరెడ్డితో కాసేపు



ముచ్చటించారు.. సినీ పరిశ్రమలో అందరితో కలుపుగోలుగా ఉండే మీరు ఈరోజున సిఎం అయ్యారని, పరిశ్రమ అభివృద్ధికి సహాయ సహకారాలు అందిం చాలని కోరగా, అందుకు సిఎం సాను కూలంగా స్పందించినట్టు నిర్మాత బెల్లంకొండ సురేష్ తెలిపారు.

# నా అంచనా ప్రకారం యానిమల్...2023 బెస్ట్ మూవీ



ప్రముఖ హీరో రణబీర్‌కపూర్,, రష్మిక మందన్న జంటగా నటించినచిత్రం యానిమల్.. సందీప్‌రెడ్డి వంగా దర్శకత్వం వహించారు. ఫ్యామిలీ యాక్షన్ ఎమోషనల్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కింది.. అనిల్‌కపూర్, బాబీడియోల్, పృధ్వీరాజ్ తదితరులు నటించిన సంగతి తెలిసిందే.. విడుదలైన అనంతరం పెద్ద విజయం అందుకుంది. కాగా బాలీవుడ్ దర్శక, నిర్మాత కరణ్ జోహార్ తాజా ఇంటర్వ్యూలో ఈచిత్రం ప్రస్తావన వచ్చింది... నా అభిప్రాయం ప్రకారం 2023లో రిలీజ్ అయిన సినిమాల్లో యానిమల్ ది బెస్ట్ మూవీ అని చెప్పుకొచ్చారు. నిజానికి నాకు కబీర్‌సింగ్‌కు కూడ ఎంతో బాగా నచ్చిందన్నారు. ఎవరేమనుకున్నాన.. తన ప్రాబ్లమ్ ఏమీ లేదని, తనకు ఇష్టం కాబట్టే కచ్చితంగా ఇలా తేల్చిచెప్పానన్నారు. కథ, కథనం వంటి కీలక అంశాల్లో గత సినిమాల్లోని మూస పద్ధతిని బద్దలు కొట్టటం వంటివి యానిమల్‌లో ఇష్టపడ్డానని తెలిపారు. ఈ చిత్రం టీంను ఆయన అభినందనలతో ముంచెత్తారు.

# 'ల్యాండ్ మాఫియా' ట్రైలర్ రిలీజ్

ప్రణయనాథ చిత్రాలయ బ్యానర్ మీద ప్రణయనాథ, మధుబాల హీరోహీరోయిన్లుగా వస్తున్న చిత్రం ల్యాండ్ మాఫియా... ఈచిత్రానికి బాబు విఎస్ దర్శకత్వం వహిస్తునాననరు. శ్రీలక్ష్మి పిక్చర్స్ బ్యానర్‌పై ఈచిత్రాన్ని విడుదల చేయబోతున్నారు.. తాజాగా ఈచిత్రంలోని ట్రైలర్‌ను విడుదల చేశారు. అనంతరం నిర్మాత మీడియాతో మాట్లాడారు.. చిన్న చిత్రంగా మొదలైన ఈ ప్రాజెక్టు పెద్ద సినిమాగా మారిందని తెలిపారు. మొదటి నుంచి మాకు శ్రావ్య ఫిల్మ్స్ అండగా నిల



బడిందన్నారు.. అన్నివిధాలుగా మాకు సహకరించారని తెలిపారు.ఓ మంచి చిత్రాన్ని తీశామని, త్వరలో మాచిత్రం విడుదల కానుందని తెలిపారు. మధుబాల మాట్లాడుతూ, ఇంత మంచి పాత్రను ఇచ్చిన మేకర్స్‌కు థాంక్స్ అన్నారు. సందేశాత్మక చిత్రంతోపాటు అన్ని రకాల కమర్షియల్ అంశాలుంటాయని తెలిపారు. ప్రేక్షకులు ఆదరిస్తారని కోరుకుంటున్నానని తెలిపారు. దర్శకఉడు బాబు మాట్లాడుతూ మా నిర్మాత ప్రణయనాథ ఎంతో సహకరించారని పేర్కొన్నారు. సునీల్ కుమార్‌రెడ్డిగారి సహకారం మరువలేనిదన్నారు. అందరూ చాలా కష్టపడ్డారన్నారు. కార్యక్రమంలో ఎడిటర్ కృష్ణ మండల, డిఒపి వెంకట్, సునీల్‌కుమార్‌రెడ్డి, డిస్ట్రిబ్యూటర్ బాపిరాజు మాట్లాడారు. ఈచిత్రాన్ని ఫిబ్రవరి 14న విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నామని మేకర్స్ తెలిపారు.

# అంబాజీపేట మ్యారేజి బ్యాండు... రెడీ

సుహాస్ హీరోగా నటిస్తున్నసినిమా అంబాజీపేట మ్యారేజి బ్యాండు... ఈచిత్రాన్ని జీఏ2 పిక్చర్స్, దర్శకుడు వెంకటేష్ మహా బ్యానర్ మహాయన మోషన్ పిక్చర్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్లు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి... ఈచిత్రానికి దుశ్యంత్ కటికినేని దర్శక త్వం వహిస్తున్నారు.. ఈసినిమా ఫిబ్రవరి 2న థియేటర్ల ద్వారా విడుదలకానుంది... కాగా మంగళవారం హీరో తేజ సజ్జ ట్విట్టర్ (ఎక్స్) ద్వారా ఈచిత్రం నుంచి మా ఊరు.. లిరికల్



సాంగ్‌ను విడుదల చేశారు. పాట తనకు ఎంతో నచ్చిందన్న తేజ సజ్జ మూవీ టీంకు ఆల్‌ది బెస్ట్ విషెస్ తెలిపారు. ఈ సాంగ్‌కు రెహ్మాన్ లిరిక్స్ అందించారు. శేఖర్‌చంద్ర సంగీతం అందించారు.. కాలభైరవ ఆలపించారు. కామెడీ డ్రామా కథతో తెరకెక్కిన అంబాజీ పేట మ్యారేజి బ్యాండు.. సినిమా ఫిబ్రవరి 2న విడుదలకు రెడీ అవుతోంది.




# సోషల్ మీడియాలో కుంపటి

ప్రియాంక జవాల్కర్.. భారతీయ నటి, మోడల్...2017లో 'కలవరమాయే' చిత్రంలో ఇండస్ట్రీ లోకి ఎంట్రీ ఇచ్చింది.. ఆపై టాక్సీ వాలా, తిమ్మరుసు, గమనం వంటి చిత్రాల్లో నటించి మెప్పించింది. తనఅందంతో ఎంతో మంది అభిమానుల అభిమానాన్ని చూరగొంది.. అంతేకాదు తెలుగులో ఉత్తమ సహాయ నటిగా ఫిల్మ్‌ఫేర్ అవార్డును కూడ సొంతం చేసుకుంది. అమ్మడు సోషల్‌మీడియాలో చాలా యాక్టివ్‌గానే ఉంటుంది.. ఆమె తాజా ఫొటోషూట్ నుంచి అందమైన ఫొటోలను పంచుకుంది.. ఎర్రటి కస్టమ్ మేడ్ మినీ డ్రెస్, బ్లౌజ్‌లో ఫ్యాన్స్‌ను కట్టిపడేస్తూ తన మనోజ్ఞతను చాటుకుంది.. అమె అందంతో ఫ్యాన్స్‌లో చెరగని ముద్ర వేసింది.. సోషల్‌మీడియాను ఈ ఫొటోలు హీట్ పెంచుతున్నాయి.

# వైవిధ్య కార్యక్రమాల సారథి సుధాకర్

## డాక్టర్ వకుళభరణం ప్రశంస

అత్యున్నత ప్రమాణాలతో వైవిధ్యమైన కార్యక్రమాలను నిర్వహించే సంస్థ ఆకృతి అంటూ ప్రశంసించారు తెలంగాణ రాష్ట్ర బిసి కమిషన్ చైర్మన్ డాక్టర్ వకుళభరణం కృష్ణమోహన్‌రావు... తాజాగా సాంస్కృతిక సంస్థ సుపథం ఆధ్వర్యంలో హైదర్‌గూడ ఎన్ఎస్ఎస్ న్యూస్ సెంటర్‌లో ప్రముఖ సాంస్కృతిక సంస్థ ఆకృతి అధ్యక్షుడు సుధాకర్‌కు ఆత్మీయ సత్కారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా డాక్టర్ వకుళభరణం మాట్లాడారు.. విభిన్న రంగాల దిగ్గజ ప్రముఖులను సత్కరించిన ఆకృతి సుధాకర్‌ను ఇవాళ సత్కరించటం కూడ వైవిధ్యంగా ఉందన్నారు.. మూస కార్యక్రమాలు కాకుండా ఆకృతి కార్యక్రమం కొత్తదనంతోపాటు హుందాతనం ఉంటుందన్నారు. సామాన్యుల



ఎంపిక కానీ, అవార్డు గ్రహీతల ఎంపిక కానీ ఎంతో నిబద్ధతతో సహజసిద్ధంగా విలువల ఆధారంగా ఆకృతి సుధాకర్ చేస్తారని అన్నారు. సమాజంలో ఎక్కడ నుంచి ఉంటుందో అక్కడ గుర్తింపు వస్తుందనే సిద్ధాంతాన్ని నమ్మి ఆకృతి సుధాకర్ కార్యక్రమాలు చేస్తున్నారని అన్నారు. గౌరవ అతిథి కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కల్వ సుజాత గుప్త మాట్లాడుతూ, ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం కళలకు, కళారూపాలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తుందన్నారు.. మన సంస్కృతి సంప్రదాయాలకు కళలే ప్రతీక అన్నారు. కార్యక్రమంలో ఫిక్కీ సిఎండి అచ్యుత జగదీష్, జూబ్లీహిల్స్ వాసవీ క్లబ్ స్థాపక అధ్యక్షుడు కొత్త వెంకటేశ్వరరావు, మోహన్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు. కళాభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# బూట్‌కట్ బాలరాజు రిలీజ్ డేట్

'బిగ్‌బాస్' ఫేం సోనాల్ టైటిల్ రోల్‌లో శ్రీ కోనేటి దర్శకత్వంలో గ్లోబల్ ఫిలిమ్స్, కథ వేరుంటాది బ్యానర్లపై ఎండీ పాషా నిర్మిస్తున్న చిత్రం బూట్‌కట్ బాలరాజు.. మేఘలేఖ, సునీల్,సిరి హన్మంత్, ఇంద్రజ కీలకపాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈచిత్రం



ప్రమోషనల్ కంటెంట్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది. సెన్సేషనల్ కంపోజర్ భీమ్స్ సిసిరోలియో అందించిన ఆల్బమ్ చార్ట్‌బస్టర్‌గా హిట్ అయ్యింది.. టీజర్‌కు ట్రెమండస్ స్పందనతో సినిమాపై క్యూరియాసిటీ పెంచింది.. తాజాగా మేకర్స్ సినిమా విడుదల తేదీని అనౌన్స్ చేశారు. ఈచిత్రం ఫిబ్రవరి 2న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా విడదుల కానుంది... ప్రముఖ సాంకేతిక నిపుణులు ఈచిత్రానికి పనిచేస్తున్నారు.

డిఫరెంట్ మూవీస్‌ను చేస్తూ హీరోగా తనదైన ఇమేజ్ సంపాదించుకున్న హీరో నందమూరి

# బాక్సాఫీసు వద్ద 'డెవిల్' దూకుడు..



కళ్యాణ్‌రామ్.. తాజా చిత్రం డెవిల్..అభిషేక్ పిక్చర్స్ బ్యానర్‌పై అభిషేక్ నామా దర్శక, నిర్మాతగా ఈచిత్రాన్ని రూపొందించారు.. డిసెంబర్ 29న ప్రపంచ వ్యాప్తంగా సినిమా భారీఎత్తున విడుదలైంది.. అద్భుతంగా కలెక్షన్లు రాబడుతూ దూసుకెళ్తోంది.. పీరియాడిక్ మూవీగా రూపొందిన ఈచిత్రం ఆడియెన్స్‌కు అద్భుతమైన సిని మాటిక్ ఎక్స్‌పీరియన్స్ నిస్తుంది.. అటు అభిమానులు, ప్రేక్షకులతో పాటు విమర్శకుల ప్రశంసలను కూడ సినిమా అందుకుంది.. సీక్రెట్ ఏజెంట్‌గా నందమూరి కళ్యాణ్రామ్ తనదైన శైలిలో చక్కటి నటనతో అందరి ప్రశంసలు అందుకున్నారు.. డెవిల్ చిత్రం విడుదలైన తొలి ఆట నుంచి అమేజింగ్ స్పందనను రాబట్టు కుంటోంది. తొలిరోజున ఈచిత్రం రూ.5.92 కోట్లను రాబట్టు కుంది.. కొత్త ఏడాది ప్రారంభం కావటంతో సినిమా బాక్సాఫీసు దగ్గర సూపర్బ్ కలెక్షన్స్ రాబట్టుకుంది.. తొలిరోజుకంటే ప్రతిరోజు ఎక్కువగా వసూళ్లు వస్తుండగా విశేషం.అన్నివర్గాల ప్రేక్షకులను డెవిల్ మూవీ ఆకట్టుకుంటోంది, దీంతో ఈ యాక్షన్ మూవీకి రిపీటెడ్‌గా ప్రేక్షకులు వస్తున్నారు. దీంతో విడుదలైన నాలుగు రోజులకే రూ.22.59 కోట్ల కలెక్షన్స్ రాబట్టింది.. సంక్రాంతి రానుండటంతో పాటు చక్కటి వారాంతం కలిసి రావటంతో సినిమా బాక్సాఫీసు వద్ద మంచి స్పందన అందుకుంటోంది..

# అనుకున్న డేట్‌కే...!

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ప్రధాన పాత్రలో, స్టార్ డైరెక్టర్ సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ పుష్ప2 ది రూల్.... ఈచిత్రం రిలీజ్ డేట్‌పై సోషల్ మీడియాలో గాసిప్స్ వస్తున్న నేపథ్యంలో.. ఈచిత్రం రిలీజ్ డేట్‌పై మరోసారి క్లారిటీ వచ్చింది.. అనుకున్న తేదీకి ఈఏడాది ఆగస్టు 15న సినిమా రిలీజ్ కానున్నట్టు తెలిసింది. అయితే పూపర్తి వివరాలు తెలియాల్సి ఉంది. అదేరోజున రోహిత్‌శెట్టి భారీ మల్టీస్టారర్ 'సింగం ఎగైన్' కూడ విడుదల కానుంది.. అయితే పుష్ప2 ది రూల్ సోలోగా విడుదల అవుతుందా? సింగం ఎగైన్ నిర్మాతలు విడుదల తేదీని మారుస్తారా? లేదా రెండూ క్లాష్‌కు రెడీ అవుతాయనే అనేది తెలియాలంటే కొద్దిరోజులు వెయిట్ చేయాల్సిందేమరి.



# వరుణ్‌సందేశ్ కొత్త చిత్రం ప్రారంభం

మహర్షి కూండ్ల సమర్పణలో వరుణ్‌సందేశ్ హీరోగా ఎం3 మీడియా, మహా మూవీస్ బ్యానర్ సంయుక్తంగా నిర్మిస్తున్న నూతనచిత్రం మంగళవారం హైదరబాద్‌లో ఘనంగా ప్రారంభమైంది.. ఈసినిమా ద్వారా శ్రీ అద్వాన్త్ హర్ష దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. పూజా కార్యక్రమం అనంతరం ముహూర్తపు షాట్‌కు హీరో వరుణ్‌తేజ్ క్లాప్ ఇవ్వగా, సినిమాటోగ్రాఫర్ అజయ్ కుమార్ మొదటి షాట్‌ను చిత్రీకరించారు.. అనంతరం మీడియాతో మాట్లాడారు. వరుణ్ సందేశ్ మాట్లాడుతూ సరికొత్త కథాంశంతోతీస్తున్న చిత్రమన్నారు.. కథ, కథనాలు కొత్తగా ఉంటాయన్నారు.



ఇప్పటి వరకు నేను నటించిన సినిమాకులకు పూర్తిభిన్నంగా ఉంటుందన్నారు.. దర్శకుడు మాటాడుతూ, ఇదొక విభిన్నమైన కథాంశంతో వస్తున్న థ్రిల్లర్ మూవీ అనాననరు. హీరో లుక్, అతని క్యారెక్టరైజేషన్ ప్రధానంగా ఆకట్టుకుంటాయన్నారు. చిత్ర నిర్మాత మహేంద్రనాద్ మాట్లాడుతూ, డిఫరెంట్ మేకింగ్ అండ్ టేకింగ్‌తో ఈసినిమాను నిర్మించబోతున్నామని తెలిపారు. లొకేషన్స్ కూడా కొత్తగా ఉంటాయన్నారు.. కథ, కథనంతోపాటు విజువల్స్ కూడ ప్రేక్షకులకు ఒక కొత్త అనుభూతి నిచ్చేలా నిర్మించబోతున్నామని తెలిపారు.



లేటెస్ట్ ఫోటో షూట్: హంసా నందిని

# వివాహ మహోత్సవంలో పాల్గొన్న ప్రముఖ విద్యావేత్త సిరిపురం తేజేశ్వరరావు



**కొత్తూరు, జనవరి 2 ప్రభాతవార్త**

కొత్తూరు మండలంలోని మదనాపురం గ్రామానికి చెందిన కొంచాడ వెంకటరమణ ఉమారాణి దంపతుల కుమారుడు భరత్‌కుమార్ శ్రీహరి చందనల వివాహ మహోత్సవ కార్యక్రమంలో మంగళవారం పాతపట్నం నియోజకవర్గ సీనియర్ నేత, ప్రముఖ విద్యావేత్త, పారిశ్రామికవేత్త సిరిపురం తేజేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించి తన ఆశీస్సులు అందించారు. కొంచాడ వివాహ మహోత్సవంలో పాల్గొన్న సిరిపురం తేజేశ్వరరావు వెంట సరాలి సర్పంచ్ పడాల షన్ముఖరావు, దారపు గోవిందనాయుడు, పైల భాస్కరరావు, లింగాల వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బూర్జగూడలో ఏటిఎం మోడల్‌లో ప్రకృతి వ్యవసాయం

**కొత్తూరు, జనవరి 2 ప్రభాతవార్త**



మండలంలోని బూర్జగూడ గ్రామంలో సవర వెంకటరావు సొంత భూమి 50 సెంట్లులో ఏపి సిఎన్ఎఫ్ సిబ్బంది మాస్టర్ శిక్షకులు ఎస్.సూర్యనారాయణ ఆధ్వర్యంలో రాగి, జమున మోడల్‌లో ప్రకృతి వ్యవసాయం వేసినట్లు స్థానిక విలేకర్లకు తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ రాగి అంతర పంటలుగా మరికొన్ని విత్తనాలు వేసినట్లు తెలిపారు. ఆరు వరసలు రాగి ఒక వరుసలో బోదులలో మిరప, టమోటా, వంగ, ముల్లంగి, క్యారెట్, బీట్‌రూట్ కూరగాయలు వేయించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మాస్టర్ శిక్షకులు ఎస్.సూర్యనారాయణ, యూనిట్ ఇన్‌చార్జ్ చిన్నమ్మి, ఐసిఆర్‌పిలు ఎస్.వెంకటరావు, ధనలక్ష్మి, ఎస్.ఆఫీసురావు, పూనం మరియు పలువురు గిరిజన రైతులు హాజరయ్యారు.

# నగర అభివృద్ధికి ప్రాధాన్యం

## -రెవెన్యూ శాఖామాత్యులు ధర్మాన ప్రసాదరావు

## -రూ.65.4 లక్షలతో నిర్మించిన పలు అభివృద్ధి పనులు ప్రారంభించిన రెవెన్యూ మంత్రి ధర్మాన



**శ్రీకాకుళం, జనవరి 2 ప్రభాతవార్త**

నగర అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నామని, రానున్న కాలంలో మరిన్ని పనులు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని రెవెన్యూ శాఖామంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. రూ.45.6 లక్షలతో నిర్మించిన సిసి రోడ్డు, డ్రైన్‌లు ప్రారంభించారు. కొత్తగా వేసిన 664 మీటర్ల సీసీ రోడ్డు ప్రారంభించారు. ఎల్‌బిఎస్ కాలనీలో రూ.9.61 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డును, దమ్మల వీధిలో రూ.15.80 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డు, గుజరాతీపేటలో రూ.20లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డు, డ్రైన్‌లను ప్రారంభించారు. ఆదివారంపేటలో రూ.19.80 లక్షల వ్యయంతో నిర్మించిన మున్సిపల్ ఎలిమెంటరీ స్కూల్ బిల్డింగ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ధర్మాన మాట్లాడుతూ ఇచ్చిన మాట తప్పలేదు ఆ రోజు జగన్మోహన్‌రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన మాట ప్రకారం ఇవాళ మూడు వేల రూపాయల పెన్షన్‌ను అందిస్తున్నాం. అలానే పేదవారికి ప్రాధాన్యం ఇస్తూ పలు పథకాలు అమలు చేస్తున్నాం. 75 ఏళ్లుగా వెనుకబడిన వర్గాలకు చేయూత ఇస్తున్నాం. ఎన్నికల కోసం చేసింది కాదు ఇది. ఎన్నికైన మొదటి రోజు నుంచి అమలు చేస్తున్నాం. కొన్ని విపక్ష శ్రేణులు విమర్శలు చేశాయి. 14 ఏళ్ల అధికారంలో ఉంటూ ఎందుకు చేయలేదు. కానీ అదే విపక్ష నాయకులు ఇవాళ ఎన్నికలు సమీపిస్తున్న సందర్భాన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం కన్నా ఎక్కువ ఇస్తాం అంటున్నారు. ఇది పచ్చి మోసం. ప్రజల డబ్బు వృధా చేస్తున్నాం అన్నారు. ఇప్పుడు మా కన్నా ఎక్కువ ఇస్తాం.ఎక్కు ఆర్థిక లబ్ధి చేకూరుస్తామని ప్రధాన ప్రతిపక్ష నాయకులు నారా చంద్రబాబునాయుడు అంటున్నారు. ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు ప్రభుత్వాలు కృషి చేయాలి. ఆ పనే మన ప్రభుత్వం చేసింది. చదువు మాత్రమే సమాజాన్ని మారుస్తుంది. అంతరాలు తగ్గించి పేద, ధనిక బేధాలు లేకుండా చేస్తుందని నమ్మి విద్యారంగ అభివృద్ధి ఎన్నడూ లేని విధంగా పెద్దఎత్తున నిధులు కేటాయించి వెచ్చిస్తున్నామని మంత్రి ప్రసాదరావు పేర్కొన్నారు. మున్సిపల్ కమిషనర్ చల్లా ఓబులేసు, మాజీ మున్సిపల్ చైర్మన్ మెంటాడ పద్మావతి, పట్టణ వైఎస్సార్ సీపీ నాయకులు సాధు వైకుంఠరావు, చల్లా శ్రీనివాసరావు, అంధవరపు ప్రసాద్, సంతోష్, పైడి రాజారావు, పొన్నాడ రిషి, గన్ని రాజు, కట్టబాబు, బిగ్, శోభన్, కన్నబాబు, మెరక సూర్యనారాయణ, బలగ గణపతి పట్నాయక్, టంకాల బాలకృష్ణ, ఎండ రమేష్, కామేశ్వరి, జ్యోతి, విజయ తదితరులు పాల్గొన్నారు.

# పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు

**సంతబొమ్మాళి, జనవరి 2 ప్రభాతవార్త**



సంతబొమ్మాళి పంచాయతీ లక్ష్మీపురం గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మంగళవారం పశువులకు ఉచితంగా గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 86 పశువులకు టీకాలు వేశారు. పశువైద్యాధికారి డాక్టర్ కె.అప్పలసూరి మాట్లాడుతూ ఉచితంగా అందిస్తున్న ఈ వ్యాధి నిరోధక టీకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధి కె.అప్పారావు, ఎల్.ఎస్.ఎ. వీరాస్వామి, ఎల్ఎస్ఎలు, రైతులు పాల్గొన్నారు.

# 5 నుంచి జగనన్న ఆరోగ్య సురక్ష : ఎంపీడీఓ శ్వేత



**వీరఘట్టం, జనవరి 2 ప్రభాతవార్త**

మండలంలోని 22 గ్రామ సచివాలయాల పరిధిలోని ఈ నెల 5వ తేదీ నుంచి రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ డి.శ్వేత తెలిపారు. ఈ మేరకు మంగళవారం స్థానిక కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడారు. 5న కంబర, 12న కత్తులకవిటి, 19న నీలానగరం, 27న నడిమికెల్ల, ఫిబ్రవరి 6న హుస్సేన్‌పురం, 13న నడుకూరు, 20న చిదిమి, 27న తలవరం, మార్చి 15న చిట్టిపూడివలస, 22న చలివేంద్రి, 30న వీరఘట్టం, 4 ఏప్రిల్ 2న కిమ్మి, 16న పనస, నందివాడ, 23న రేగులపాడు, మే 3న చిన్నగోర కాలనీ, 10న వీరఘట్టం 2, 17న సంత నర్సిపురం, 24న తెట్టంగి, 31న దశమంతపురం, జూన్ 4న వండువ, 14న తూడి, 18న వీరఘట్టం3 సచివాలయాల పరిధిలో కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో మండలస్థాయి అధికారులంతా అందుబాటులో ఉండే ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.

# ఎస్సైను సన్మానించిన జనసేన నాయకులు

**వీరఘట్టం, జనవరి 2 ప్రభాతవార్త**



వీరఘట్టం పోలీస్ స్టేషన్‌కు నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన ఎం.గోవిందును మంగళవారం మండల జనసేన నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం ఇచ్చి సాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జనసేన జానిసరిపల్లి అచ్యుతరావు, కర్నేన సాయిపవన్, పండు, శరన్, రఘు మండల, గణేష్, క్రరి శివ, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

# భూసమస్యలు పరిష్కారానికే రీసర్వే



**ఆముదాలవలస, జనవరి 2 ప్రభాతవార్త**

గ్రామాల్లో ఉన్న భూసమస్యలు పరిష్కరించి రైతులకు న్యాయం చేయడానికే భూముల రీసర్వే నిర్వహించడం జరుగుతుందని తహశీల్దార్ గణపిరావు అన్నారు. మండలంలో తోటాడ గ్రామ రెవెన్యూ పరిధిలో మంగళవారం భూములు రీసర్వేపై గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 18 గ్రామాల్లో భూముల రీసర్వే పూర్తి చేయడం జరిగిందని, 15 గ్రామాల్లో సర్వే జరుగుతుందన్నారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం రీసర్వే చేయడానికి ఒక రెవెన్యూ గ్రామంలో 120 రోజుల సమయం పడుతుందన్నారు. ప్రభుత్వ భూములు, చెరువుల ఆక్రమణలు, రైతుల జిరాయితీ భూములన్నింటినీ సర్వే చేయడం జరుగుతుందని రైతులు తమ ఆధారాలతో సర్వేకు సహకరించాలని తెలిపారు. తోటాడ రెవెన్యూలో 121 సర్వే నెంబరు రైతుల పేరుతో జిరాయితీ భూములుగా గతంలో ఉంటే ఇప్పుడు ప్రభుత్వ భూములుగా వెబ్‌ల్యాండ్‌లో చూపుతున్నాయని రైతులందరూ కలిసి ఫిర్యాదు చేశారు. తమ భూములకు చెందిన అన్ని హక్కు పత్రాలు తమ వద్ద ఉన్నాయని రీసర్వేలో తప్పులు సరిచేసి రైతులకు న్యాయం చేయాలని కోరారు. రికార్డులు ఆధారంగా రైతులకు రీసర్వేలో తగు న్యాయం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మెట్ట శారద, వైఎస్సార్ సీపీ నాయకులు బెండి జయరాం, తాండ్ర ధనుంజయరావు, కోట సురేష్, తాండ్ర రామచంద్రరావు పాల్గొన్నారు.

# రాజాం నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జిగా డా.తలే రాజేష్





**శ్రీకాకుళం, జనవరి 2, ప్రభాతవార్త**

ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న రాజాం నియోజకవర్గం వైసీపీ ఇన్‌చార్జిగా డా.తలే రాజేష్ పేరును ఖరారు చేసినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ప్రస్తుత ఎమ్మెల్యే అయినటువంటి కంబాల జోగులకు పాయకరావుపేట ఇన్‌చార్జి అభ్యర్థిగా పార్టీ వర్గాలు ప్రకటించాయి.

# నెల రోజుల్లో రోడ్డు పనులు పూర్తి కావాలి : ఎమ్మెల్యే శాంతి

**హిరమండలం, జనవరి 2 ప్రభాతవార్త**



నెల రోజుల్లో నాణ్యతతో కూడిన అలికాం-బత్తిలి ఎబి రహదారి పనులు పూర్తి చేయాలని పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యురాలు రెడ్డి శాంతి ఆర్అండ్‌బి శాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఎల్ఎన్.పేట జంక్షన్‌లో ఏపీ రహదారులు మరియు భవనాలు శాఖ ద్వారా 2.04 కోట్లు రూపాయలతో అలికాం-బత్తిలి రహదారి పనులకు ఎమ్మెల్యే రెడ్డి శాంతి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రెడ్డి శాంతి మాట్లాడుతూ స్కాట్‌పేట నుంచి బొర్రంపేట వరకు ఏబి రహదారి పూర్తిగా పాడైపోయింది. ఆర్అండ్‌బి శాఖ అధికారులకు కొద్ది రోజులు క్రితం చెప్పడం జరిగింది. ఇప్పుడు నిధులు విడుదల అయ్యాయి. పనులు త్వరగా నిర్వహించి వైఎస్సార్ సీపీ ప్రభుత్వంనకు సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకు రావాలని పిలుపునిచ్చారు. దీంతో కాంట్రాక్టర్ కె.ఎల్.ఆర్ కనస్ట్రక్షన్ పనులు వెంటనే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలె ఎంపీపీ ప్రతినిధి రెడ్డి రామారావు, హిరమండలం పిఎసిఎస్ అధ్యక్షులు ఎ.వి.సురేష్, ఎఎంసి చైర్మన్ సారిపల్లి ప్రసాదరావు, హరి, నిరోషా, ఎఎంసి ఉపాధ్యక్షులు బి.భాస్కరరావు, మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షులు పి.విష్ణు, సర్పంచ్ ముగడ దివాకర్, బి.గోవిందరావు, ఆర్అండ్‌బి డీఈ ఎంఎల్‌వి సాగర్, ఎఈఈ టి.కిరణ్‌కుమార్, కాంట్రాక్టర్ కృష్ణారెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల్లో యువకులు రాణించాలి

**కంచిలి, జనవరి 2 ప్రభాతవార్త**

క్రీడల్లో యువకులు రాణించాలని ఎమ్మెల్యే బెందాళం అశోక్ అన్నారు. మంగళవారం కంచిలి మండలం బూరగాం గ్రామంలో క్రికెట్ పోటీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు ఆరోగ్యాన్ని ఇస్తాయని, క్రీడల పట్ల యువకులు ఆసక్తి కలిగి ఉండాలని అన్నారు. అలాగే క్రీడలు గ్రామ గ్రామాల మధ్య స్నేహభావం ఏర్పడుతుందని అన్నారు. క్రీడల్లో స్నేహభావంతో ఉండాలే గాని రాగద్వేషాలకు పోకూడదని చెప్పారు. కార్యక్రమంలో బంగారు కురయ్య, మురళీమోహన్ పట్నాయక్, టి.వి.రమణ, గరిబుడ్డి మన్మథరావు, జగదీష్ పట్నాయక్, పైల రామారావు, బూరగాం గ్రామస్తులు పాల్గొన్నారు.

# పెన్షన్ పెంపు వారోత్సవాలు

**కంచిలి, జనవరి 2 ప్రభాతవార్త**

కంచిలి మండలంలో పెన్షన్ పెంపు వారోత్సవాలు బుధవారం నుంచి ప్రారంభమవుతాయని ఎంపీడీఓ చెప్పారు. కంచిలి మండలంలో కొత్తగా 157 పెన్షన్లు మంజూరయ్యాయని ప్రస్తుతం ఇస్తున్న పెన్షన్‌కు అదనంగా మరో 250 రూపాయలు కలిపి 3వేలు చొప్పున ఇస్తారని అన్నారు. ఈ పెన్షన్ పెంపు వారోత్సవాల్లో కంచిలి మండల వ్యవసాయ మార్కెట్ కమిటీలో మధ్యాహ్నం 2 గంటలకు పంపిణీ కార్యక్రమం ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో అందరూ పాల్గొనాల్సిందిగా కోరారు.

# 2024 డైరీ, కేలండర్ ఆవిష్కరించిన అప్పలరాజు



**జలుమూరు/నరసన్నపేట, జనవరి 2 ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ నాన్ గ్రాడ్యుయేట్ వెటర్నియన్స్ సంఘం వారి 2024 సంవత్సరం డైరీ, కేలండర్‌ను ప్రారంభించిన రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మరియు మత్స్యశాఖమాత్యులు సీదిరి అప్పలరాజు. ఈ కార్యక్రమం పలాసలోని తన కార్యాలయంలో పారా వెటర్నెరియన్స్ సమక్షంలో ఆవిష్కరించినట్లు శ్రీకాకుళం జిల్లా ఎపిఎన్‌జివిఎఫ్ చైర్మన్ పి.తిరుమలరావు ఉర్లాంలో విలేకర్లకు తెలిపారు. ఎపిఎన్‌జివిఎఫ్ రాష్ట్ర చైర్మన్ సేవానాయక్ మాట్లాడుతూ క్లస్టర్ విధానం వల్ల కలిగే ఇబ్బందులను రాష్ట్ర పశుసంవర్ధక మరియు మత్స్యశాఖ మంత్రి సీదిరి అప్పలరాజుకు వివరించడం జరిగింది. వాటికి మంత్ర తక్షణమే స్పందించి తగు నిర్ణయం తీసుకుని త్వరలో తెలియజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయనగరం, విశాఖ చైర్మన్‌లు గోవిందరావు, అప్పారావు, రాష్ట్ర సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# హామీలను శతశాతం నెరవేర్చిన మొదటి సిఎం

## స్పీకర్ తమ్మినేని సీతారాం

**బూర్జ, జనవరి 2 ప్రభాతవార్త**



పాదయాత్రలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం వచ్చాక ఈ నాలుగున్నర సంవత్సరాల్లో శతశాతం నెరవేర్చిన మొట్టమొదటి సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అని శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. బూర్జ మండలం ఉప్పినివలస సచివాలయం పరిధిలోని నామాల లక్ష్మీపురం, సింగన్నపాలెం గ్రామాల్లో మంగళవారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ప్రజలతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముందుగా 26లక్షల నిధులతో సింగన్నపాలెం గ్రామంలో జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి మంచినీటి కొళాయి కార్యక్రమానికి స్పీకర్ తమ్మినేని శంకుస్థాపన చేశారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి కర్నేన నాగేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర టిడ్కో డైరెక్టర్ ఖండాపు గోవిందరావు, వైస్ ఎంపీపీ కరణం కృష్ణమనాయుడు, బుడుమూరు సూర్యారావు, డిసిఎంఎస్ డైరెక్టర్ జల్లు బలరాంనాయుడు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మండల సచివాలయాల కోఆర్డినేటర్ గుమ్మడి రాంబాబు, మండల వైఎస్సార్ సీపీ ప్రధాన కార్యదర్శి వెంకటరావు, వైఎస్సార్‌సీపీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

# సచివాలయ వ్యవస్థ ద్వారా అదృశ్యమైన అవినీతి

## పారదర్శకంగా ప్రభుత్వ పథకాలు అమలు గడప వద్దకే సంక్షేమ పాలనఏపీ స్పీకర్ తమ్మినేని సీతారాం

**ఆముదాలవలస, జనవరి 2 ప్రభాతవార్త**

వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి అట్టడుగు వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా పాలన సాగిస్తున్నారని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. మంగళవారం మండలంలో బెలమాం గ్రామంలో సుమారు 40లక్షల నిధులతో గ్రామ సచివాలయ భవనాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థ ద్వారా అవినీతి దూరమైందన్నారు. సంక్షేమ పాలనలో పార్టీలకతీతంగా అర్హులైన కుటుంబాలకు సచివాలయాల ద్వారా సంక్షేమపథకాలు అందిస్తున్నారన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా విత్తనం నుంచి రైతుకు భరోసా కల్పిస్తూ సేవలందిస్తున్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా గత నాలుగేళ్లలో 65లక్షల మందికి పింఛన్లను అందిస్తున్నట్లు తెలిపారు. పెన్షన్ ప్రతి నెల అర్హులైన వారి ఇంటి గడపకే పెన్షన్లను అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కనుగుల కిషోర్ స్థానిక నాయకులు బెండి గాంధీ పంచాది పాపారావు, సేపాన మల్లేశ్వరరావు, పూజారి కాంతారావు, రాకోటి గోవిందరావు, పొందూరు మార్కెట్ కమిటీ అధ్యక్షులు బాడాన సునీల్, గురుగుబెల్లి నీలారావు, సోమరాజు, తేజ, బొడ్డేపల్లి రమణ, తమ్మినేని వేణు, తదితర వైఎస్సార్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.



# విధుల్లోకి చేరండి

**కోటబొమ్మాళి, జనవరి 2 ప్రభాతవార్త**

గత కొన్ని రోజులుగా విధులను బహిష్కరించి నిరసనలు చేస్తున్న అంగన్వాడీ వర్కర్లు, సహాయకులు నిరసనలు విడిచి విధుల్లోకి చేరాలని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శాంతిశ్రీ కోరారు. మంగళవారం స్థానిక ఐసిడిఎస్ పిఓ కార్యాలయం ముందు కోటబొమ్మాళి, సంతబొమ్మాళి మండలాలకు చెందిన అంగన్వాడీలు చేపడుతున్న నిరసన శిబిరానికి వచ్చి ఆమె మాట్లాడారు. జిల్లా కలెక్టర్ మంగళవారం ఇచ్చిన నోటీసును వీరందరికీ తెలియజేశారు. బుధవారం, గురువారం కూడా నోటీసులు జారీ చేయడం జరుగుతుందని అప్పటికీ నిరసనలు కొనసాగిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. అనంతరం సంఘ నాయకులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్లు, సహాయకుల జిల్లా కార్యదర్శి దుంపల సుదర్శనం, పిఓ, సూపర్‌వైజర్లు ఉన్నారు.




శ్రీకాకుళం వార్త

25 Glorious years


# ఇచ్ఛాపురం నుంచి తిరుపతికి పాదయాత్ర



**కోటబొమ్మాళి. జనవరి 2 ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మళ్లీ ముఖ్యమంత్రి కావాలని నెల్లూరు రూరల్ మండలంనకు చెందిన ఆంధ్రప్రదేశ్ రైతు ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ సంఘం జిల్లా అధ్యక్షుడు కింతల అశోక్ తెలిపారు. ఈ మేరకు సోమవారం రాత్రి తన పాదయాత్రతో కోటబొమ్మాళి చేరుకున్నారు. స్థానిక ఎన్‌టిఆర్ భవన్ టీడీపీ కార్యాలయంలో ఆ రాత్రి బస చేసి తిరిగి మంగళవారం ఉదయం తన యాత్రను ప్రారంభించారు. పాదయాత్రకు సంఘీభావం తెలుపుతూ మండల పార్టీ అధ్యక్షుడు బోయిన రమేష్, ఆయనతో పాటు కొంత దూరం పాదయాత్ర చేశారు. ఈ కార్యక్రమంలో మెట్ట మోహన్, బొమ్మాళి ప్రసాద్, మద్ది కృష్ణారావు, తదితరులు ఉన్నారు.

# తప్పిపోయిన ఆవులు తాటిపర్తిలో ఉన్నాయి

**కోటబొమ్మాళి, జనవరి 2 ప్రభాతవార్త**



తప్పిపోయిన ఆవులు మండలం తాటిపర్తి గ్రామంలో ఉన్నాయని కురుడు పశువైద్యాధికారి డాక్టర్ లఖినేని కిరణ్ తెలిపారు. ఆ గ్రామానికి చెందిన తంగి రవి సెల్ నెంబర్ 9347690482 బొమ్మాళి రమేష్ సెల్ నెంబర్ 9014571967 వద్ద ఉన్నాయని వారిరువురు ప్రస్తుతానికి ఆవులను ఆదరిస్తున్నారని ఈ విషయం అందరు గ్రహించి సమాచారం ఇవ్వడం ద్వారా సొంత గూటికి చేరుస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు

# ఉపాధి నిధులతో నిర్మించిన విలేజ్ క్లీనిక్ ప్రారంభించిన ఎమ్మెల్యే



**కొత్తూరు, జనవరి 2 ప్రభాతవార్త**

మండలంలోని కొత్త పొన్నుటూరు గ్రామంలో రూ.21 లక్షల రూపాయల మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం నిధులు రూ.21 లక్షల రూపాయలతో నిర్మించిన డాక్టర్ వైఎస్సార్ విలేజ్ క్లీనిక్ నూతన భవనాన్ని మంగళవారం పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యురాలు రెడ్డి శాంతి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లక్షలాది రూపాయలతో ప్రభుత్వం నిర్మించిన వెల్‌నెస్ కేంద్రాన్ని సద్వినియోగ పర్చుకోవాలని ఆమె సూచించారు. అలాగే ఇదే ప్రాంగణంలో ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. అనంతరం మండలంలోని మదనాపురం గ్రామంలో జరిగిన ఓ వివాహ కార్యక్రమంలో పాల్గొని నూతన వధువరులను ఆమె ఆశీర్వదించారు. కార్యక్రమంలో ఆమె వెంట స్థానిక సర్పంచ్ ప్రతినిధి ఎద్దు సంతోష్‌కుమార్, మండల వైకాపా అధ్యక్షులు సారిపల్లి ప్రసాదరావు, కొత్తూరు పిఎసిఎస్ అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ, కొత్తూరు ఎంపీటీసీ ప్రతినిధి గండివలస ఆనందరావు, కురిగాం సర్పంచ్ సేపాన అశోక్‌కుమార్‌లతో పాటు పలువురు వైకాపా నేతలు, కార్యకర్తలు, అభిమానులు, ఎంపీడీఓ ఎం.పావని, ఈఓపిఆర్‌డి కృష్ణారావు, వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రమాదానికి గురి చేసి పట్టించుకోని ఆర్టీసీ బస్సు

## ఇద్దరికీ గాయాలు ఆర్టీసీ తీరుపై జనం ఆగ్రహం

## ఆర్టీసీ బస్సులను నిలిపివేసిన రాజుపేట గ్రామస్తులు



**బూర్జ, డిసెంబర్ 2 ప్రభాతవార్త**

మండలంలోని టీఆర్ రాజంపేట జంక్షన్‌లో మంగళవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికీ గాయాలయ్యాయి. గాయపడిన వారిలో సంకలోడ గ్రామానికి చెందిన తోట సత్యన్నారాయణ, గుండ్రు శ్రీరామ్ ఉన్నారు. సత్యన్నారాయణకు పాలకొండ ఏరియా ఆసుపత్రిలో చేర్పించగా పరిస్థితి విషమించడంతో శ్రీకాకుళం రిఫర్ చేశారు. స్థానికుల కథనం ప్రకారం కొల్లివలస వెళ్లి తిరిగి ద్విచక్ర వాహనంపై సత్యన్నారాయణ, శ్రీరామ్ స్వగ్రామమైన రాజుపేట గ్రామానికి చేరుకుని వాహనం దిగుతుండగా పాలకొండ నుంచి శ్రీకాకుళం వైపు వెళ్తున్న ఆర్టీసీ అద్దె బస్సు ద్విచక్ర వాహనాన్ని ఢీకొని బస్సు ఆపకుండా నిర్లక్ష్యంగా వెళ్లిపోయారు. ఇంతలో స్థానికులంతా చేరుకుని పాలకొండ శ్రీకాకుళం నుంచి వస్తున్న ఆర్టీసీ బస్సులను రాజుపేట వద్ద నిలిపి వేసి ఆర్టీసీ నిర్లక్ష్యంపై ఆగ్రహించారు. ఆర్టీసీ తీరును వ్యతిరేకిస్తూ నినాదాలు చేశారు. గాయపడిన వారికి న్యాయం చేసేంత వరకు బస్సులను కదలనీయమని గ్రామస్తులందరూ పట్టుబట్టారు. దీంతో గంట కాలం ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. పాలకొండ ఆర్టీసీ డిపో మేనేజర్ స్పందించి సూపర్‌వైజర్‌ని ప్రమాద స్థలానికి పంపించారు. ఎస్సై అశోక్‌బాబు, ఆర్టీసీ సూపర్‌వైజర్ అక్కడకు చేరుకుని స్థానిక పెద్దలతో మాట్లాడి ఆర్టీసీ బస్సును, డ్రైవర్‌ను బూర్జ స్టేషన్‌లో పెట్టిస్తామని, అలాగే క్షతగాత్రులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. దీంతో జనం ఆగ్రహాన్ని వీడి శాంతించారు. ఎప్పటి వలె బస్సులు నడిచాయి.

# మండపల్లిలో జగనన్న ఆరోగ్య సురక్ష 2వ విడత

**ఇచ్ఛాపురం, జనవరి 2 ప్రభాతవార్త**



మండపల్లి పంచాయతీలో జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత కార్యక్రమాన్ని ఎంపీపీ బోర పుష్ప ప్రారంభించారు. వైద్యులు డాక్టర్ దేవేంద్రరెడ్డి రోగులకు పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ఉప్పాడ నారాయణమ్మ, రెడ్డిక కార్పోరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి, సర్పంచ్ పిట్ట శశిరేఖ, ఎంపీడీఓ ఈశ్వరరావు, కారంగి మోహనరావు, బచ్చు జగన్, పిట్ట మామయ్యరెడ్డి, ఆశి పేరయ్యరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్య కార్మికుల ర్యాలీ

**ఇచ్ఛాపురం, జనవరి 2 ప్రభాతవార్త**



మున్సిపల్ పారిశుధ్య కార్మికులు నిరవధిక సమ్మెలో భాగంగా 8వ రోజు ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం డప్పులు వాయిస్తూ ర్యాలీతో నిరసన తెలియజేశారు. ఉద్యోగ క్రమబద్ధీకరణ, కనీస వేతనం, అలవెన్స్‌లు, బీమా తదితర అంశాలపై డిమాండ్ చేశారు.




# రైల్వేస్టేషన్‌లో ఫస్ట్‌ఎయిడ్ బాక్స్ ఏర్పాటు

**ఇచ్ఛాపురం, జనవరి 2 ప్రభాతవార్త**

స్థానిక రైల్వేస్టేషన్‌లో ఫస్ట్ ఎయిడ్ బాక్స్‌ను ఏర్పాటుచేశారు. జూనియర్ చాంబర్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో స్టేషన్‌మాస్టర్ హరికృష్ణసాహుకు వీటిని అప్పగించారు. ఈ కార్యక్రమంలో జెసిఐ అధ్యక్షులు షన్ముఖరావు, కార్యదర్శి పవన్‌కుమార్, ట్రెజరర్ ప్రేమ్‌సాయి, వెచ్చా సంతోష్, స్వరూప్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ప్లీజ్.. నా బ్యాక్‌ప్యాక్ ఇచ్చేయండి!

### సోషల్‌మీడియాలో వార్నర్ వేడుకోలు



**సిడ్నీ:** సొంతమైదానంలో కెరీర్‌లో చివరిటెస్టు ఆడేందుకు ఆసీస్ స్టార్ ఓపెనర్ డేవిడ్ వార్నర్ పసిద్ధం అయ్యాడు. పాక్‌తో ఈనెల 3నుంచి ప్రారంభం అవుతున్న టెస్టు తన కెరీర్‌లో చివరిదని ఈ ఎడమచేతి హ్యాండ్ బ్యాటర్ గతంలోనే ప్రకటించాడు. తాజాగా వన్డే ఫారానమట్‌నుంచి సైతంతప్పుకుంటున్నట్లు వెల్లడించాడు. ఈనేపథ్యంలో వార్నర్‌కు ఘనమైన వీడ్కోలు ఇచ్చేందుకు క్రికెట్ ఆసీస్ ఏర్పాట్లుచేసింది. మెల్‌బోర్న్‌నుంచి సిడ్నీ వచ్చే నరకమంలో లగేజ్‌నుంచి నాబ్యాక్ ప్యాక్‌ను ఎవరో తీసుకున్నారు. అందులో నా పిల్లలుఅపురూపంగాచూసుకునే వస్తువులు ఉన్నాయి. అంతేకాకుండా నాకు ఇష్టమైన బ్యాగీ గ్రీన్‌క్యాప్ కూడా ఉంది. ఆక్యాప్ నాకెంతో సెంటిమెంట్. దానిని ధరించి నా చివరిటెస్టుమ్యాచ్ ఆడాలని అనుకుంటున్నా. ఎవరైనా నా బ్యాక్‌పాక్‌ను తీసుకుంటే నాకు అది ఇచ్చేమండి. నేను మీకు కొత్తబ్యాక్‌పాక్ ఇస్తా. ఎలాంటి ఇబ్బందులు పెట్టను అంటూ ఉద్వేగంగా చెప్పుకొచ్చాడు.

## ఆటకు దూరంగా చెక్ టెన్నిస్ స్టార్ పెట్రాక్విటోవా

**ప్రాగ్:** చెక్‌రిపబ్లిక్ టెన్నిస్ స్టార్, వింబుల్డన్ మాజీ ఛాంపియన్ పెట్రా క్విటోవా ప్రతిష్టాత్మక ఆస్ట్రేలియా ఓపెన్ 2024కు దూరం కానుంది. ఈ విషయాన్ని ఆమె ధృవీకరించింది. ప్రస్తుతం తాను గర్భవతిని అని అందుకే ఆటకు విరామం ఇస్తున్నట్లు తెలిపింది. కొత్త సంవత్సరంలో తాను తల్లిని కాబోతున్న వార్తను సోషల్‌మీడియాలో ఫ్యాన్స్‌తో పంచుకుంది. సోనోగ్రామ్ ఫోటోను చూపిస్తూ భర్తజిరి వనెక్‌తో కలిసి ఉన్న దృశ్యాలను క్విటోవా షేర్‌చేసింది. ఈ ఏడాది వేసవిలో తమ ఇంట్లోకి బుజ్జాయి వస్తుందని హర్షం ప్రకటించింది. జీవితంలోని కొత్తదశను ఆస్వాదించేందుకు కొంతకాలం ఆటకు దూరంగా ఉండాలన్న నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. కాగా 33 ఏళ్ల పెట్రా క్విటోవా రెండుసార్లు వింబుల్డన్ విజేతగా నిలిచింది. 2011లో మారియా షరపోవాను ఓడించి 2014లో ఉజనీ బౌచర్డ్‌ను మట్టికరిపించి టైటిల్స్ సాధించింది. తనకు కోచ్‌దా వనయవహరించినజిరి వనెక్‌తోనే ప్రేమాయణం సాగించింది. చివరకు గత ఏడాది ఆతడిని పెళ్లాడింది. ఈ స్టార్ త్వరలోనే బిడ్డకు జన్మనివ్వబోతున్నారు. కాగాజనవరి 14నుంచి 28వరకూ టెన్నిస్ ఆసీస్ ఓపెన్ నిర్వహణకు షెడ్యూలు ఖరారయింది.





# ఆసీస్ చేతిలో భారత్ క్లీన్‌బౌల్డ్

### వన్డేసిరీస్ క్లీన్‌స్వీప్‌చేసిన ఆసీస్ మహిళల జట్టు

**ముంబయి:** వాంఖడే వేదికగా వుమన్ ఇండియాతో మంగళవారం జరిగిన మూడో వన్డేలో ఆస్ట్రేలియా మహిళలజట్టు 190 పరుగుల భారీ తేడాతో గెలిచింది. ఫలితంగా మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను ఆసీస్ 3-0తో క్లీన్‌స్వీప్‌చేసింది. నామమాత్రంగాజరిగిన ఈమ్యాచ్‌లో ఆస్ట్రేలియా తొలుత టాస్‌గెలిచి బ్యాటింగ్‌చేసింది. ఓపెనర్ ఫోబ్ లిచ్‌ఫీల్డ్ 119పరుగులతోసెంచరీచేసి కదం తొక్కింది. ఆసీస్ నిర్ణీత 50 ఓవర్లలో ఏడు వికెట్లనష్టానికి 338 పరుగులభారీ స్కోరుచేసింది. లిచ్‌ఫీల్డ్‌కు మరో ఓపెనర్ అలీసా హీలీ 82 పరుగులతో తన సత్తా చూపించింది. చివరకిలో ఆష్లే గార్డనర్ 30, అన్నాబెల్ సదర్లాండ్ 23, అలానా కింద్ 26 పరుగులుచేసినా నాటౌట్‌గా నిలిచింది. జార్జియా వేర్హామ్ 11 నాటౌట్‌లతో మెరుపు ఇన్నింగ్స్‌చేసి నిప్పులు చెరిగారు. భారత బౌలర్లలో శ్రేయాంక పాటిల్ మూడు వికెట్లతో రాణించగా అమన్‌జోత్‌కౌర్‌రెండు, పూజావస్త్రాకర్ దీప్తిశర్మ తలో వికెట్‌తీసారు. అనంతరం భారీ లక్ష్యఛేదనకు దిగిన టీమిండియా జార్జియా వేర్హామ్ 3/23, మెగాన్‌షట్ 2/23, అలానా కింగ్ 2/21, అన్నాబెల్ సదర్లాండ్ 2/9 ధాటికి 32.4 ఓవర్లలో 148 పరుగులకే భారత్‌జట్టు కుప్పకూలింది. భారత ఇన్నింగ్స్‌లో స్మృతి మంధాన 29, రిచాఘోష్ 19, జెమీమా రెడ్రిగెజ్ 25, దీప్తిఝశర్మ 25 పూజావస్త్రాకర్ 14 పరుగులు చేసి వీరుమాత్రమే రెండంకెలు నమోదుచేసారు. ప్రస్తుత భారత పర్యటనలో ఆసీస్ తదుపరి టి20 సిరీస్ ఆడుతుంది. జనవరి ఐదు, ఏడు, తొమినమది తేదీల్లో ఇరుజట్లమధ్య మూడు మ్యాచ్‌ల సిరీస్‌జరుగుతుంది. నవీముంబయి వేదికగా ఈ మ్యాచ్‌లు జరకుగుతాయి. వన్డే సిరీస్‌కుముందు రెండుజట్లమధ్యజరిగిన ఏకైక టెస్ట్‌మానయచ్‌లో భారత్ ఆసీస్‌ను 8 వికెట్ల తేడాతో చిత్తుచేసింది.

## కొత్తరకం షాట్‌ను పరిచయం చేసిన మ్యాక్స్‌వెల్

**సిడ్నీ:** ఆసీస్ విధ్వంసకర వీరుడు గ్లెన్ మ్యాక్స్‌వెల్ టోర్నీ ఏదైనా తన మార్కు షాట్లతో విరుచుకుపడుతుంటాడు. తాజాగా బిగ్‌బాష్ లీగ్‌లోనూ ఆతడు అలాంటి వినూత్న షాట్‌నే ఆడి అందరినీ ఆకట్టుకున్నాడు. స్కూప్‌షాట్‌ను రివర్స్‌లో ఉండే ఈ షాట్ ఆడి మ్యాక్సీ బౌండరీసాధించాడు. ఈ షాట్‌ను చూసి ఆతని అభిమానులు మ్యాడ్ మ్యాక్సీ అంటూ కామెంట్లు పోస్టుచేసారు. క్రికెట్‌లో ఇదొక కొత్తరకం షాట్ అంటూ కితాబునిస్తున్నారు. ఈ షాట్‌కు సంబంధించిన విడియో నెట్టింట వైరల్ అవుతోంది. మెల్‌బోర్న్‌రెనెగేడ్స్‌తో మంగళవారం జరిగిన మ్యాచ్‌లో మ్యాక్సీ ఈ వెరైటీ షాట్ ఆడాడు. మ్యాచ్ విషయానికొస్తే పలు మార్లు వర్షం అంతరాయం కలిగించడంతో 14 ఓవర్లకు కుదించిన ఈమ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్‌చేసిన రెనెగేడ్స్ ఏడు వికెట్లనష్టానికి 97 పరుగుల నామమాత్రపు స్కోర్‌చేసింది. ఛేదనలో మ్యాక్సవెల్‌మెరుపు ఇన్నింగ్స్‌తో 15 బంతుల్లో 32 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. రెండుఫోర్లు, మూడు సిక్సర్లు విరుచుకుపడటంతో మెల్‌బోర్న్‌స్టార్స్ మరో 11 బంతులు మిగిలి ఉండగానే కేవలం రెండు వికెట్లుమాత్రమేనష్టపోయి లక్ష్యాన్ని ఛేదించింది. మ్యాక్స్‌వెల్‌తోపాటు థామస్ రోజర్స్ 46 నాటౌట్‌గా నిలిచాడు. స్టార్స్ ఇన్నింగ్స్‌లో డేనియల్ లారెన్స్ ఏడు, వెబ్‌స్టర్ 14 తక్కువ స్కోర్లకే ఔట్ అయ్యారు.



# కొత్త యేడాదిలో వారిద్దరిదే హవా

### భారత్‌కు కోహ్లీ మెగాస్టార్,పాక్‌కు బాబర్ ఆజమ్

### ఇంగ్లండ్‌మాజీ కెప్టెన్ నాజర్ హుస్సేన్ ఇన్‌స్టారీల్



**న్యూఢిల్లీ:** కొత్త ఏడాదిలో అత్యుత్తమ ఆటతీరును కనబరిచే ఆటగాళ్లెవరో కూడా ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ నాజర్ హుస్సేన్ అంచనావేసాడు. భారత స్టార్ బానయటర్ విరాట్‌కోహ్లీనినాజర్ మెగాస్టార్‌గా పోల్చాడు. పాకిస్థాన్ ఆటగాడు బాబర్ ఆజమ్ 2024లోను సత్తా చాటుతాడని ఇంగ్లండ్ మాజీ సారథి వెల్లడించాడు. ఇందుకు సంబంధించిన విడియోను ఐసిసి తన ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్టుచేసింది. నాఫస్ట్‌ఛాయిస్ కోహ్లీ, ఆతడు మెగాస్టార్ ఎలాంటి అనుమానంలేదు. కోహ్లీ 2023లో అద్భుతంగా రాణించాడు. ప్రపంచకప్‌లో అదరేసాడు. ఎన్నో రికార్డులు బ్రేక్‌చేసి ఆకర్షించాడు. కోహ్లీలాగా టెక్నికల్‌గా బ్యాటింగ్‌చేసే మరో ఆటగాడిని ఇప్పటివరకూ చూడలేదు. నేను ఎంచుకునే మరో ఆటగాడు బాబర్ ఆజామ్ ఆతడికి పాక్‌కు ఇది చాలా గొప్ప ఏడాది. పాక్‌కు బాబర్‌కీలకం. ఆతడు కెప్టెన్సీని వదులుకున్నాడు. దీనితో ఆతడిపై భారం దిగిపోయింది. ఇపుడు పాక్ తరపున బారీగాపరుగులుచేయాల్సిన భారం ఆతడిపై ఉంది. వెస్టిండీస్,యుఎస్‌ఎలో టి20ప్రపంచకప్ జరగనుంది. పొట్టిప్రపంచకప్‌లో పాక్ గతంలో ఫైనల్‌కు వచ్చింది. మరోసారి ఆప్రదర్శన చేయాలంటే బాబర్ రాణించాల్సి ఉంటుందని ఇన ఇన్‌స్టారీల్‌లో వెల్లడించాడు.

# సిరీస్ సమం చేసేందుకు టీమిండియా తహతహ

### పక్కా ప్లాన్‌తో నేటి రెండో టెస్ట్‌కు రెడీ



**కేప్‌టౌన్:** సఫారీ గడ్డపైటెస్టు సిరీస్ సాధించాలనే 31 ఏళ్ల టీమిండియా కల నెరవేరలేదు. తొలిటెస్టులో కనీస పోటీకూడా ఇవ్వలేకపోయింది. రెండో టెస్టులో అయినా విజయం సాధించాలనే టీమిండియా కసిగా సాధనచేస్తోంది. సిరీస్‌ను 1-1గా సమంచేయాలన్న పట్టుదలతో ఉంది. సెంచూరియన్ తొలిటెస్టు పొరపాట్లను సరిదిద్దేందుకు రోహిత్‌సేన పక్కా ప్లాన్‌తో రెండో టెస్టులోకి దిగుతోంది. తొలిటెస్టులో బ్యాటింగ్, బౌలింగ్ రెండు విభాగాల్లో దారుణంగా విఫలం అయింది. బ్యాటింగ్‌లో కెఎల్‌రాహుల్ 101, 4, విరాట్‌కోహ్లీ 38,76 పరుగులు మినహా మిగిలిన అందరూ చేతులెత్తేసారు. సఫారీ పేసర్లను ఎదుర్కొనలేకపోయారు. ఈ దృష్టితోనే కోహ్లీ భారీ షాట్లతోప్రాక్టీస్‌చేసాడు. శ్రేయస్ అయ్యర్ బౌన్సర్లతో సాధనచేసాడు. కోహ్లీ, రాహుల్ టీమిండియాకు భరోసా ఇస్తున్నా మిగిలినవారినుంచి సహకారం లేదు. రోహిత్‌శర్మ, యశస్విజైస్వాల్, శుభ్‌మన్‌గిల్‌లు దారుణంగా విఫలం అవుతున్నారు. అజింక్య,రహానె, పుజారా జట్టులోకి తీసుకోవాలన్న డిమాండ్స్ వచ్చాయి. కాగా రరెండో టెస్టుకోసం యువప్లేయర్లతోపాటు కెప్టెన్‌రోహిత్‌కూడా కీలక ఇన్నింగ్స్ ఆడాలి. బౌలింగ్‌లో బుమ్రా మినహా మరెవ్వరూ రాణించడంలేదు షమీలేని లోటు స్పష్టంగా ఉంది. బుమ్రాకు సిరాజ్ సహకారం ఇస్తున్నా పూర్తిస్థాయి సామర్థ్యంతో బౌలింగ్ లేదు. కొత్తకుర్రాడు ప్రసిద్‌కృష్ణ తేలిపోయాడు. ఆతడిస్థానంలో ముకేష్‌కుమార్‌ను తీసుకునే ఛాన్స్ ఉంది. శార్దూల్‌ఠాకూర్‌కు మరోఛాన్స్ ఇవ్వాలని టీమిండియా యోచిస్తోంది. కెప్టెన్సీలో ఇపుడు రోహిత్ దూకుడు పెంచాలి. స్పిన్ ఆల్‌రౌండర్ రవీంద్రజడేజాకోసం రవిచంద్రన్ అశ్విన్ తన స్థానం త్యాగంచేయవచ్చు. ఏడోస్థానంలో విలువైన పరుగులుచేసే జడేజావైపే రోహిత్, రాహుల్‌ద్రవిడ్‌లు మొగ్గుచూపుతున్నారు. రోహిత్‌కెప్టెన్సీలో మరింత దూకుడు పెంచాలి. తొలి టెస్టులో బౌలర్లకు మద్దతుగా ఫీల్డర్లనుంచి ప్రోత్సాహం రాలేదు. సూరనయడి ఎఫెక్ట్‌కు అందరూ నీరసంగా కనిపించారు. కానీ సఫారీ గడ్డపై దక్షిణాఫ్రికానోడించాలంటే కెప్టెన్ రోహిత్ జట్టులో జోష్ నింపాల్సి ఉంది. కెప్టెన్‌గా రోహిత్‌శర్మ, యశస్విజైస్వాల్, శుభ్‌మన్‌గిల్, విరాట్‌కోహ్లీ, శ్రేయస్ అయ్యర్, కెఎల్‌రాహుల్, రవీంద్రజడేజా, శార్దూల్‌ఠాకూర్, జస్‌ప్రీత్‌బుమ్రా, మహ్మద్‌సిరాజ్, ముకేష్‌కుమార్‌లు ప్రసిద్‌కృష్ణ, ఆవేశ్‌ఖాన్, అభిమన్యు ఈశ్వరన్‌లు ఉంటారు.

# ఎల్ఐసికి జిఎస్‌టి నోటీసులు!

**ముంబై, జనవరి 2:** దేశంలో ప్రభుత్వ యాజమాన్యంలో నడుస్తున్న ఇన్సూరెన్స్ సంస్థ ఎల్ఐసి. ఎన్ని సంస్థలు ఈ రంగంలోకి ప్రవేశించినా ఇప్పటికే నంబర్ వన్ స్థానంలో ఎల్ఐసి కొనసాగుతోంది. తాజాగా లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా భారీ మొత్తంలో జిఎస్‌టి నోటీసులను అందుకుంది. మహారాష్ట్ర డిప్యూటీ కమిషనరల్ ఆఫ్ స్టేట్ టాక్సెస్ నుంచి రూ.806 కోట్లకు సంబంధించిన నోటీసులను ఎల్ఐసి అందుకుంది. వాస్తవానికి ఇవి 2017-18 కాలానికి సంబంధించినవిగా తెలుస్తోంది. ఈ డిమాండ్ నోటీసులో రూ.365.02 కోట్ల జిఎస్‌టి చెల్లింపు బకాయిలతో పాటు రూ.404.7 కోట్ల పెనాల్టీతో పాటు రూ.36.5 కోట్ల వడ్డీ చెల్లింపులు ఉన్నాయి. జిఎస్‌టి అధికారుల ప్రకారం కంపెనీ సిజిఎస్‌టి నియమాలు 37, 38 ప్రకారం ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్‌ను రివర్సల్ చేయకపోవడం, రీఇన్సూరెన్స్ నుంచి పొందే ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్‌ను రివర్సల్ చేయడం వంటి వివిధ నియమాలను బీమా దిగ్గజం పాటించలేదని వెల్లడైంది. దీనికి అదనంగా జిఎస్‌టిఆర్-3బితో ఆలస్యంగా చెల్లింపు చేయడం, స్వీకరించిన అడ్వాన్స్‌పై వడ్డీ ఫలితంగా బకాయిలను జిఎస్‌టి అధికారులు వడ్డీని జోడించారు. ఈ నోటీసులను సవాల్ చేస్తూ కమిషనర్‌కు అప్పీలు దాఖలు చేయాలని ఎల్ఐసి నిర్ణయించింది. ఈ నోటీసులకు కారణంగా ఆర్థిక, వ్యాపార కార్యకలాపాలపై ఎలాంటి భౌతిక ప్రభావం ఉండబోదని వెల్లడించింది. ఇదే క్రమంలో ఎల్ఐసి ఇటీవలి కాలంలో బీహార్, జమ్మూ కశ్మీర్ రాష్ట్రాలకు చెందిన పన్ను అధికారుల నుంచి కూడా నోటీసులను అందుకుంది. అయితే ఇది కంపెనీ లాభదాయకతపై ప్రభావం చూపుతుందనే ఆందోళన ఇన్వెస్టర్లలో రోజురోజుకూ పెరుగుతోంది. ఈ వార్తల నేపథ్యంలో మంగళవారం ఎల్ఐసి స్టాక్ స్వల్పంగా నష్టాల్లో కొనసాగింది.



# 71 లక్షల భారత్ ఖాతాలపై వాట్సాప్ వేటు

**న్యూఢిల్లీ, జనవరి 2:** ప్రముఖ మెసేజింగ్ యాప్ వాట్సాప్ గతేడాది నవంబరు నెలలో 71 లక్షల భారతీయ ఖాతాలపై నిషేధం విధించింది. తాజాగా విడుదల చేసిన యూజర్ సేఫ్టీ రిపోర్ట్‌లో ఈ విషయాన్ని వెల్లడించింది. అశ్లీ సమాచారం, నకిలీ వార్తల వ్యాప్తి, యూజర్స్ నుంచి అందిన ఫిర్యాదులు, వినతుల ఆధారంగా 71 లక్షల ఖాతాలపై చర్యలు చేపట్టినట్లు తెలిపింది. వీటిలో 19 లక్షల ఖాతాలపై ఎలాంటి ఫిర్యాదులు అందలేదని, సంస్థ నిబంధనలు అతిక్రమించిన కారణంగా వాటిపై నిషేధం విధించినట్లు వెల్లడించింది. మరోవైపు నవంబర్‌లో యూజర్ల నుంచి 8,841 వినతులు వచ్చాయని, వాటిలో స్పామ్ ఖాతాలకు సంబంధించిన ఫిర్యాదులు, ఖాతాలపై నిషేధం, ప్రొడక్ట్ సపోర్ట్ వంటివి ఉన్నాయని తెలిపింది. యూజర్లు ఫిర్యాదులు చేసిన ఖాతాలపై యూజర్ సేఫ్టీ రిపోర్టు ఆధారంగా వాట్సాప్‌లోని కృత్రిమ మేధ ఆధారిత సాంకేతిక వ్యవస్థ చర్యలు చేపట్టినట్లు తెలిపింది. అలాగే నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ, అసత్యాలను ప్రచారం చేస్తున్న ఖాతాలను గుర్తించి తొలగించినట్లు నివేదికలో పేర్కొంది. వాట్సాప్ ద్వారా నకిలీ సమాచార వ్యాప్తి, వ్యక్తిగత వేధింపులను అడ్డుకోవడం, యూజర్ల వ్యక్తిగత డేటాకు భంగం వాటిల్లకుండా మెటా చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా ఏఐ, ఆధునిక సాంకేతికత, డేటా సైంటిస్ట్‌లు, నిపుణుల భాగస్వామ్యంలో పనిచేస్తున్నట్లు తెలిపింది. భారత ఐటినిబంధనల ప్రకారం 50 లక్షల యూజర్స్ ఉన్న ప్రతి సామాజిక మధ్యమ సంస్థ నెలవారీ రిపోర్ట్‌ను పబ్లిష్ చేయడంతో పాటు వారి నుంచి వచ్చే ఫిర్యాదులపై ఎలాంటి చర్యలు తీసుకున్నారనే వివరాలను అందులో పొందుపరచాలి. ఇందులో భాగంగానే వాట్సాప్ తాజా నివేదికను విడుదల చేసింది.



# కేంద్ర వినియోగ వ్యవహారాల శాఖ కొత్త ఉత్తర్వులు

**ముంబై, జనవరి 2:** భారత వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ మరో కీలక నిర్ణయం తీసుకుంది. ప్యాకేజింగ్ కోసం మార్గదర్శకాలు, ప్యాకేజ్ చేయబడిన వస్తువుల తయారీదారులు, దిగుమతిదారులు యూనిట్‌కు ఉత్పత్తుల ధరను పేర్కొనడాన్ని తప్పనిసరి చేసింది. దీంతో అన్ని రకాల ప్రొడక్ట్‌లు తమ ప్యాకేజ్ చేయబడిన అన్నింటిపై ఉత్పత్తి ధరను మొత్తం గరిష్ట రిటైల్ ధరతో పాటు కచ్చితమైన నెల తయారీ సంవత్సరాన్ని పేర్కొనవలసి ఉంటుంది. కొత్త నిబంధన ప్రకారం, తయారీదారులు, దిగుమతిదారులు ఇప్పుడు కిలో లేదా లీటరు కంటే ఎక్కువ బరువున్న వస్తువులకు కిలో యూనిట్ ధరను పేర్కొనాలి. అదేవిధంగా కిలో లీటరు కంటే తక్కువ బరువున్న వస్తువులకు, యూనిట్ ధర గ్రాము, మిల్లీమీటర్‌కి పేర్కొనాలి. ఒక మీటర్ కంటే ఎక్కువ పొడవుతో ముందుగా ప్యాక్ చేసిన వస్తువులకు, యూనిట్ ధర మీటరుకు ఉంటుంది. ఒక మీటరు కంటే తక్కువ వస్తువులకు సెంటీ మీటరు ధర అని ఉంటుంది. 'సంఖ్య ద్వారా విక్రయించబడిన వస్తువుల కోసం యూనిట్ సంఖ్య, ముక్క, జత, సెట్, ప్యాకేజీలోని పరిమాణాన్ని సూచించే విధంగా తెలపాలని నోటీసులో పేర్కొన్నారు. ఆర్డర్ అమలులో మరింత జాప్యం కోసం ఇంకా అభ్యర్థనలు ఉన్నప్పటికీ, మేము వాటిని ఇకపై వేచి చూడలేమని సిద్ధంగా ఉన్నవారు ఇప్పటికే అవసరమైన మార్పులు చేశారని అధికారి తెలిపారు.

# బిఎస్ఇ, ఎన్ఎస్ఇలే టార్గెట్: పన్నూన్ హెచ్చరిక

**ముంబై, జనవరి 2:** ఖలిస్తానీ వేర్పాటువాది, సిక్స్ ఫర్ జస్టిస్ వ్యవస్థాపకుడు గురుపత్వంత్ సింగ్ పన్నూన్ మరోసారి వార్తల్లో నిలిచారు. ఈ సారి ఏకంగా భారత స్టాక్ మార్కెట్లను టార్గెట్ చేస్తూ బెదిరింపులకు దిగారు. 1993 ముంబై పేలుళ్ల 31వ వార్షికోత్సవం సందర్భంగా మార్చి 12న బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బిఎస్ఇ), నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఇ)లను లక్ష్యంగా చేసుకోవడానికి తన అనుచరులకు పిలుపునిచ్చారు. వాస్తవంగా 1993లో వరుస బాంబు పేలుళ్లలో భాగంగా బిఎస్ఇ భవనంలో ఒక కారు బాంబు పేలిన విషయం విదితమే. భారత్ ఉగ్రవాదిగా గుర్తించిన గురుపత్వంత్ సింగ్ పన్నూన్ ప్రస్తుతం భారతదేశ ఆర్థికాన్ని లక్ష్యంగా చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా భారతీయ ఈక్విటీ మార్కెట్లలో స్టాక్‌లను డంప్ చేయాలని పిలుపునిచ్చారు. దేశీయ మార్కెట్లలో పెట్టుబడులను విక్రయించి ఆ మొత్తాన్ని అమెరికన్ స్టాక్‌లలో పెట్టుబడి పెట్టాలని ప్రజలను కోరారు. పన్నూన్ బెదిరింపులు ప్రజాభిప్రాయ సేకరణ ప్రచారంలో విఫలమైన తర్వాత ఆర్థికంగా లబ్ధి పొందే పథకంలో ఒక భాగమై ఉండవచ్చని భారతీయ ఇంటెలిజెన్స్ అధికారులు అభిప్రాయపడుతున్నారు. ఖలిస్తాన్ నాయకుడు పన్నూన్ ఇటీవలి కాలంలో రెచ్చగొట్టే చర్యల్లో పాల్గొన్నాడు. ఇందులో భారత పార్లమెంటుపై దాడి చేస్తానని బెదిరింపు, ఉత్తర ప్రదేశ్‌లోని ముస్లింలను ప్రధానమంత్రి నరేంద్ర మోడీని లక్ష్యంగా చేసుకోవాలని కోరడం వంటివి ఉన్నాయి. దీనిని భారత ప్రభుత్వం, దర్యాప్తు సంస్థలు చాలా సీరియస్‌గా తీసుకుంటున్నాయి. ఇప్పటికే ఉగ్రవాది ఆస్తులను ఎన్ఐఎ జప్తు చేయగా, అతనిపై నాన్-బెయిలబుల్ వారెంట్లు జారీ చేసే చర్యలు తీసుకుంది. అలాగే భారత ప్రభుత్వం చట్టవిరుద్ధ కార్యకలాపాల చట్టం యుఎపిఎ కింద అతనిని 'వ్యక్తిగత తీవ్రవాది'గా పేర్కొంది. దీనికి ముందు నవంబరులో ఖలిస్తానీ ఉగ్రవాది ఎయిరిండియా విమానాన్ని పేల్చివేస్తానని బెదిరించాడు. నవంబరు 19న విమానయాన సంస్థలో ప్రయాణించవద్దని ప్రజలను కోరాడు. అలాగే కొన్ని నెలల కిందట కెనడాలో ఖలిస్తానీ వేర్పాటువాది హర్దీప్ సింగ్ నిజ్జర్‌ను గుర్తు తెలియని దుండగులు హతమార్చడంతో బెదిరింపులు పెరిగాయి. 2001లో ఉగ్రవాదులు పార్లమెంట్‌పై దాడి చేసి వార్షికోత్సవం జరుపుకునే డిసెంబరు 13న లేదా అంతకంటే ముందు భారత పార్లమెంటుపై దాడి చేస్తామని గత నెలలో బెదిరించారు.





## వాణిజ్యం

# లోన్ డిఫాల్ట్ పెనాల్టీల వాయిదా..

**న్యూఢిల్లీ, జనవరి 2:** చాలా మంది బ్యాంకులు లేదా ఇతర ఆర్థిక సంస్థల నుంచి అవసరాల కోసం తీసుకునే రుణాలను సకాలంలో తిరిగి చెల్లించడంలో పలుమార్లు విఫలమవుతుంటారు. ఇలాంటి వారికి ప్రస్తుతం రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా తీసుకున్న నిర్ణయం కొంతకాలం ఊరటను కలిగించనుందని తెలుస్తోంది. ప్రస్తుతం దేశంలో చాలా మంది ప్రజలు వివిధ అవసరాల కోసం విరివిగా లోన్స్ తీసుకుంటున్నారు. వీటిలో ఎక్కువగా పర్సనల్ లోన్స్, హోమ్ లోన్స్ ఎక్కువగా ఉంటున్నాయి. అయితే వివిధ ఇబ్బందుల వల్ల సకాలంలో రుణ చెల్లింపులు చేయలేక డిఫాల్ట్ అయిన వారిపై కొత్త పెనాల్టీ ఛార్జీల నిబంధనల అమలును వాయిదా వేసింది. వాస్తవానికి జనవరి 1 నుంచి అమల్లోకి రావాల్సిన ఛార్జీలను ఏప్రిల్ 1కి వాయిదా వేయబడ్డాయి. అయితే ఈ రూల్స్ కొత్తగా లోన్ తీసుకునేవారికి మాత్రమే. కొత్తగా రుణాలు తీసుకునేవారికి నయా పెనాల్టీ రూల్స్ జూన్ 30, 2024 నుంచి అమలు చేయబడనున్నాయి. దీనికి సంబంధించిన వివరాలను రిజర్వ్ బ్యాంకు నోటిఫై చేసింది. లోన్ పేమెంట్ చెల్లించలేక డిఫాల్ట్ అయిన సందర్భంలో బ్యాంకులు పెనాల్టీ వడ్డీరేట్లు విధించకుండా ఈ కొత్త నిర్ణయం ఉపయోగపడుతుంది. అంటే లోన్ చెల్లించలేని వారికి అదనపువడ్డీభారం మరో మూడు నెలల పాటు కొత్త రూల్స్ ప్రకారం ఉండదు. ఏప్రిల్ 1, 2024 నుంచి తీసుకునే కొత్త లోన్స్‌కి మాత్రమే ఈ రూల్స్ అమలు చేయాల్సి ఉంటుంది. అయితే ఇప్పటికే తీసుకున్న రుణాల విషయంలో ఈ సదుపాయం గురించి ఎలాంటి ప్రకటన చేయలేదు. లోన్ చెల్లించలేని వారిపై విధించే ఛార్జీలే పెనాల్టీ ఛార్జీలు. అయితే ఇవి వడ్డీ రూపంలో ఉండకూడదని, కేవలం పెనాల్టీగానే ఉండాలని రిజర్వ్ బ్యాంకు గత యేడాది విడుదల చేసిన మార్గదర్శకాల్లో స్పష్టం చేసింది. పెనాల్టీ ఛార్జీలపైనే మళ్లీ వడ్డీ లెక్కించకూడదు. అలాగే వ్యాపారేతర రుణాలను వ్యక్తులకు మంజూరు చేసినప్పుడు సంస్థలతో పోలిస్తే వారిపై విధించే ఛార్జీలు తక్కువగా ఉండాలి.





# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జనవరి 2:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం నష్టాల్లో ముగిసాయి. చివరికి సెన్సెక్స్ 379.46 పాయింట్లు క్షీణించి 71,892.48 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 76.10 పాయింట్లు నష్టపోయి 21,665.80 పాయింట్ల వద్ద నిలిచింది. అదేవిధంగా నిఫ్టీ బ్యాంకు సూచి 473 పాయింట్లు, నిఫ్టీ మిడ్‌క్యాప్ సూచి 83 పాయింట్లు నష్టపోయింది. అలాగే స్మాల్‌క్యాప్ స్టాక్‌లలో కొనసాగుతున్న బూమ్ విషయం కూడా ఇన్వెస్టర్లను కొంత ఆందోళనలకు గురిచేస్తోంది. ముందుగా బేర్స్ రంగంలోకి దిగడంతో ఆందోళనలు నెలకొన్నాయి. దీనికి తోడు మరి కొద్ది రోజుల్లో విడుదల కానున్న మూడో త్రైమాసిక ఫలితాలు ఆశించిన దానికంటే నిరాశకు దారితీయొచ్చని ఇన్వెస్టర్లు భావిస్తున్నారు. అలాగే ఎర్ర సముద్రం అంతరాయాలపై దీర్ఘకాలిక ఆందోళనలు ప్రపంచ సరఫరా గొలుసుకులు, సరుకు రవాణా ఖర్చులకు స్వల్పకాలిక నష్టాలను కలిగిస్తుందన్నందున అధిక స్థాయిలలో ప్రాఫిట్-బుకింగ్ కనిపించిందని కూడా మార్కెట్ నిపుణులు వెల్లడించారు. ఎన్ఎస్‌లో దివీస్ ల్యాబ్, అదానీ పోర్ట్స్, సన్‌ఫార్మా, కోల్ ఇండియా, సిప్లా, డాక్టర్ రెడ్డీస్, బజాజ్‌ఫైనాన్స్, టాటాకన్స్యూమర్, హిండాల్కో, ఒఎన్‌జిసి, ఎయిర్‌టెల్, బిపిసిఎల్, రిలయన్స్ ఇండస్ట్రీస్, టైటాన్, బజాజ్ ఫిన్‌సర్వ్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, ఐటిసి, ఎస్‌బిఐ లైఫ్, యుపిఎల్ వంటి కంపెనీల షేర్లు లాభాల్లో ముగిసాయి. ఐషర్ మోటార్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, అల్ట్రాటెక్ సిమెంట్స్, ఎల్అండ్‌టి, కోటాక్ మహీంద్రా బ్యాంకు, ఇండస్ ఇండ్ బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, విప్రో, హిందుస్థాన్ యూనిలీవర్, టెక్ మహీంద్రా, గ్రాసిమ్ ఇండియా, ఇన్ఫోసిస్, ఎన్‌టిపిసి, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, మారుతి సుజుకి, టిసిఎస్, యాక్సిస్ బ్యాంకు, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, హీరోమోటోకార్ప్ వంటి కంపెనీల షేర్లు నష్టాల్లో ముగిసాయి.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.